శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయనమః.

అయ్యలాఖ్య భాస్కరాఖ్య కవిద్వయ

ప్రణీతమగు

# రెట్టమతశాస్త్రము.

ఈ గ్రంథము

బ్రహ్మశ్రీ - నోరి * గురులింగశాస్త్రులవారిచే

రచియింపబడిన తెనుగుతాత్పర్య సహితముగ

బరూపు*త్యాగరాయశాస్త్రులవారిచే

స్వకీయ

గీర్వాణభాషా రత్నాకర ముద్రాక్షరశాలయందు

ముద్రింపంబడియె.

మదరాస్.

౧౯౦౬-సం.

Registered copy Right.

SCM 247
AC-16120

# ప్రకటన.

ఈగ్రంథము గవర్నమెంటువారి రిజిష్టరుడుకాపీ

రైటు ఆక్టుప్రకారము రిజిష్టర్ చేయబడియున్నది.

కాబట్టి దీనిని ఇతరులు ముద్రింపగూడదు.

ఇట్లు

బరూరు * త్యాగరాయశాస్త్రులు.

ఈగ్రంథక్రయము రూ. ౦=౧౦=౦ తపాలాఖర్చులు ౦=౨=౦

వలయువారు- మదరాసులో బరూరు - త్యాగరాయశాస్త్రులపేరవ్రాసి

తెప్పించుకొనేది.

శ్రీ

# నూతనగ్రంథముల ప్రకటన.

**భైరుదూరు - హరిశ్చంద్రనాటకము** ఇదిబైరు దూరు - రామాచార్య కవిశ్రేష్ఠులచే అత్యద్భుతముగనుండునట్లు రచియింపబడిన నాటకము రూ. ౦-౬-౦.

**విజయవిలాసము** - పద్యకావ్యము ప్రతిపదటీకాతాత్పర్య సహితము ఇది ప్రతిపద్యరసాస్పదంబై రసికాగ్రగణ్యులచే మనుచరిత్ర వసుచరిత్రలకంటె మిక్కిలి రసవంతమైనదని జగత్ప్రసిద్ధినొందిన గ్రంథము. రూ. ౨-౦-౦.

**రెట్టమతశాస్త్రము - పద్యకావ్యము** తెనుగుతాత్పర్యసహితము. ఎప్పుడువర్షముకురియునో ఆసంగతిని వివరముగ దెలియజేయుశాస్త్రము రూ. ౦-౧౨-౦.

**అంగవిద్యా - అనుప్రశ్నశాస్త్రము** ప్రతిపదటీకా తాత్పర్యసహితము ప్రశ్నచేయువాడువచ్చి ప్రశ్నఅడుగగానే వానియొక్క ముఖవైఖరి మొదలగువానినిజూచి ఫలముచెప్పునట్టిది ఇదిప్రత్యక్షానుభవ ప్రశ్నశాస్త్రము రూ. ౦-౬-౦.

| | | | |
|---|---|---|---|
| వేములపల్లె విరాటనాటకము | ౦-౫-౦ | భళ్ళాణరాజునాటకము | ౦-౮-౦ |
| వేములపల్లె ద్రౌపదీకల్యాణనాటకము | ౦-౬-౦ | ద్రౌపదీవస్త్రాపహరణనాటక | ౦-౨-౦ |
| వేములపల్లె ఉషాపరిణయ నాటకము | ౦-౨-౦ | మైరావణచరిత్రనాటకము | ౦-౨-౦ |
| ప్రద్యుమ్ననాటకము | ౦-౬-౦ | సైంధవనాటకము | ౦-౮-౦ |
| సావిత్రీనాటకము | ౦-౮-౦ | కపిలదేవహూతిసంవాదనాటకము | ౦-౬-౦ |
| గయోపాఖ్యాననాటకము | ౦-౮-౦ | ధ్రువనాటకము | ౦-౬-౦ |
| నళమహారాజునాటకము | ౦-౮-౦ | అంబరీషనాటకము | ౦-౮-౦ |
| | | బలపనూరు-ప్రహ్లాదనాటకము | [illegible] |

తపాలాఖర్చులు ప్రత్యేకముగనివ్వవలయును.

ఈగ్రంథములువలయువారు మదరాస్‌లో బరూరు - త్యాగరాయశాస్త్రులపేర వ్రాసి తెప్పించుకొనేది.

శ్రీ

## గ్రంథ ప్రకటన.


అనుభూతశాస్త్రదర్పణము - వచన కావ్యము సకలవస్తుతత్త్వ రహస్యములు తెలియును ౦-౧౨-౦

మోక్షమార్గదర్శనము - వచన కావ్యము- మోక్షమార్గమునకు ఉపాయమును తెలుపును ౦-౬-౦

స్త్రైషణాత్యాగోపాయము - వచనకావ్యము ౦-౩-౦

భగవద్గీతాసారార్థములు - శ్లోకములకుగూడ బోధ యగునట్లు వ్రాయబడిన తెనుగు తాత్పర్యసహితము ౦-౧౦-౦

స్వార్థబోధగీతార్థములు ౦-౨-౦

చతురాశ్రమ తత్త్వబోధము - వచన కావ్యము ౦-౬-౦

సర్వమతఖండనము-వచనకావ్యము ౦-౬-౦

సత్యవివాద పరిష్కారము - వచన కావ్యము ౦-౬-౦

భక్తప్రమాణ నిరసనము - వచన కావ్యము ౦-౨-౦

బ్రహ్మవిద్వద్వ్యాససంవాదము ౦-౧-౦

అంబరీషమహారాజునాటకము ౦-౮-౦

మహాతత్త్వబోధకీర్తనలు ౦-౨-౦

ప్రార్థనదీపిక-అనుహరికథ - ఇది కాలక్షేపమునకుఉపయుక్తమైనది ౦-౮-౦

నిఖిలరోగనివారణోపాయము - అనుహరికథ-ఇది కాలక్షేపమున కుపయుక్తమైనది ౦-౪-౦

అచలాంతరార్థప్రశంస - వచనకావ్యము అచలముయొక్క అంతరార్థమును బోధించును ౦-౮-౦

భద్రాచలమాహాత్మ్యము - అనుహరికథ- ఇందుభద్రుడనువానివృత్తాంతము శ్రీరామమూర్తిఅవతరించుట, గోపన్నగారి చరిత్రము మొదలగునవిగలవు ౦-౪-౦

సత్యనారాయణవ్రతమాహాత్మ్యము- అనుహరికథ - సకల జనులు ఆచరించుచుండుసత్యనారాయణవ్రతము అత్యద్భుతమగు కథతో గూడియుండుటవలన హరికథగారచియింపబడినది ౦-౮-౦

రోహిదాసకబీరుదాససంవాదము - అనుహరికథ-ఇదికాలక్షేపమున కుపయుక్తమైనది ౦-౬-౦

నామదేవుచరిత్రము-అనుహరికథ - ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది ౦-౩-౦

రంతిదేవుచరిత్రము- అనుహరికథ-ఇదికాలక్షేపమునకు ఉపయుక్తమైనది ౦-౩-౦

వైరాగ్యదీపిక-అనుహరికథ- ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది ౦-౮-౦

ధ్రువచరిత్రము-అనుహరికథ-ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది ౦-౩-౦

ద్రౌపదీవస్త్రాపహరణము - అనుహరికథ- ఇది కాలక్షేపమున కుపయుక్తమైనది ౦-౬-౦

విష్ణునామమాహాత్మ్యము - తాత్పర్యసహితము ౦-౩-౦

బ్రాహ్మణమాహాత్మ్యము - తాత్పర్యసహితము ౦-౩-౦

శ్రీరామదండకము ౦-౧-౦

పంచాక్షరీప్రభావము ౦-౩-౦

రామనామప్రభావము ౦-౩-౦

భగవద్గుణకీర్తనలు ౦-౨-౦

తారకనామకీర్తనలు ౦-౨-౦

గురుపూజకీర్తనలు ౦-౧-౦

శ్రీహరినామకీర్తనలు ౦-౨-౦

శ్రీరామనామకీర్తనలు ౦-౨-౦

సద్గురునామకీర్తనలు ౦-౨-౦

శ్రీరామకీర్తనలు ౦-౨-౦

ఇవి మదరాసులో - బజారు * త్యాగరాయశాస్త్రులవద్ద దొరుకును.


శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయనమః.

# రైటుమతశాస్త్రము * తెనుగు తాత్పర్యసహితము.

శా॥ శ్రీరత్నాకరసంభవోక్తి కలనంజెన్నొందిగర్గాదిమ। త్స్యారూ
ఢింగనిమేఘమాలిక సముద్యత్కాంతి రాణించిని। త్యోరుశ్రీమిహి
రాన్వయస్థితిదగన్ జ్యోతిర్మయుండైనసీ। తారామప్రభుడేలు
వేంకటనరేంద్రశ్రేష్ఠు నెల్లప్పుడున్॥ ౧॥

తా॥ శ్రీరత్నాకరఇతి॥ సంపదలను గలుగఁజేయునట్టి సముద్రమునందు పుట్టినచంద్రునకు సమానుఁడు అనునట్టిపేరుచేత ప్రకాశించుచున్నవాఁడును అనఁగా చంద్రునివంటివాఁడును గర్గుఁడు మొదలుగాఁగల మానవోత్తముల గొప్పఁదనమును పొందినవాఁడును అనఁగాతర్కశాస్త్రము మొదలుగాఁగల శాస్త్రములను జదివినవాఁడును మేఘములవలె నల్లనిశరీరకాంతిగలవాఁడును సూర్యవంశమునందు పుట్టుటచేతసూర్యునివలె ప్రకాశించుచున్నవాఁడును అయినశ్రీరాముఁడు వేంకటరాజోత్తముని సర్వకాలములయందును గాపాడునుగాత అని తాత్ప॥

శా॥ లీలాస్యోపజితామృతాంశుకఘహోళింగేలుదోయెత్తియు। ద్వేల
ప్రీతిహరించుగౌరి కుచముల్వీక్షించునాసక్తిద। త్కాలక్షేపము
గోరుప్రామిటిపురాధీశుండు భోగీశ్వరుం। డేలుందిమ్మనృపా
లువేంకటధరిత్రీశాగ్రణి న్నిత్యమున్॥ ౨॥

తా॥ లీలాస్యఇతి॥ మిక్కిలి చక్కనిదగు తనయొక్క ముఖకాంతిని జయించుటకు ప్రయత్నించిన చంద్రునికళను రెండు చేతులతోడను కొట్టుటకు ప్రయత్నించి చేతులనుపైకియెత్తిన పార్వతీదేవియొక్క స్తనములను రెంటిని చూడవలెనని యెడు ఆశచేత కాలమును గడపుచున్నవాఁడును ప్రామిటినగరమునందు నివసించినవాఁడునుఅయిన పరమశివుఁడు, తిమ్మరాజుఅనియెడు మారుపేరుగల వేంకటరాజోత్తముని సర్వకాలము

లవాఁడును గాపాడుగాతఅని తా॥

చ॥ ఎలమిసమస్తభాగ్య సుమహీశుడు ప్రష్టయు వేల్పు పెద్దనా । జెల
 గుచునుండు బ్రహ్మ సువిచిత్రముగా దనమాటలోపల । న్నెలగగ
 జేయు భారతిసమిద్ధకళావతి పెద్దతిమ్మభూ । తలపతి వేంకటేంద్రు
 నకు ఘన్యత రౌత్తు లొసంగు వేడుకన్॥ ౩॥

తా॥ ఎలమిఇతి॥ అధికమైన ప్రేమచేత సకలభాగ్యములకును ప్ర
భువయినవాఁడును సకలలోకములను సృజించునట్టివాఁడును దేవతలలో
పల పెద్దవాఁడును అయి ప్రకాశించుచున్న బ్రహ్మదేవుని మిక్కిలియా
శ్చర్యములుగలుగునట్లు తనమాటలకులోఁబడియుండునట్లు చేసికొన్న సర
స్వతీదేవి పెద్దతిమ్మభూపతి అనే మారుపేరుగల వేంకటరాజునకుమిక్కి
లిమధురములయిన మాటలను ఇచ్చునుగాక అని తా॥

మ॥ కలుషధ్వాంతవికర్తనుండగుచు విఘ్నస్వామినైసర్వమం । గళ
 సర్వజ్ఞుడుగౌరవింప గదివాకశ్రేణికాపూజ్యుడై । యలరున్ సిద్ధి
 గణేశ్వరుండొసగు నద్యతాత్కార్య సంసిద్ధిబు । గ్ధిలసత్ప్రౌఢిమ
 మిచ్చు వేంకటధరిత్రీనాథుకెప్పేళలన్॥ ౪॥

తా॥ కలుష॥ పాపములనియెడు చికటికి సూర్యునివంటివాఁడు
ను, విఘ్నములకు అధిపతియును, పార్వతీపరమేశ్వరులచేత గౌరవింపఁ
బడుచున్న వాఁడును దేవతలకందఱకును పూజింపఁదగినవాఁడును అయి
ప్రకాశించుచున్న సిద్ధివినాయకుఁడు సర్వకాలములయందును వేంకటేం
ద్రమహారాజునకు కార్యసిద్ధులను అధికములయినసామర్థ్యములనుఇచ్చు
నుగాక అని తా॥

శా॥ శ్రీరంగేశ్వరుడే యితండని బుధుల్సేవింపగాబోధవి । ద్యారూ
 ఢోన్నతిమించుధన్యుడహి తాహంకార విధ్వంసకుం । గూరేం
 ద్రాన్వయవార్ధిచంద్రుగురు ముఖ్యుస్నేరు ధీరున్మహా । దారు
 న్వేంకటభట్టరార్యు దలతుందాత్పర్యమింపొందగన్॥ ౫॥

తా॥ శ్రీరంగ॥ శ్రీరంగనాయకుఁడే యితఁడని పండితులచేత
సేవింపఁబడుచున్నవాఁడును సకలవిద్యలను చక్కఁగఁ జదివియుండుట
చేత మహానుభావుఁడని చెప్పఁబడుచున్నవాఁడును, శత్రువులయొక్క
గర్వమును నశింపఁజేయువాఁడును ధైర్యమునకు మేరుపర్వతమువంటి
వాఁడును మిక్కిలిగొప్పవగు తలంపులుగలవాఁడును కూరేంద్రవంశమని
యెడు సముద్రమునకు చంద్రునివంటివాఁడును అయిన విద్యాగురువు



ను భక్తిశ్రద్ధలతో నమస్కరించుచున్నానని తాత్ప॥

గీ॥ ఘనులవ్రాచేతసవ్యాస కాళిదాస । భారవిమయూర నన్నయ
 భట్టతిక్క । యజ్వినాశంభుదాసుని నభినుతింతు । సంస్కృతాం
 ధ్రకవిత్వవిశారదులను॥ ౬॥

తా॥ ఘనుల॥ ఋగుల గొప్పవారును సంస్కృత కవిత్వమునందు
ను ఆంధ్రకవిత్వమునందును మిక్కిలి నేర్పుగలవారును అయిన వేదవ్యా
సుఁడు కాళిదాసుఁడు భారవి మయూరుఁడు నన్నయభట్టు తిక్కనసో
మయాజి శంభుదాసుఁడు మొదలగు మహాకవులను నేను జేయఁబూనిన
యీ గ్రంథము నెరవేరుటకు ప్రార్థించుచున్నానని తాత్ప॥

వ॥ అని యిష్టదేవతాప్రార్థనంబును బురాతనసుకవిస్తోత్రంబునుగా
 వించి యేనొక్కకృతి సకలజనశ్రుతి హితంబుగా నొనర్పంబూ
 నియున్నసమయంబున॥ ౭॥

తా॥ అనియిష్ట॥ ఈవిధముగా నాకు ప్రియులయిన దేవతలను
ప్రార్థించి మునుపటికవులనుపొగడి నేను ఒకగ్రంథమును జేయఁదలఁచిన
సమయమునందని తా॥

సీ॥ శ్రీమదహోబిల స్వామిమహారాజ్య రక్షకుండగుచునే రాజువెల
 యు । నభిరామకామంద కాఖ్యసత్కావ్య రత్నమునకు నేరాజు
 నాథుడయ్యె । జానకీనాయకచరణసంసేవనా ప్రౌఢిచే నారా
 జుప్రబలుసిరుల । నెరయూరిపురవరాధీశాదిబహుబిరుదాంకుడై
 యేరాజుయశముగాంచె । నతడు కొండ్రాజుతిమ్మభూ పతివరే
 ణ్య। తనయపెదతిమ్మరాజవతంసగర్భ । వార్ధిచంద్రుండుసత్కు
 లవర్ధనుండు । సతతవిభవుండు వేంకటక్ష్మావిభుండు॥ ౮॥

తా॥ శ్రీమదితి॥ సంపత్కరమైన యహోబిలదేవునియొక్క రా
జ్యమును కాపాడుచున్నవాఁడును, మిక్కిలి మనోహరమైనకామందకమ
నియెడు మంచికావ్యమునకు నాయకుఁడై చేయించినవాఁడును, సీతా
రామునియొక్క అనఁగా శ్రీరామునియొక్క సేవచేత అధికముగా సంప
దలనుపొందినవాఁడును, ఎరయూరినగరాధిపతి అనియెడు బిరుదులుమొ
దలుగాఁగల బిరుదులచేత అధికమైన కీర్తికలవాఁడును కొండ్రాజు తిమ్మ
రాజుగారి కుమార్తెయొక్క గర్భమునందు చంద్రునివలెఁ బుట్టినవాఁడు
ను చక్కనికులమును వృద్ధిపొందించువాఁడును ఎడతెగని సంపదలుగల
వాఁడును అయినవెంకటరాజు అని తా॥

క॥ ఒకనాఁడు నిఖిలకోవిద । సుకవిహితామాత్యబంధు సుతవీరభట।
ప్రకరము గొలువగ గొలువుం । డికథాప్రస్తావమాత్మ నివ్వటి
లంగన్॥ ౯॥

తా॥ ఒకనాడు॥ ఒకదినమందు సకల పండితులును చక్కనికవీశ్వరులును మంత్రులును బంధువులును పుత్త్రులును వీరభటుల సముదాయమును సేవింపఁగా కొలువుకూటమునందు నివసించి ప్రస్తావము మనస్సునందు పుట్టఁగానని తా॥

గీ॥ రాయకవియయ్యనయ్యలరాజవంశు । ననఘుపిన్నక్కవిభుపుత్త్రు
నయ్యలాఖ్యు । నాగఘనుసూనుభాస్కరనామధేయు । గరుణద
ళుకొత్తరావించి గారవించి॥ ౧౦॥

తా॥ రాయ॥ అతఁడు కవీశ్వరులలో మిగులగొప్పవాఁడైయుండినను అయ్యలరాజుగారి కులమునందున్నవాఁడును పాపరహితుఁడును పిన్నక్కరాజుగారిపుత్త్రుఁడును అయ్యలు అనియెడు పేరుగలవాఁడును అగు మహానుభావునిపుత్త్రుఁడును భాస్కరుఁడను పేరుగల నన్ను పిలిపించి గౌరవపరచియని తాత్ప॥

వ॥ తత్కాలోచిత ప్రసంగంబుననిట్లనియె॥ ౧౧॥

తా॥ తత్కాలోచిత ॥ ఆకాలమునకుతగినట్లు కొన్నిమాటలను మాట్లాడి మఱియును ఇట్లనిచెప్పెను॥

గీ॥ ఘనతసుజ్ఞాననిధిరెట్టఘనుడుమున్ను । జెలగుకన్నడభాషను జెప్పి
నట్టి । శాస్త్రమంతయు నేనునీజనులువొగడ । దెనుగుభాషను
సర్వంగదివురునపుడు॥ ౧౨॥

తా॥ ఘనత ॥ గొప్పగామంచితెలివిగలవాఁడని ప్రసిద్ధికెక్కిన రెట్టడనువాఁడు పూర్వము కన్నడభాషలో చెప్పిన శాస్త్రమును (అనఁగా లోకమునందుజరిగెడు సకలవృత్తాంతములను దెలుపునట్టిశాస్త్రమును) సర్వమును తెనుఁగుభాషలోనుండునట్లు చేయింతమనితలఁచుకొనియుంటిని, ఆలాగునతలఁచుకొన్న సమయమందు॥

సీ॥ పరిపూర్ణధవళాంగభవఘనదివ్యతేజమునమించినశంఖచక్రము
లను । గరయుగ్మమునదాల్చికనకపీతముపాణియుగమునసూదియ
త్యుజ్జ్వలముగ । నిజహస్తమునరెండుభుజములపైశోణకాంతు
లెంతయుసత్ప్రకాశముగను । గొంచెంబులోచెవికొణకలనేత్రజని
చాయలుమెరయుకేసరచయంబు । నురిగరపువెంద్రుకలరీతినుల్ల



సిల్లు । రామచంద్రుడహోబిలస్వామియగుచు । గరుణనామ్ముం
దటనుబొడగట్టినవ్వు । హృద్యసూక్తులనానతిచ్చెనిట్లు॥ ౧౩॥

తా॥ పరిపూర్ణ ॥ పూర్ణముగా తెల్లనయినవియును అధికముగా ప్రకాశించుచున్నవియును అయినశంఖచక్రములను రెంటిని రెండుహస్తములయందును ధరించినవాఁడును, బంగారపుపీతమును రెండుచేతులచేతనుపట్టుకొనినవాఁడును తనచేతులయందును భుజములమీదను ఎఱ్ఱనికాంతులుగలవాఁడును, చెవులయొక్కలోపల ఎఱ్ఱఁగాప్రకాశించుచున్నవియును తామరపూలలోని సన్ననిదారములవంటివియును గరగరగానుండునట్టివియునుఅయిన వెంద్రుకలుగలవాఁడును అయిన రామచంద్రుఁడు అహోబలాధిపతిగా నాయెదుటనిలిచి మిక్కిలి మనోహరములును మృదువయినవియును అయినమాటలతోనిట్లని నాతో చెప్పెను॥

క॥ నీవుదలంచినతలపుశు । భావహముయశోవిధానమటుగావునద
ద్భావినుతమతముగావ్యము । గావేంకటనృపపరిగ్రహముగొను
వత్స॥ ౧౪॥

తా॥ నీవుదలంచిన ॥ ఓవేంకటమహారాజా! ఓబిడ్డా! నీవిప్పుడు తలఁచినతలంపు అధికముగా శుభములనుగలుగఁజేయునట్టిది, విశేషముగా కీర్తినిగలుగఁజేయునట్టిది, కాఁబట్టి లోకములలో మిక్కిలిగా కొనియాడతగినదియును మిక్కిలిశ్రేష్ఠమైనదియును అయిన యాశాస్త్రమును తెనుఁగుభాషయందు పద్యకావ్యమునుగా చేయించి నీవుఆకావ్యమునకు కృతిపతిగానుండుము॥

గీ॥ అనిప్రసాదించినాడుమీరవ్విశేష । నతముప్రతిపద్యమునుమదం
కితముగాఁగ । నాంధ్రభాషానిరూఢిగావ్యంబుజేయు । డఖిల
జనులకునుపకారమయిచెలంగ॥ ౧౫॥

తా॥ అనిప్రసాదించి॥ అనినాకు అనుగ్రహించిచెప్పినాడు, కాఁబట్టి ఓభాస్కరకవీశ్వరుఁడా ! ప్రతిపద్యమునందును నాపేరునుబెట్టి ఆ రెట్టమతశాస్త్రమును మహాకావ్యమును తెలుఁగుభాషలో సకలజనులకును ఉపకారముగా నుండునట్లుచేయుమని చెప్పెనని తాత్పర్యము॥

వ॥ విశేషించిమీరలు శ్రీరఘునాయకదయాలబ్ధ సారస్వతులును ర
ఘువీరశతక నిర్మాణకర్మరాయకవితప్ప నార్యపాలకులును
మదీయాశ్రితులునగుటంజేసి భవత్కవిత్వంబుమాకభిమతంబయి
యుండుననని సబహుమానంబుగా గర్పూరతాంబూలంబులా

భరణాదివస్తువ్రజముసంగిన నంగీకరించి యాశెట్టిరభీమ మూరు
రాయరబసవశంకరగుత్తి హన్నిబ్బర గండమానినీయాతురమహా
బిరుదాంకుండును విక్రమసాహసాంకుండును గాశ్యపగోత్రప
విత్రుండును కొండ్రాజుతిమ్మరాజన పుత్రుండునునైన వేంకట
ధరణీకళత్రునకు నంకితంబుగానేను రచియింపంబూనిన యి
కావ్యంబునకు తిలకాయమానంబగు తదీయవంశావతారం
బెట్టిదనిన॥ ౧౬॥

తా॥ విశేషించి॥ ఓభాస్కరకవీశ్వరుండా! మీరువిశేషముగా శ్రీ
రఘురాములయొక్క దయచేతపొందఁబడిన విద్యాతిశయముగలవారు,
ఇంతేకాక రఘువీరశతకమును నిర్మించినరాయకవి తిప్పన్నగారిని కా
పాడినవారు,నాసంస్థానమునునన్నును ఆశ్రయించుకొనియున్నవారును,
కాఁబట్టి మీకవిత్వము మాకిష్టమైయున్నది, అనియనేకవిధములుగా
జెప్పి కర్పూర తాంబూలాదులతోఁ గూడవస్త్రాలంకార తాంబూలాదుల
ను ఇయ్యగానేను వాటినితీసికొంటిని, అనంతరమందు, ఆశెట్టిరభీమమూ
రురాయర బసవశంకర గుత్తిహన్నిబ్బరగండమాన నీయాతురమహాబిరుద
అనునట్టి బిరుదులుగలవాఁడును, పరాక్రమసాహసములుగలవాఁడును,
కాశ్యపగోత్రమును పవిత్రమైనదానినిగాచేసినవాఁడును కొండ్రాజుతిమ్మ
రాజుగారికి కుమారుఁడును అయిన వేంకటమహారాజునకు నేనుఅంకిత
ముగాఁజేయబూనిన యీశెట్టిమత మహాకావ్యమునకు నొసటిబొట్టువ
లె ప్రకాశించుచున్నదియగు ఆరాజవంశపరంపరను జెప్పఁబోవుచున్నా
నని తాత్పర్యము॥

## * కృతినాయకవంశావళి. *

క॥ భానుడుశాశ్వతబహుసం । తానుడురిపునికరతిమిరదళనపటూ
ద్యద్భానుడుసంతతకరుణా । సూనుడువిలసిల్లునిజకరోత్తము
డగుచున్॥ ౧౭॥

తా॥ భానుఁడు॥ శాశ్వతముగానుండునట్టి చాలాసంతానముగ
లవాఁడును శత్రువులయొక్క సమూహమనేటటువంటి చీకటిని నశింపఁ
జేయుటయందు శక్తిగల సూర్యునివంటివాఁడును సర్వకాలములయందు
నుదయగలవాఁడును అయినభానుఁడనునట్టి రాజోత్తముఁడు అనఁగా
సూర్యుఁడుగలఁడని తాత్పర్యము॥

క॥ అతనికివైవస్వతమను । వతనికినిక్ష్వాకుడతనివంశమునరఘు । క్షి



తిపతియతనికులంబున । గతకలుషుడురాఘవుండుక్రమమున
బొడమెన్॥ ౧౮॥

తా॥ అతనికిఇతి॥ ఆసూర్యునకు వైవస్వతమను వనువాఁడుపు
ట్టెను, ఆవైవస్వతమనువునకు ఇక్ష్వాకుఁడనువాఁడుపుట్టెను. ఆయిక్ష్వా
కునియొక్కకులమునందు రఘుమహారాజుపుట్టెను. ఆరఘుమహారాజుయొ
క్క వంశమునందు కొన్నిదినములకు క్రమముగా రాఘవుఁడనువాఁడు
పుట్టెను అనఁగా శ్రీరాముఁడు పుట్టెనని తాత్పర్యము॥

క॥ ఆరామభద్రునకుగుశ । వీరుడుజనియించెనఖిలవిబుధప్రకరా ।
ధారుండాతనికులమున । భూరిగుణోజ్జ్వలుడుకొండభూపతి
పుట్టెన్॥ ౧౯॥

తా॥ ఆరామేతి॥ ఆశ్రీరామచంద్రునకు సకలపండితసముదాయ
మునకును ఆధారుఁడైన కుశుఁడనువాఁడుపుట్టెను, అతనివంశమునందుఁ
గొన్నిదినములకు గొప్పవగు గుణములచేత ప్రకాశించుచున్నవాఁడగు
కొండరాజుఅనునట్టి రాజుపుట్టెను॥

శా॥ ఆకొండ క్షితిపాలచంద్రుడు మహోద్యత్కీర్తి సంపన్నుడై ।
లోకాతీతపరీతభూతలసుధీ లోకస్తుతప్రాభవుం । డైకంజాక్షు
పదాబ్జభక్తిచతురుండైనిత్యసంధానని । షాకారుణ్యనయాదిస
ద్గుణసమాజస్ఫూర్తిమించెన్ధరన్॥ ౨౦॥

తా॥ ఆకొండఇతి॥ ఆకొండరాజుగారు మిక్కిలి అధికముగా ప్ర
కాశించుచున్నకీర్తికలవాఁడును లోకాలోకములయందును భూలోకము
నందునుగల పండితజనులచేత కొనియాడఁబడిన మహిమగలవాఁడునుశ్రీ
మహావిష్ణువుయొక్క పాదపద్మములయందలి భక్తియందు మిక్కిలిప్రసి
ద్ధుఁడునునై మోక్షమార్గనిష్ఠచేతను కారుణ్యము నీతిమొదలుగాగల సద్గు
ణములచేతను భూమియందు అధికుఁడై ప్రకాశించెనని తాత్పర్యము॥

ఉ॥ ఆనరనాథపుంగవున కాశ్రితరక్షణతత్పరుండుస । న్మానసుయో
ధనుండు నృపమాన్యుడు రాజకిరీటివిస్ఫుర । ద్దానకళాపరాజి
తసుధాకరమేఘదధీచిఖేచరాం । భోనిధితిమ్మభూతలవిభుండుద
యించెజగత్ప్రసిద్ధుఁడై॥ ౨౧॥

తా॥ ఆనరనాథేతి॥ ఆకొండమహారాజునకు, ఆశ్రయించినవా
రలను కాపాడుటయందు మిక్కిలి యాశగలవాఁడును అధికమైనమానము
నందు దుర్యోధనునివంటివాఁడును రాజులకందఱకును పూజింపఁదగిన

వాఁడును రాజులకుశిరోభూషణమువంటివాఁడును దానమహిమచేత చంద్రుఁడు మేఘుఁడు దధీచి ఖేచరుఁడు సముద్రుఁడు మొదలగువారి నిజ యించినవాఁడును అయిన తిమ్మరాజు లోకములయందు మిక్కిలి ప్రసిద్ధి కలవాఁడై యుండెనని తాత్పర్యము॥

గీ॥ విమలగుణనిధితిమ్మమహా విభునిమార్గ । రాజవర్యుని పుత్రికారత్న మయిన । యక్కమాదేవి వైవాహ్య యయి చెలంగె । జలధిసుత పెండ్లియాడినశౌరికైతి॥ ౨౨॥

తా॥ విమలఇతి ॥ మార్గరాజుగారికుమార్తె యయిన యక్కమ్మ మహాదేవిగారు లక్ష్మీదేవి శ్రీమహావిష్ణువును వివాహముచేసికొన్నవిధముగా నిర్మలమయిన గుణములకు సముద్రునివంటివాఁడగు తిమ్మరాజు ను వివాహముచేసికొనెనని తాత్పర్యము॥

క॥ ఆదంపతులకుబాడమెద । యాదాక్షిణ్యాంబురాశిహరిభక్తినిబ్ర । స్థామునుసతతత్యాగా । శ్రితుడు పెదతిమ్మరాజు క్షితిజనులలరన్॥ ౨౩

తా॥ ఆదంపతులకుఇతి ॥ ఆతిమ్మరాజుగారికిని అక్కమాదేవి గారికిని పెదతిమ్మరాజని మేడు మహారాజుపుట్టెను, ఆపెదతిమ్మరాజు గారు దయాదాక్షిణ్యములకు సముద్రునివంటివాఁడును విష్ణుభక్తియందు ప్రహ్లాదునివంటివాఁడును సర్వకాలములయందును దానలక్ష్మికలుగఁజే యువాఁడు నైయుండెనని తాత్పర్యము॥

మ॥ విదళించెంసడి రాధరిత్రి తనభూవిఖ్యాత మేమంచున । భ్యుదయం బందియశంబుగాంచె మహాలోనుద్దండ విద్వేషులం । గదనోద్భ ట్టులదోలిగెల్చెసిరులంగన్పట్టె గొంద్రాజు శ్రీ । పెదతిమ్మక్షితిపా లమౌళికెనయేపృథ్వీపతు ల్దిక్కులన్॥ ౨౪॥

తా॥ విదళించెఇతి ॥ ఆకోండ్రాజు శ్రీపెదతిమ్మమహారాజుభూ లోకమునందు తనకుసమానులెవ్వరును లేరని ప్రసిద్ధమైన కీర్తికలవాఁడ య్యెను, ఇంతయేగాక ఈభూలోకమునందు మిక్కిలి గొప్పవారగు శత్రురాజులను యుద్ధమునందు జయించెను, అట్లుచేసి సకలసంపదలను పొందెనని తాత్పర్యము॥

గీ॥ అట్టిపెదతిమ్మరాజధైర్యాద్రిరాజు । మంగవిభుగర్వశౌరిగోయాయ నగుడూరు । నంగనాశిరోమణిని పాపసంగమాఖ్య । ప్రేమవరి యించెవిభవాభిరాముడగుచు॥ ౨౫॥

తా॥ అట్టిఇతి ॥ అటువంటి పెద్దతిమ్మరాజుగారు ధైర్యమునకు



మేరుపర్వతమువంటివాఁడును, మంగరాజుగారి గర్వమునునశింపఁజేసిన వాఁడు- మఱియును ఆపెదతిమ్మరాజుగారు గూడూరులోనుండునట్టిస్త్రీ లలో శ్రేష్ఠురాలయిన పాపసంగమ్మగారిని పెండ్లిచేసికొని వైభవముల చేత మనోహరుఁడై యుండెనని తాత్ప॥

క॥ గుణనిధియాగుణతత్కన్యా । మణిజనకుఁడబోధజనకుమంజులభాషా । ఫణివరురణవిజయార్జును । బ్రణుతింప దరంబెగురువ పార్థివ వర్యున్॥ ౨౬॥

తా॥ గుణనిధీతి॥ గుణవంతురాండ్రలో ఉత్తమురాలయిన యా పాపసంగమ్మగారి తండ్రియును జ్ఞానమునుబోధించువాఁడును మనోహ రముగా మాటలాడుటయందు ఆదిశేషువంటివాఁడును యుద్ధమునందు అర్జునునివంటివాఁడును అయిన గురువరాజుగారిని స్తోత్రముచేయుట కె వ్వరికి శక్తికలదు. ఎవ్వరికిని శక్తిచాలదని తా॥

సీ॥ పృథులవిక్రమశాలి పెదసంగనృపతియు సత్యసంధుడు చినసంగ రాజు ధర్మగుణాఢ్యుండు తిమ్మభూపాలుండురుచిరకీర్తిధనుం డురుద్రఘనుడు । ప్రధనాంకణకిరీటిబసవనరేంద్రుడు స్థిరభాగ్య నిధిపెదచిట్టఘనుడు । సింధుగాంభీర్యుండుచినచిట్టధన్యుండుసతత ధన్యుడుపొట్టిసంగశౌరి । కలితతేజుండుపాపసంగప్రభుండు।నన గబరగినదొమ్మండ్రుతనయవరుల । గాంచివిజయసంశీలుడై మించెనౌర । మంగరాజన్యగురువసమాఢ్యుఁడు॥ ౨౭॥

తా॥ పృథులఇతి॥ అధికమైన పరాక్రమముగల పెద్దసంగరాజు, సత్యమును దప్పక సంచరించునట్టి చినసంగరాజు, ధర్మగుణములు గల వారిలో ముఖ్యుఁడగు తిమ్మరాజు, మనోహరమైన కీర్తికల రుద్రఘనరా జు, యుద్ధభూమియందు అర్జునునివంటివాఁడగు బసవరాజు, స్థిరమయిన భాగ్యములకు స్థానమైనచిట్టిరాజు, సముద్రునివలె గంభీరుఁడగుచినచిట్టి రాజు, సర్వకాలములయందును ధన్యుఁడగు పొట్టిసంగశౌరిరాజు, అధిక మైన ప్రకాశముగల పాపసంగరాజు అను పేళ్లుగల యెనిమిదిమందిపు త్రులనుగని అన్ని స్థలములయందును విజయముగలవాఁడై యుండె. మం డలాధిపతులలో గొప్పవాఁడగు మంగరాజుగారి గురువరాజుగారిమహి మను ఏమనిచెప్పుదును॥

క॥ ఆగురువరాజవరునకు । త్యాగసముద్రునకునల్లుడయి వెలసె ధరా । భాగధురంధరతనునా । భాగుడు పెదతిమ్మరాజుప్ర

జయిగనుతింపఁగ॥ ౨౮॥

తా॥ ఆగురువ ఇతి॥ దానముచేయుటచేత తరగని సంపదలుగల వాఁడగుటచేత సముద్రునివంటివాఁడు లేక సముద్రమువలె కొరతలేని సంపదలుగలవాఁడును అయిన ఆగురువరాజుగారికి రాజులలోను త్తముఁ డగు నాభాగునివంటివాఁడగు పెదతిమ్మరాజు లోకులందఱును పొగడున ట్లుగా అల్లుఁడయ్యెను॥

గీ॥ ధీరశంకరుఁడా పెదతిమ్మరాజు। లలితగుణములనుభయకులప్ర సిద్ధ। యైనయలపాపసంగమాంబయుఁబతివ్ర। తాశిరోమ ణియందు ముదంబుతోన॥ ౨౯॥

తా॥ ధీరఇతి॥ ధైర్యమునందు శంకరునివంటివాఁడయిన యాపె దతిమ్మరాజుగారు మనోహరములయిన గుణములచేత మాతాపితృకుల ములరెంటియందును ప్రసిద్ధురాలయిన పాపసంగమ్మగారనియెడు పతి వ్రతాశిరోమణియందు సంతోషముతో॥

చ॥ పరపురభంజనోగ్రుఁడయిభాసిలుదాసరిరాజశేఖరుం। దిరుపతి ధారుణీశుగులదీపకు వేంకటపార్థివోత్తముఁ। గృరుయశుగృష్ణ యప్రభునికొండలధీరునిబాహుశౌర్యను। స్థిరురఘునాథశౌరిజ నతిమ్మనృపాలుని గాంచెధన్యయై॥ ౩౦॥

తా॥ పరపురఇతి॥ ఆపతివ్రతయందు క్రీడించుచు సంతోషము తోనుండి ధన్యుఁడయ్యెను. మఱియును శత్రురాజుల పట్టణములను పాడుచేయుటయందు మిక్కిలి భయంకరమైనవాఁడును దాసరిరాజోత్త ముని, తిరుపతిరాజును కులమును ప్రకాశింపఁజేయునట్టి వేంకటరాజును అధికమైన కీర్తికల కృష్ణయప్రభువును, కొండరాజును బాహుపరాక్రమ ముచేత స్థిరమైన రఘునాథశౌరిరాజును తిమ్మరాజును ఆపాపసంగమ్మ గారియందుఁ గనెనని తా॥

వ॥ వారలలోన॥

తా॥ వారలఇతి॥ ఆపుత్త్రులలోపల అని॥

ఉ॥ కేసరికైనశౌర్యమున గేరునుగీర్తివిహారలీలగం। గాసరిచంద్రశే ఖరునికాంతులగల్వలరాచవారికెం। తేసరివచ్చుతిమ్మ ధరణీవర నందనరత్నమైనమా। దాసరిరాజవర్యునిబుధస్తుతచర్యుని నెన్న శక్యమే॥ ౩౧॥

తా॥ కేసరిఇతి॥ పరాక్రమమునందు సింహమునుగూడ గెలిచే



యువాఁడును కీర్తులచేత గంగానదిని పరమశివుని తిరస్కరించువాఁడు ను రాచవారిలో నత్యుత్తముఁడును తిమ్మరాజుగారిపుత్త్రులలో శ్రేష్ఠుఁడును పండితులచేత కొనియాడఁదగిన నడవడికగలవాఁడును అయినమా దాస రిరాజశ్రేష్ఠుని ఇట్టివాఁడని లెక్కపెట్టుటకు ఎవరికిశక్తికలదు. ఎవరికినిశ క్తిచాలదని తా॥

చ॥ గురుమతిచాతురింఫణిజగ కుంజరుగేరుచువార్ధికన్యకా। వరునతి భక్తిగొల్చునునివారితమానవిశేషసంపదన్। గురుపతిబోలుదురుని లఘుకోవిదుడౌపెదతిమ్మశౌరిమా। తిరుపతిపార్థివోత్తముదుధీ రవరేణ్యుఁడురాజమాత్రుఁడే॥ ౩౨॥

తా॥ గురుమతిఇతి॥ అధికమైన బుద్ధిచాతుర్యముచేత ఆదిశేషు వునుగూడఁ గెలిచేయుచున్నవాఁడును సముద్రుని పుత్త్రికయగు మహాల క్ష్మికి భర్తయగు శ్రీమహావిష్ణువును భక్తిచేత సేవించుచున్నవాఁడును నిరాటంకమైన యభిమానసంపదయందు దుర్యోధనునకు సమానుఁడును అధికమైన పండితుఁడును తిరుపతికిప్రభువును అయిన మా పెదతిమ్మశౌరి రాజుగారు సామాన్యరాజుగారు కాదని తా॥

ఉ॥ రాజధరున్ భజించుఖగరాజతురంగుని సంస్మరించునం। దాజమ దగ్నిరాముడనధాత్రివహించు హలాయుధామహ। త్మాజను ధాంశుజిత్వరలసద్ఘనకీర్తివహించునట్టి కొండ్రాజవతంసు తిమ్మ నృపరత్నము వేంకటరాజు వేడుకన్॥ ౩౩॥

తా॥ రాజధరున్ ఇతి॥ కొండ్రాజకులశేఖరుఁడును తిమ్మరాజో త్తముఁడును అయిన వేంకటరాజు చంద్రధరుఁడగు పరమశివుని సేవించు ను. గరుడవాహనారూఢుఁడగు శ్రీమహావిష్ణువును స్మరించుచుండును. పరశురాముఁడోయనునట్లు దిగ్విజయమును జేసి ప్రకాశించుచుండెను. బలరామునికంటెను చంద్రునికంటెను నధికమయిన తెలుపుగల కీర్తికల వాఁడై యుండెను॥

ఉ॥ జిష్ణునధిక్కరించుచు ప్రసిద్ధికినెక్కినవైభవంబునన్। జిష్ణునధిక్క రించురిపుజిత్వరబాహుపరాక్రమంబునన్। జిష్ణుని సంతతంబును భజించునుతిమ్మనరేంద్రుడైనమా। కృష్ణనృపాలశేఖరుఁడు కీర్తి ధురంధరుఁడెంతపుణ్యుఁడో॥ ౩౪॥

తా॥ జిష్ణునిఇతి॥ తిమ్మరాజోత్తముఁడైన మాకృష్ణరాజశేఖ రుఁడు ప్రసిద్ధినొందిన యైశ్వర్యముచేత దేవేంద్రునధిక్కరించుచుండును.

శత్రువులను జయించుటయందలి యధికపరాక్రమముచేత అర్జునుని తిర
స్కరించును. శ్రీమహావిష్ణువును సర్వకాలములయందును సేవించుచుం
డును. కీర్తివంతులలో సత్యుత్తముఁడు. కావున నితఁడెంత పుణ్యాత్ముఁ
డోయని పొగడుచుండిరని తా॥

ఉ॥ చండలసత్ప్రతాప నయచారుపికాస విలాసరేఖమా । ర్తాండల
తాంతసాయకుల-వారొ్కనిమారొ్కనిచాల్మికన్మినా । కొండ
లఘనితిమ్మ నృపకుంజరసూనుఁడు కొండలయ్యయా । తండలశ్రీ
రాంశజుఁడై తప్పడుపోషణ బుద్ధిసంపదన్॥ ౩౫॥

తా॥ చండఇతి॥ తిమ్మరాజుగారి పుత్రుఁడైన కొండలరాజు
గారు అధికముగా ప్రకాశించుచున్నదియును భయంకరమును అయిన
పరాక్రమరేఖచేత మార్తాండలతాంతసాయకులను రాజులను ఎదురొ్క
నిజయించెను. ఆకొండలరాజు దేవేంద్రుని సంపదకంటె నధికమైన సం
పదగలవాఁడు- సర్వకాలములయందు బీదవారిని గాపాడవలయుననియె
డు బుద్ధినివిడిచిపెట్టునట్టివాఁడు గాఁడని తా॥

ఉ॥ ధీరనృపావతంసము సుధీరమణీయు డసూనదానవి । ద్యారసిక
త్వభూషణుఁడు ధన్యగుణాఢ్యుఁడు తిమ్మశౌరిమా । శ్రీరఘునాథ
రాజ భళి రేశరణాగతరక్షణంబునం । దారఘురామునంతటికృ
తార్థుడతండొక రాజమాత్రుడే॥ ౩౬॥

తా॥ ధీరఇతి॥ ధైర్యముగలరాజులకు శిరోభూషణమువంటివాఁ
డును విద్వాంసులకు మనోహరుఁడును అధికమైన దానములయందును
విద్యలయందును స్వారస్యమును దెలిసినవాఁడును యోగ్యములయిన గుణ
ములుగలవాఁడును అయిన తిమ్మశౌరి అనఁగా తిమ్మరాజుగారి శ్రీరఘు
నాథరాజు, శరణన్నవారిని గాపాడుటయందు శ్రీరామునకు సమానుఁ
డు- ఆతిమ్మరాజుగారి రఘునాథగారు రాజమాత్రుఁడా అని తా॥

చ॥ స్థిరమతిపెద్దతిమ్మజగతీవరమౌళితపఃఫలంబునన । ద్గురుగుణబంధు
కల్పకముకోమలకీర్తివధూప్రియుండుభా । స్వరవినయాంగనా
యుతుడుశాశ్వతరాఘవభక్తిశాలిశ్రీ । తిరుమలరాజురాజిలువితీ
ర్ణగుణాశ్రయవిక్రమంబులన్॥ ౩౭॥

తా॥ స్థిరమతీతి॥ నిశ్చలమైనబుద్ధికల పెద్దతిమ్మరాజోత్తమునితప
స్సులకు ఫలమువంటివాఁడును, సద్గురువులకును గుణవంతులయిన బంధు
వులకును కల్పవృక్షమువంటివాఁడును, కోమలమైన కీర్తియనునట్టి యాఁడు



దానికి మనోహరుఁడును, ప్రకాశించుచున్న జయలక్ష్మిని పొందుకొన్న
వాఁడును శాశ్వతముగా శ్రీరామునియందు భక్తిగలవాఁడును అయిన
శ్రీతిరుమలరాజుగారు గుణములకుఁ దగిన పరాక్రమములచేతఁ బ్రకా
శించుచుండును అని తా॥

కృ॥ కృతిమైరమణీయసుధా । కృతిమై సోభయప్రదానకృతిసన్మతిగాం ।
నుతికెక్కెను పెదతిమ్మ । క్షితిపతితిరుమలి నృపాలసింహుఁడు
జగతిన్॥ ౩౮॥

తా॥ కృతిమైఇతి॥ కవితాస్వరూపుఁడును మనోహరుఁడును శుభ
కరమునుఅయిన యాకృతిగలవాఁడును, అభయదానమును జేయువాఁడు
ను, యోగ్యముగుబుద్ధిగలవాఁడునుఅయి పెదతిమ్మరాజుగారి తిరుమలరా
జోత్తముఁడు భూలోకమునందు ప్రసిద్ధికెక్కెను॥

చ॥ వితతపరాక్రమవివేకవిశిష్టజనావనక్షమా । ధృతినిధికిద్దతిమ్మము
నుజేంద్రునిశ్రీచినతిమ్మమేదినీ । పతితిలకంబుబొమ్మనరపాలునిపర్వ
తరాజపుత్రినా । యతకులశీలమానవతినొబళిదేవివరించివేడు
కన్॥ ౩౯॥

తా॥ వితతఇతి॥ అధికమైనపరాక్రమముయొక్క రీతులయందు
ను వివేకమునందును సజ్జనులను గాపాడుటయందును సహనమునందును
ధైర్యమునందును సముద్రునివంటివాఁడగు పెదతిమ్మరాజుగారి చినతిమ్మ
రాజుగారు బొమ్మరాజుగారి పర్వతరాజుయొక్క కూతురును విస్తార
ములయిన కులశీలాదులుగలదియునుఅయిన ఓబళదేవిని వివాహముచేసి
కొనెనని తాత్పర్యము॥

గీ॥ ఆవధూమణియోబన్న నానెడిఘనుడు । ప్రతిభచెన్నొందువెంకట
పతిపిభుండు । తిరుమలేంద్రుండుపరఘునాథనరవరుండు । నాదియ
గుపుత్రులనుగాంచిఖ్యాతిమించె॥ ౪౦॥

తా॥ ఆవధూమణిఇతి॥ అయాబళదేవిగారు, ఓబన్నయనునట్టి
మహానుభావుని, అధికమైన బుద్ధిచాతుర్యముచేత ప్రకాశించుచున్న వెం
కటపతియనువానిని, తిరుమలేంద్రుఁడనువానిని, రఘునాథవరుఁడనెడు మ
హారాజును అనునట్టియైదుగురుపుత్రులనుగనెనని తాత్పర్యము॥

ఉ॥ ఆచినతిమ్మభూవిభునకగ్రజుడాశ్రితకల్పశాఖమే । ధాచతురాన
నుండుజగతాటిమహాబిరుదాంకుడాదితే । యాచలధీరుడూర్జిత
తదయానిధివెంకటరాజునిత్య । ధన్యాచరమహస్రవీణుఁడునయాఢ

కృష్ణైవెలసిల్లు నెంతయున్॥ ౪౧॥

తా॥ ఆచినఇతి॥ ఆచినతిమ్మరాజుగారికి అన్నయయిన వేంకటరాజుగారు, ఆశ్రయించుకొనియున్నవారికి కల్పవృక్షమువంటివాఁడనియును, బుద్ధిచాతుర్యమునందు బ్రహ్మదేవునకు సమానుఁడనియును, జగత్తాటయను బిరుదునామముగలవాఁడనియును, ధైర్యమునందు మేరుపర్వతమువంటివాఁడనియును, ఉత్తమమైనదయకు సముద్రునివంటివాఁడనియును, సర్వకాలములయందును ధర్మములనాచరించువాఁడనియును మిక్కిలి నేర్పుగలవాఁడనియును, అధికముగా భూలోకమునందు ప్రకాశించుచుండెనని తాత్పర్యము॥

గీ॥ సరసుఁడా వేంకటేంద్రుఁడు సాళ్వవంశ । తిలకమగుగానపుత్రికకల
లఘుమతుల । లోనగుణవతియనగ జెన్నైనపెద్ద । కృష్ణమాదేవి
మణినిబరిగ్రహించె॥ ౪౨॥

తా॥ సరసఇతి॥ సరసుఁడైన యావేంకటేంద్రమహారాజుగారు సాళ్వవంశమునకు నొసటిబొట్టువంటివాఁడగు గానరాజుగారి కూతుండ్లలో మిక్కిలి గుణవతియని పేరొందిన కృష్ణమాదేవిగారిని వివాహముచేసికొనెను॥

వ॥ ఆసాధ్వీరత్నంబైన పెదకృష్ణమాదేవియందు॥ ౪౩॥

తా॥ ఆసాధ్వీతి॥ పతివ్రతలలో శ్రేష్ఠురాలయిన యాపెదకృష్ణమాదేవిగారి గర్భమందు॥

గీ॥ ఆదిఘనుఁడైన పెద్దతిమ్మన్న కృష్ణ । పార్థివుండలధీరుండు బసవరా
జు । నిత్యవిభవుండు వీరన్న । లకంఠ । ధన్యుడనమించు నందనోత్తము
లగాంచె॥ ౪౪॥

తా॥ ఆదిఇతి॥ గొప్పవారిలో మొదటివాఁడయిన పెద్దతిమ్మరాజుగారు, కృష్ణరాజు ధీరుఁడైన బసవరాజు ఎడతెగని సంపదలుగల వీరన్నరాజు నీలకంఠరాజు అనునట్టి పుత్త్రులనుగని ప్రసిద్ధినిపొందెనని తాత్పర్య॥

క॥ శ్రీవెలయగజినకృష్ణను । దేవీరత్నంబునందు స్థిరభాగ్యనిధిన్ । భా
వజనిభుని రుపాక్షుఁ । రావరునింగాంచి జగతి బ్రస్తుతికెక్కెన్॥ ౪౫॥

శ్రీవెలయఇతి॥ మఱియును, ఆపెదతిమ్మరాజుగారు సంపదలచేత ప్రకాశించుచున్న చినకృష్ణమాదేవిగారియందు స్థిరములయిన భాగ్యములను సముద్రునివంటివాఁడును మన్మథునకు సమానుఁడునుఅయిన విరూపాక్షరాజును పుత్రునిగాఁ బొంది లోకములో మిక్కిలి ప్రసిద్ధికెక్కెనని తా॥



వ॥ మఱియు నక్కుమారుల క్రమంబభివర్ణించెదపంచపాది॥ ౪౬॥

తా॥ మఱియునిది॥ ఇంకను ఆకుమారుల రీతిని సర్వమునుచక్కఁగా విశదించి చెప్పెదను॥

మ॥ పటుసుజ్ఞానకళానిరూఢిన్ అయబ్రహ్మాదులైనను సమా । పుట
గాదీభువియందగున్నిమతగర్వోద్యత్త్రిశత్రూద్ధివి । స్ఫుటసత్యో
క్తినజాతశత్రుకరణింబాల్పొందుకొండ్రాజుక్షేం । కటగాంభీర్య
కళావిశేషముదగన్నన్వట్టుభూపాగ్రణిన్ । జటులస్ఫూర్తిన్ వెలం
గుకృష్ణనృపరాట్సార్వభూమింధరంగంటిరే॥ ౪౭॥

తా॥ పటుఇతి॥ అధికమైనజ్ఞానమునందును విద్యలయందును ఆకృష్ణరాజుగారికి బ్రహ్మాదులుగూడ సమానులగుటకు వీలులేదు, ఆకృష్ణరాజుగారు శత్రువులయందు గర్వపుమాటలను మాటలాడుచుండును, అధికమైనప్రౌఢిమగలవాఁడు స్పష్టముగా సత్యమును పలుకుచు ధర్మరాజునకు సమానుఁడని ప్రసిద్ధికెక్కెను ఇటువంటి సకలసద్గుణములుగల కృష్ణరాజుచేత తండ్రియగు వేంకటరాజుయొక్క గాంభీర్యాది సకలగుణములును వృద్ధిపొందెను, ఇట్లు సర్వమును ప్రకాశింపఁజేయునట్టి కృష్ణరాజువంటి రాజును భూలోకమునందుఁ జూచితిరా? అని తాత్పర్యము॥

క॥ రాజకళావైఖరిసుర । రాజితభోగమున గుధరరాజు ధరిత్రిన్ । రా
జుదచాన్యత వేంకట । రాజన్యసుతుండు మల్లరాజేంద్రుఁడిలన్॥ ౪౮॥

తా॥ రాజఇతి॥ రాజసంపదచేత ప్రకాశించుచున్న యాకృష్ణరాజు తనవిభవముచేత దేవేంద్రుని వైభవమును తక్కువయినదానినిగాఁ జేయుచుండె, మఱియును ప్రసిద్ధుఁడైన యావేంకటరాజుగారి కృష్ణరాజుగారు ధాతలలో నుత్తముఁడని పేరుపొందెనని తాత్పర్యము॥

క॥ అసదృశవితరణవిద్యా । రసికునకును శౌర్యధైర్యరాజేశునకున్ । వసు
మతి వేంకటభూవరు । బసవనృపాలునకు నన్యపార్థివు లేనయే॥ ౪౯

తా॥ అసదృశఇతి॥ దానవిద్యయందు సామ్యములేని రసికుఁడును, అపరిమితములయిన శౌర్యధైర్యములుగలవాఁడును అయిన వేంకటరాజుగారి బసవరాజుగారికి భూలోకములోనే రాజుసమానుఁడగును, ఎవ్వఁడును సమానుఁడు లేఁడు॥

క॥ ధీరుఁడు బాంధవసుజనా । ధారుఁడు శూరుఁడు నితాంతదానవిజితమం ।
దారుఁడు వేంకటశౌరికి । మారుఁడు వీరన్నరాజమాత్రుఁడె ధరణిన్॥

తా॥ ధీరుఁడుఇతి॥ ధైర్యముగలవాఁడును బంధువులకును సుజనుల

కును ఆధారమైనవాడును. సర్వకాలములయందును ఎడతెగకచేయున ట్టిదానములచేత కల్పవృక్షమును జయించినవాడును, వేంకటశౌరిరాజు గారి కుమారుడునుఅయిన పినతిమ్మరాజు సామాన్యపురాజాఅని తా॥

ఉత్సాహ॥ నీలకంధరుంజయించినీరజారిగేరియాపాలకడలిమించిహం
సపఙ్క్తిసెగడిపూర్వదిక్పాలకరినిధిక్కరించిప్రబలెవేంక టేం
ద్రుమా। నీలకంఠరాజుకీర్తిసఖిలదిక్తటంబులన్॥ ౫౧॥

తా॥ నీలకంధరుఇతి॥ వేంకటరాజుగారి మానీలకంఠరాజుగారి కీర్తి సకలదిక్కులయందును వ్యాపించితనధావళ్యముచేత పరమేశ్వరునిజయించెను, చంద్రునిపరిహాసముచేసెను, పాలసముద్రమును మించియుండెను, హంసలపఙ్క్తులను అణగద్రొక్కెను, తూర్పుదిగ్గజమును ధిక్కరించెను, అనగా వేంకటరాజుగారి నీలకంఠరాజుగారి కీర్తిసర్వలోకములయందును వ్యాపించేనని తాత్పర్యము॥

క॥ శిక్షించుఖలునికరుణన్। వీక్షించునుసాధుజనులవెంకటవసుధా ।
దక్షునివిరుపాక్షాధిపు ।న్లక్షిణతుం ద్రయశోభిరాము నలవియెవాగ
డన్॥ ౫౨॥

తా॥ శిక్షించునుఇతి॥ దుర్మార్గులను శిక్షించునట్టివాడును సజ్జనులనుదయచేత చూచువాడును, కీర్తిచేత ప్రకాశించుచున్నవాడును అయిన వేంకటరాజుగారి విరూపాక్షరాజును పొగడుటకు ఎవరికిని శక్తి చాలదని తాత్పర్యము॥

క॥ ఈరీతిపుత్రసంప। ద్భారియశోరాజ్యవిజయబోధకుడయియా ।
పౌరుషనిధిపెదతిమ్మ। క్ష్మారమణుని వేంకటాద్రిజనపతియలరున్॥

తా॥ ఈరీతిఇతి॥ ఈవిధమయిన పుత్రసంపదచేతను అధికమైన కీర్తిచేతను మిక్కిలిచక్కగా ప్రకాశించుచున్న రాజ్యవైభవముగలవాడును పౌరుషమునకు సముద్రునివంటివాడునుఅయిన పెద్దతిమ్మరాజు గారి వేంకటాద్రిరాజు ప్రకాశించుచుండెను॥

సీ॥ వసుమతీభారధుర్వహణనిర్వహాలీలఘనికిట్టిప్రభుడు వేంకటవిభుం
డు । నిఖిలదిశాభోగనిబిడతావస్ఫూర్తిఘనసారనిభుడు వేంకటవి
భుండు । నిఖిలదిశాభోగనిభిడతాశస్ఫూర్తిఘనసారనిభుడు వేంకట
విభుండు। సంతతనూనదానత్రాణవైఖరికర్ణాఖ్యనిభుడు వేంకట
విభుండు । దృఢతరబాహుప్రదీప్త్యధరీకృతగ్రహరాట్ప్రభుడు
వేంకటవిభుండు । రాజమాత్రుడుదైవతలపగొండ్రాజుతిమ్మ। ధరణి



నాయకునకుయుద్దాత్తయుడు । ప్రౌఢవిద్వత్కవీశ్వరప్రకర
వినుత । గాఢసత్కృతివిభుడు వేంకటవిభుండు॥ ౫౪॥

తా॥ వసుమతీతి॥ వేంకటరాజు భూభారమును అనాయాసముగా ధరించుటచేత వరాహావతారమునుధరించిన శ్రీమహావిష్ణువువంటివాడు, సకలదిక్కులయందును విశేషముగా వ్యాపించిన కీర్తికలవాడగుటచేత ఘనసారరాజు అనగా కర్పూరరాజని చెప్పబడును. సర్వకాలములయందును అధికులయిన దాసులను గాపాడుటయందు కర్ణుడనగా దానకర్ణుడని చెప్పబడును. మిక్కిలి దృఢమైన బాహుప్రతాపముచేత సూర్యునికంటె నధికుడైయున్నవాడు. అధికమైననీతిగలవాడును ప్రౌఢులగు విద్వాంసులచేతను కవులచేతను పొగడబడుచున్నవాడును చక్కనికావ్యములకు నాయకుడును అయిన కొండ్రాజుతిమ్మరాజుగారి వేంకటరాజుగారు సామాన్యరాజా అని తా॥

### కథానుక్రమణిక.

వ॥ ఇట్టిలోకోత్తరయిన కభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పం
బూనిన రెట్టమతశాస్త్రంబునకు వేంకటలక్ష్మాపాలశిరోమణినధి
నాథుంజేసి తద్వంశక్రమంబభివర్ణించి తదనంతరంబ యాప్రబం
ధంబునకు ననుక్రమణియంజెట్టెదనిన వర్షాదిహేతువులగుభూజా
తపుష్పఫలత్వయు, గోవ్రజార్చనాశకునంబును, మాతలక్షణంబు
ను, పక్షిశకునంబును, గర్భలక్షణంబును, మేఘలక్షణంబును,
విద్యుల్లక్షణంబును, గర్జితలక్షణంబును, ఇంద్రచాప లక్షణంబు
ను, పరివేషలక్షణంబును, ప్రతిసూర్యాతపవాయులక్షణంబును,
గ్రహయుద్ధలక్షణంబును, బీజావాపంబును, అర్ఘ్యలక్షణంబు
ను, గ్రహలక్షణంబును, ఆకస్మికలక్షణంబును, గ్రహచారాస్త
మయోదయలక్షణంబును, గ్రహబలఫల లక్షణంబులును, గురూ
దయాబ్ద సంవత్సరఫలలక్షణంబులును, సంవత్సరాదిఫలంబును,
వివరించియుండునంద.॥ ౫౫॥

తా॥ ఇట్టిఇతి॥ ఇటువంటిలోకోత్తరగుణములు గలవాడైనరాజోత్తమునకు అభివృద్ధులు ఒకదానిమీద మరియొకటి కలుగునట్లుగా నేనుజేయుటకు పూనుకొనిన రెట్టమతశాస్త్రమునకు వేంకటరాజశ్రేష్ఠుని నాథునిగాజేసి ఆరాజేంద్రునివంశక్రమమును చక్కగా వర్ణించితిని. అటుపిమ్మట నేనుజేయబూనిన రెట్టమతశాస్త్రమునకు అనుక్రమణి

కను తెలిపెదను. ఎట్లనగా:—వర్షము మొదలుగాఁగలవి కలుగుటకుకారణములయిన వృక్షములయొక్కయును పుష్పములయొక్కయును పరీక్షగోష్ఠులనుచాయనును పూజించి చూచెడు శకునము ౨ దూతలక్షణను ౩ పక్షులశకునము ౪ గర్గ్బఋతువుల లక్షణమును ౫ మేఘములగుర్తులను ౬ మెఱుపులగుర్తులను ౭ ఉరుములగుర్తులను ౮ ఇంద్రధనుస్సులయొక్క గుర్తులను ౯ పరివేషములయొక్కగుర్తులును అనఁగా సూర్యచంద్రులచుట్టును కలుగునట్టి మండలాకారములగుర్తులును ౧౦ ప్రతిసూర్యునియొక్కయును ఎండయొక్కయును గాలియొక్కయును గుర్తులును ౧౧ గ్రహయుద్ధములగుర్తులును ౧౨ బీజములను (విత్తనములనుచల్లుట నాటుట అనునట్టికార్యములగుర్తులును ౧౩ వెలలయొక్క గురుతులును ౧౪ గ్రహముల లక్షణములును ౧౫ హఠాత్తుగా సంభవించునట్టి గుర్తులును ౧౬ గ్రహసంచారములయొక్కయునుగ్రహసమాగమములయొక్కయును గ్రహోదయములయొక్కయును గుర్తులును ౧౭ గ్రహబలములయొక్కయును ఫలములయొక్కయును గుర్తులును ౧౮ గురూదయాబ్దసంవత్సరముల ఫలములగుర్తులును౧౯ సంవత్సరాదిఫలములును ౨౦ వివరించి చెప్పఁబడును॥

సీ॥ వరుసగర్గాచార్యవర్యునిమతమున మతిశాలిహరిభట్టమతమునందు । ధరకీర్తిఘనుఁడైన ధన్యునిమతమున బ్రతిభజెన్నొందుశ్రీపతిమతమున । మేటియైనవరాహ మిహిరార్యు మతమున సన్మేఘమాలికాశాస్త్రమునను । సుచితకీర్త్యాఖ్యచేనొనరునారాయణభట్టుమతంబునఁబ్రాజ్ఞులయిన । జనులయుక్తిజ్యోతిష సారమునను। శకునచయమునగలయర్థచయము తెలిసి । కృతియొనర్చినరెట్టనిమతమునేను । వేడ్కదెనుగించెదనుమీకు వెంకటేంద్ర॥ ౪౬॥

తా॥ వరుసఇతి॥ ఓవేంకటేంద్రమహారాజా! గర్గమునివరునియభిప్రాయమును అనుసరించియును, బుద్ధిశాలియైన హరిభట్టునియభిప్రాయమును అనుసరించియును, భూమియందు కీర్తిచేత గొప్పవాఁడైనధన్యుఁడనువాని యభిప్రాయమును అనుసరించియును, బుద్ధిచాతుర్యముచేత ప్రకాశించుచున్న శ్రీపతియొక్క యభిప్రాయమును అనుసరించియును, అందఱికంటెను ఎక్కువవాఁడైన వరాహమిహిరాచార్యులమతమును అనుసరించియును, యోగ్యమైన మేఘమాలికాశాస్త్రమును అనుసరించియును, అధికమైనకీర్తిచేత ప్రకాశించుచున్న నారాయణభట్టు



యొక్క అభిప్రాయమును, పండితులయొక్క యుక్తులను బట్టియును, జ్యోతిశ్శాస్త్రసారమును అనుసరించియును, శకునశాస్త్రమును అనుసరించియును గ్రంథమునురచించిన రెట్టఁడను పండితునిమతమునననుసరించినేను తెనుగుభాషయందు గద్యపద్యాత్మకమైన కావ్యమునుఁగా రచించెదనని తా॥

గీ॥ ఎంతలోకోపకారకమెంతనిక్క । మెంతప్రత్యక్షమిదియని మెచ్చువారు । తెల్లశిరసావహింపుచు రీమతంబు । ఘనతరౌదార్యశీల వేంకటనృపాల॥ ౪౭॥

తా॥ ఎంతఇతి॥ మిగుల గొప్పయిన స్వభావమును ఆచారమును గల యోవేంకటరాజా! ఆహా! ఈశాస్త్రమెంతలోకోపకారమనియును ఎంతనిజముగానున్నదనియును ఎంతప్రత్యక్షముగా నున్నదనియును సర్వకాలములయందు పూజ్యులగువారు శ్లాఘించుచుందురని తా॥

## ✻ వృక్షపుష్పఫల లక్షణము. ✻

సీ॥ పరగనశోకంబుబ్రహ్మమేడియుబూచి కాచినసస్యసంఘముఫలించు। గపురంపుటనటులుగాయనల్లగిసె పైరాదిగాగృష్ణధాన్యములుప్రబలు। చాగుమీఱగజింతపాలయుగరివేముగాచినవ్రీహివర్గంబుమించు । వింతగాదుమికి చెట్లెంతయుగాచిన యావనాళసమృద్ధియగుసుమిగుల । నెలమినులు మోదుగులుగాయ నలరుకొఱ్ఱ। మొల్లబూచినయావాలు మొల్లమగును । రావిగాచిన జనుమును ప్రత్తివాడను । సత్యమింతయు వేంకటక్ష్మాతలేంద్ర॥ ౪౮॥

తా॥ పరగఇతి॥ ప్రసిద్ధముగా అనఁగా చక్కఁగా అశోకవృక్షమును బ్రహ్మమేడచెట్టును పుష్పించి ఫలించినయెడల సకలములయిన పైరులును చక్కగాఫలించును. కర్పూరపు అరటిచెట్లు ఫలించినయెడల నల్లగిసెమొదలుగాఁగల నల్లనిధాన్యములు చక్కఁగా వృద్ధిని పొందును. చింతచెట్లును పాలచెట్లును నల్లవేముచెట్లును చక్కఁగా కాచినయెడల వడ్లువిశేషముగా ఫలించును. తుమికిచెట్లు ఆశ్చర్యము గలుగునట్లుగాఫలించినయెడల జొన్నలు సమృద్ధిగాఫలించును. ములుమోదుగచెట్లుచక్కగాపుష్పించి ఫలించినయెడల కొఱ్ఱధాన్యము అధికముగా ఫలించును. మొల్లలనఁగామల్లెచెట్లు చక్కఁగాపూచినయెడల ఆవాలు అధికముగాఫలించును. రావిచెట్లు చక్కఁగాఫలించినయెడల ప్రత్తియును జనుమును అధికముగా ఫలించును. ఓవేంకటరాజోత్తమా! ఈవిషయములు

స్నియును నిశ్చయములకై శెట్టికొలనుమునిగా

సీ॥ వావిలిపూచిన పర్విల్లి ముత్యముల్ తిలకంబుగాచిన గలుగు వెండి।
చికణ్ణమా రేసును జెంపొందగాచిన సందండి బంగార మతిశయిల్లు।
నత్తిగాచిన దాగ్రమగ్గువయైయుండు గోళిమిగాచిన వజ్రకులము
ముమెరయు। బంధనాకముబంబూచపబబలును బవడము బ్బచ్చలి
గాచినభయముల మదు । అనటిగాచినగోజీయాలు హర్షమందు।
ధరణిబలురక్కసులుబూయ గరులుజెలగు । జాదిపుబ్బూయ
నావులుమోదమందు । ప్రధనజయసాంద్ర వేంకటరాజచంద్ర॥

తా॥ వావిలిఇతి॥ యుద్ధములయందు అధికమైన సామర్థ్యముగల యో వేంకటరాజచంద్రుండా! వావిలిచెట్లుపుష్పించి వృద్ధిని పొందినయెడల ముత్యములు అధికముగావృద్ధినిపొందును. తిలకవృక్షములు కాచిన యెడల వెండియధికముగా దొరకును. పిక్కమారేడుచెట్లు అధికముగా కాచినయెడల అక్కడక్కడ బంగారమువృద్ధినిపొందును. అత్తిచెట్లుఫలించినయెడల రాగియధికముగాదొరకును. గోళిమిడిచెట్లుఫలించెనేని వజ్రములసముదాయమువృద్ధినిపొందును. మంకెనపూవులుఅధికముగాపూచినయెడల పవడములు ఎక్కువగా దొరకును. బచ్చలిచెట్లు విశేషముగా ఫలించిన యెడల భయములు అధికములగును. అనఁగా జనులకు విశేషముగాభయముగలిగియుండుననుట. అరటిచెట్లువిశేషముగా ఫలించినయెడల గోత్రములు సంతోషమునుపొందును. బలురక్కసిచెట్లు అధికముగాపూచినయెడల ఏనుగులు విశేషముగావృద్ధినిపొందును. జేగుచెట్లు అధికముగాఫలించినయెడల ఆవులు సంతోషముగలవియైయుండునని తా॥

గీ॥ అడవితంగేడు రేలయునను ముకుసుమ । పూచెనేనియు ముదమగు
భూమిప్రజకు । నలినిబూచినద్విజులకుత్పలినిపూయ । క్షత్రియు
లకంప్రముజయము వేంకటనరేంద్ర॥ ౬౦॥

తా॥ అడవిఇతి ॥ ఓ వేంకటరాజోత్తమా! అడవితంగేడుచెట్లు ఎక్కువగాపుష్పించినయెడలను రేలచెట్లును అనపచెట్లును కుసుమచెట్లును ఎక్కువగా పుష్పించినయెడల భూలోకమునందలి మనుష్యులకు అధికముగా సంతోషముగలిగియుండును. తామరపువ్వులు విశేషముగా పుష్పించినయెడల బ్రాహ్మణులకు శుభములుగలుగును. కలువలు అధికముగా పుష్పించినయెడల క్షత్రియులకు శుభములును జయములును గలుగునని తాత్పర్య॥



గీ॥ జమ్మిచంద్రులుగాచినజాలవంట। గలుగువేములుతెస్సగాగాచెనేని।
రోగములులేక ప్రజలకుభోగమమరు । నీహారసంకాశ వేంకటమహీశ॥ ౬౧॥

తా॥ జమ్మిఇతి॥ జమ్మిచెట్లును చంద్రచెట్లును అధికముగాఫలించిన యెడల పంటలుఅధికముగా ఫలించును, వేముఅనఁగా వేపచెట్లు విశేషముగా కాయలుగలవియయ్యెనేని జనులురోగరహితులగుదురు, ఇంతయగాక ప్రజలకు భోగములు విశేషముగాఁగలిగియుండును॥

సీ॥ కనుగొనమోదుగుకాయలోగింజలుగట్టిగామూడుబూపట్టెనేని ।
క్రమమున నార్ద్రాదికార్తెలుపదునాల్గునన్నియువర్షించునవి
యెగాక । మొదటిగింజయయున్నమొదటికార్తెలయందు నడిమి
గింజయయ్యునన్నవనువృష్టి । నడిమికార్తెలయందుగడగింజయ్యుం
డినగడకార్తెలందునుగలుగువాన । లందునేగింజకఘుకొంచెమ
య్యెనేని । తబకయైయుండెనేనితత్కార్తెలందు। నల్పవర్షం
బుగురియునంద్రార్యజనులు। కాంతినిర్జితచంద్ర వేంకటనరేంద్ర॥

తా॥ కనుగొనఇతి॥ చంద్రునికాంతికంటె నధికమైనకాంతిగలయో వేంకటరాజోత్తమా! విచారించిచూడఁగా మోదుగుకాయలో మూడుగింజలుండె ఆర్ద్రకార్తెమొదలుకొని అనఁగా ఆర్ద్ర పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, అనుకార్తెలయందు చక్కఁగావర్షించుచుండును, ఇంతయుగాక ఆమూఁడుగింజలలో మొదటిగింజ గట్టిగానున్నయెడల మొదటినాలుగు కార్తెలయందును వర్షములు చక్కఁగాకురియుననియును, మధ్యయందున్న గింజగట్టిగానున్నయెడల మఖ పుబ్బ ఉత్తర హస్తఅనునట్టి కార్తెలయందు వర్షముగురియుననియును, కడపటిగింజ గట్టిదిగానున్నయెడల చిత్త స్వాతి విశాఖ అనూరాధ జ్యేష్ఠ అనునట్టి కార్తెలయందు వర్షములుచక్కఁగా కురియుననియును, ఈమూఁడుగింజలలో ఏదేగింజగట్టిదిగానుండక తాలుగింజయగునో యాకార్తెలయందు వర్షముగురియదనియును, స్వల్పమాత్రపుబీజములుండెనేని స్వల్పముగావర్షములు గురియుననియును పూర్వులగువారు చెప్పుచున్నారని తాత్పర్యము॥

సీ॥ వట్టివేళ్లయిప్పమారేడు నేరేడు మెంతిగోధుములునువడ్లునుము
యవలు। కలిసియునడవిలోగలచెట్లుగాచిన శెట్టిడల్పమనెనుబ్బధివ
ఖ్యంట । కొండిసెగాచిన రుజబాడము భూజనులకుకడమ్మిగాచినవాన

కడమయగును। జీడి గాచినక్షితిసిద్ధంబు నాగకేసరులుగాచినవాంతి
సంభవించు। బిల్వ గాయనగ్నిభీతిసంభవిల్లు వెలగ గాచిన గాలిగలిగి
యుండు । బుడము గాచినభూమిపాలకులకుదళవాయులకును
ప్రధానులకును । దళములకుజాలసన్యోన్యకలహ మొదవు । నేచి
లొద్దుగదిరి సెనపూచెనేని । పంటలల్పంబులనియెను బ్రాజ్ఞుడగుచు
నేర్పుమీఱగ శెట్టికంఠవర్పుడిలను॥ ౬౨॥

తా॥ మఱ్ఱి ఇతి॥ ఓ వేంకటరాజా! మఱ్ఱిచెట్లు, ఒద్దిచెట్లు, ఇప్ప
చెట్లు, మారేడుచెట్లు, రేగుచెట్లు మెంతి, గోధుమ, మినుము, యవ
లు, కలివిచెట్లు మొదలుగాఁగల యడవిలోనున్నచెట్లు ఫలించినయెడల
భూమియందు పంటలు తక్కువయగునని శెట్టిఁడు చెప్పెను కొండిసె చె
ట్లుఫలించిన యెడల భూలోకమునందలి మనుష్యులకందఱకును, అధిక
ముగా దుఃఖముకలుగును కడిమిచెట్లుఫలించినయెడల వర్షములు మిక్కి
లితక్కువగావర్షించును, జీడిచెట్లు విశేషముగా ఫలించినయెడల లోక
మునకుభయము అధికముగాఁగలుగును, నాగకేసరములు విశేషముగా
ఫలించినయెడల ప్రజలకువాంతులు అధికమగును, బిల్వపుచెట్లు విశేష
ముగా ఫలించినయెడల లోకమునందంతటను అగ్నిభయము మెండుగాఁ
గలిగియుండును, వెలగచెట్లు విశేషముగా ఫలించినయెడల అధికముగా
గాలిగలిగియుండును, బుడముచెట్లు ఫలించినయెడల రాజులకును సేనల
కును మంత్రులకును సేనాసముదాయములకును పరస్పరయుద్ధములు
విశేషముగాఁగలుగును, లొద్దుగచెట్లును దీరిసెపుచెట్లును విశేషముగా
పూచినయెడల పంటలుమిక్కిలి స్వల్పముగా ఫలించును, అని పండితుఁ
డగు శెట్టిఁడు చెప్పెను॥ * గోశకునలక్షణము॥

* గోశకునలక్షణము - ౨ - *

సీ॥ భక్తితోనాషాఢబహుళనవమిలను మొదలింటిజామున మొదవుగ
ములనర్చించి రెండవయామంబున నరుండుతనకోర్కెఫలియించు
ననగనపుడె। పాడియావైననుబలుమూపురముగల్గు వృషభమైనను
మందవెడలెనేని। వానలుగురియునవ్వాంగాగడు లెస్సబండుసస్యం
బులుబహువిధముల। మేదినీస్థలినఘ్యూనసమృద్ధిగలుగు। నఖిలజనులకు
నారోగ్యమతిశయిల్లు । వాంఛితార్థంబులీడేరువరుసమఱియు
నృపులకాహవనునెజాల శెట్టిడిలను॥ పంచపాది॥ ౬౩॥

తా॥ భక్తితో ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! మిక్కిలి భక్తితో ఆ



షాఢబహుళనవమియందు మొదటిజామునందు ఆవులసముదాయమును
పూజచేసిచూడఁగా రెండవజామునందు నాకోర్కెలు ఫలించునాఅని
ప్రార్థించినయెడల అట్లుప్రార్థించఁగానే పాలనుఇచ్చునట్టి యావైనను
పెద్దమూపురముగలయెద్దయినను ఆయావులమందలోనుండి బయలువెడ
లెనేని అధికముగా వర్షములుగురియును, నానావిధములగు సస్యములు
మిక్కిలివిశేషముగాఫలించును, భూమియందంతటను వెలలుసమృద్ధిగా
నుండును, సకలజనులకును దేహారోగ్యాదులు మెండుగాఁగలిగియుండు
ను, కోరినకోర్కెలన్నియును ఈడేరును, రాజులకు విశేషముగా యు
ద్ధములుకలుగును॥

ఉ॥ ఆలగమిన్నరుండుతగనర్చనచేసినవేళనెట్రన్నై । చాలగగుంటిగిడ్డి
యునుజాబిపబొందినబక్కయాత్మఖే । దాలసవృత్తినెద్దయిననా
వయినంగమిబాసివచ్చినన్ । గూలుదెవుళ్ళచేతబ్రజకుంభినివానలు
లేవుతన్మహీ। పాలుడుహానిజెందుననెబాగుగ శెట్టిపుమేదినీస్థలిన్॥

తా॥ ఆల ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! ఆవిధముగాపూజచేసిన
పిమ్మటవెంటనే ఆవులమందనుండి ఎఱ్ఱనిదేహకాంతికలదియును కుంటి
ది (లేక) గిడ్డిది (లేక) బక్కచిక్కినది మనోదుఃఖముచేత నడువఁజా
లనిదియును అయినయావుగాని ఎద్దుగాని బయలువెడలివచ్చెనేని భూమి
యందు ప్రజలురోగములచేత విశేషముగా నశించిపోవుదురు వర్షము
లుగురియవు, ఆదేశమునందలి రాజునకుహానివాటిల్లును, అని శెట్టిఁడను
శాస్త్రజ్ఞుఁడుచెప్పెనని తాత్పర్యము॥

గీ॥ వేడ్కనావులనర్చించువేళనలుపు । నెఱుపుగలగొడ్డుటావుదానెస
గమంద । వెడలెనేనియుకొద్దిగావృష్టిగురియు । రచితసత్కృత
వేంకటరాజచంద్ర॥ ౬౫॥

తా॥ వేడ్క ఇతి॥ ఓ వేంకటరాజచంద్రుఁడా! వేడుకతో ఆవులను
పూజించుసమయమందు నలుపును ఎఱుపునుగల గొడ్డుపోతావుమందలో
నుండి బయలువెడలివచ్చెనేని వర్షములు స్వల్పముగాఁగురియునని తా॥

* పక్షిశకునలక్షణము. *

క॥ వినుపైడికంటెశకునము । గనునెడగంధాక్షతములఖగముంబ్రమా
నున్ । జనులర్చింపగవలయును । వినయోజ్జ్వలతివ్రరాజవేంకట
నృపతీ॥ ౬౬॥

తా॥ వినుపైడి ఇతి ॥ వినయముచేత అధికముగాప్రకాశించుచున్న

యోతివ్రరాజ వేంకటరాజా! అలకించుము. పైడికంటెయను పక్షుల శకునమునుజూడఁదలంచినప్పుడు గంధము అక్షతలు తాంబూలములు పుష్పములు మొదలగువానిచేత పక్షిని వృక్షమునుపూజింపవలయును॥

ఉ॥ పూవులునక్షతంబులనుబొందుగదోయిటదాల్చివానకై । భావము
లోనమానవుడుప్రశ్నయొనర్పగపక్షియయ్యెడ । న్నావిరిజేసిగా
బలుకవారితవృష్టియగల్గునంద్రుగో । ప్రావలయంబునందుగవి
రాజినుతింపగవేంకటాధిపా॥ ౧౭॥

తా॥ పూవులుఇతి॥ ఓవేంకటరాజోత్తమా! పుష్పములను అక్షతలను చక్కఁగాఁ దోసిలియందుఁబెట్టుకొని వర్షమునిమిత్తమునా మనుష్యుఁడు మనస్సునందుఁ దలంచునపుడు అక్కడనేదైన నొకపక్షి బేసి గాపలికెనేని అనఁగా ఒకపర్యాయము మూడుపర్యాయములు అయిదుపర్యాయములు ఇట్లు బేసి సంఖ్యలతోఁగలిగెనేని వర్షముగలుగునని పండితులుచెప్పుదురు॥

చ॥ ఇరవుగఁబైడికంటెవసియించినపచ్చనిభ్రమానికింద శర్కరయునుపి
ట్టమాంసముప్రకాశముగానిడినంప్రసన్నమై । యరుచుఘటిల్లనా
పతగమందులనొక్కటిమ్రింగముట్టినన్ గురియునువర్షముప్పిగుల
గొబ్బునవేంకటరాజశేఖరా॥ ౧౮॥

తా॥ ఇరవుగఇతి॥ ఓవేంకటరాజశేఖరా! చక్కఁగాఁపైడికంటెని వసించినపచ్చని వృక్షముక్రింద చక్కెరను పిట్టులమాంసమును స్పష్టముగాఁగనఁబడునట్లు పెట్టిచూడఁగా నిర్మలమైనమనస్సుతో అనఁగా భయము నుమానుకొని గూపక్షివచ్చి యీ రెంటిలో నేదైనను నొకదానినిగ్రహించెనేని మిక్కిలి శీఘ్రముగా వర్షముగురియునని తాత్పర్యము॥

చ॥ ఘనముగవానకైపయిడికంటెకునర్చనసేయబోవుచోనసలకృతాం
తయాత్మమరుదాశలనాపిహగంబువచ్చితీ । ర్చినమఱిచేరినంబరగ
శీఘ్రమెవర్షమువచ్చుమెచ్చుగా । గనకమహీంద్రధైర్యబుధకల్పకత్తి
మ్మయవేంకటాధిపా॥ ౧౯॥

తా॥ ఘనముగఇతి॥ మేరుపర్వముతో సమానమైన ధైర్యముగలవాఁడవును విద్వాంసులకు కల్పవృక్షమువంటివాఁడవును అయినయోవేంకటరాజోత్తమా! వర్షముకొఱకు పైడికంటెయొక్కశకునమును చూచుటకుఁబోవునపుడు ఆగ్నేయదిక్కునుండిగాని దక్షిణదిక్కునుండిగాని ఉత్తరపుదిక్కునుండిగాని వాయవ్యదిక్కునుండిగాని ఆపైడికంటె



పక్షివచ్చితీర్చినను ఆదిక్కులయందువచ్చి సమీపముగా నిలిచినను శీఘ్రముగానే వర్షముగురియునని తా॥

చ॥ చెలువుగపక్షికర్చనము సేయగదక్కజశాఖనుండియ । ప్పలుగు
కొలంకుచేతనది పొంతతటాకము దండబావికే । వలవసియించి
యీకెలతివైఖరిపెంపగదీర్చితాజనన్ । బలిమిగవానగల్గు గుణబం
ధురవేంకటరాజశేఖరా॥ ౨౦॥

తా॥ చెలువుగఇతి॥ గుణములచేత మనోహరుఁడవైన యోవేంకటరాజోత్తమా! చక్కఁగా పక్షినిపూజించునపుడు ఆపక్షియందముగా దిద్దినట్లు రెక్కలనువిప్పుకొని మడుగువైపునకుఁగాని నదిదగ్గరకుఁగాని చెరువుసమీపముగాఁగాని బావియొద్దకుఁగాని పోయెనేని అధికముగావర్షము గలుగుననితా॥

సీ॥ మనుజుండుపక్షికర్చనచేసియున్నచో నొప్పుగానదియేర్చిఱొప్పె
నేని । కుజశాఖడిగివచ్చికూర్చున్నయామానివలపలిదిక్కునవిలిచె
నేని । మూత్రంబువిడిచినముదముతో శాంతపుదిక్కునున్నయా
దిశనువిడిచి । యన్యదిక్కునకేగి యటులుచ్చియాడిన క్షితిజంబు
నకుప్రదక్షిణముగాగ । వచ్చెనేనియువర్షంబవశ్యముగను । వచ్చు
నుఱియునుదలచినవాంఛితంబు । తెల్లజేకూరునిదితథ్యమెంచిచూ
డ । కలితకీర్తిప్రకాశ వేంకటమహీశ॥ ౨౧॥

తా॥ మనుజుండుఇతి॥ ప్రకాశించుచున్న కీర్తిగలయోవేంకటరాజా! మానవుఁడు పక్షికిపూజనుచేయునపుడు ఆపక్షి యధికముగా ఱొప్పినను అనఁగా ఆయాసపడుచున్నట్లున్నను, లేక తానున్నచెట్టుకొమ్మమీదినుండిదిగివచ్చి తానదివఱకున్నదిక్కును విడిచిపెట్టి మఱియొకదిక్కునకుపోయి రెక్కలువిచ్చి యాడినను ఆవృక్షమునకు ప్రదక్షిణాకారముగాఁదిరిగివచ్చినను తప్పక వర్షముగురియును. ఇంతయగాక సకలకోరికలును నెరవేరును. ఇదినిశ్చయమనితా॥

గీ॥ ప్రశ్నమొనరించుచోటనుపయిడికంటె । కంటిపైరాతిపైనీరు రెం
టనిడిన । వానియండంబులొగిబేసియైనజాల । వానగలదని రెట్టదు
బూనిపలికె॥ ౨౨॥

తా॥ ప్రశ్నఇతి॥ ప్రశ్నముచేయునట్టి స్థలమునందు పైడికంటె కంటిమీదను రాతిమీదను ఉదకమును విడువఁగా అయుదకముమొక్కయండములు మూడుగాఁనయినను, లేక పైడికంటె గూటిలోవాని

గ్రుడ్లు జేసిసంఖ్యగానున్నను వర్షముగురియునని తా॥

చ॥ పనివడివానకైనరుడు ప్రశ్నయొనర్పగబక్షియుండునో। చనునో
యటంచునున్నతరుశాఖనునుండినవామభాగమం। దెనయగజేష్ట
జేసినమహీజముదాపటికేగినంగనుం। గొనసురిగుడ్లునైనమరికుంభి
నిరెట్టడువానలేదనెన్॥ ౨౩॥

తా॥ పనివడిఇతి॥ ఓవేంకటరాజోత్తమా! ప్రయత్నముతోవా నకొలకుఁగా మానవుఁడు ప్రశ్నమునుజేయునపుఁడు చెట్టుమీద పక్షి యుండునో లేదోయని తలఁచుకొనుచుండఁగా ఆచెట్టుమీదనున్న పక్షి తానున్నశాఖను విడిచి వామభాగమునసున్న కొమ్మమీఁదికిఁ బోయినను ఆవృక్షమును విడిచి యవతలకుఁబోయినను కళ్ళను ఎట్టిగాఁజేసినను వర్ష ముగురియదని పండితుఁడగురెట్టఁడు చెప్పెనని తా॥

మ॥ స్థిరసౌభాగ్యనిదానదానజితరాధేయాంబగస్వర్థిఖేచర।గీర్వాణ
మణీఘృణాఘనఘనక్షత్రక్రియారక్షద। క్షరిపుర్తిక్షితకీర్తిహారమ
హీమాత్రస్థైకసంపన్నని। స్ఫురధైర్యాధికళాధురంధరధరాపు
త్రీశసేవాక్రియా॥ ౨౪॥

తా॥ స్థిరఇతి॥ శాశ్వతమైన యదృష్టములు గలవాఁడా! దాన ముచేత జయించినకర్ణుఁడుగలవాఁడా! అనఁగా కర్ణునికంటె అధికము గాదానముచేయువాఁడా! దయాదిగుణముచేత దేవతలను చిరస్కరిం చుచున్నవాఁడా! అధికముగా ప్రజాపరిపాలనాదికమును జేయువాఁడా! శత్రువులకీర్తినిహరించువాఁడా! మాహాత్మ్యముచేత పరులసంపదనుపా రదోలినవాఁడా! ప్రకాశించుచున్న ధైర్యాదికళలను సంపూర్ణముగధరిం చినవాఁడా! సీతారాముని పూజించుటయందు ప్రియముగలవాఁడా! అని తాత్పర్యము॥

మా లి ని.

మృగపతినిభశౌర్యా మేదినీచక్రధుర్యా। నగధరనుతిశీలా నంది
తార్థిసుఖేలా। దిగధిపసదృశౌజాధీరతాహ్వయరాజా। సుగుణగ
ణకలాపాసూర్యవంశప్రదీపా॥ ౨౫॥

తా॥ మృగఇతి॥ సింహముయొక్క పరాక్రమమువంటి పరాక్ర మముగలవాఁడా! భూచక్రమును ధరించినవాఁడా! శ్రీకృష్ణుని స్తోత్రము చేయునట్టి స్వభావముగలవాఁడా! యాచకులను సంతోషపఱచువాఁ డా! దిక్పాలకులయొక్క తేజస్సువంటి తేజస్సుగలవాఁడా! ధైర్యగుణ



ముగలవాఁడా! సద్గుణములుగలవాఁడా! సూర్యవంశమును ప్రకాశింపఁ జేయువాఁడా! ఓవేంకటమహారాజా! అని తా॥

గద్య॥ ఇదిశ్రీమదొంటిమిట్టరఘువీరకృపాలబ్ధ సారసారస్వత ధుర్యా
య్యలురాజవంశసంభవాయ్యలాఖ్యకవిద్వయ ప్రణీతంబగు
రెట్టమతశాస్త్రంబునందు ప్రథమాశ్వాసము.

గద్య॥ ఇదిఇతి॥ ఒంటిమిట్ట రఘువీరదేవునియొక్క కృపాకటా క్షముచేత పొందఁబడిన శ్రేష్ఠమైన విద్యావైశద్యముగలవాఁడును అయ్య లురాజవంశమునందు బుట్టిన యయ్యలనియెడు సిద్ధుకవులచేతను రచిం పఁబడిన రెట్టమతశాస్త్రమునందు మొదటియాశ్వాసము ముగిసెను.

శ్రీరస్తు.

# రెట్టమతశాస్త్రము

## ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీమదహోబిలనృహరి। స్వామిదయాలబ్ధనిత్యసామ్రాజ్యరమా।
ధామనిరంతరజయవి। ద్యామలకొండ్రాజవేంకటాద్రినరేంద్రా॥

తా॥ శ్రీమదఇతి॥ సంపదలను కలుగఁజేయునట్టి యహోబిలన రసింహదేవునియొక్క దయచేత పొందఁబడిన శాశ్వతమైన సామ్రాజ్య లక్ష్మిగలవాఁడవును సర్వకాలములయందును జయముగలవాఁడవును విద్య లచేత నిర్మలమైనవాఁడవును అయిన కొండ్రాజు వేంకటాద్రి రాజోత్త మా! అని తా॥

ప్రజాప్రశ్నలక్షణము.

క॥ విరులయినఫలములయినను।బరువడినక్షతలనయినబట్టుకనగుచున్।
సరసులువానకునడిగిన। విరివిగవర్షంబుగురియువేంకటనృపతీ॥

తా॥ విరులఇతి॥ పుష్పములనయినను పండ్లను అయినను అక్షత లను అయినను చేతితోఁబట్టుకొనినవ్వుచు సరసులగు జనులువచ్చి ప్రశ్న

మునఅడిగిరేని ఓ వేంకటరాజోత్తమా! విశేషముగా వర్షముగురియునని తాత్పర్యము॥

క॥ చరణద్వయంబుగరమున। ధరియించుచునైనజలము దాటుచునయి
నన్ । సరసులువానకునడిగిన । విరివిగవర్షంబుగురియు వేంకటనృ
పతీ॥ ౩॥

తా॥ చరణఇతి॥ ఓ వేంకటరాజా! హస్తముచేత రెండుపాదములను బట్టుకొనుచునయినను ఉదకమును దాటిపోవుచునయినను వర్షముగురియునా? అనియడిగినయెడల విశేషముగా వర్షము కురియునని తాత్పర్య॥

క॥ ధరగొడుగుబట్టియయినను। సురుచిరమగుగొడుగునీడజూచుచున
యినన్। సరసులువానకునడిగిన । విరివిగవర్షంబుగురియు వేంకట
నృపతీ॥ ౪॥

తా॥ ధరఇతి॥ ఓ వేంకటరాజా! గొడుగును పట్టుకొనినైననుచక్కఁగా గొడుగునీడను చూచుచునయినను రసికులగు మానవులు వర్షముగురియునా అనియడిగినయెడల చక్కఁగా వర్షము వర్షించును అని తాత్పర్యము॥

గీ॥ ముసుకుజెట్టుకయించుకముసుగుదెఱచి । గడపదాటుచుగంఠంబు
గడుగునపుడు । వచ్చునెవానయనినను వసుధవృష్టి । గలుగునని
యొక్కమతము వేంకటనరేంద్ర॥ ౫॥

తా॥ ముసుకుఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! ముసుకును వైచుకొని కొంచెముగా ఆముసుకును తెరచిపెట్టుకొనినైనను వాకిటిగడపను దాటుచునయినను కంఠశుద్ధినిచేసికొనుచునయినను భూమియందువర్షముగురియునా? అని యడిగినయెడల విశేషముగావర్షముకురియునని కొందఱు చెప్పుదురని తా॥

చ॥ జనులముదంబుసంఘటిల శాస్త్రవిధిజ్ఞునినానవచ్చునా। యనుసమ
యంబునన్ ఘటమునందొకడక్కడనీళ్లుజల్లుచు । న్ననుదడకోక
బిందుతోఁతిన య్యెడవర్షముచ్చునంద్రుసద్వినయకలాపతిమ్మఘ
న వేంకటభూపనృపాలశేఖరా॥ ౬॥

తా॥ జనులఇతి॥ చక్కనివినయమునకు ఆభరణమువంటి వాఁడవైన తిమ్మరాజ వేంకటరాజోత్తమా! లోకములోని మనుష్యులకుసంతోషముగలుగునట్లుగా వర్షమువచ్చునా అని శాస్త్రమును దెలిసినవాని



యొద్దకుఁబోయి యడుగునట్టి సమయమునందు దగ్గరిగా ఎవఁడైననొకఁడు కుండలోనినీళ్ళను చల్లుచున్నను, తడివస్త్రమును ఎవడైనను సమీపమునందు నిలిచియుండి పిండినను పండితులగువారు వర్షమువచ్చునని తాత్పర్యము॥

సీ॥ చక్కెరయయినను మక్కువతోడుతబచ్చనియాకైనబప్పులయిన। శ్రీ
గంధమును సరసీరుహంబయినను గాయలైనను మాంసఖండమయి
న। గరమొప్పఫలములగరములధరియించికడువాంఛవానకునడిగె
నేని। వర్షంబుగురియునవశ్యంబుమఱియును నలువొందనిర్మలగుణము
లతోడ । నూరికినిబోయియున్నట్టినారుమగుడి । వత్తురేయనియడి
గినవారువేగ! వత్తురనిపల్కుదురు శాస్త్రవాదులెల్ల । విమలగు
ణసాంద్రకొండ్రాజువేంకటేంద్ర॥ ౭॥

తా॥ చక్కెరఇతి॥ నిర్మలములయిన గుణములుగలవాఁడా! కొండ్రాజుగారి వేంకటరాజోత్తమా! వర్షమునుగురించి ప్రశ్నసుఅడిగినకాలమునందు చక్కెరను అయినను పచ్చనియాకునైనను మాంసపుముక్కనైనను పప్పులనుఅయినను మంచిగంధమును అయినను తామరపుష్పమును అయినను గాయలనుఅయినను ఫలములనుఅయినను చేతియందుఁ బట్టుకొనియుండెనేని ముఖ్యముగా వర్షముకురియును ఇప్పుడు చెప్పబడిన వస్తువులుసమీపమునందుండఁగానైనను అడుగవచ్చినవానియొద్దనుండఁగానైనను గ్రామాంతరమునకుఁ బోయినవారువత్తురా? అనియడిగినయెడల అవశ్యముగావత్తురని తాత్పర్యము॥

చ॥ అనలసమీరరాత్రిచరయామ్యదిశాస్థలులందునుండియా। ననమటు
తెల్లజేసుకమనంబునఖేదముపుట్టగాబటం । బును వెనుజాఱవైచల
తబొందగవానలువచ్చునేయనన్ । దనివిగవర్షముల్గురియుధా
రుణి వేంకటరాజశేఖరా॥ ౮॥

తా॥ అనలఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! ఆగ్నేయదిక్కునందును వాయువ్యదిక్కునందును నిఋతిదిక్కునందును దక్షిణపుదిక్కునందును నివసించి ముఖమును విస్పష్టముగాకనఁబరచుచులేక మొగము వెలవెలపోవుచుండఁగా మనస్సునందు దుఃఖముగలుగఁగా పైఁబట్ట వెనుకకు జారుచుండఁగా వణకుచువచ్చి వర్షములుగురియునా? అనియడిగినయెడల వర్షము అధికముగాగురియునని తాత్పర్యము॥

క॥ మడువుననీటం జెలువున । గడువేడుకనిలిచివానగలదేయనినన్ ।

జడిబట్టిగురియువర్షము। విమపక వేంకటనృపాలవిమతవిఫాలా॥

తా॥ మడువునఇతి॥ శత్రువులనునశింపఁజేయునట్టి యోవేంకట రాజోత్తమా! మడుగునందును నీటియందును చెలువునందును మిక్కిలి వేడుకతోనిలిచియుండి వర్షములుగలవాయని యడిగినయెడల జడిబట్టి అనఁగా ముసురుపట్టి వర్షములుగురియునని తాత్పర్యము॥

గీ॥ కాల్వదోనబావిగొంచెముగాజలంబు। గలుగునెడనిల్చివర్షంబు
గలదెయనిన। వసుధమీదనుదగుపాటివానవచ్చు।విక్రమోపేంద్ర
కొండ్రాజువేంకటేన్ద్ర॥ ౧౦॥

తా॥ కాల్వఇతి॥ పరాక్రమమునందు దేవేంద్రునివంటి కొండ్రాజు వేంకటేంద్రరాజోత్తమా! కాలువయందును దోనయందును బావియందును కొంచెముగా నీళ్లుగలస్థలమునందును నిలిచియుండి వర్షముగురియునాఅని యడిగినయెడల స్వల్పముగా వర్షముగురియునని తా॥

సీ॥ చెలమచెరువకొద్దిజలమున్నతావునపాడిగానీళ్ళున్నవోడికలను।
బచ్చనిమ్రాకులపజ్జబాల్గలచెట్లచెంగటవాగులచెంతనిలిచి। పెద
వులుదడపుచుభీతిమైవడుకుచుదొరకొనివానలుదొడ్డుగాగ। గల
దాలేదోయనికాంక్షతోనడిగినగురియువర్షముకడుకొంచెముగను।
దప్పదీమాటమేదినీతలమునందు। ననుచురెట్టడువివరించెనతుల
మతిని। సరససల్లాపభానువంశప్రదీప। విబుధజనగణ్యవేంకట
విభువరేణ్య॥ ౧౧॥

తా॥ చెలమఇతి॥ సరసముగమాటలాడువాఁడవును సూర్యవంశమును వృద్ధిపొందించువాఁడవును, విద్వాంసులచేత గొనియాడఁబడుచున్నవాఁడవును అయిన యోవేంకటరాజోత్తమా! చెలమదగ్గరను, కొద్దిగానీళ్లున్నతావునందును మితముగానీళ్లుకలిగియున్న వళ్లయందును పచ్చనిచెట్లుక్రిందను పాలున్నచెట్లదగ్గరను వాగులయొద్దనను నిలిచియుండి పెదవులనుదడపుచు భయముచేతవణకుచు ప్రయత్నించి అధికముగా వర్షములుగురియునా? గురియవాఅని యడిగినయెడల వర్షము మిక్కిలికొంచెముగాఁగురియును, భూలోకమునందీ మాటతప్పదని తాత్పర్యము॥

మ॥ అలదైవజ్ఞునిజేరివానగలదేయంచుజనుల్వేడువే। ళలనొక్కండు
నునొక్కచోటగరవాలంబూనిఝుళ్పించుచు। న్నలిసంబాడను
జేయుచున్ననగుచున్నంబాయసాన్నంబుగుం। డలలోనింపుచునుం
డినన్గలడువేడ్కంవృష్టిభూపాలకా॥ ౧౨॥



తా॥ అలఇతి॥ ఓరాజోత్తమా! జ్యోతిష్కునిదగ్గరకుఁబోయి వర్షముగలదాయని జనులుఅడుగునప్పుడు ఎవఁడైననొక్కచోటనిలిచి కరవాలమును అనఁగా ఖడ్గమునుచేతఁబట్టుకొని బెదరించుచున్నను తిరుగుచున్నను నవ్వుచున్నను క్షీరాన్నమునుఅనఁగా పాయసాన్నమును కుండలోనింపుచున్నను వర్షముగురియునని తాత్పర్యము॥

చ॥ తెలివొనగూడవానగలదేయనువేళలగొందఱచ్చటన్। సలిలము
ప్రుక్కిలించుకతృషన్జలమానిననీరుద్రొక్కినం। బాలుపుగబంకమం
టినసుమాత్రముచేయుచునున్నవర్షముల్। గలవుసమృద్ధిగానుక
వికల్పకవెంటరాజశేఖరా॥ ౧౩॥

తా॥ తెలివొఇతి॥ చక్కనికవీశ్వరులకు కల్పవృక్షమువంటి యోవేంకటరాజోత్తమా! వర్షముగురియునాఅని ప్రశ్నమునుఅడుగునపుడు కొంతమంది అక్కడనుదకమును పుక్కిలించుచున్నను దప్పిచేతదాహము నుద్రాగినను ఉదకములో అడుగువేసినను అనఁగా ఉదకమునుద్రొక్కినను బంకమట్టిని మెదపుట మొదలగుపనులుచేయుచున్నను సమృద్ధిగా వర్షములుగురియును॥

చ॥ కలుగునెవానయంచునడుగన్జనువేళగజంబుగుక్షిలో। సలిలము
బల్మితుండమునసారుకుమీదికిజల్లుచున్నగ। ప్పలగుమిగూసెనేని
ప్రతిభాస్కరుడప్పుడెపశ్చిమంబునన్। బొలిచినవర్షముల్గురియు
ఘోరనవెంకటరాజశేఖరా॥ ౧౪॥

తా॥ కలుగునెఇతి॥ ఓవేంకటరాజోత్తమా! వర్షముగురియునా? అనిప్రశ్నమును అడుగఁబోయిన సమయమందు ఏనుగుకడుపునిండునట్లు ఉదకమును ద్రాగితుండముతో ఉదకమును పైకిచల్లుచున్నను కప్పలసముదాయము బెకబెకయనియరచినను ఎదురుగానున్న సూర్యుఁడుఅప్పుడే పడమటిదిక్కునఁ గనఁబడినను శీఘ్రముగా వర్షములుగురియును॥

చ॥ వలయునునిప్పులుప్పునుకవాడినతీగయుశీతలోల్ముకం। బులుమ
ఱియుప్పుకప్పెరయుబొగ్గులునాదిగనెన్మిదింటిలో। పలనొకటైన
హస్తమునఁబట్టుకవానలువచ్చునేయనన్। గలుగనువృష్టియప్పు
డనెగట్టిగరెట్టడుదిట్టడైమహీన్॥ ౧౫॥

తా॥ వలయునుఇతి॥ చేపలనుపట్టునట్టివలనునిప్పులు ఉప్పుకవాడినతీగ చల్లనిదారవులు ఉప్పులకప్పెరబొగ్గు మొదలుగాఁగల యెనిమిది వస్తువులలో నొక్కదానినిచేతఁబట్టుకొని వర్షములువచ్చునాఅని యడిగి

నయెడల వర్షముగురియదని రెట్టండను పండితుండు దృఢముగా చెప్పెనని తాత్పర్యము॥

—* గర్భోత్పత్తిలక్షణము. *—

సీ॥ ఎండలు ప్రబలుట యులివిలుటయు సూర్యు పరివేషమున బండి పారినట్లు
గజిబిల్లుటయు మఱి ఘనము గాను రుముటమంచు గాలియు నుమ్మ
గించుటయును । సన్నపువానయు బలియును నివి పదివివరింప వర్ష
ధాతువులు మఱియు । నధికాతపము వాయువహిమాంశు పరిధి
యు మేఘనిర్ఘోషంబు మెఱయుటయును । ననగనివి పంచధాతు
వులంద్రు కొంద । ఱట్టిధాతువు లెసగిన నధికముగను । వృష్టి గురియు
ను బహుసస్యవితతులెల్ల । జాలఫలియించు వేంకటక్ష్మాతలేంద్ర॥

తా॥ ఎండలు ఇతి॥ ఎండలు అధికమగుట భూమి బద్దలగుట, సూర్యునిచుట్టును గుడికట్టుట, బండిపారినట్లు ఉరుముట, ఇంకను అధికముగా నురుముట, మంచుగాలి గలుగుట, ఉమ్మగించుట, సన్నని వానకురియుట, చలిపట్టుట, అనునవి పదియును దశధాతువులనంబడును, ఇవి వర్షధాతువులనంబడును, మఱియును, అధికముగా ఎండగలుగుట, అధికముగా వాయువు కలుగుట, గుడికట్టుట, ఉరుము, మెఱుపు, అనునయిదును పంచధాతువులనంబడును, ఈధాతువులు అధికమైనయెడల వర్షముగురియును, సకలసస్యములును అనంగా అన్నిపైరులును చక్కంగా ఫలించును॥

సీ॥ దినరాజు మూలఋక్షమునకు వచ్చినయాది గను సప్తమంబైన దినము
నందు । నెన్నంగ దొంబదియేడవ దినమున బరివేషమెసగిన బరగ బ
దియు । మూడవవాసరంబున నూటముప్పదియేడవ దినమున నింద్ర
ధనువు । దనరిన పదునెన్మిదవ నాడును నూటయెన్మిదవ దివసంబున దనరు
తఱుకు । గనిన నలువదియేడవ దినమువాన । నూటనలుబదియేడవ
నాట మొగులు । జెలగెనేని యు గర్భంబు నిలుచుటకును । లక్షణంబ
ది వేంకటేశాతలేంద్ర॥ ౧౭॥

తా॥ ఓ వేంకటరాజోత్తమా! సూర్యుండు మూలానక్షత్రమునందు ప్రవేశించినది మొదలుకొని ఏడవదినమునందు ౯౭ తొంబదియేడవ దినమునందును పరివేషము కలిగినను అనంగా సూర్యునిచుట్టును గుడికట్టినను ౧౩ పదిమూడవదినమందును ౧౩౭ నూటముప్పదేడవదినమునందును ఇంద్రధనుస్సు కలిగినను ౧౮ పదునెన్మిదవదినమునందును నూటయెనిమిదవదినమునందును మెరుములు గలిగినను ౪౭ నలుబదియేడవదినమునందు



వర్షము గలిగినను ౧౪౭ నూటనలుబదియేడవదినమందు మబ్బువేసినను మేఘములకు గర్భము నిలిచెనని చెప్పుటకు తగినగుర్తులని యెరుగవలయును॥

క॥ తగు మూలతారయాదిగ । మృగశిరయుండను కగర్భరుతువులగుం
దా । మృగశీర్షము మొదలుగ ధర నోగి వానలు వచ్చు వేంకటోర్వీర
మణా॥ ౧౮॥

తా॥ తగు ఇతి॥ ఓ వేంకటరాజా! మూలానక్షత్రము మొదలుకొని మృగశీర్షానక్షత్రమువఱకును సూర్యుండు సంచరించునట్టి కాలము గర్భఋతువులనంబడును. మృగశీర్షానక్షత్రము మొదలుకొని భూమియందు వర్షములు గురియుచుండునని తా॥

సీ॥ పరికింప బ్రథమ గర్భర్తు లగ్నంబున । గ్రూరగ్రహంబులు గూడియు
న్న । నుదయించుచుండిన నొనరజూచుచునున్న । గుజభానులిరువురు
గూడియున్న । దొలగక నవియె చంద్రునిగూడియుండిన నా వేళను
త్పాతమనగబడును । నాదిగర్భమున రెండవభాగమున దద్గ్రహం
బులుండిన గర్భమలరియుండు । గణనమీఱ తృతీయభాగమునను న్న
నరయనీ మూడుభాగంబులందునున్న । బోవు దద్గర్భమీక్రమంబున
నెవెల్ల । దారలకు జూడుమనె రెట్టధన్యుడిలను॥ ౧౯॥

తా॥ పరికింప ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! మొదటిదగు గర్భఋతువు యొక్క లగ్నమునందు అనంగా సూర్యుండు మూలాలగ్నమునందు ప్రవేశించిన కాలమునందలి లగ్నములో పాపగ్రహములు గూడియున్నను, పాపగ్రహములు ఉదయించుచున్నను పాపగ్రహముల వృష్టికలిగియున్నను సూర్యుండును అంగారకుండును కూడియున్నను ఆసూర్యకుజులు చంద్రునితోంగూడియున్నను ఆవేళయు త్పాతపువేళయని చెప్పంబడును. ఆదిగర్భమునందు రెండవభాగమున ఆగ్రహము లుండిన యెడల గర్భము నిలిచియుండును. లెక్కయతిశయించునట్లుగా మూడవభాగమునందు మొదటిభాగమునందున్నట్లు పాపగ్రహములున్నయెడల గర్భము పోవును. ఈవిధముగా నక్షత్రములకు చూడుమని పండితుండగు రెట్టండు చెప్పెను॥

క॥ తరణి ధనుర్మకరంబుల । జరియించిన నడగియుండు జలదము మెఱు
పుల । హరిచాపము లును గలిగిన । విరివిగ గర్భర్తువల రు వేంకట
నృపతీ॥ ౨౦॥

తా॥ తరణి ఇతి॥ సూర్యుండు ధనుర్మకరములయందు సంచరించు

నప్పుడు మెరుపును ఉరుమును ఇంద్రధనుస్సును మబ్బునువిశేషముగాగలి గియుండిన యెడల గర్భముకుఫుచెడక చక్కగా ప్రకాశించుచుండునని తాత్పర్యము॥

గీ॥ ఒనరుఘటమీనములశని యుండునపుడు। ధనదదిశ మారుతము మేఘ
ములు మెఱుపులు। గలిగెనేనియు గర్భర్తు వలయునంద్రు। వెంకటనృ
పాలసంతతవినయశీల॥ ౨౧॥

తా॥ ఒనరుఇతి॥ సర్వకాలములయందును వినయ స్వభావముగ లయో వేంకటరాజా! కుంభమీనములయందు శనిసంచరించునపుడు ఉత్తరపుదిక్కునందు గాలియును మబ్బులును మెఱుపులును గలిగినయెడల గర్భముకుఫుకావలయునని పెద్దలగువారు చెప్పుదురని తా॥

గీ॥ మేషవృషభంబులనుబద్మ మిత్రుడున్న। మెఱుపుపరివేషమునువా
నయురుమునింద్ర। ధనువు మేఘంబుగలిగినదగఫలించు। గర్భరు
తువుర్విమీద వెంకటనృపాల॥ ౨౨॥

తా॥ మేషఇతి॥ ఓవేంకటరాజా! మేషవృషభములయందు సూర్యుడున్నకాలమునందు మెఱుము పరివేషము వర్షము ఉరుము ఇంద్రధనుస్సు మేఘము అనునవి కలిగినయెడల చక్కగా ఫలించుననియును ఇదియే గర్భముతువనియును తా॥

గీ॥ మిథునకర్కాటములనునమ్మిహిరుడున్న। వానగురిసినమఱి పునర్వ
సువునందు। వర్షమేసగినబంటలువఱలుమహిని। వేంకటనరేంద్ర
సత్కళావిజితచంద్ర॥ ౨౩॥

తా॥ మిథునఇతి ॥ చక్కని దేహకాంత్యాదులచేత చంద్రునిజయించిన యోవేంకటరాజా! మిథునకర్కాటరాసులయందు సూర్యుడుండగా వర్షములు గురిసినను మఱియును పునర్వసూనక్షత్రమునందు సూర్యుడుండగా వర్షముగురిసినను భూమియందు పంటలు అధికముగా గురియునని తాత్పర్య॥

సీ॥ సింహకన్యలయందు శీతాంశుడున్నను వానలుగురియును పఱలు
బంట। యలతులావృశ్చికములయందు నినుడున్నగొద్దిగవానలుగు
రియుచుండు। హీనంబులగుబంట లెంతమింటపోలాలు తపనుం
డువృశ్చికధనువులందు। దనరంగనాదశధాతువులుండిన గర్ణాట
కమునసస్యలముపరిట। సొరిదిదశధాతువులునిట్లుచూడగర్భ। మ
మరినసునుచాలతారకమాదిగాగ। నెఱసినఱినూటతొంబదినిమి



దిదినముల। వృష్టిగురియునుగొండ్రాజువేంకటేంద్ర॥ ౨౪॥

తా॥ సింహఇతి॥ సింహరాశియందును కన్యారాశియందునుచంద్రుడుండగా వర్షములుగురిసినయెడల పంటలు అధికముగా ఫలించును. తులావృశ్చికములయందు సూర్యుడుండగా వర్షములు గురిసినయెడల పంటలుహీనములగును. సూర్యుడు ధనుస్సునందును వృశ్చికమునందును ఉండగా పదిధాతువులను గలిగినయెడల కర్ణాటకదేశమునందుపంటలు అధికమగును. పదిధాతువులును గలిగియున్నయెడల మూలానక్షత్రమునందు గర్భధారణమయినది మొదలుకొని ౧౯౫ నూటతొంబదెనిమిదవదినములకు వర్షముగురియునని తా॥

గీ॥ తలచిచూడనట్టిదశధాతువులునుగ। లిగినను గ్రహములు లేకయు
న్న। నాఱునెలలమీద నాఱువాళ్ళకువాన। గురియు వెంకటాద్రిన
రవరేణ్య॥ ౨౫॥

తా॥ తలచిఇతి॥ ఓవేంకటరాజా! ఆలోచించి చూడనటువంటి పదిధాతువులును గలిగియున్నను గ్రహములు లేకపోయినను ఆఱునెలలమీద నాఱుదినములకు వర్షముగురియునని తా॥

క॥ ధరమార్గశీర్షమునదు। ప్పరవానయుపౌషమునను వాతాతప
ముల్। బెరసినముందరవర్షము। గురియు వేంకటనరేంద్రగు
రునయసాంద్రా॥ ౨౬॥

తా॥ ధరఇతి॥ అధికమైననీతిగలవాడా! మార్గశీర్షమునందు వర్షమును పుష్యమాసమునందు గాలియును వర్షమునుగురిసినయెడల ముందరవర్షములు గురియునని తా॥

సీ॥ అలమార్గశీర్షంబునందాదిదినమున నెలవంకరేఖలునింగియందు।
నుండనాపున్నమనుఱుమును మేఘంబు మెఱుపునుండిననాడె మిహి
రచంద్రు। లలఘుప్రకాశులై యలరినగలుగుమీ దటవానసమృద్ధి
గాగ। నాకృష్ణపక్షమునందలిపాడ్యమి తెలిరేఖలునుమించిదిదివిని
నమరి। గురియుబంచమియూలోనగొప్పవాన। యయ్యమావా
స్యస్వాతిశశాంకుడున్న। గలుగుముందటనాశ్లేషకార్తెయందు। వృ
ష్టికొండ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥ ౨౭॥

తా॥ అలఇతి॥ ఓకొండ్రాజుగారి వేంకటరాజా! మార్గశీర్షశుద్ధపాడ్యమియందు చంద్రునికళ ఆకాశమునందు చక్కగా కనబడినను మార్గశీర్షశుద్ధపున్నమయందు ఉఱుము మెఱుపు మేఘములను నవిక

లిగియుండి యానాటిపగటియందు సూర్యప్రకాశమును రాత్రియందు చంద్రప్రకాశమును చక్కగా కలిగియుండెనేని మీదటిసంవత్సరమునం దు వర్షములు అధికముగా గురియును. ఆమార్గశీర్ష కృష్ణపక్షమునందలి పాడ్యమియందు తెల్లనిరేఖలు చక్కగా అంతరిక్షమునందు అమరియున్న యెను, ఆమార్గశీర్ష బహుళ అమావాస్యయందుఁగాని ఆయమావాస్య కుల్లోపలఁగాని మంచివర్షముగురిసినను ఆశ్లేషకార్తెయందు స్వాతీన క్షత్రమునందు చంద్రుఁడుండఁగా గొప్పదగు వర్షముగురియునని తా॥

క॥ భువిపౌషశుద్ధసప్తమి। బవనమునుంచుఱుముమంకుబర్వినవర్షం।
బవిరళముగగురియుజుమీ। యిపిధగతిఁదిమ్మరాజువెంకటన్నపతీ॥

తా॥ భువిఇతి॥ ఓతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! పుష్య శుద్ధపంచమినాడు గాలిమంచు ఉరుము మెరుపు అనునవి అధికముగావ్యా పించినయెడల మీదటిసంవత్సరమునందు అధికముగా వర్షముగురియు నని తాత్పర్య॥

గీ॥ పౌషమునరోహిణినిజాలపరిధిగట్టి। మంచుగలిగిన నాషాఢమా
సమునను। వృష్టిగురియును ధాత్రిసంతుష్టిగాగ। విభవదేవేంద్ర
కొండ్రాజువేంకటేంద్ర॥ ౨౯॥

తా॥ పౌషముఇతి॥ దేవేంద్రునియొక్క సంపదవంటి సంపదగ లయోకొండ్రాజుగారి వేంకటరాజోత్తమా! పుష్యమాసమునందలి రో హిణీనక్షత్రమునందు పరివేషముగలిగినను గట్టిమంచు కురిసినను ఆషాఢ మాసమునందు లోకమంతయును సంతోషమును పొందునట్లు అధికము గావర్షముగురియునని తా॥

చ॥ పొలుపుగఁబౌషమాసమున బున్నమయాదిగసప్తవాసరం। బుల
నలధాతువుల్పరిసముజ్జ్వలలీలదనర్చునేనిభూ। వలయములోనమి
దటనవశ్యమువానలుగల్గియుండునై। రులుఫలియించు ధాన్యగుస
మృద్ధియుగల్గును వేంకటాధిపా॥ ౩౦॥

తా॥ పొలుపుగ ఇతి॥ ఓవేంకటరాజశ్రేష్ఠుఁడా! పుష్యశుద్ధపున్న మమొదలుకొని యేడుదినములయందు ఇదివఱకుఁ జెప్పఁబడిన పదిధాతు వులును(అనఁగా ఈయాశ్వాసములోని పదునారవపద్యమునందు చెప్పఁ బడినదశధాతువులును) అంతటను అధికముగాకలిగి స్పష్టముగా ప్రకా శించెనేని మీదటిసంవత్సరమునందు భూలోకమునందంతటను సంతోష ముగలుగునట్లు వానలువిశేషించి వర్షములుగురియును పంటలు అధిక



ముగాఁ పండును; సకలసంపదలును అభివృద్ధిని పొందియుండును॥

గీ॥ పౌషమాసశుద్ధపౌర్ణమినాడు తే। సంజకడనుమంచుసంఘటిలిన। బం
టగలుగుజాలపరగ కర్ణాటభూమి। పతతిమ్మరాజువేంకటేంద్ర॥ ౩౧॥

తా॥ పౌషఇతి॥ పుష్యశుద్ధపూర్ణిమనాటిసాయంకాలమందు మం చుకురిసెనేని కర్ణాటదేశాధిపతియైన యోతిమ్మరాజుగారి వేంకటరాజా! మీదటిసంవత్సరమునందు అధికముగా వర్షములుగురియునని తాత్పర్య॥

గీ॥ పౌషబహుళాష్టమినిస్వాతిబరగువేళ। గర్జితముమించుమంచును
గలిగెనేని। జెలగుమలనాటబంటలు గలుగుగాని। వినుముకొం
డ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥ ౩౨॥

తా॥ పౌషఇతి॥ పుష్యబహుళ అష్టమినాడు స్వాతీనక్షత్రముగల సమయమునందు మెరుపు ఉరుముమంచు అనునవికలిగెనేని కొండ్రాజు తిమ్మరాజుగారి యోవేంకటరాజోత్తమా! మీదటిసంవత్సరమునందు అ ధికముగా పంటలుగలుగును॥

సీ॥ అలజ్యేష్ఠమాసంబునందాదిదివసంబు మొదలుగాబదిదినములకును నా
న। గురిసినకాతఁకాలగురియదు వర్షంబులొండెడ గురియకయుండు
డ్లెనేని। శ్యామవర్ణమునెఱ్ఱచాయయు మఱియును వరుసఛ్ఛాం
డురగౌరవర్ణముగను। గనుపట్టి మేఘసంఘంబులునడచినజగతీను
రులన్ప్రభుల్నొచ్చి। శూద్రవృత్తిజరింతురుత్కోణప్రజలు।
సంతతంబునుముగులక్లేశములచేత। భువినిపీడింపబడుదురుభూసగ
జ్జాల్లుననియెకెట్టనసకలవిఖ్యాతనుగను॥ ౩౩॥

తా॥ అలఇతి॥ జ్యేష్ఠమాసమునందలి మొదటిదినము మొదలుకొని అనఁగా జ్యేష్ఠశుక్లపాడ్యమి మొదలుకొని పదిదినములకును వర్షముగు రిసినయెడల తక్కినకార్తెలయందు వర్షములు గురియవు, ఆదినములయం దు వర్షముగురియక ఆకాశము నల్లగనుండినను ఎఱ్ఱగనుండినను గౌరవర్ణ మును తెల్లనివర్ణమునుగల మేఘములు ఆకాశమునందు నడచినయెడల రాజులు అధికముగా నొచ్చిపోదురు, లోకమునందలి ప్రజలందఱును అ నాచారవృత్తితో సంచరింతురు, మఱియును లోకములోని సకలజనులు ను మిక్కిలిదుఃఖములచేత పీడింపఁబడుదురని తాత్పర్యము॥

—※ మేఘలక్షణము. ※—

చ॥ మఱియు మేఘమండలంబు మధువర్ణాంగమైన కలశాంబులచే
తనొత్తురు ననినెత్తురుమండలంబనఁబరగు గట్టిమధువర్ణమేఘము

బు పంచదశయోజన విస్తీర్ణంబైయుండునంచు ద్రోణపరిమితవర్షంబు గురియు కపిలంబగు సేసువర్షంబు ముమ్మండలంబునం బగు సవిద్వాదశయోజనవిస్తారంబు యుండునందును వాయువుప్రధానంబయిన వర్షంబుసంభవించునని గొందఱుబలుకుదురు, గర్భధారణసమయంబున మేఘంబుమధువర్ణంబై యుండెనేని యవగ్రహకృత్యంబుగలిగి యుండెనేని ఖండవర్షంబగు గ్రహావక్రత్వంబులేనియెడనామేఘంబుద్రోణసంఖ్యంబువర్షించు, ద్రోణసంఖ్యయెట్టిదనబడియాఱు మానికెలొక్కతూమును నానాల్గు ద్రోణంబనంబడు, గ్రహబలంబుగలిగెనేని వర్షంబుగురియు రాజులేనిరాష్ట్రంబునుంబోలె గ్రహబలంబులేకున్నయెడల వర్షంబు గలుగ నేరదు॥ ౩౪॥

తా॥ ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! ఇంకను చెప్పెదను, వినుము మేఘమండలము కల్లుయొక్క వర్ణమువంటి వర్ణముగలవయ్యెనేని రాజులు మొదలగు వారందఱును కలహములచేత చెడిపోదురు, అటువంటి మేఘమండలము నెత్తురుమండలమని చెప్పబడును, అట్లుమధువర్ణముగల మేఘమండలము పదునైదు ఆమడలవిశాలముగలదైయుండును, అట్టి మేఘమండలము ద్రోణపరిమితమయిన అనఁగా నాలుగుతూములవర్షముగురియును కపిలవర్ణముగల మేఘమండలము వాయుమండలమని చెప్పఁబడును అదిపదిరెండామడలవెడల్పుగలది, గాలిముఖ్యమైయుండెనేని వర్షముకలుగునని కొందఱుచెప్పుదురు, గర్భముతుకాలమునందు మేఘము కల్లుయొక్క వర్ణమువంటి వర్ణముగలదైనను అవగ్రహదోషము కలిగినను ఖండవర్షములుగురియును, గ్రహములకు వక్రగతులు కలుగనియెడల మేఘములు ద్రోణపరితమగు అనఁగా నాలుగుతూముల వర్షముగురియును, ద్రోణమనుదాని పరిమాణమును వివరించిచెప్పెదను, ఎట్లనిన:— పదునాఱుమానికెలు ఒక్కతూముఅనఁబడును, అటువంటితూములు నాల్గుద్రోణమని చెప్పఁబడును, గ్రహములకు బలముగలిగియున్నయెడల వర్షముగురియును, గ్రహములకు బలములేనియెడల రాజులేనిరాజ్యమువలె దేశమంతయును నానావిధదుఃఖములుగలదై చెడిపోవును, భూమియందుఁ గొంచెముగనైనను వర్షములుగురియవు॥

మఱియు మేఘలక్షణం బెట్టిదనిన.

క॥ జలదము లేనుఁగువలెనిలచి । నలుదిక్కులయందు నుండుకున నల్లగనున్నన్ ।
బొలుపుగవానలుగురియును । విలసత్ప్రతిభాకలాప వేంకట భూపా॥ ౩౫॥

తా॥ జలదఇతి॥ ప్రకాశించుచున్నబుద్ధి చాతుర్యములుగల యో వేంకటరాజోత్తమా! మేఘములు ఏనుఁగులవలె నాలుగుదిక్కులయందును నల్లనివర్ణములుగలవై గలిగియుండెనేని చక్కగవిశేషించి వర్షములుగురియునని తాత్పర్యము॥

క॥ మందగతిమొగులుమృగముల । యందంబునగరులరీతినలమొయిలుండక । గ్రందుకొనిమెలగువర్షం । బందముగావచ్చు వేంకటాధిపవర్యా॥ ౩౬॥

తా॥ మందఇతి॥ ఓ వేంకటరాజా! మేఘములు మందగమనములుగలవై మృగములవలెను ఏనుఁగులవలెను అందముగా నడుచుచున్నయెడల చక్కగావర్షముగురియునని తాత్పర్యము॥

క॥ తళుకుతళుకునఁ మెరయగ । నలగగనముగప్పతెల్లనగు మేఘములా । స్థలిగలయగవర్షించును । హరిబలకొండ్రాజువేంకటాధిపతిలకా॥ ౩౭॥

తా॥ తళుకుఇతి॥ సింహముయొక్క బలమువంటిబలముగలయో కొండ్రాజుగారి వేంకటరాజా! తళుకుతళుకుమని మెరయునపుడు ఆమెరుములకాంతులచేత నల్లనివగు మేఘములు తెల్లనికాంతులు గలవయ్యెనేని భూలోకమునందు అపరిమితముగా వర్షములుగురియునని తా॥

చ॥ అమరగనిట్టిసిలవిశదాంబుధరంబులలోనె ఉంగుతా । సముదవలె దాసనంబువిరిమాడ్కిరహించినయేనిరాజమే। ఘములసంజ్ఞనొందియవిగంగయువింధ్యముమేరుభూమివర్షముగురియుఁ । ధరాస్థలినిజంబిదితిమ్మయవేంకటాధిపా॥ ౩౮॥

తా॥ అమరగఇతి॥ ఓ తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! ముక్కిలినల్లనివగు మేఘములయందు రాగియొక్క వర్ణమువంటి వర్ణముగల మెరుములుగలిగినను దాసానిపువ్వుయొక్క వర్ణమువంటి వర్ణముగల మేఘములనిచెప్పఁబడును, అట్టిమేఘములు గంగానదియును వింధ్యపర్వతమును మేరుపర్వతమునుగల దేశములయందు అనఁగా సకలదేశములయందును అపరిమితమగు వర్షములుగురియును, ఈమాటలునిజమని తాత్పర్యము॥

గీ॥ అగ్గివన్నెలమేఘంబునందుగొప్ప । మెఱపుమెఱసినమొగులుసమ్మ

ద్రిగాగ । వింధ్యమునసుండి గౌతమి వెలుగులగు । వృష్టికొండ్రా
జుతిమ్మయ వేంకటేంద॥ ౩౯॥

తా॥ అగ్ని ఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! నల్లని మేఘములయందు నిప్పులవంటి మేఘములుగలిగినయెడల వింధ్యపర్వతమును గోదావరియునుగల దేశమునందు విశేషముగా వర్షము గురియునని తాత్పర్యము॥

చ॥ నలినమురీతినుండెడుఘనంబుగణింపగవిప్రజాతియిం । పలరగనె
త్తైనమొగులారయక్షత్రియజాతియంతయుక్ । నలువగునట్టివా
రిదములాలవజాతిసటంబ్రునకోవిమల్ । బలరిపుభోగసంతతక్ర
పానిధితిమ్మయ వేంకటాధిపా॥ ౪౦॥

తా॥ నలినఇతి। తామరవర్ణముగలదైన మేఘము బ్రాహ్మణజాతి మేఘమని చెప్పబడును, మిక్కిలి యెఱ్ఱనివగు మేఘములు క్షత్రియజాతి మేఘములని చెప్పబడును, నల్లనివర్ణముగల మేఘము శూద్రజాతిమేఘమనబడును, బలముగల శత్రువులయొక్క భోగముల పరంపరలయందు దయగలవాడవు అనగా శత్రువులయొక్క భోగములనుగూడ నశింపజేయనివాడవు అయిన యోతిమ్మరాజుగారి వేంకటరాజా! ఈవిధముగా మేఘములజాతులను విద్వాంసులగువారు నిరూపించి చెప్పుదురు॥

గీ॥ వసుధవర్షించుపుష్కలావర్తకంబు । లనెడుజలదంబులద్భుతంబా
వహిల్లు । ఖండవర్షంబులితర మేఘములుగురియు । ధీరజనగణ్య
వేంకటాధిపవరేణ్య॥ ౪౧॥

తా॥ వసుధఇతి॥ ధైర్యముగలజనులలో శ్రేష్ఠుడవైన యోవేంకటరాజోత్తమా! పుష్కలావర్తమనియెడు మేఘము మిక్కిలియద్భుతముగా వర్షించును, ఇతర మేఘములు ఖండవర్షము గురియును॥

సీ॥ మఱియుచామరంబులచందంబున కొలంకులయందంబున చెఱువు
లచెలువంబున మంచంబుల చందంబునకుంభి కుంభంబులబాగున
మొసళ్ళజోకను వెండికొండలరీతిని సింహంబులభాతిని గోపురం
బులయేపున చంద్రబింబంబులచొప్పున శృంగారవనంబుల కర
ణిదేవవిమానంబుల సరణిగొడుగులపడువున కత్తులచాడ్పునరా
క్షసులమాడ్కినికుంజరంబులపోల్కిని వృషభంబులవిధంబున శం
ఖంబుల సోయగంబునభాసిల్లు మేఘంబులువర్షించునదియును
గాక॥ ౪౨॥



తా॥ మఱియుఇతి॥ ఓరాజోత్తమా! వింజామరములవలెను మడుగులవిధముగను చెరువులపోలికను మంచములరీతిని ఏనుగులకుంభములవలెను మొసళ్ళవలెను వెండికొండలవలెను సింహములవలెను గోపురములవలెను చంద్రమండలములవలెను ఉద్యానవనములవలెను దేవతలయొక్క విమానములవలెను గొడుగులవలెను కత్తులవలెను రాక్షసులవలెను ఏనుగులవలెను ఎద్దులవలెను శంఖములవలెను ప్రకాశించునట్టి మేఘములు చక్కగావర్షించును॥

గీ॥ కాకినక్కకోతికాలినకొండకుం। దేలుమోటుమాకుశూలమెలుగు।
విడిచిపోయినిండ్లవడువునమొగులున్న । వృష్టికొంచెమనియె రెట్ట
డిలము॥ ౪౩॥

తా॥ కాకిఇతి॥ ఓవేంకటరాజోత్తమా! కాకివలెను నక్కవలెను కోతివలెను కాలిపోయినకొండవలెను కుందేలువలెను మొండిచెట్టువలెను శూలమను నాయుధమువలెను బంటివలెను విరిగిపోయినగృహమువలెను మేఘములుండెనేని వర్షములు స్వల్పముగాకురియునని పండితుండగు రెట్టడుచెప్పెను॥

గీ॥ క్రొత్తగోరోజనంబింద్రగోపపురువు । కటికనెత్తురుయింగిలీకమం
లవన్న । నలరుమొగులున్నవానలేదనియె రెట్ట । డఖిలశాస్త్రా
ర్థవిదులెల్లనభినుతింప॥ ౪౪॥

తా॥ క్రొత్తఇతి॥ ఓవేంకటరాజోత్తమా! క్రొత్తగోరోజనమువలెను ఇంద్రగోపపురుగువలెను కటికరక్తమువలెను ఇంద్రగోపపురుగువలెను కటికరక్తమువలెను ఇంగిలీకమువలెను మేఘములు ఎఱ్ఱనివర్ణములుగలవయ్యేనేని సర్వశాస్త్రములను జదివినపండితులు పొగడునట్టుగా గొప్పవాడగు రెట్టడువర్షము గురియదనిచెప్పెను॥

సీ॥ అరుణమేఘంబుననల్పమైయున్నట్టితుంపరవానయే పెంపులేదు। మె
అపుగాగన్పింప మేఘముల్గొండలమీద రేవునుమాపు మేయుచు
న్న । వర్షముల్ గురియునువరసతో వాయవ్యదిశయందునీశాన్య
దిక్కునందు । మేఘంబులుండగ మెఱపుతోనుండినగలుగునువృష్టి
యగ్గలముగాగ । నెంచిచూడఁగధాత్రిలోనిదివరాహ । మిహిర
మతమంత్రముకోవిదుల్మిహిర తేజ । ధీరకొండలతిమ్మపార్థివకుమార । జన్యజయసాంద్ర వేంకటక్ష్మాతలేంద్ర॥ ౪౫॥

తా॥ అరుణఇతి॥ సూర్యునియొక్క తేజస్సువంటి తేజస్సుగల

వాఁడవును ధైర్యముగలవాఁడవును కొండ్రాజుగారి తిమ్మరాజుగారిపుత్త్రుఁడవును అధికముగా యుద్ధములయందు జయముగలవాఁడవును అయిన ఓ వేంకటరాజోత్తమా! ఎఱ్ఱనివర్ణముగల మేఘమునకడు స్వల్పమైన తుంపరులుగలిగియున్నయెడల అధికముగా వర్షముగురియదు, మెఱుపులుగల మేఘములు కొండమీద పొద్దుటిపూటను మాపటిపూటను మేఘములుమేయుచున్నయెడల వర్షములు అధికముగాగురియును, వాయువ్యపుదిక్కునందును ఈశాన్యపుదిక్కునందును మెఱుపులతోఁగూడిన మేఘములున్నయెడల అధికముగా వర్షముగురియును, ఇదియంతయునువరాహమిహిరునిమతమునుగా పెద్దలుచెప్పుచున్నారు॥

గీ॥ భానుఁడుండంగఁదూర్పునపశ్చిమమున । మెరసినను పైడివన్నెకమే
ఘమున్న । వానగురియునుధరణినవ్వారిగాఁగ । తిమ్మభూపాల
వేంకటాద్రిక్షితీంద్ర॥ ౪౬॥

తా॥ భానుఇతి॥ ఓతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! సూర్యుఁడుఉండఁగా తూర్పుదిక్కునందును పశ్చిమదిక్కునందును మెరుపులుగలిగినను మేఘములు బంగారపువర్ణములుగలవైయున్నను అధికముగా వానకురియునని తాత్పర్యము॥

క॥ పెనుమఱ్ఱిమ్రానురీతిని । గనుపట్టినమొగులుమీదకాంచనవర్ణం।
బొనరినమేఘముదోఁచిన। వినువానయువచ్చుమిగులవేంకటనృపతీ॥

తా॥ పెనుమఱ్ఱిఇతి॥ ఓవేంకటరాజోత్తమా ! మేఘములుపెద్దమఱ్ఱిచెట్టుయొక్క యాకారమువంటి యాకారముగలవై యాకాశమునందుఁగనఁబడుచుండఁగా మేఘములు బంగారపువర్ణములు గలవైయుండెనేని అధికముగా వర్షములుగురియునని తాత్పర్యము॥

వ॥ పూర్వాషాఢ, ౧౩-ద్రోణంబులుగురిశినపంటలుగలుగు - అందు
కడమన్నైయుండు, ఉత్తరాషాఢ- ౧౨ - ద్రోణంబులుగురిసినవరి
పంటలుగలుగు - వెలిపైరులల్పంబులగు - చోరబాధలుగలుగు-
శ్రవణనక్షత్రంబునమొదలనే- ౧౪ - ద్రోణంబులుగురిసినబ్రాహ్మ
ణహానియగు, రాజన్యులకక్కడక్కడనన్యోన్యకలహంబులు ఘటి
ల్లు-ధనిష్ఠ , ౧౬ - ద్రోణంబులుగురిసినతటాకంబులకు భయంబు
వాటిల్లు - శతతార - ౧౪ - ద్రోణంబులుగురిసినయాలకదుపులు
మేలుగాబాలుపితుకు, పునర్వసువున - ౨౦ - ద్రోణంబులుగురిసిన
భూమినిసస్యంబులుజెలంగు రోగంబులునుంగలహంబులునుంగలిగి



యుండు, పుష్యంబున - ౧౭ - ద్రోణంబులుగురిసినభూనాథుల
కువ్యాధులుసంభవించు-వసుధావలయంబుదుర్భిక్షరహితంబైయొప్పుం
చు, ఆశ్లేష - ౧౩ - ద్రోణంబులుగురిసినవ్యాకులత్వంబుబొందక
ప్రజలుసంతసంబునబ్రవర్తిల్లుదురు, బాలకులుప్రమోదంబునవ
ర్ధిల్లుదురు- మఖ - ౨౦ - ద్రోణంబులుగురిసినప్రజలుభయరహి
తులై - దేవపితృపూజాతత్పరులై చెలంగుదురు పుబ్బ - ౨౩- ద్రో
ణంబులుగురిసినజనులుసద్వినయసంపన్నులై జెలంగుదురు, ఉత్త
ర ౨౭ - ద్రోణంబులుగురిసినభూభుజులునుప్రజలును, సుఖవసతి
జీవింతురు, హస్త - ౧౬ - ద్రోణంబులుగురిసిభూసురులురాజ
వరులు ధర్మప్రవర్తులై దేజరిల్లుదురు చిత్తనధికంబుగామారుతం
బువీచిన భయంబులుద్భవిల్లు - స్వాతి - ౧౦ - ద్రోణంబులుగురి
సినభూప్రజలుసుఖస్థితెనుండుదురు - విశాఖ - ౧౦ - ద్రోణంబు
లుగురిసినభూసురులు - రాజులుస్వధర్మప్రవర్తకులగుదురు, అ
నూరాధ - ౧౪ - ద్రోణంబులుగురిసినరాజులచేరాజ్యంబులుపా
లింపంబడియొప్పు, జ్యేష్ఠ - ౧౭ - ద్రోణంబులుగురిసినచోరభ
యంబులుగలిగి పంటలపరిమితంబైయుండు - మరణంబులగ్గలం
బగు - మూల - ౧౪ - ద్రోణంబులుగురిసినరాజులు దుర్జనులై
తిరుగుదురు- ప్రజలకాపదలొదవునని రెట్టండునిశ్చయించె॥ ౪౭॥

తా॥ పూర్వాషాఢఇతి॥ పూర్వాషాఢయందు పదమూఁడుద్రోణములవర్షముగురిసినయెడల పంటలు అధికముగాఁగలుగును, అంతకుతక్కువగా వర్షముగురిసినయెడల పంటలుతక్కువయగును, ఉత్తరాషాఢానక్షత్రమునందు పదిరెండుద్రోణములపరిమితిగల వర్షముగురిసినయెడల వడ్లుఅధికముగాఫలించును, పైరపంటలు అల్పములగును, దొంగలబాధలుమెండుగానగును, శ్రవణనక్షత్రముయొక్క మొదటిభాగమునందు పదునాల్గుద్రోణముల పరిమితిగల వర్షముగురిసినయెడల బ్రాహ్మణులకు కీడుకలుగును, అక్కడక్కడఅనఁగా, కొన్నిస్థలములయందు రాజులు అన్యోన్యకలహములుగలవారైయుందురు, ధనిష్ఠయందుపదునారుద్రోణములవర్షము గురిసినయెడల చెరువులకుభయముగలుగును అనఁగా చెరువులకట్టలు తెగిపోవును, శతభిషానక్షత్రమునందు పదునాల్గుద్రోణముల పరిమితిగల వర్షముగురిసినయెడల ఆవులు విశేషముగాపాలను ఇచ్చును, పునర్వసుకార్తెయందు ఇరువది ద్రోణములపరిమితిగల వర్షము

గురిసినయెడల భూమియందంతటను సస్యములువిశేషముగాపెరిగి పంటలు అధికముగాఫలించును, వ్యాధులునుజగడములును విశేషముగాఁగలిగియుండును. పుష్యమీనక్షత్రమునందు అనఁగా పుష్యమికార్తెయందు ఏడు ద్రోణముల పరిమితిగల వర్షము గురిసినయెడల రాజులకు విశేషముగా రోగములుగలుగుచుండును, భూలోకమునందు దేనికికఱవులేకయుండును, ఆశ్లేషకార్తికయందు పదమూడు ద్రోణములపరిమితిగల వర్షముగురిసినయెడల వ్యాకులత్వమునుపొందక అనఁగా ఏవిఘ్నములయిన వ్యసనములునులేక ప్రజలుసంతోషముగలవారైయుందురు, బాలురుసంతోషము వృద్ధిసిపొందుచుందురు. మఖకార్తెయందు ఇరువదిద్రోణముల పరిమితిగల వర్షముగురిసినయెడల జనులందఱును భయములేనివారై దేవతలను పూజించుచును బ్రాహ్మణులనుగూడ పూజించుచు సుఖముగలవారైయుందురు, హస్తకార్తెయందు పదియారుద్రోణముల వర్షముగురిసినయెడల బ్రాహ్మణులును రాజులును ధర్మముగాసంచరించుచు మిక్కిలి ప్రకాశముగలవారైయుందురు, చిత్తకార్తెయందు అధికముగా గాలికొట్టినయెడల లోకములో అందఱికిని భయముకలిగియుండును, స్వాతి, కార్తెయందు పదిద్రోణములపరిమితిగల వర్షముకురిసినయెడల లోకములోని మనుష్యులందఱును సుఖముగలవారైయుందురు. విశాఖకార్తెయందు పదిద్రోణముల వర్షముగురిసినయెడల బ్రాహ్మణులును రాజులును దేవతాధర్మములయందు ప్రవర్తించినవారగుదురు, అనూరాధకార్తెయందు పదునాల్గుద్రోణముల పరిమితిగల వర్షముగురిసినయెడల రాజులచేతరాజ్యము చక్కఁగపాలింపఁబడును, జ్యేష్ఠకార్తెయందు పదియేడుద్రోణములపరిమితిగల వర్షముగురిసినయెడల దొంగలవలన భయమధికమగును, ఇంతయగాక పంటలుఅపరిమితముగాఫలించును, లోకమునందంతటను మరణములు అధికములగును, మూలకార్తెయందు పదునాల్గుద్రోణములపరిమితిగల వర్షముగురిసెనేని రాజులుదుర్జనస్వభావముగలవారై సంచరింతురు, ఇంతయగాక ప్రజలకుఆపదలు విశేషముగాఁగలుగును అని రెట్టఁడుచెప్పెను॥

— * విద్యుల్లక్షణము. * —

సీ॥ పంచరత్నంబులమించుజూపట్టునజనసంతతికిసంతసంబుగలు
గు। నేనువన్నెలునుబ్రత్యేకమైమెరసినవాయువువిసరునువానమి
నగ। యెఱ్ఱనిమెరుపయ్యెనేనివర్షమువచ్చుకలహంబుబుట్టు భూ



తలమునందుఅలనెఱ్ఱమెఱుపులోనపరంజిచాయలుగనుపింపవానలు
గలుగుదలప । దిరిసెనపూమొట్టములకప్పుమురీతిపున్నమ
చాడుముచందురునిలీల । మెరసెనేనియువానలుబుగులప్రబలు ।
భూజనంబులపరితుష్టిబొందుసకల । గుణవిచక్షణలొప్పుసద్గుణు
లకవని। కవిజనచకోరచంద్ర వేంకటనరేంద్ర॥ ౪౯॥

తా॥ పంచఇతి॥ అయిదువిధములగు రత్నములకాంతులుగల మెరుపులుగనఁబడెనేని జనులసముదాయమునకు సంతోషముగలుగును, ఐయిదువిధములయిన రంగులును మెరుపులయందు వేరువేరుగాఁగనఁబడెనేని వానయును గాలియును అధికమగును, ఎఱ్ఱనివర్ణములుగల మెరుపులుగలిగెనేని వర్షమువిశేషముగావచ్చును, భూలోకమునందు కలహము అతిశయించును, ఎఱ్ఱనిమెరుపులో బంగారపుచాయఁగనఁబడెనేని వానలు అధికముగాగురియును, మెరుపులయందుదిరిసెన పూలకాంతియయినను మునగచెట్టుయొక్క పూలకాంతియయినను పున్నమనాఁడుదయించుచున్న చంద్రునికాంతియైనను కలిగెనేని వానలు అధికముగా ప్రకాశించును, లోకములోని వారందఱును సంతోషమునుపొందుదురు, సకలసుగుణములునుగలుగును, పండితజనమనియెడు చాతకపుపక్షిసముదాయమునకు చంద్రునివంటివాఁడవైన యోవేంకటరాజోత్తమా! ఈవిధములనియును మెరుపులయందు చక్కఁగాపరిశీలింపవలయును॥

గీ॥ పొంగుతెఱగునభసితంబుపోల్కి మెఱుపు । గానుపించినతడవును
గలుగువాన । మిన్నునలమించునెత్తురువన్నెనైన । కలహమా
ననెరెట్టనకవివరుండు॥ ౫౦॥

తా॥ పొంగుఇతి॥ మెఱుపుయొక్కవర్ణము పొంగువలెను భస్మమువలెను గలిగియున్నను వర్షము విశేషముగాగురియును మెరుపులు నెత్తురువన్నెకలవైయుండెనేని కలహములు అతిశయించునని తాత్పర్యము॥

క॥ జ్వలనయమనిరుతిమరుతా। శలమెఱసినవానలేదుసరవినిపరది। క్కు
ల మెఱువవానగురియును। విలసితమతితిమ్మరాజవేంకటనృపతీ॥ ౫౧॥

తా॥ జ్వలనఇతి॥ ప్రకాశించుచున్న బుద్ధివైభవముగల యోవేంకటరాజా! ఆగ్నేయదిక్కునందును దక్షిణపుదిక్కునందును నైఋతిదిక్కునందును వాయువ్యదిక్కునందును మెరుపులుగలిగినయెడల వానలు గురియవు, పశ్చిమదిక్కునందును ఉత్తరపుదిక్కునందును ఈశాన్యపుదిక్కునందును తూర్పుదిక్కునందును మెఱుములు గలిగినయెడల అధిక

ముగా వర్షించునని తాత్పర్యము॥

గీ॥ కపిలవర్ణంబు మెఱుపున గాలివిసరు । నెఱుకుడగు నెఱ్ఱ మెఱుపున
నెండగాయు । తెలిమెఱుంగున నోరపొనుగలదు వాన । వినుపస
పుఛాయ మెఱుపున వేంకటేంద్ర॥ ౫౨॥

తా॥ కపిలఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! మెరుపువర్ణమునందు కపిలవర్ణము కలిగినయెడల గాలి యధికముగా కొట్టును, ఎఱ్ఱని మెరుముల యందు తెల్లనివర్ణము కలిగియుండెనేని ఎండలు అధికముగా గాయును, మెరుములయందు పచ్చనిఛాయ గలిగియున్నయెడల వర్షము అధికమగును॥

—* గర్జితలక్షణము. *—

ఉ॥ పారెడుబండి మ్రోతగతి పందులు చెల్వుగ కొప్పు రీతి వే । సారక
గార్ధభంబరచు జాడను ఘంటల నాదమున్ కైవడిన్ । వారకతో ముకుం
డల రవంబుగతిం స్తనితంబు పర్విలన్ । ధారుణి వానలేదని యొధన్యు
డు రెట్టమ ప్రాజ్ఞులెన్నగన్॥ ౫౩॥

తా॥ పరుగెత్తుచున్న బండియొక్క మోతగలయురుములుం గలిగినను పందులు రొప్పినవిధముగ ఉరుములుం గలిగినను గాడిదె యరచినపుడు కలిగినధ్వనివంటి ధ్వనిగలయురుములు గలిగినను గంటలయొక్క ధ్వనివంటి ధ్వనిగల యురుములుం గలిగినను కుండలు తోమునపుడు కలిగినధ్వనివంటి ధ్వనిగల యురుములుం గలిగినను వర్షము గురియదని రెట్టడనునట్టి పండితుండు చెప్పెనని తాత్పర్యము॥

—* ఇంద్రధనుర్లక్షణము. *—

సీ॥ వానకాలమున భాస్వంతుం డుగ్రుంగిన వెనుక చీకటిపడ్డ వేళయందు । వాయుదిక్కున నగ్నివర్ణంబుతో నగభేదిచాపము గానుపించెనేని
యావర్ణమున నేసుధాంశుమండలమున్న మహిమండలంబున మాన
వులును! క్షితినాథులును కారుచిచ్చు చే గూలుదు రద్భుతంబడర నా
హరిధనుస్సు । పచ్చనైయున్న ప్రజలకు బాధపుట్టు । తెల్లనైయు
న్న జెడు సర్వదేశములును । పూనియీ కడుదాక కమానవెపుడు।
ననిమె రెట్టడు సకలవిద్యావిదుండు॥ ౫౪॥

తా॥ వర్షాకాలమందు సూర్యాస్తమయమైనపిమ్మట చీకటికలుగునట్టిసమయమునందు వాయవ్యదిక్కునందు ఎఱ్ఱనివాయుగలిగిన యింద్రధనుస్సుపుట్టినను చంద్రమండలముకూడ అటువంటివర్ణమే కలదైయున్నను భూలోకమునందలి ప్రజలును రాజులును కారుచిచ్చుచేత నశించి



పోదురు, ఆశ్చర్యముగా ఇంద్రధనుస్సు పచ్చనివర్ణముగలదైయున్నయెడల మనుష్యులకు బాధకలుగును, తెల్లనివర్ణముగలదైయున్నయెడల సర్వదేశములు చెడిపోవునుఅని సకలశాస్త్రములను దెలసిన రెట్టడు చెప్పెనని తాత్పర్యము॥

గీ॥ పసుపుపచ్చయాకుపచ్చనల్పును దెల్పు । మెరుపువన్నెయలమహేం
ద్రచాప । ముండమొగులునట్లునున్న పంటలుగల్గు । వినుముతిమ్మ
రాజు వేంకటేంద్ర॥ ౫౫॥

తా॥ పసుపుఇతి॥ ఓ తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! పసుపుపచ్చనికాంతియును ఆకుపచ్చనికాంతియును నలుపువర్ణమును తెల్లనికాంతియును ఎఱ్ఱనికాంతియును గల యింద్రధనుస్సు నల్లనిమేఘమునందు గల్గెనేని పంటలు అధికముగా ఫలించును చక్కగా వర్షములు గురియును అని తాత్పర్యము॥

క॥ హరిహయచాపము నిశియం। దరుదుగ నేదిక్కు దోచె నాదిక్కు ప్రజ
ల్ । వెరవు చెడిపోదురనియును । గురుతుగ రెట్టడు సమస్తకోవిదు
లెంచన్॥ ౫౬॥

తా॥ హరిహయఇతి॥ ఇంద్రధనుస్సు రాత్రులయందే దిక్కునం గనంబడునో యాదిక్కునందలి ప్రజలు చెడిపోదురని పండితుండగు రెట్టండు చెప్పెనని తాత్పర్యము॥

క॥ దొరకొని రాతిరి వరుషము । గురియగ పురుహూతధనువు కువలయ
బంధుం । డరుణమగు మెరుపు దోచిన । ధరణీశులు నొత్తురనియె
తగ రెట్టడిలన్॥ ౫౭॥

తా॥ దొరకొనిఇతి॥ అధికముగా రాత్రియందు వర్షములు గురిసినను ఆవర్షములో ఇంద్రధనుస్సును చంద్రుండును ఎఱ్ఱని మెరుపును కనంబడినయెడల రాజులు నొచ్చిపోదురని తాత్పర్యము॥

గీ॥ పగలు వర్షింప మెరుపు జూపట్టి యింద్ర । ధనువు పశ్చిమమునను దం
డిదక్షిణాశ । దనక దూర్పుననుండియుత్తరపుదిశకు । గదసినను
మేలు ప్రజలకు వెంకటనరేంద్ర॥ ౫౮॥

తా॥ పగలుఇతి॥ పగటియందు వర్షించుచుండగా మెరుపులు కనంబడి యింద్రధనుస్సు పశ్చిమదిక్కువఱకును కనంబడినను తూర్పుదిక్కునందు ఉత్తరపుదిక్కువఱకును కనంబడినను లోకములోని ప్రజలకు నానావిధములయిన శుభములు గలుగునని తాత్పర్యము॥

—* పరివేషలక్షణం *—

క॥ వావిరి జ్యేష్ఠాషాఢ।శ్రావణములఁ గొఱ ముపచుఱుచక్రీటిబోడముల్।
లేవనె వానలు రెట్టం।డీపసుధతి మాసమార్యు లెల్లరు వొగడన్॥ ౫౯॥

తా॥ వావిరి ఇతి॥ క్రమముగా జ్యేష్ఠాషాఢశ్రావణమాసముల యందు ఇంద్రధనుస్సు పశ్చిమదిక్కునందు కలిగిన యెడల వానలు లేవని రెట్టఁడు సకలవిద్వాంసులును పొగడునట్లుగా చెప్పెనని తాత్పర్యము॥

చ॥ వెలయఁగ సూర్యచంద్రపరివేషములచ్చపుపైడిచాయలన్। బలుప
గు వానకాలమున బర్విన వర్షము వచ్చు నింపుసొం। పలరగ నన్యకాల
మున నైన నుపుట్టును రాచకార్యముల్।కలుషవిదూర తిమ్మమహిశాం
తుని వెంకటరాజుశేఖరా॥ ౬౦॥

తా॥ వెలయఁగ ఇతి॥ పాపరహితుఁడవును తిమ్మరాజవంశస్థుఁడవును అయిన యో వెంకటరాజోత్తమా! వర్షాకాలమునందలి పగళ్ళయందు సూర్యచంద్రపరివేషములు బంగారపుచాయగలవై యుండెనేని చక్కగా వర్షము గురియును, ఇతరకాలమునందు ఈవిధముగాఁ గల్గెనేని రాజవిద్వరములు గలుగును॥

క॥ ఇనశశిపరివేషంబులు। ఘనరహితములగుచు వానకాలములందుం।
గనుపట్టిన కలలోనను।విను వానలు లేవు నిజము వెంకటనృపతీ॥ ౬౧॥

తా॥ ఇన ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! వానకాలములయందు మేఘములు లేని సమయమందు సూర్యచంద్రపరివేషములు గనఁబడిన యెడల స్వప్నములోఁ గూడ వర్షములు లేవని తాత్పర్యము॥

క॥ ప్రావృట్కాలమునను మేఘా। ఘనావళితో గూడ శశికిని హిమాంశు
నకున్। భావింప పరిధులుండిన। వేవేగమె వానగురియు వెంకట
నృపతీ॥ ౬౨॥

తా॥ ప్రావృట్ ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! వర్షాకాలమునందు మేఘములు విశేషముగాఁ గలిగియుండెనేని అతిశీఘ్రముగా వర్షములు గురియునని తాత్పర్యము॥

గీ॥ వానతఱిని చంద్రవనజబాంధవులకు। రెండుమూడు పరిధులుండె
నేని। వానగల్గు లెస్స వాన లేకుండిన। నృపులు నొత్తురనియె రెట్ట
ఘనుడు॥ ౬౩॥

తా॥ వాన ఇతి॥ వర్షాకాలమునందు సూర్యచంద్రులచుట్టును రెండుమూడు పరివేషములు గలిగియుండెనేని అధికముగా శీఘ్రకాలములో వర్షములు గురియును, అట్లు గురియకపోయెనేని రాజులు శీఘ్రకాలములో నొచ్చిపోదురని తాత్పర్యము॥



ఉ॥ ఎంతయు వానకాలమున హేళికి జుక్కలకెల్ల ఱేనికిన్। వింతగ రెం
డుమూడు పరివేషములొద్దెస గానుపించినన్। రంతులు గాంత రా
దిశధరావరు రాపరిధుల్ సితప్రభా। వంతములయ్యెనేని మఱి వర్ష
ము లేదనె రెట్టడిమ్మహిన్॥ ౬౪॥

తా॥ ఎంతయు ఇతి॥ వర్షాకాలమునందు సూర్యునిచుట్టును చంద్రునిచుట్టును రెండుమూడు పరివేషములు గలిగియుండెనేని ఏదిక్కునందా పరివేషములుండునో ఆదిక్కునందు రాజులు అన్యోన్యకలహములచేత నశింతురు- ఇంతియగాక ఆసంవత్సరమందు కొంచెముగానయినను వర్షము కురియకుండఁబోవును॥

సీ॥ వివరింప శశిపరివేషంబులో బృహస్పతియున్న గొరగాదు బ్రాహ్మ
ణులకు। ననిమిషకులశత్రువాచార్యుడుండిన వర్షంబు గురియు న
వశ్యముగను। కువలయాప్తునితనూభవుడున్న హానియౌ సర్వకక్షే
ణికి నద్భుతముగ। నంగారకుండున్న నందందదరుచు గాధరణి నివిను
జగడాలు పుట్టు।చండకిరణుని నందనుండుండెనేని పట్టభద్రులు నొత్తు
రు ఘట్టిగాను। వసుధలోనిది గాదనవలదు పెద్ద। లనియె రెట్టడు స
కలవిద్యావిదుండు॥ ౬౫॥

తా॥ వివరింప ఇతి॥ ఆలోచింపఁగా చంద్రుని పరివేషమునకు లోపల బృహస్పతి యుండెనేని బ్రాహ్మణులకు కీడు కలుగదు, చంద్రుని పరివేషములోపల శుక్రుఁడుండెనేని ముఖ్యముగా వర్షము గురియును, చంద్రుని పరివేషములోపల బుధుఁడుండెనేని బాలురకు కీడు కలుగును, చంద్రుని పరివేషములోపల అంగారకుఁడుండెనేని భూలోకమునందు యుద్ధము లతిశయించును, చంద్రుని పరివేషములోపల శని యుండెనేని పట్టాభిషిక్తులగు రాజులు నొచ్చిపోదురు, ఈవిషయములు తప్పక జరుగునని సకలవిద్యావిశారదుఁడగు రెట్టఁడు చెప్పెను॥

క॥ హరిణాంకుని పరివేషం। బరుణంబై యుండనందు నరకుజకుజులున్।
గురుడు వసించిన ప్రజలకు। నరుదగు నాపదలు గల్గునన రెట్టడిలన్॥

తా॥ హరిణాంకుని ఇతి॥ చంద్రుని పరివేషము ఎఱ్ఱనిదై యుండఁగా ఆపరివేషములోపల శనికుజగురువు లుండిరేని మానవులకు విచిత్రముగ నాపదలు గల్గునని తాత్పర్యము॥

గీ॥ చంద్రుడస్తమించుసమయంబునందు । నయ్యరుణపరిధిలోనగురుడు
కుజుడు । శనియునుండి రేనిసార్వభౌములనొత్తు । రనియె రెట్టక
వియెహర్షమొదవ॥ ౬౭॥

తా॥ చంద్రుఁడుఇతి॥ చంద్రుఁడుఅస్తమయమునుపొందునట్టి సమయమునందు ఎఱ్ఱనిపరివేషములో పలగురు కుజశనులుండి రేని సార్వభౌములగు రాజులునొచ్చిపోదురని తాత్పర్యము॥

క॥ హిమకరుమృగాంకపరివే। షములోఁకుజుడున్న గాదుజగతికిశుక్రుం।
డమరగనుండినబోయలు।సమయుదురనె రెట్టడఖిలశాస్త్రజ్ఞుడిలన్॥

తా॥ హిమకరుఁడుఇతి॥ సకలశాస్త్రములును దెలిసిన రెట్టఁడు చంద్రుఁడు అస్తమయమునుపొందునట్టి సమయమునందుపరివేషము కనఁబడి ఆపరివేషములోపల అంగారకుఁడు ఉండెనేని లోకమునకు చెరుపు కెలుగదు, ఆచంద్రపరివేషములోపల శుక్రుఁడుండెనేని బోయకులస్థులు నశించిపోదురని చెప్పెనని తాత్పర్యము॥

### ప్రతిసూర్యలక్షణము.

సీ॥ ఊహింపసూర్యుండునుత్తరదిశయందు భ్రమవించెనేనివర్షంబు
గలుగు । నొగియామ్యదిక్కునను దయించినను గాలిప్రబలంబుగా
వీచుబశ్చిమమున । బొడమెనేనియువానజడిబట్టికురియునువర్షం
బునొందుదురఖిలజనులు । ప్రాగ్భాగమునను జూపట్టినబహువృ
ష్టి యెసగియుండునుభీతిహెచ్చుప్రజకు । పద్మజుసుభాషితం
బునబఱగునట్టి । శాస్త్రమునీక్షించియిటుబల్కెసరసులెన్న । కవిత
వాక్ప్రౌఢిరెట్టనకవివరుండు । విపులకారుణ్యవేంకటనృపవరేణ్య॥

తా॥ ఊహింపఇతి॥ అధికమైనదయకలయో వేంకటరాజోత్తమా! ఆలోచింపఁగా ప్రతిసూర్యుఁడు ఉత్తరదిక్కునందు ఉదయమునుపొందిన యెడల వర్షముకలుగును, దక్షిణదిక్కునందు ప్రతిసూర్యుఁడు ఉదయించినయెడల గాలియధికముగాఁగొట్టును, పశ్చిమదిక్కునందుదయించిన యెడల వానలు అధికముగాగురియును, సకలజనులును సంతోషమును పొందుదురు, ప్రతిసూర్యుఁడు తూర్పుదిక్కునందు ఉదయించినయెడల విశేషముగా వర్షములుగురియును, ఇంతయగాక లోకమునందుభయములు అధికమగును విషయములను బ్రహ్మదేవునిచేతఁ జెప్పఁబడిన శాస్త్రమునుచూచి కవీశ్వరులలో నుత్తముండయిన రెట్టఁడనువాఁడు ఈ విషయమును సర్వమును చెప్పెను॥



చ॥ జ్వలనకృతాంతరాక్షసదిశాస్థలులంపవనంబువీవకే । వలమునులే
వువర్షములువారుణదిక్కుననల్పవృష్టియా । నలయితరావలంగ
లుగునత్యధికంబుగవాననిశ్చయం । బలఘుజయార్యతిమ్మవసుధా
ధిపవెంకటరాజశేఖరా॥ ౭౦॥

తా॥ జ్వలనఇతి॥ అధికమైనజయముగల తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! ఆగ్నేయదిక్కుననుండియును దక్షిణదిక్కునందుండియును గాలిగొట్టెనేని బొత్తిగా వర్షములుగురియవు, పశ్చిమదిక్కునందుండి గాలివచ్చెనేని స్వల్పముగా వర్షములుగురియును, ఉత్తరపుదిక్కుననుండియును ఈశాన్యమూలనుండియును తూర్పుదిక్కుననుండియును గాలిగలిగెనేని అధికముగా వర్షములుగురియునని తాత్పర్యము॥

తోటకం ॥ క ॥ చరణానతశాత్రవశౌర్యగుణా । భరణాపరిపాలిత
బాంధవభూ। భరణాహివరేణ్యకృపానిధిధీ । కరుణాజనసత్క
విరాజనుతా ॥ ౭౧॥

తా॥ చరణాఇతి॥ పాదములయందుఁబడి నమస్కరించుచున్న శత్రువులుగలవాడవును, పరాక్రమగుణమునకు అలంకారమువంటివాఁడవును బంధువులను పరిపాలించుచున్నవాఁడవును భూమినిధరించుటయందు ఆదిశేషునివంటివాఁడవును దయకుసముద్రునివంటివాఁడవును యోగ్యులయిన పండితులచేతను కవీశ్వరులచేతను కొనియాడఁబడుచున్నవాఁడవును అయినయో వేంకటరాజోత్తమా! అనితాత్పర్యము॥

శా॥ స్వర్ధామప్రభువాహదంతిహరిగీర్వాణద్రుశాఖాసుధా । వార్ధి
గౌహాలభృత్తుషారశిఖరవ్యాజోపకుందావళీ । స్పర్ధాళుప్రథ
మానకీర్తిసుషమాసంఛాదితాజాండవె । గీధాత్రీవనితాసమా
శ్రితలసద్దహాస్వభావాగళా॥ ౭౨॥

ద్వితీయాశ్వాసము - సంపూర్ణము.

శ్రీరస్తు.

# రెట్టమతశాస్త్రము

## తృతీయాశ్వాసము.

క॥ శ్రీయువతీవర హోబల । నాయక పాదాబ్జ సేవన స్థిరకీర్తీ । శ్రీ
యుత సముదంచితపుణ్యా యుతకోండ్రాజు వేంకటాద్రి నరేంద్రా॥

తా॥ శ్రీయువతీ॥ లక్ష్మీపతియైన అహోబిలనాయకుఁడైన శ్రీ మహావిష్ణువుయొక్క పాదపద్మములను సేవించుటయందు స్థిరమైనకీర్తికలవాఁడవును అధికముగా అభివృద్ధినిఁబొందుచున్న పుణ్యముగలవాఁడవును అయిన యోకోండ్రాజుగారి వేంకటరాజోత్తమా అని తాత్పర్యము॥

—※ బీజావాపలక్షణము. ※—

గీ॥ హస్తమృగశీర్షమఖలయందాధనిష్ఠ । రేవతీతారనుత్తరాత్రిత
యమునను ధరణి విత్తిన ధాన్యముల్దగ ఫలించు । నిశ్చయంబిది వేం
కటనృపవరేణ్య॥ ౨॥

తా॥ హస్తఇతి॥ హస్తమృగశీర్ష మఖ, ధనిష్ఠ, రేవతి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనునట్టి నక్షత్రములయందు భూమియందు విత్తిన ధాన్యములు చక్కఁగా ఫలించును, ఈ విషయమునందు కొంచెమైనను సందేహములేదని ఓ వేంకటరాజోత్తమా రెట్టఁడు చెప్పెనని తా॥

గీ॥ రూఢిపుష్యపునర్వసురోహిణులను । మహిని విత్తిన వరియుఁ జామ
యును నెసగు । నరయ మూలఋక్షమున విత్తినట్టి పైరు । లన్నియును
ఫలించు ననె రెట్టఁడధికముగను॥ ౩॥

తా॥ రూఢిఇతి॥ పునర్వసు, రోహిణి, అనునట్టి నక్షత్రములయందు వరివిత్తనములను చామవిత్తనములను చల్లినయెడల చక్కఁగా ఫలించును, విచారింపఁగా మూలానక్షత్రమునందు చల్లిన పయిరులన్నియును ఫలించును అని రెట్టఁడనువాఁడు చెప్పెను॥

సీ॥ అశ్వినిపుబ్బపూర్వాషాఢనార్ద్రపూర్వాభాద్ర విత్తిన నలరుపత్తి।



శతతారయందు విశాఖను విత్తిన కందమూలేక్షువుల్లసఫలించు। ర
పిమీఱ శ్రవణతారకయందు జల్లిన జెన్నంగి వరిఫలసిద్ధిఁ జెందు। దాం
బూలవల్లియుత్తరయందు వేసిన బ్రబలుచుండు నపారపారముగ
ను। కృత్తికను హస్తతారను విత్తినట్టి సెనగ విలసిల్లు సగణిజనులుదని
య । భరణి విత్తిన గోధుమల్ఫలితమగును తిమ్మభూపాల వేంక
టాద్రి క్షితీంద్ర॥ ౪॥

తా॥ అశ్వినిఇతి॥ ఓ తిమ్మరాజుగారి వెంకటరాజోత్తమా! అశ్వని, పుబ్బ, పూర్వాషాఢ, ఆర్ద్ర, పూర్వాభాద్ర, అనునక్షత్రములయందు ప్రత్తివిత్తనములను చల్లినయెడల చక్కఁగా ఫలించును, శతభిషము, విశాఖ, అనునట్టి నక్షత్రములయందు విత్తినకందమూలములును చెరకును చక్కఁగా ఫలించును, శ్రవణనక్షత్రమునందు చెన్నంగి వడ్లను చల్లినయెడల బాగుగ ఫలించును, తాంబూలముతీగెను ఉత్తరానక్షత్రమందు నాటినయెడల అపరిమితముగ ఫలించుచుండును, కృత్తికానక్షత్రమునందును హస్తానక్షత్రమునందును విత్తినట్టి శనగలు లోకములోని వారికందఱకును తృప్తికలుగునట్లుగా ఫలించును, భరణీనక్షత్రమునందు విత్తిన గోధుమలు చక్కఁగా ఫలించును॥

గీ॥ సెనగ పుబ్బను విత్తిన సమయు నన్ని । నార్ద్ర విత్తిన దెవులుచే నణగి
పోవు । చిత్త విత్తిన వేవేగ జెరుచు మిడతలని యె । రెట్టఁడు సకల
విద్యావిదుండు॥ ౫॥

తా॥ సెనగఇతి॥ పుబ్బానక్షత్రమునందు సెనగలను విత్తినయెడల అన్నియును నశించిపోవును, ఆర్ద్రానక్షత్రమునందు చల్లిన సకలవిత్తనములును తెగుళ్ళచేత నశించిపోవును, చిత్తనక్షత్రమునందు విత్తిన సకలబీజములును మిడతలచేత నశింపఁజేయఁబడును, అనిన సకలవిద్యలను జదివిన రెట్టఁడనువాఁడు చెప్పెను॥

సీ॥ జగతిని గోధుముల్మృగశీర్షతారను విత్తిన మృగములు దృప్తి దినును।
జ్యేష్ఠలో విత్తసిద్ధించదు ఆపంటయు పండిన చోరులపాలబడును । ప
త్తియాశ్లేషలో విత్తిననొకపాటి ఫలమిం తెకాని వెగ్గలము గలుగ। ద
టుగానన క్షత్ర మరయక విత్తిన పండినట్లనె యుండి బెండువోవు ।
శతభిషక్తారయందు విశాఖయందు । లగ సెమును గలు విత్తిన నెగడ
నీక । బుర్వుబట్టును మిగుల నద్భుతముగాగ । ననియె రెట్టఁడు సకల
విద్యావిదుండు॥ ౬॥

ర్వసు రోహిణిఅనునట్టి నక్షత్రములయందు విత్తినవిత్తనములు అధికము
గాఫలించును॥

గీ॥ స్వాతిపూర్వత్రయంబునశశివసింప । బ్రత్తివిత్తినఫలియించుబ
హుళముగను । జ్యేష్ఠవిత్తిననుములుచెలగువంట । విజయనిస్తం
ద్రకొండ్రాజువేంకటేంద్ర॥ ౧౬॥

తా॥ స్వాతిఇతి॥ భయరహితుండవైన కొండ్రాజుగారి వేంకట
రాజోత్తమా! స్వాతీనక్షత్రమునందును పుబ్బ పూర్వాషాఢ పూర్వా
భాద్రలయందును చంద్రుండుఉండఁగా ప్రత్తినివిత్తినయెడల విశేషము
గా ఫలించును, జ్యేష్ఠానక్షత్రమునందువిత్తిన యనుములు చక్కఁగా
ఫలించును॥

గీ॥ హస్తనక్షత్రమునపెసలార్ద్రనువ్వు। లమరనలమూలతారకయం
దుకంది । తిరయనూరాధనూలువిత్తినఫలించు । వినుమువేంకట
నృపవర్యవినుతశౌర్య॥ ౧౭॥

తా॥ హస్తఇతి॥ కొనియాడఁబడుచున్న శౌర్యముగల యోవేం
కటరాజా! హస్తనక్షత్రమునందు పెసలును ఆర్ద్రానక్షత్రమునందు ను
వ్వులును మూలానక్షత్రమునందు కందులును అనూరాధయందు ప్రత్తి
యును విత్తినయెడల చక్కఁగాఫలించును॥

క॥ అలయశ్వినందుసెనగలు । నలపూర్వాషాఢలోననలసందలుచా।
దలపొనగూడగవిత్తినఫలియించును వెంకటాద్రిపార్థివతిలకా॥

తా॥ అలఇతి॥ ఓవేంకటాద్రి రాజోత్తమా! అశ్వినీనక్షత్రమునం
దు సెనగలును పూర్వాషాఢానక్షత్రమునందు అలచందులను విత్తినయె
డల చక్కఁగాఫలించును॥

క॥ కోరినయుత్తరయందున। నూరాధనుమూలరోహిణులరేవతిలో।
పైరులుబెట్టుటయుత్తమ। మారసిచూడంగవెంకటాద్రినృపాలా॥

తా॥ కోరినఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! ఉత్తరానక్షత్రము
నందును అనూరాధానక్షత్రమునందును మూలానక్షత్రమునందును రో
హిణీనక్షత్రమునందును రేవతీనక్షత్రమునందును విచారించిచూడఁగా
విత్తనములను చల్లుటయును నాటుటయును శ్రేష్ఠమనితాత్పర్యము॥

క॥ మఱియుత్తరయునురోహిణి । వరసననూరాధనంత్యవరబుత్తు
మునన్ । ధరజొన్నపైరుబెట్టుట । కరముత్తమమనెను కెట్టకవి
వరుడధిపా॥ ౧౮॥



తా॥ మఱిఇతి॥ ఓవేంకటరాజోత్తమా! ఉత్తరా నక్షత్రమునం
దును అనూరాధయందును రేవతియందును జొన్నలవిత్తనములను జల్లు
ట మిక్కిలిశ్రేష్ఠమని కెట్టఁడును పండితుండు చెప్పెను॥

గీ॥ అశ్వినిధనిష్ఠశతతారయాశ్రవణము। మఱిపునర్వసులెంచంగమధ్య
మమును । పృథ్వీలోపలపైరులుపెట్టుటకును । నిజముకొండ్రాజు
వెంకటనృపవరేణ్య॥ ౧౯॥

తా॥ అశ్వని॥ ఓకొండ్రాజుగారి వేంకటరాజోత్తమా! అశ్వినిధ
నిష్ఠ శతభిష శ్రవణము పునర్వసు అనునక్షత్రములయందు పైరును పెట్టిన
మిక్కిలి శ్రేష్ఠముగాదనియును మధ్యమమనియును తా॥

గీ॥ జ్యేష్ఠయువిశాఖకృత్తిక చిత్తయార్ద్ర। భరణి పూర్వత్రయంబున
పైరులిడుట । నరసిచూడంగనిష్ఫలంబనగబరగు । వితతనయసాం
ద్రకొండ్రాజు వేంకటేంద్ర॥ ౨౦॥

తా॥ జ్యేష్ఠయుఇతి॥ అధికమైన న్యాయముగల యోకొండ్రాజు
గారి యోవేంకటరాజోత్తమా ! జ్యేష్ఠవిశాఖకృత్తిక చిత్త ఆర్ద్రభరణి
పుబ్బ పూర్వాషాఢ పూర్వాభాద్ర అను నక్షత్రములయందు పైరునుబె
ట్టినయెడల నిష్ఫలమగును॥

గీ॥ మకరసింహవృషభమత్స్యకర్కటరాసు । లుత్తమంబుజొన్నకొ
గినిధాము । డున్న సౌమ్యశుక్రులున్న నుమంచిది । విత్తనమునకు
ర్వివేంకటేంద్రా॥ ౨౧॥

తా॥ మకరఇతి॥మకరము సింహమువృషభము మీనము కర్కటక
ము అను రాసులయందు జొన్నలు విత్తినయెడల మిక్కిలియుత్తమము.
జొన్నలువిత్తునట్టి లగ్నమునందు కుజుండున్నను బుధుండున్నను శుక్రుం
డున్నను అట్టి రాసులను కుజ బుధ శుక్రులుచూచినను మిక్కిలి యుత్త
మము॥

వ॥ అదియునుంగాక చాయాపుత్రుండగు శనిమేషంబునవర్తింప వృష
భంబున గురుడున్నయవసరంబున ధనుర్మాసంబుమొదలు మాఘ
మాసపర్యంతంబు స్వాతిమూలానూరాధలను మకరమత్స్యకర్క
టరాశిని విత్తినజొన్నలపారంబుగా ఫలించునని కెట్టండు నుడివె
ననిచెప్పి॥ ౨౨॥

తా॥ అదియునుఇతి॥ ఇంతయగాక ఇంకనుజెప్పెదను వినుము.
శనిమేషమునందును వృషభమునందు గురుండును ఉన్న సమయమునందు

ధనుర్మాసము మొదలుకొని మాఘమాసము వఱకును స్వాతి మూల అనూరాధలయందును మకరము మీనము కటకము అనునట్టి రాసులయందును పెట్టినజొన్నలు అపరిమితముగా ఫలించును అని పండితుండగు రెట్టండు చెప్పెనని తా॥

గీ॥ అరయతక్కిన నక్షత్రమట్టి రాసు । లందులన జొన్న విత్తినయెడ
సగమూడు । భాగములురాల్జినై చెడుపరగనొక్క । భాగముఫ
లించుననె రెట్ట భోగివరుడు॥ ౫౩॥

తా॥ అరయఇతి॥ ఓవేంకటరాజోత్తమా! విచారింపఁగా ఇప్పుడు చెప్పఁబడిన రాసులుతప్పఁ దక్కిన రాసులయందు జొన్నలు విత్తిన యెడల మూఁడుభాగములు ఎల్లపారి చెడిపోవును. ఒకభాగము మాత్రము ఫలించును అని తా॥

సీ॥ తొలుతగంధాక్షతధూపదీపహారము గ్రామజడ్డిగమునకొసగవల
యు । పర్జన్యంబుతోజొన్నలాదిగాధాన్యము ల్విత్తినఫలియింపు
వెలితిలేక । విత్తుచుండెడు వేళ వేగపగ్గంబైన మోకుత్రాసు వెసము
రిసెనేని । యెద్దులురొప్పగనెద్దులుబడెనేని యలపంటరాచ కార్య
ములచేత । జెడునుమునుమొగ్గుబడిన దోషంబువలన । జోరులకు
నైనయనుపున జేరుగాని । తగులునాకాపుతమ్మునదళముమీద । ఘ
ట్టిగాహానియనె రెట్ట ఘనుఁడుమహీశ॥ ౫౪॥

తా॥ తొలుతఇతి॥ ముందుగా గంధాక్షత ధూపదీప నైవేద్యములను గ్రామునకును జడ్డిగమునకును సమర్పింపవలయును. పిమ్మట జొన్నలుమొదలుగాఁగల సకలధాన్యములను విత్తినయెడల చక్కఁగాఫలించును. విత్తనములను విత్తునట్టిసమయమందు పగ్గములయినను మోకుత్రైనను తెగిపోయినను ఎద్దులురొప్పుచుఁ గ్రిందఁబడినను పంటలు రాచకార్యములచేత చెడిపోవును. ముందుగా ఎద్దుక్రిందఁబడినయెడల పండినపంట దొంగలపాలగును. గ్రామునకుఁగాని జడ్డిగమునకుఁగాని చెరుపుకలిగెనేని సేద్యమును జేయువానికిఁ గీడుగలుగునని తా॥

రసపాది - సీ॥ విత్తపోయిన వేళ విలుపైడికంటెదావలరొప్పి సిలిచిన
పలపటికిని । గాడిదెముంగిసకాకంబుపోయిన శునకంబువామది
క్కునకుజనిన । జెలగిపుణ్యాంగనల్సేసలుచల్లిన ముదమునవేదము
ల్జదువుచున్న । విత్తెడునప్పుడు వృషభంబుమెచ్చమగా జాలుబారి
నమఱిచాలుదిరిగి । వచ్చునోనెద్దులు వలపలదిరిగియు వచ్చిగేము



ను జేరవచ్చుకత్తిరి । ధాన్యంబువిర్సవహారిగాపైరవ స్యంబునుఫ
లియించుచక్కఁగాను । రెట్టకవివర్యుడీరీతి మట్టుదెలసి । ఘట్టిగా
బల్కెనిలలోనవిఖ్యాతుగుచు । సరసులెల్లనువినిచాలసంతసింప। యా
ర్థికల్పకవరవేంకటాద్రివర్య॥ ౫౫॥

తా॥ విత్తఇతి॥ కల్పవృక్షమువలె కోరినకోర్కెలు నిచ్చునట్టియో వేంకటాద్రిరాజోత్తమా! విత్తనములనుచల్లుటకు పోయిన సమయమునందు పైడికంటెపిట్ట యెడమవైపుగఁబోయినను కనుపించినను, కుడివైపున గాడిదె ముంగిసకాకము అనునవి పోయినను కుక్క యెడమదిక్కునకుఁబోయినను, పుణ్యస్త్రీలు అనఁగా ముత్తైదువలు సేసలను జల్లినను బ్రాహ్మణులు సంతోషములో వేదములనుచదువుచున్నను, విత్తనములను భూమియందు వైచునపుడు ఎద్దు ఎడమప్రక్కగాఁ జాలుపోవునట్లు చేసినను ఎద్దులుదిరిగివచ్చునపుడు కాకముతీర్చినను సస్యములు అధికముగా ఫలించునని రెట్టఁడను పండితశ్రేష్ఠుఁడు చక్కఁగా విచారించిచెప్పెను॥

గీ॥ కవియుసౌమ్యుండునున్న లగ్నమునరవియు। వారలున్నట్టియా
నవాంశములనైన । యిల్వసుంధరగలధాన్యమెద్దియైన । విత్తినఫ
లించుకొండ్రాజు వేంకటేంద్ర॥ ౫౬॥

తా॥ కవియఇతి॥ ఓకొండ్రాజుగారి వేంకటరాజోత్తమా! శుక్రబుధులు లగ్నమునందును వారున్న నవాంశలయందు సూర్యుఁడును ఉన్న నవాంశరాసులయందును ఉండఁగా విత్తిన సకల ధాన్యములును చక్కఁగా ఫలించును॥

చ॥ అమరగురుండులగ్నమున నందునసింపగవిత్తుటల్చతు । ర్థము
నమెలంగుపైరుతతి దప్పకయుండుటసప్తమంబునన్ । దమరగవే
గనాప యిరులాయతపెట్టుట మంచిదెంతయున్ । విమలగుణా
ఢ్యతిమ్మ పృధివీపతివేంకటరాజశేఖరా॥ ౫౭॥

తా॥ అమరఇతి॥ నిర్మలమైన గుణములుగలవాఁడవును తిమ్మరాజవంశోత్తముఁడవును అయిన యోవేంకటరాజోత్తమా! గురుఁడులగ్నమునందుండఁగా విత్తుట యుత్తమము. గురుఁడు నాలవస్థానమునందుండఁగ విత్తినయెడల పైరు చక్కఁగవృద్ధిపొందును. ఇటులనే గురుఁడు సప్తమమందుండెనేని పంటలు అధికముగాఫలించును. కావున గురుబలమును లగ్నమునకు చక్కఁగా విచారింపవలెనని తా॥

సీ॥ కోరిపండినపంట గోయబోయెడువేళ వలపంటగాకంబు వచ్చిమ
జేయు । బలువలుననదక్షిణభాగంబునందున చేష్టలుగావింప జేనిక
ట్టు । మేటియేనుంగులు నిండుటద్దంబులు ననటికంబంబులు నట్లు
పూర్ణ । కలశంబులునువన్నె గట్టినకోకలు వీక్షింపధాన్య సువృ
ద్ధినాఱియు । నట్టిధాన్యంబులలరుటలంత లేక । ఇల్లుజేరును కాపు
లకింపుమీఱ । రసికమందార పెదతిమ్మరాట్కుమార । వెంకట
క్ష్మాపసర్వదిగ్వినతభూప॥ ౨౯॥

తా॥ కోరిఇతి॥ రసికులకు కల్పవృక్షమువంటివాఁడవును, పెద్ద తిమ్మరాజుగారి కుమారుఁడవును సకల దిక్కులయందును రాజులచేతఁ గొనియాడఁబడుచున్నవాఁడవును, అయిన యో వేంకటరాజోత్తమా! పండినపంటను కోయుటకు అపేక్షించి పోవునపుడు కాకము కుడిప్రక్కన వచ్చియుండి బలుబలున కూతలనువేసినను (లేక) దక్షిణపు దిక్కునందు చేష్టలనుజేసినను ఏనుఁగులు కనఁబడినను అద్దములు కనఁబడినను అరటికంబములు కనఁబడినను పూర్ణకలశములు గనఁబడినను క్రొత్తవియును అందమైనవియును అయిన కోకలుకనఁబడినను ఆధాన్యములు ఏవిధమయిన నష్టమునులేనివై చక్కఁగా ఇంటికిచేరును. కాపులకు సంతోష మతిశయించును॥

గీ॥ పైరుగోయబోవ పాటించవిధవకుం । చేలునగ్నికసువు తెలకజా
తి। వారిజూచిరేని వారికినాపంట। దక్కదనియె శెట్టిసుకవులలర॥

తా॥ పైరుఇతి॥ పైరునుగోయుటకుఁ బోయినపుడు విధవాంగనకుం జేలు అగ్ని కసువు తెలకజాతిపురుషుఁడు అనువారు ఎదురుగవచ్చిరేని ఆపండినపంట వానికిదక్కదని తా॥

* అర్ఘ్య లక్షణము. *

సీ॥ భావించిచూడయమావాస్యయందింద్ర ధనువువానయు గర్జితంబు
మెఱుపు । గాలియుమొదలుగా గలదశధాతువుల్మఱియునుపరివే
షమండలమున । నల్లనిరేఖలు నలువొందనుండి నగ్గువయగును ధా
న్యంబుమిగులవరుస । నీచెప్పినగురుతు లాదినముగాక తక్కిననా
డుగలిగియున్న । విస్మయంబావహిల్లునుర్వీతలమున । డామరము
సంభవించుదృఢంబుగాను । ననియె శెట్టిసుసకల విద్యావిదుండు।
వినుముకొండ్రాజుతిమ్మయ వెంకటేంద్ర॥ ౩౦॥

తా॥ భావించిఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! విచారించిచూడఁగా అమావాస్యయందు ఇంద్రధనుస్సును వానయును ఉరుమును మెఱుపును గాలియును మొదలుగాఁగల పదిధాతువులును గలిగినను, ఇంకను పరివేషమునందు నల్లనిరేఖలు చక్కఁగా ప్రకాశించుచుండినను ధాన్యములు అధికముగాఫలించును. ఇప్పుడుచెప్పఁబడినగుర్తులు అమావాస్యయందుఁగాక తక్కినదినములయందుఁ గలిగెనేని లోకమునందు ఆశ్చర్యకరములయిన విషయములు మెండుగాఁగలుగును. క్షామము సంభవించును॥



సీ॥ క్రమముతోచైత్రమాసముననమావాస్య పన్నమిత్రుఁడు వృషభాస
వేళ । ములనొందనాగురుతులు సుండెనా వెసపుడమి లెస్స ఫల
ముపొందు । కందమూలాదులు గలుగునానెలలోన ధారుణిదఱు
గదుధరనుమఱియు । వైశాఖముననమావాస్యనురవిమిథునముజే
రనట్టిచిన్నములుగల్గ । కొలుచులవణాదిరసవర్గములునుదఱి
గి। యమ్ముషాణ్మాసపర్యంతమద్భుతముగ । నుర్విలోపలరతాన్
కరునిమతంబు । వినుముకొండ్రాజుతిమ్మయ వేంకటేంద్ర॥ ౩౧॥

తా॥ క్రమముతోఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! క్రమముగా చైత్రమాసమునందలి యందును సూర్యుఁడు వృషభమునందుండఁగను పైనచెప్పఁబడిన గురుతులు కనఁబడెనేని విశేషముగా భూమియందు పంటలుపండును. ఆమాసమునందె కందమూలాదులు అధికముగా ఫలించును. వైశాఖమాసమునందలి యమావాస్యయందును సూర్యుఁడు మిథునమందుచేరినసమయమునందునుఅటువంటి గురుతులుకనఁబడెనేని లవణాదిరసవర్గములు తక్కువమై పోవునని సముద్రుఁడను పండితుఁడు చెప్పెను॥

గీ॥ వరుసజ్యేష్ఠంబునందమావాస్యనట్టి । చిన్నములుగల్గియున్న నీక్షి
తిని ధాన్య । చయముకడుసగ్గమైయుండు జనులుచెలఁగ । వినుము
కొండ్రాజుతిమ్మయ వేంకటేంద్ర॥ ౩౨॥

తా॥ వరుసఇతి॥ ఓకొండ్రాజుతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! జ్యేష్ఠమాసమునందలి అమావాస్యయందు ఇప్పుడుచెప్పఁబడిన పదిధాతువులును గలిగియుండెనేని భూలోకమునందు ధాన్యము మిక్కిలిగా గలిగియుండును జనులందఱును సంతోషమును పొందుదురు॥

సీ॥ ఆషాఢమాసంబునందమావాస్యను దెలియు నాగురుతులేగలిగియు
న్న । ఘృతముతేనియు మానె శ్రీగంధమునుమొదలైన వస్తువులునా

దినములందు। కొనియుంచినరువదిదినముల నాటికినినుమడిలాభమౌ
నెన్నిచూడ। శ్రావణమాసంబుజంద్రభానులుగూడ బూర్వోక్త
చిహ్నములొప్పసగియున్న। నాటివనములందునశ్వములనుదగజము।
నైతివెండియుమరకత ప్రభృతిమణులు। గొనగమఱియైదునెలల
కునినుమడిగను। లాభమొసగునువెంకట రాజచంద్ర॥ ౩౩॥

తా॥ ఆషాఢఇతి॥ ఓవేంకటరాజోత్తమా ! ఆషాఢకృష్ణపక్షా మావాస్యయందు దశధాతువులును పరివేషమునందు నల్లని గురుతులును కనఁబడుచున్న యెడల నేయి తేనె నూనె మంచిగంధము మొదలయినవస్తువులను కొని యుంచినయెడల అరువది దినములుగడచినపిమ్మట రెట్టింపుధరకలుగును. శ్రావణమాసమునందలి యమావాస్యయందు ఇప్పుడు చెప్పఁబడిన గురుతులుండెనేని గుఱ్ఱములను ఏనుఁగులను బంగారమును వెండిని మరకతము మొదలుగాఁ గల మణులను కొని యుంచిన యెడల అయిదుమాసములకవతల రెట్టింపుగా వెలవచ్చును॥

సీ॥ భాద్రపదంబునబరగునమావాస్య నాచిహ్నములుగలనాటిదినము।
జొన్నలులోహముల్జైరాకతోగొనిదాప మాసత్రయంబునమడుగు
రెట్టి। యాశ్వీజమాసంబు నందమావాస్యను మునుపటిగురుతులు
మొనసియున్న। నూలును మాణిక్యములును కంబళ్లు కుంకుమకు
సుంబపుప్వుల్గొనిననెలకు। లాభమినుమడియానెయశో లాభనిర
తు। డగుచుశ్రీసూర్యనారాయణాంఘ్రిపద్మ। కుందనాగకస్తుడగు
రెట్టఁడందముగను। వినుముకొండ్రాజుతిమ్మయవెంకటేంద్ర॥ ౩౪॥

తా॥ భాద్రపదంబునఇతి॥ భాద్రపదమునందలి యమావాస్యయందు దశధాతువులును గలిగియుండెనేని జొన్నలు లోహములుఅను వానినికొని యుంచవలయును. మూడుమాసములకు పిమ్మట రెట్టింపుగా వెలకలుగును. ఆశ్వయుజమాసమునందలి యమావాస్యయందు దశధాతువులునుగలిగియుండెనేని నూలుమాణిక్యములు కంబళ్లు కుంకుమపువ్వు అనువానిని కొని యుంచినయెడల నెలదినములకు పిమ్మట రెట్టింపులాభముకలుగును. ఈవిషయములు సత్యములని నారాయణ పాదపద్మభక్తుఁడగు రెట్టఁడుచెప్పెను గావున ఓకొండ్రాజుగారి తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా ! ఈవిషయములను చక్కఁగా తెలిసికొని అన్యోన్యకాలములయందు అన్యోన్యవస్తువులను సంపాదింపవలయునని తా॥

సీ॥ అరయకార్తికయమావాస్యరాశి వృశ్చికవృశ్చిక గ్రహరాజువచ్చి।



యుండగతొలిగుర్తులొగిగల్గియుండిన గందమూలాదిక బృందము
లును। గుఱిమైనరత్నముల్గొనినమాసత్రయమున కవిఫలియించు
నినుమడిగను। రహించుమార్గశీర్షమ్మునమావాస్య కనుడుధనూ
రాశికేగుడేర। నట్టిగురుతులుగనుపింపనట్టియపుడు। శంకుపవ
డంబుముత్యములుకుంకుమయును। గొనినషాణ్మాసమునకందుకి
నుమడిగను। గలుగులాభంబువినుము వేంకటన్నృపాల॥ ౩౫॥

తా॥ అరయఇతి॥ ఓవేంకటరాజోత్తమా ! కార్తిక మాసమునందలి యమావాస్యయందును వృశ్చికరాశియందు సూర్యుఁడు ప్రవేశించియుండఁగను దశధాతువులును కనఁబడెనేని కందమూలాదికములును రత్నములును కొని దాచియుంచినయెడల మూడుమాసములకు వానివెల రెట్టింపగును. మార్గశీర్ష బహుళ అమావాస్యయందు సూర్యుఁడుధనూరాశియందుండఁగ దశధాతువులును గనఁబడెనేని శంఖము పవడములు ముత్యములు కుంకుమపువ్వులు అనువానిని కొనియుంచినయెడల ఆరుమాసములకు రెట్టింపువెలలు కలవియగును॥

సీ॥ పౌషమాసంబునబఱగు నమావాస్య మకరంబునైనకుంభముననైన। దినరాజుచేరంగమునుపటిగురుతులు గనిపించధాన్యలోహనికరంబు। గొనిరెండు నెలలకమ్మినను నినుమడిలాభమౌనెంచి చూడంగమాఘమాస। మునసమావాస్యమీనముజెందనుడు తొల్తటిచిహ్నములుతెస్సదోచెనేని। కందమూలములును మానికములునినుము। ననములునురసచయంబులు నవుడుకొనిన। యారునెలలకు నమ్మినయందువలన। వినుముముమ్మడిధనమగు వేంకటేంద్ర॥

తా॥ పౌషఇతి॥ ఓవేంకటరాజోత్తమా ! పుష్యబహుళ అమావాస్యయందు సూర్యుఁడు మకరరాశియందుండఁగానైనను కుంభమునందు సూర్యుఁడు ప్రవేశించియుండగనైనను దశధాతువులును కనఁబడెనేని ధాన్యములను లోహములను కొని యుంచినయెడల రెండునెలలకు రెట్టింపుగా లాభముకలుగును. మాఘమాసమునందలి యమావాస్యయందును సూర్యుఁడు మీనమునందుండఁగను పదిధాతువులును కనఁబడెనేని కందమూలములకును మాణిక్యములకును వెలరెట్టింపగును. మఱియు నిట్టికాలమునందు అనుములును రసవస్తువులును కొని యుంచినయెడల ఆరునెలలకు ధరలు రెట్టింపగును॥

సీ॥ పొలుపొందుఫాల్గునంబుననమావాస్యనాడలతొంటిగురుతులుయ

లకేనేని । * దవసంబుగొనిమఱి దగనాల్గునెలలున్న మీఁదనమ్మిన
లాభమినుమడియగు । నమ్యావమావాస్యయునందు పాపగ్రహము
లువచ్చినను దారుణులకొందవగు । నందుశుభగ్రహంబలరఁగనున్న
నునెరికొల్చినగ్గనానికక్కముగను । నమ్యావమావాస్యముప్పవిడినం
బులనైనమంచిదినుప్పదియహములకును । దిక్కువైయున్న గాఢ
దిధారుణీశ । మించియుండినశుభ మగు మేటిప్రజకు । ననియె రె
ట్టమసకల విద్యావిమందు । వినుము కొండ్రాజు తిమ్మయ వేంక
టేంద్ర॥ ౩౭॥

తా॥ ఓకొండ్రాజుగారి తిమ్మరాజుగారి వేంకట రాజోత్తమ ! ఫాల్గునమాసమునందలి అమావాస్యయందు పదిధాతువులను గనఁబడి నయెడల కసవును గొని దాచినయెడల నాల్గునెలలుగడచినపిమ్మట అమ్మి నయెడల లాభము రెట్టింపుగావచ్చును. ఆయమావాస్యాంతలగ్నమునం దు పాపగ్రహములు కలిగియున్న యెడల ధరలు అధికములగును. శుభ గ్రహములున్న యెడల సకలపదార్థములును చౌకయగును॥

సీ॥ పున్నమరాతిరిసన్న పుటులుమును తుంపరవానయుధూమ్రవర్ణ।
మగుపరివేషంబు నంధకారముగప్పి పొగబోలినట్లున్న మొగుల
లోన । నాడాడరెండును నొండు చుక్కలుగాన బలభేదిచాపంబు
నలుగడలను । మెఱుపులుగలిగిన మేదినిధారణల్జాలంగగల్గునచై
త్రశుద్ధ । పున్నమరాత్రినాచిహ్నములగ్గిన ధాన్యంబుపత్తియు
దాచవలయు । నెసగనాల్గవనెలకమ్మినినుమడించు । ననియె రెట్ట
మచిట్టడైనాడెముగను । సరసులగువారకాననచాటివినుము। వెం
కటక్ష్మాతలేంద్రమహావినూతకీర్తి॥ ౩౮॥

తా॥ పున్నమిఇతి॥ లోకమునందు కొనియాడఁదగిన కీర్తిగల యో వేంకటరాజోత్తమా ! పూర్ణిమనాటి రాత్రియందు సన్ననియురు ములును తుంపురువర్షమును ధూమ్రవర్ణముగలపరివేషమును అంధకార మును అక్కడక్కడ పొగలవంటి మబ్బులును గలిగియున్న యెడలను అక్కడక్కడ ఒకటిరెండుచుక్కలు కనఁబడినను ఇంద్రధనుస్సును మెరు పులును గలిగినయెడలను ధరలు అధికమగును. చైత్రశుద్ధపున్నమయందు ఇప్పుడు చెప్పఁబడిన గుర్తులుకలిగినయెడల ధాన్యము ప్రత్తి అనువానిని

* దవసమనగా = ధాన్యవిశేషము.



కొనిదాచినయెడల నాలుగుమాసములకుపిమ్మట రెట్టింపువెలకలుగునని పండితుఁడగు రెట్టఁడు చెప్పెనని తాత్పర్యము॥

సీ॥ పొందుగవైశాఖపున్నమరాతిరిగురుతులుండినబ్రత్తికుసుమపెసలు।
పరిమళద్రవ్యముల్పహంశంబుగాగొని యెనిమిది నెలలకమ్మినఫలం
బు । లష్టగుణంబగునట జ్యేష్ఠమాసపు పూర్ణిమమునాడు నాపోల్కి
యుండ । గొనికొల్చునాల్గుగాదనరు నెలలకున మ్మలాభమిన్మడియ
గురాచకార్య । ములుగలుగునటియు నాషాఢపూర్ణిమాస్య ।
గురుతుగల్గినరాగులుగోధుములును । యవలుగొనియున్నత్రిగు
ణమానందుఫలము । నాల్గునెలలకు వెంకటనరవరేణ్య॥ ౩౯॥

తా॥ పొందుగఇతి॥ ఓ వేంకటరాజోత్తమా ! వైశాఖశుక్లపూర్ణి మయందు ఇప్పుడుచెప్పఁబడిన గుర్తులుగలిగియుండెనేని ప్రత్తికుసుమధా న్యము, పెసలు, పరిమళద్రవ్యములు అనువానిని కొనిదాచినయెడల ఎనిమిదినెలలకుపిమ్మట ఎనిమిదిరెట్లధికముగా ధరలుగలుగును, జ్యేష్ఠశుక్లపూ ర్ణిమయందిట్టి గుర్తులుగలిగియున్నయెడల ఇప్పుడుచెప్పఁడిన వస్తువులకు నాలుగునెలలయినపిమ్మట రెట్టింపుధరలుగలుగును, కాఁబట్టి యీవిష యములను చక్కగాదెలిసికొని ప్రవర్తించినయెడల లాభములు కలుగు చుండును, ఆషాఢశుక్లపూర్ణిమయందు ఈగుర్తులుకలిగియుండెనేని తమి దెలుగోధుమలు యవలు అనువానిని కొనిదాచినయెడల నాల్గుమాసము లకుపిమ్మట మూడింతలధికముగా ధరలుగలుగును॥

సీ॥ శ్రావణపూర్ణిమరాత్రినాగురుతులు గలిగినదైలంబుకందమూల।
ఫలములుగొనియున్న నెలనాటికిలనొకపాటిఫలముగల్గుభాద్రపద
ము । నందుపున్నమతేమియాగుతులునుగల్గకైదువుల్సంబుగం
ధకంబు । ముత్తియంబులుబాణములుతుపాకులు పెటులుప్పుధా
న్యముగొనియుండబిదప। మెఱసియెనిమిది నెలలకమ్మిననునష్టగుణ।
ములాభంబుగల్గునికుక్కవముచూడు । భానువంశప్రదీపశుంభత్ప్ర
తాప । వినుముకొండ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥ ౪౦॥

తా॥ శ్రావణఇతి॥ సూర్యవంశప్రకాశుఁడవైన యోకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! శ్రావణమాసమునందలి పూర్ణిమ యందు ఇప్పుడుచెప్పఁబడిన గుర్తులుకనఁబడెనేని నూనెకును కందమూల ఫలములకును నెలదినములకుపిమ్మట కొంచెముగాధరలు అధికమగును, భాద్రపదమాసమునందలి పున్నమయందు ఈగుర్తులుకలిగియుండెనేని

ఆయుధములకును సీసమునకును గంధకమునకును మత్స్యములకును బాణములకును తుపాకులకును పెట్లుప్పునకును ధాన్యమునకును ఎనిమిది నెలలకుపిమ్మట ఎనిమిదింతలధికముగా ధరలుకలుగును॥

సీ॥ ఆశ్వీజమాసంబునందుబున్నమతేయి నాగురుతులుగల్గునాడు జే
నే। గోధుమల్వరిగెలుకొట్లుబునెయ్యినిగొనునాల్గునెలకమ్మనను
వుగాను। బరగగనైదుపాళ్ళరయలాభముగల్గు శెట్టిమతంబిదిగట్టి
గాను। కార్తీకపున్నమకడువేటకారజనినిమునుపటిగురుతులుగ
నుటవేగ।విల్లనంబులుకంబళ్లునల్లపరుల। కొలుచుబగడంబుసౌవ
ర్ణములునుగొనిన। నారునెలలకునమ్మినసైదుపాళ్లు। లాభమొ
నగూడుతిమ్మభూరాటుకుమార॥ ౪౧॥

తా॥ ఆశ్వీజఇతి॥ ఓతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! ఆశ్వయుజశుక్లపక్షమునందలి పూర్ణిమయందు, ఇప్పుడుచెప్పబడినగుర్తులు కలిగియుండెనేని తేనె గోధుమలు వరిగెలు కొట్లు నెయ్యి అనువానిని కొనిదాచినయెడల నాలుగునెలలుకుపిమ్మట అయిదింతలధికముగా ధరలుకలుగును, కార్తికమాసమునందలి పున్నమయందు ఈగుర్తులుకనబడినయెడల విల్లంబులును కంబళ్లును పగడములును బంగారమునుకొని దాచినయెడల ఆరునెలలకుపిమ్మట అయిదుఇంతలు అధికముగా ధరలు గలుగును॥

సీ॥ చెలువుమీఱగమార్గశీర్షపౌర్ణమియందుదొలుతటిగురుతులుగలిగి
యున్న। చకెరతేనెయాజ్యముశొంఠిగొనినాల్గునెలలకమ్మిన
జాలఫలముగలుగు। పౌషపౌర్ణమిమునుపటిగురుతులున్ననుక్రము
కంబులభినికుంకుమయుతగర। మరుదైనవన్నెలుపరిమళద్రవ్యము
ల్గొనినమాసత్రయంబునకునైదు। పాళ్ళలాభంబుచేకూరుపఱగ
మాఖ। పౌర్ణమావాస్యనాచిన్నములనుగలుగ। గొలుచురస
వర్గములుగొన్ననెలలుమూట। నధికఫలమగుశ్రీవేంకటాద్రిభూప॥

తా॥ చెలువుఇతి॥ ఓవేంకటరాజోత్తమా! మిక్కిలిగసొంపుగా మార్గశీర్షపూర్ణిమయందు ఇదివఱకుచెప్పబడిన గురుతులుగలిగియున్నయెడల చకెర తేనె నెయ్యి శొంఠి అనువానిని కొనిదాచినయెడల నాలుగునెలలకుపిమ్మట అధికముగాలాభముకలుగును, పుష్యమాసమునందలి పూర్ణిమయందు ఇదివఱకుచెప్పబడిన గుర్తులున్నయెడల పోకలు నల్లమందు (అభిని) కుంకుమపువ్వు, తగరము, పరిమళద్రవ్యములు అను



వానిని కొనిదాచియుంచినయెడల మూడుమాసములకుపిమ్మట అయిదుపాళ్లు అధికముగా వెలకలుగును, మాఘశుక్లపూర్ణిమయందు ఇటువంటిగుర్తులు కనబడినయెడల రసవర్గములను కొనిదాచియుంచినయెడల మూడునెలలకుపిమ్మట అధికముగా లాభముకలుగునని తాత్పర్యము॥

చ॥ పనివడితొంటిచిహ్నములుఫాల్గునపున్నమయందురాతిరిం। గను
బడియున్నగంధకముకంచుఫలంబులుకందమూలముల్। గొనియ
టసప్తమాసమునకుంగ్రయమిచ్చినలాభమొప్పగా।నినుమడియా
నుతిమ్మధరణీశ్వరవెంకటరాజశేఖరా॥ ౪౩॥

తా॥ పనివడిఇతి॥ ఓతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! ఫాల్గునశుక్లపూర్ణిమయందు ఇదివరకుచెప్పబడినగుర్తులు కనబడినయెడల గంధకము కంచుఫలములు కందమూలములు అనువానినికొనిదాచియుంచినయెడల ఏడుమాసములకుపిమ్మట రెట్టింపుధరకలుగును॥

సీ॥ రాజిల్లునలమీనరాశిపున్నమనాడు యేడుగ్రహంబులుగూడెనేని।
ప్రజలకుహానియాద్విజరాజునాశుభగ్రహములు జూచినగల్గుశుభ
ము। ధారణహెచ్చుక్రూరగ్రహంబులుగనుగొన్నధరయధికం
బుదఱుగుభువి। నొక్కమతమిదిపున్నము ముప్పదిదివసంబులైన
సువృథముగాగ। సమముధారణనొక్కఘస్రంబుకొరత। యా
యినధారణమరితక్కువగునునొక్క। దినమధికమైనధారణఘన
ముగాగ। నగ్గువౌననెశెట్టనయార్యసుతుడు॥ ౪౪॥

తా॥ రాజిల్లుఇతి॥ మీనమాసమునందలి పూర్ణిమయందు ఏడుగ్రహములు ఒక్కటిగాచేరినయెడల ప్రజలకుహానియగును, ఆదినమందు చంద్రుని శుభగ్రహములుజూచిన శుభములుకలుగును చంద్రునిక్రూరగ్రహములుచూచినయెడలధరలు అధికమగును, ముప్పదిదినములకు సరిగా పున్నమవచ్చినయెడలధరలు సమముగానుండును, ఇరువదితొమ్మిదిదినములకే పూర్ణిమవచ్చెనేని ధరతక్కువయగును. ఒక్కదినము అధికమైనయెడల ధరయెక్కువయగును॥

—* గ్రహణలక్షణము. *—

సీ॥ ఉత్తరాషాఢయనుత్తరాభాద్రయుహస్తపునర్వసునశ్వినులును।
చిత్తనుత్తరయును జెలగునియ్యేడుతారలవాయుదిశనుండిగ్రహణ
మైన। నరులకుచిన్నవాండ్లకువ్యాధిగల్గునుధాన్యంబుచఱుగుయు
ద్ధంబులగును। కోపంబుబహుళంబుకొంచమావానయుతరిగంచి

చూడంగధరణియందు । సరవినీజెప్పినట్టిదోషములలోన । నొ
క్కటైనగలిగిననుర్వియందు । నత్యుగ్రతనక్షత్రయమ్ములోన ।
ననియె శెట్టడుసకలవిద్యావిదుండు॥ ౪౫॥

తా॥ ఉత్తరాఇతి ॥ ఉత్తరాషాఢ ఉత్తరాభాద్రహస్త పునర్వసు అశ్విని చిత్త ఉత్తర అనునట్టి యేడునక్షత్రములయందును వాయువ్యదిక్కునందు స్పర్శగల గ్రహణముకలిగియున్నయెడల బాలురకువ్యాధులు విశేషముగాఁగలుగును, ధాన్యముతగ్గిపోవును, యుద్ధములుకలుగును, జనులకు కోపము హెచ్చును, వర్షములునుతగ్గిపోవును, ఈచెరువులలోనొక్కటయినను మూడుమాసములలోపల మిక్కిలిభయంకరముగాఁగలుగును॥

సీ॥ జ్యేష్ఠపూర్వాభాద్రకృత్తికభరణిపుష్యంబునుమఖయువిశాఖయనె
డు । నలసప్తతారలనాగ్నేయమందునగ్రహణమైననుశిశుప్రకర
ములకు । వ్యాధులువొడముధాన్యంబులుదఅగునుఆలవానయు
నెండరాచబాధ । ఘనమగువర్షంబుగలుగు కేవలముడుగురియ
కుండునువృష్టిగువలయమున । సరవినీజెప్పినట్టిదోషములలోన।
నొక్కటైననువొదుసునిక్కమముగ । నత్యుగ్రతనక్షత్రయమ్ము
లోన । ననియె శెట్టడు వేంకటావనినరేంద్ర॥ ౪౬॥

తా॥ జ్యేష్ఠఇతి॥ ఓవేంకటరాజోత్తమా ! జ్యేష్ఠపూర్వాభాద్ర, కృత్తిక, భరణి, పుష్యమి, మఖ, విశాఖ, అనునట్టి యేడునక్షత్రములయందు, ఆగ్నేయదిక్కునందు గ్రహణములుకలిగినయెడల పిల్లలకురోగములు అతిశయించును, ధాన్యములుతగ్గిపోవును, ఆళ్లవానలుగురియును, ఎండలవలనను రాజులవలనను బాధలు అధికమగును, అధికముగా వర్షములుగురియును, ఒకవేళవర్షములుగురియకయేపోవును, ఇప్పుడుచెప్పఁబడిన చెఱువులలోనొకటియైనను మూడుమాసములలోపల మిక్కిలి భయంకరముగాఁగలుగునని తాత్పర్యము॥

సీ॥ స్వాతిపూర్వాషాఢశతతారయాశ్లేషయార్ద్రరేవతిపుబ్బలనెడు
సప్త । నక్షత్రములయందునైఋతిదిశనుండిగ్రహణమైననుశిశుప్ర
కరములకు । హానియాగోపంబులలరుసీర్పయిరెండిపోవుననూరా
ధశ్రవణములను । నభిజిద్ధనిష్ఠయుమృగశీర్షమూలరోహిణులన
గాఘనవెలయునట్టి।యేడునక్షత్రములయందునెంచిచూడ। కడగి
యీశాన్యదిశనుండిగ్రహణమైన । క్షోణిప్రజలకునెంతయుశు



భమునదనరు । ననియె శెట్టడుసకలవిద్యావిదుండు॥ ౪౭॥

తా॥ స్వాతిఇతి॥ స్వాతి, పూర్వాషాఢ, శతభిషము, ఆశ్లేష, ఆర్ద్ర, రేవతి, పుబ్బ, అనునట్టియేడునక్షత్రములయందు నైఋతిదిక్కుననుండి గ్రహణముకలిగినయెడల పిల్లవాండ్రకుహానికలుగును, ఇంద్రగోపపురుగులు అతిశయించును, నీటివలనఁబండెడుపైరులు ఎండిపోవును. అనూరాధ, శ్రవణము, అభిజిత్తు, ధనిష్ఠ, మృగశీర్ష, మూల, రోహిణి, అనునట్టి యేడునక్షత్రములయందును ఈశాన్యదిక్కునందు గ్రహణము కలిగినయెడల భూమియందలి మనుష్యులకు మిక్కిలిగా శుభములుగలుగును॥

గీ॥ చైత్రమునజ్యేష్ఠఫాల్గుణశ్రవణములను । నర్కసోమోపరాగంబు
లైనరుజలు । భూభ్రమణమద్భుతంబులుపుట్టుధరణి । నాయకు
లునొత్తురనె శెట్టనప్రభుండు॥ ౪౮॥

తా॥ చైత్రమునఇతి॥ చైత్రమాసమునందును జ్యేష్ఠమాసమునందును ఫాల్గునమాసమునందును శ్రావణమాసమునందును సూర్యచంద్రగ్రహణములుకలిగినయెడల రోగములు అధికములగును, భూకంపములు కలుగును, ఆశ్చర్యములుకలుగును, రాజులునొచ్చిపోదురు॥

క॥ ఒకమాసంబునసోమది । నకరగ్రహణంబులైననగుజగడంబుల్ ।
సకలనృపులునొత్తురుపా।యకశోణితనదులువారుననె శెట్టడిలన్॥

తా॥ ఒకఇతి॥ ఒకనెలయందే చంద్రసూర్యగ్రహణములు కలిగినయెడల యుద్ధములుకలుగును, సకలరాజులును నొచ్చిపోదురు; రక్తపునదులుప్రవహించును॥

## అకస్మికలక్షణము.

సీ॥ శిశువులుముదముగాజెరువులుగట్టినవట్టిగుంటనుదేమబుట్టెనేని।గు
డకుంభమునునుప్పుకడవద్రవించినశిఖియాడుచునుగూతజేసెనేని।
చీమలగమిగుడ్లతోమిట్టలెక్కినగకుబంతములపంచుగప్పెనేని। మే
ఘంబుజలముతోమీదకుండలదొంతులాండొండ జెట్టినట్లుండెనేని ।
కూడియందందదూనియలాడెనేని । యంబుఘటముర్వియిడజు
మ్మురనియెనేనిగలుగుబహువృష్టియాకస్మికంబుగాఁగ । దిమ్మభూ
పాలవేంకటాద్రిక్షితీంద్ర॥ ౫౦॥

తా॥ శిశువులుఇతి॥ ఓతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! పిల్లవాండ్రు ఒకటిగాచేరి సంతోషముగాచెరువులుగట్టినను, నీళ్లులేనిగుంట

లయందు తేమకలిగినను, బెల్లపుకుండయందును ఉప్పుకుండయందును నీళ్లు ద్రవించినను కోడియీటలనాడుచు కూతలను వేసినను, చీమలగుంపులు గ్రుడ్లతో మెరకనేలలకుబోవుచున్నను దిక్కులచివరలయందు మంచువ్యాపించియున్నను, మేఘముఉదకముతో మీదమీదదొంతులుకట్టినట్లున్నను, విశేషముగావర్షములుగురియును॥

వ॥ మఱియునెప్పుడుతప్ప కపట్టైడుపట్టైసంబురేపకడబట్టిచూచినదు
ప్పుబట్టియుండినను - శునకంబులుగృహంబులమీదను నదీతటాకమ
ధ్యంబులయందుగూతలువెట్టినను, అడివిగెలుపశువులదరిమితరిమి
గరచినను - నోగిరంబువేగిరంబబాగుదప్పినను పిచ్చుకలుమొదల
గుపులుగులబలగంబులుపచ్చికెవిచ్చలవిడిమేయుచున్నను పాడిమట్టి
లోజంటగూడి పొరలినను శుకనికరంబులుసుఖకరంబులగు తమత
మగూళ్ళువిడిచి యాకసంబునకెగసినను, కాకులాకసంబునకెగరి
నను మిన్నుజూచినను ఱెక్కలార్చినను పిల్లులుల్లంబునమల్లడిగొని
మొల్లంబున నేలమూర్కొనుచు బుస్సుబుస్సురనినను, నల్లనియీగె
లు క్రమ్మొత్తతోతోపులగట్టిననీటిపైగ్రమ్మోగినను - పుడమినడుసుబుడ
బుడబొంగినను భుజగవ్రజంబులుకుంజపుంజంబులనెక్కినను- గో
తియకదుపులుసమస్థలంబుననుండి మిట్టకెక్కినను జలంబులనుండి
మత్స్యంబులుబైటపడినను బడినజలచరంబులుచవిచెడినను, మృ
గప్రకరంబులుతలలువంచి కూతలిడినను శరీరంబులుగదలించుచుం
డినను, మాపటివేళకుందేలునక్క యిత్రిపాముపూసరవెల్లిబల్లి
మొదలగునవి పులివలెగూర్చుండినను, శరీరంబుగదలించినను, ఆకు
లుదినుమృగంబులాకులుదినుచుతమతమనెలవులనిలిచినను, పక్షులు
సమీపంబుననున్న గ్రుడ్లమిట్టలబెట్టినను, వరుషంబుగలదని శెట్టి
డునిశ్చయించిచెప్పె॥ ౫౧॥

తా॥ ఇంతయగాక ఓవేంకటరాజోత్తమా! ఇంకనుచెప్పెదను, వినుము, సర్వకాలములయందును ధరించుచున్న యాయుధము తెల్లవారలేచిచూచినపుడు తుప్పుపట్టియున్నను, కుక్కలుగృహములమీదను నదులయొక్కయును తటాకములయొక్కయును మధ్యప్రదేశమునందును నిలిచికూతలుబెట్టినను అడవులయందలి యీగెలు పశువులనుతరిమి తరిమి కఱచినను అన్నము శీఘ్రముగాపాసిపోయినను పిచ్చికలుమొదలుగాఁగలజంతువుల సముదాయము యథేచ్ఛముగా పచ్చికసవును మేయుచున్నను ఆపిచ్చికలు మొదలుగాఁగల జంతువులు జంటజంటగాచేరి పొర్లిగింతలనుబెట్టినను, చిలుకలసముదాయములు సుఖములనుకలుగఁజేయునట్టి తమతమగూండ్లనువిడిచిపెట్టి యంతరిక్షమునకు ఎగిరిపోయినను ఆకాశమునుచూచినను ఱెక్కలను ఆర్చుకొనుచున్నను పిల్లులుమనస్సులయందు వ్యసనమునుపొందుచు నేలను వాసననుజూచి బుస్సుబుస్సనిధ్వనిజేయుచున్నను నల్లనియీగలుగుంపుగుంపుగాఁజేరి రొదలనుచేసినను, భూమియందలి బురదబుడబుడపొంగినను పాములుపొదరిండ్లమీదికెక్కినను గోత్రాలమందలు సమప్రదేశములనువిడిచిపెట్టి మిట్టనేలలెక్కినను నీళ్ళలోనుండి చేపలుబయలునకువచ్చియున్నను వలలయందుఁదగులుకొన్న జలజంతువులు రుచిలేకయున్నను, మృగములసముదాయములు శిరస్సులను వంచుకొనికూతలనుపెట్టినను (లేక) దేహములను కదలించుచుండినను, మాపటిపూట కుందేలు నక్క యిత్త్రిపాము ఊసరవెల్లి బల్లి మొదలగు జంతువులు పులులవలె కూర్చుండినను దేహములను కదలించినను ఆకులనుభుజించునట్టి మృగములు ఆకులనుభక్షించుచు తమతమస్థానములయందు నిలిచినను పక్షులు జలసమీపమునందు నివసించియున్నను గ్రుడ్లను మిట్టనేలలయందుఁబెట్టినను వర్షములు అధికముగాఁగురియునని శెట్టియనువాఁడు నిశ్చయించిపలికెనని తాత్పర్యము॥



చ॥ జనతతివానకైకడువిచారమునొందగనీరుకోళ్ళుగొబ్బునదివినుండి
యచ్చటనుభూమిక్రివాలినమారుతంబుక్ర । న్ననధరమ్రోవగా
విసరినంగురియుంబహువృష్టిగా । వననిధిగభీరతిమ్మనృపవర్యునివేం
కటరాజశేఖరా॥ ౫౨॥

తా॥ జనఇతి॥ సముద్రునివలె గంభీరమైన స్వభావముగలవాఁడవును తిమ్మరాజుగారి సంతతివాఁడవును అయినయోవేంకటరాజోత్తమా! మానవులందఱును వర్షమునుగురించి విచారమునుపొందుచున్నసమయమునందు నీరుకోళ్లు ఆకాశమునుండి నేరకుదిగినను భూమిబొబ్బరిల్లునట్లుగా గాలికొట్టినను విశేషముగా వర్షములుగురియునని తాత్పర్యము॥

క॥ ధరణీచక్రంబదరగనురుముచువీచినను ప్రజలకొదువున రోగోత్క
రములుదుర్భిక్షాదులు । కరమరుదుగననియె శెట్టికందర్పుఁడిలన్॥

తా॥ ధరణీఇతి॥ ఓవేంకటరాజోత్తమా! భూచక్రమంతయును అదురునట్లు ఉరుముచు గాలివీచినయెడలను మేఘములు పరుగిడినను జనులకురోగములు అధికములగును. ఇంతయగాక దుర్భిక్షము మొదలు

గాఁగల కష్టములు అధికమగునని తాత్పర్యము॥

సీ॥ పరగ గార్తెలయందు బగలు వర్షింప కరాత్రులనధికవర్షంబు
గలిగి । విపరింపనాకార్తె వెడలిపోవు తొలినాటిదినంబునన
రులుజూడ సూర్యమండలమెఱ్ఱనై పరివేషంబు గట్టినట్లుండినగమల
హితుని కిరణములప్పుడువాన కాళ్ళచందంబున గానుపించిననునిక్కం
బుగాను । ధారుణీనాయకులకుతథ్యంబు గాగ నఖిలదిక్కులయం
దును వార్తె యెదవు పంటవలతక్క్రేగడు పంటలెసగు । గాఢకీర్తి
ప్రతాపవేంకటమహీప॥ ౫౩॥

తా॥ పరగ ఇతి॥ మిక్కిలి గొప్పవగు కీర్తిప్రతాపములుగల యో
వేంకటరాజోత్తమా! కార్తెయందు పగటివేళలయందు వర్షింపక రా
త్రులయందు. అధికముగా వర్షముకురియుచున్నను, అటువంటికార్తెలు
గతించిపోవునట్టిదినమునకు ముందటిదినమందు సూర్యమండలము ఎఱ్ఱని
దైయుండి పరివేషముగలదైయుండినను ఆసమయమునందు సూర్యుని
కిరణములు వానకాళ్ళవిధముగఁ గనఁబడినను నిజముగా సకలదిక్కుల
యందలి రాజులకును చెరుపులుఁకలుగును, పంటలుమాత్రము అధికము
గాఫలించును॥

గీ॥ గొప్పవడగండ్లబడగ నెక్కుడుగనపుడె । గాలివిసరంగ బిడుగులు
నేలవ్రాల । క్రూరమగు రక్తవర్షంబు గురిసెనేని । పుట్టు దుర్భిక్ష
దశయనె రెట్టడిలను॥ ౫౪॥

తా॥ గొప్ప ఇతి॥ గొప్పగొప్పవడగండ్లు పడుచున్న సమయము
నందు గాలియధికముగాఁ గలిగియుండి పిడుగులు పడినను రక్తవర్షముగు
రిసినను దుర్భిక్షము లోకమునందంతటను వ్యాపించునని తాత్పర్యము॥

క॥ అరుణోదయమున వరుషము । గురియఁగ కడు నెఱ్ఱనైన కొమ్మొబ్బు
గడరం । బోరిపోరిపిడుగులు వ్రాలిన । ధరణీశులు నొత్తురసియె
దా రెట్టడిలన్॥ ౫౫॥

తా॥ అరుణో ఇతి॥ సూర్యోదయసమయమునందు వర్షము గురిసీ
యాకాశమంతయు నెఱ్ఱగనుండి పిడుగులుఁ పడెనేని తప్పక రాజులుఁనొ
చ్చిపోదురని రెట్టఁడనువాఁడు చెప్పెనని తాత్పర్యము॥

మ॥ అహితారణ్యచయాగ్నికీలనయ రేఖాచార్యసంకాశ । సత్యహరి
శ్చంద్రకటాక్షసంగతదయాత్రాణార్థిజాలాదిశా । సహరీదం
తరకీర్తిచ్ఛదనన రేశశ్రేష్ఠ యత్యంతధన్యహరిధ్యానగరిష్ఠహృన్న



శీనదానక్షాత్రతేజోనిధీ॥ ౫౬॥

తా॥ అహితా ఇతి॥ శత్రువులనియెడు నడవిసముదాయమునకు
అగ్నిజ్వాలలవంటివాఁడా! నీతివిద్యకు గురుఁడా! సత్యమునందు హరిశ్చం
ద్రునివంటివాఁడా! కటాక్షములచేత చూపుచున్న దయగలవాఁడా! దిగం
తములయందు వ్యాపించిన కీర్తిగలవాఁడా! రాజోత్తమా! మిక్కిలి కృ
తార్థుఁడా! నారాయణధ్యానమునందు నిలిపియున్న మనస్సుకలవాఁడా!
దానమునకును క్షత్రియతేజస్సునకును సముద్రునివంటివాఁడా! అని
తాత్పర్యము॥

పంచచామరము॥ క్షమాధృతక్షమామహాభుజాపరాక్రమక్రియా । కు
మారకల్ప దానకల్పకుంభినీశపాపసం । గమావథరామణీకుమా
రకాంతిపంకజాహితా । సమానకౌరవాధినాధ సప్తసంతతీ
శ్వరా॥ ౫౭॥

తా॥ క్షమా ఇతి॥ ఓర్పుచేత భూమిని భరించినవాఁడా! అధిక
మైన భుజపరాక్రమముగలవాఁడా! కుమారస్వామితో సమానుఁడా! దా
నమునందు కల్పవృక్షమువంటివాఁడా! పాపసంగమ్ముగారికి పుత్త్రిరత్న
మయినవాఁడా! కాంతియందు సూర్యునివంటివాఁడా! సంపదయందు
దుర్యోధనునకు సమానుఁడా! సప్తసంతానమునుగనినవాఁడా! అని
తాత్పర్యము॥

గద్య॥ ఇది శ్రీమదొంటిమిట్ట రఘువీరకృపాలబ్ధ సారసారస్వతధు
ర్యాయ్యలరాజవంశ సంభవాయ్యలాఖ్య భాస్కరాఖ్యకవిద్వయ
ప్రణీతంబగు రెట్టమతశాస్త్రంబునందు తృతీయాశ్వాసము సం
పూర్ణము॥

ఇట్లని మూఁడవయాశ్వాసము ముగిసెను.

శ్రీరస్తు.

# రేట్టమతశాస్త్రము

## చతుర్థాశ్వాసము.

శ్రీవిమలతాలహలాబల । సేవకథావర్ణనైకదిగరిమథనధీ । పా
వనగుణభూషణభ । ద్రావహకొండ్రాజువేంకటాద్రినరేంద్ర ॥ ౧ ॥

తా॥ శ్రీవిమలఇతి॥ సంపదలచేతనిర్మలమైనవాఁడవును, అహో బలదేవుని కథావర్ణనమునుచేయువాఁడవును, శత్రువులను మథించునట్టి బుద్ధికలవాఁడవును, పావనములయిన గుణములకునలంకారమయినవాఁడవును, శుభములను కలుగఁజేయువాఁడవును, అయిన యోకొండ్రాజుగారి వేంకటాద్రిరాజోత్తమా! అని తాత్పర్యము॥

### గ్రహచారలక్షణము.

సీ॥ ఒకరాశినెలయుండునొప్పగాసూర్యుఁడుబుధభార్గవుల్మతిభూ
షుజుండు। నెలమీదనరయుండునిర్జరాచార్యుండు పదిరెండు నెల
లుండుభానుజుండు । ముప్పదినెలలుండుమొగిరాహుకేతువులిరు
వదినెలలుండుహిమకరుండు । తర్కింపనటదినద్వయమునుపది
హేనుగడియలుజగతిప్రఖ్యాతముగను । క్రమముతోనుతగ్రహ
ములగతులు దెలిసి । తెలుపవలయునుశుభములుధీరవరులు। జన్య
నిశ్శంకజగదభిశాసనాంక । ప్రాభవోపేంద్రకొండ్రాజుపార్థి
వేంద్ర॥ ౨ ॥

తా॥ ఒకరాశిఇతి॥ జన్యనిశ్శంక జగదభిశాసనఅనునట్టి బిరుదునామముగలవాఁడవును, ఐశ్వర్యమునందు దేవేంద్రునివంటివాఁడవును అయిన యోకొండ్రాజుగారి వేంకటరాజోత్తమా! సూర్యుఁడు ఒకరాశియందు నెలదినములు నివసించియుండును, బుధశుక్రులుగూడ ఇటులనె ఒక్కొకరాశియందు నెలదినములుందురు. అంగారకుఁడు ఒక్కొకరా



శియందు నలుబదైదుదినములుండును. గురుఁడు ఒక్కొకరాశియందు పదిరెండునెలలుండును, శనిముప్పదిమాసములుండును, రాహుకేతువులు ఇరువదినెలలుందురు, చంద్రుఁడు ఒక్కొకరాశియందు రెండుదినములను పదునైదుగడియలను నివసించియుండును, కావునక్రమముతో గ్రహముల గతులను దెలిసికొని పండితులగు వారు శుభాశుభఫలములను దెలుపవలయును॥

క॥ హిమభూధరంబుమొదలుగ। విమలస్థితమించుజాహ్నవీనదిదనుకా।
నమృతాంశుతనయక్షేత్రము । విమలాభేద్యప్రతాపవేంకట
భూపా॥ ౩ ॥

తా॥ హిమఇతి॥ నిర్మలమయినదియును భేదింపనలవికానిదియును అయిన ప్రతాపముగల యోవేంకటరాజా! హిమాలయము మొదలుకొని గంగానదివఱకును శనియొక్క క్షేత్రమని చెప్పఁబడును॥

క॥ అలవింధ్యశిఖరియాదిగ । కలుషప్రజరహితమైనగౌతమిదనుకా।
దలపగశుక్రక్షేత్రముయలఘుబలాటోపవేంకటాద్రిమహీపా॥ ౪ ॥

తా॥ అలఇతి॥ అధికమైనబలాటోపములుగల యోవేంకటాద్రిరాజోత్తమా! వింధ్యపర్వతము మొదలుకొని పాపరహితమైన గోదావరీనదివఱకును శుక్రుని క్షేత్రమని చెప్పఁబడును॥

క॥ గురుతుగదురితోత్కరసం । హరమగునాపరమగంగయాదిగలం
కా । పురిదనుకకుజక్షేత్రము । హరిభక్తివిశాలవేంకటాద్రినృ
పాలా॥ ౫ ॥

తా॥ గురుతుగఇతి॥ విష్ణుభక్తియందు మిగులప్రసిద్ధుఁడవైనయో వేంకటాద్రి రాజోత్తమా! పాపములనుదొలగించునట్టి యాగోదావరీనదిమొదలుకొని లంకాపట్టణమువఱకును అంగారకక్షేత్రమని చెప్పఁబడును॥

క॥ ఒకరాశినిశనియంగా । రకులుండినకరువుదోచురాజులకుదగం।
బ్రకటంబగుబహుకలహము । లకలంకగుణాఢ్యవేంకటాద్రిమ
భూపా॥ ౬ ॥

తా॥ ఒకరాశిఇతి॥ నిర్మలములయిన గుణములచేత నలంకరింపఁబడిన యోవేంకటాద్రిరాజోత్తమా! ఒక్కరాశియందు శన్యంగారకులు నివసించియున్నయెడల క్షామము (కరవు) కలుగును, రాజులకున్మిక్కిలి యధికమగు కలహములు జరుగును॥

గీ॥ కడగి యొక్క రాశి గ్రహములు మూడున్న । రాజులకును నాల్గు గ్ర
హములున్న । భూసురులకు కీడు పుట్టు నిశ్చయ । మని యెరె
ట్ట హార్యులభినుతింప॥ ౭॥

తా॥ కడగి ఇతి॥ ఒక్క రాశియందు మూడు గ్రహములున్న యెడల రాజులకును నాల్గు గ్రహములున్న యెడల బ్రాహ్మణులకును కీడు పుట్టునని లోకములోని వారందరును తెలిసియుండునట్లు రెట్టడు చెప్పెనని తాత్పర్యము॥

క॥ ధ్రువముగనొక రాశిని రా । హువుతో కూడ నైదు గ్రహములుండి
నవానల్ । భువి లేక జెడును బ్రజయనె । గవిజననుతుడైన రెట్టకం
దర్పుడిలన్॥ ౮॥

తా॥ ధ్రువముగ ఇతి॥ ఒక్క రాశియందు రాహువుతో కూడ నైదు గ్రహములు నివసించియున్న యెడల వర్షములు లేనందున భూమియందలి ప్రజలందరును చెడిపోదురని పండితుడగు రెట్టడు చెప్పెనని తాత్పర్యము॥

క॥ గురుడును బుధుడొక్క రాశిని । చిరముగ నుండిన వసుమతీస్థలి వాన
ల్ । పరిపూర్ణంబుగ గురియును । హరిసేవాధుర్య వేంకటాద్రి
పవర్యా॥ ౯॥

తా॥ గురుడు ఇతి॥ శ్రీమహావిష్ణుదేవుని సేవయందు సమర్థుడవైన యో వేంకటాద్రిరాజా! గురుడును బుధుడును ఒక్క రాశియందుండిరేని భూమియందు సంపూర్ణముగ వర్షములు గురియునని తా॥

సీ॥ ఇనుడు మున్నుగ బుధుండెనక నున్నను నడుమను శుక్రుడున్న మహియంబుగ
లుగ వంద్రము । హరిదశ్వుముందటను అంగారకుండైన శశియైన నడచిన
క్షామమగును । సూర్యజశశిగురులొక రాశినుండిన దివసంబు మూ
డేండ్లదనక దరుగు । కుజకావ్యశనిబుధగురులొకచో నున్న రోహి
ణియందు నాలోహితాంగు । డరయ వక్రించియుండిన నగును వర
వు । మరియు భౌముండు దేవతామాత్యుడొక్క । రాశినుండిన
కరువును రణములొదవు । దప్పదిదియనె రెట్టకందర్పుడిలను॥

తా॥ ఇనుడు ఇతి॥ సూర్యునకు వెనుక బుధుడును ఆబుధునకు వెనుక నైనను (లేక) ఆ సూర్యబుధులకు నడుమ నైనను శుక్రుడును ఉండెనేని భూమియందు దకము లేకపోవునని తెలియవలయును. సూర్యునకు ముందల్ల నంగారకుడైనను చంద్రుడైనను నడచిరేని క్షామము సంభవించును, కుజగురుచంద్రులొక రాశియందుండిరేని మూడు సంవత్సరముల దనుక క్షామము కలుగును, కుజశనిశుక్ర బుధగురులు వృషభమునందుండగా నంగారకుడు రోహిణియందు వక్రించెనేని క్షామము కలుగును. అంగారకుడును గురుడును ఒక్క రాశియందుండెనేని కరువును యుద్ధములును తప్పక కలుగునని చెప్పుదురు. ఈ విషయములయందొక్కటియును తప్పిపోదని రెట్టడను పండితుడు చెప్పెనని తా॥

క॥ గురుభౌములనడుమ నైన । శ్శనియుండిన హానిమతి ప్రజాళికి కుజు
డా । గురుభృగులనడుమనుండిన । నరుదగు క్షామంబు వచ్చునసె రె
ట్టడిలన్॥ ౧౧॥

తా॥ గురు ఇతి॥ గురుకుజులకు మధ్యయందు శనియుండెనేని జనులకు నానావిధములగు కీడులు కలుగును. అంగారకుడు ఆ గురుశుక్రులకు నడుమయందుండెనేని మిక్కిలి యాశ్చర్యకరమగు కరువు వచ్చునని తా॥

క॥ దినకరభౌములనడుమను । శనియుండిన నరులు వేగ సమయుదురుర్వి
రా । జనులెల్లనిక్కమంచని । యని యెం రెట్టనకవీంద్రుడు ధార్యులు
వొగడన్॥ ౧౨॥

తా॥ దినకర ఇతి॥ కుజరవులకు మధ్యయందు శనియుండెనేని యెడల లోకములోని జనులు విశేషముగా నశించిపోదురని రెట్టన పండితుడు చెప్పెను॥

గీ॥ భరణి నస్తమించ భౌముడుండగ రాహు । వతనిగూడెనేని యధికముగ
ను । క్షామబాధవచ్చు భూమిపై యనితమను । పట్టభద్రులెన్న రెట్ట
ఘనుడు॥ ౧౩॥

తా॥ భరణి ఇతి॥ భరణీనక్షత్రమునందంగారకుడస్తమయమును పొందబోవుచుండగా రాహువు ఆ యంగారకునితో కూడిన యెడల క్షామము కలుగునని పట్టాభిషిక్తులగు రాజులందరును సంతోషించునట్లుగా రెట్టడు చెప్పెననితా॥

క॥ గురుశనులొకచో నుండిన । నరుదుగ సంవత్సరత్రయము దనుక గ్ర
హం । కరువుల చెడు పసులణగును । ధరణీస్థలి ననియె రెట్టధన్యుడు
పేర్కొన్॥ ౧౪॥

తా॥ గురుశను ఇతి॥ గురుడును శనియును ఒక్క రాశియందుండిరేని మూడు సంవత్సరముల కాలము మిక్కిలి యాశ్చర్యముగా కరువు కలిగియుండును. ఇంతియగాక పశువులు నశించిపోవును అని రెట్టడు చెప్పె

సని తాత్పర్య॥

గీ॥ మున్ను చంద్రుడతని వెన్నునగురుభార్గ । వులును వెనకరవియు
 వోలువుమిగుల । నుండిరేని భూమి మెండుగావానలు । వఱియున
 నియె రెట్టకోవిదుండు॥ ౧౫॥

తా॥ మున్ను ఇతి॥ ముందరచంద్రుఁడును అతనికివెనుక గురుశుక్రులును వారికివెనుక సూర్యుఁడును ఉన్నయెడల అధికముగా వర్షములుగురియును॥

గీ॥ శుక్రుడీశునకెదురయిన చోటుగాన । నరకుజునిగూడియెచ్చటనైననున్న । జాలగురియునువర్షంబుమేలుభువిని । వినుముకొండ్రాజుతిమ్మయ వేంకటేంద్ర॥ ౧౬॥

తా॥ శుక్రుఁడుఇతి॥ శుక్రుఁడు ఈశాన్యపుదిక్కున కెదురుగనున్న దిక్కునందుఁగాక శనితోఁగూడి మఱియెక్కడనైనను ఉన్నయెడల అధికముగా వర్షములుగురియునని యోకొండ్రాజుగారి వేంకటరాజోత్తమా! రెట్టఁడు చెప్పెనని తా॥

క॥ రాత్రించరగురుచంద్రులు । మిత్రక్షేత్రములనున్న మిగుల శుభంబౌ । ధాత్రీజనులకువైభవ । వృత్రాహిత తిమ్మరాజ వేంకట
 నృపతీ॥ ౧౭॥

తా॥ రాత్రించరఇతి ॥ దేవేంద్రునివంటి యో తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! రాహుగురుచంద్రులు మిత్రక్షేత్రములయందున్న యెడల అధికముగా భూలోకములోని జనులకు శుభము కలుగును॥

గీ॥ గురుభృగుశశాంకులొక్కట గూడియున్న । ధరణిసుతదైత్యగురులుముందటను దేవ । మంత్రినడచినగల్గదుసమగ్రవృష్టి । విమలగుణసాంద్రతిమ్మయ వేంకటేంద్ర॥ ౧౮॥

తా॥ గురుఇతి॥ నిర్మలమైన గుణములచేత నధికుఁడవైన యో తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! గురుఁడును శుక్రుఁడును చంద్రుఁడును ఒక్కచోటగూడియుండఁగా కుజశుక్రగురువులలో గురుఁడుముందరనడచుచుండెనేని సంపూర్ణముగా వర్షముగురియును॥

సీ॥ శనిమున్నుగాసురాచార్యుండునడచిన । ప్రజలకునామేడు భయముగల్గు । సురగురుశనికుజుల్ జూచిననొండొరుజగములోపలగడుసారమైన । హిమగిరిసేతుమధ్యంమునగల్గిన నృపులు యోధులు నోత్తరపరిమితము । గురుశనిశుక్రులు గూడియుండినమఱి గంగ



యాదిగమంచుగట్టుదనుక । స్ఫోటకంబులు మొదలగు ఘోరరోగ । పుంజములచేతభూమినిబుట్టిజనులు । సమయుదురటంచుజెప్పెనిశ్చయముగాగ । తజ్ఞుడైనట్టిరెట్టకండప్పుడుర్వి॥ ౧౯॥

తా॥ శనిఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! శనికిముందుగా గురుఁడునడచినయెడల ఆసంవత్సరమందు జనులకు అధికముగా భయముకలుగును. గురుశనికుజులు పరస్పరదృష్టికలవారైరేని హిమాలయము మొదలుకొని సేతువువఱకును గల రాజులు నొచ్చిపోదురు. స్ఫోటకములు మొదలుగాఁగల రోగములచేత భూమియందలి జనులందఱును నశించిపోదురు. మఱియును గురుశని శుక్రులు కూడియుండినయెడల గంగానదిమొదలుకొని హిమాలయమువఱకును గల జనులు స్ఫోటకములు మొదలుగాఁగల రోగములచేత నశించిపోదురు.

క॥ దైతేయగురుఁడుబుధుడును । స్వాతిస్థితులైనయపుడు వానలుగురియుం । శీతాంశుఁడుతోజనను । ర్వీతలమునవానగురియు వేంకట
 నృపతీ॥ ౨౦॥

తా॥ దైతేయఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! గురుఁడును బుధుఁడును స్వాతీనక్షత్రమునందు ప్రవేశించియున్నపుడు వర్షములు గురియును. చంద్రుఁడు వారితోఁగూడ చేరినడచెనేని యధికముగా వర్షముగురియును॥

గీ॥ హేవళంబివత్సరమునశని నిసుతుడు । కుంభముననుండగాసురగురుడుసింహ । రాశినుండిననొకపాలు ప్రజలునిలిచి । గిట్టుదురుమూడుపాళ్లని రెట్టడనియె॥ ౨౧॥

తా॥ హేవళంబిఇతి ॥ హేవళంబి సంవత్సరమునందు శనికుంభమునందుండఁగా గురుఁడు సింహరాశియందుండెనేని భూమియందలి ప్రజలలో మూడుభాగములుతప్పకనశించి యొకభాగపు జనులుమాత్రము మిగిలియుందురు॥

చ॥ క్షితిపరిధావివర్షమున సింహమునన్ శనియుండగాబృహ । స్పతియలవృశ్చికంబునను బాగుగనుండినకృష్ణవేణిని । ర్గతజలయాత్రజాతనిధరాప్రజనొచ్చునుఘోరబాధయుం । సతతముగల్గియుండునునిజంబనె రెట్టడు విస్మయంబుగన్॥ ౨౨॥

తా॥ క్షితీతి॥ పరీధావి సంవత్సరమునందు సింహమునందు శనియున్నపుడు బృహస్పతి వృశ్చికమునందుయుండెనేని కృష్ణానదియందు

నీళ్లు లేకపోవును. భూమియందలి మనుష్యులందఱును నొచ్చిపోదురు. ఇంత యగాక దొంగలవలన బాధ యెక్కువయగును॥

చ॥ నలువుగ క్రోధివర్షమున నాశని మీనము నన్వసింపగా । వలమరి
కన్యకం గురుడు వచ్చిన దస్కరరోగబాధలం । నలుగుదు రుర్విలో
జనులు నర్మదనుండి సురాద్రివాకవె । గ్గలమగు క్షామమౌ ననియె
ఘట్టిగ రెట్టన ధారుణీస్థలిన్॥ ౨౩॥

తా॥ నలువుగ ఇతి॥ క్రోధిసంవత్సరమునందు శని మీనమునందు నివసించియుండగా కన్యయందు గురుడు నివసించియుండెనేని లోకములోని జనులందఱును దొంగలవలనను రోగములవలనను బాధలు అధికమగును. నర్మదానది మొదలుకొని హిమాలయమువఱకును గల దేశమునందు మిక్కిలి గొప్పదగు క్షామము కలుగును॥

చ॥ అనిమిష రాజమంత్రి ప్రభవాబ్దమునందు లగన్యయుండగా । నిన
నందుగూడెనేని గణియింపగ నర్మదవద్దనుండి శ్రీ । తనగను దాకవా
నయొక తావున లేక ధరాతలంబున । గ్గానుక ష్టమింత గానని యెలోకు
లు మెచ్చగ రెట్టడిమ్మునన్॥ ౨౪॥

తా॥ అనిమిష ఇతి॥ గురుడు ప్రభవ సంవత్సరమునందు కన్యయందుండగా శని ఆగురువుతో కలిసియుండెనేని నర్మదానది మొదలుకొని హిమాలయపర్వతమువఱకు వర్షములు లేకపోవును. ఇంతయగాక దేశమునందు అంతటను కరువు అతిశయించునని పండితుడగు రెట్టడు దృఢముగా జెప్పెనని తా॥

గీ॥ అరయ నక్షత్ర రాసులయందు నొకట । నమర గురునకు శనిసప్తము
ననైన । వెనిమిదింటను నైన నుండినను వృష్టి । గలుగునని యెను రె
ట్టడు ఘనయశుండు॥ ౨౫॥

తా॥ అరయ ఇతి॥ రాసులయందుగాని సప్తమమునందుగాని గురునకు శనియును శనికి గురుడును సప్తమమునందుండిరేని ఇట్లుగాక శనిగురువులకు షష్ఠాష్టమము గలిగియున్నను లోకమునందు వర్షముగ లియునని రెట్టడనువాడు నిశ్చయముగా జెప్పెను॥

క॥ శని రాహు సూర్య భూమిజు । లొనరగ నొకరాశినున్న నుర్విపల
యం। బునకలహంబును బుట్టును. । వినుదప్పదు తిమ్మరాజ వెంకట
నృపతీ॥ ౨౬॥

తా॥ శని ఇతి॥ ఓ తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా ! శనిరా



హువు సూర్యుడు అంగారకుడు అనువారలు ఒకటే రాశియందుండెనేని భూలోకమునందంతటను రాజులకు పరస్పరమును యుద్ధములు మెండుగా జరుగునని తా॥

క॥ రవిశీతకిరణగీష్పతి । కవిబుధులొకరొకరి తావు కఱుగుచునున్నం।
భువి లేదు భయము జనులకు । బ్రవిమల యశ వేంకటాద్రి పార్థివ
వర్యా॥ ౨౭॥

తా॥ రవి ఇతి॥ నిర్మలమైన కీర్తిగల యో వేంకటరాజోత్తమా! సూర్యుడు చంద్రుడు గురుడు శుక్రుడు బుధుడు అనునట్టి గ్రహములు ఒకరిరాశిలోనికి మఱియొకరు ప్రవేశింపబోవుచుండగా లోకమునందలి జనులందఱును భయములేని వారగుదురని తా॥

గీ॥ చిత్తతారను స్వాతి నాశ్లేషలోన । నాదికడపట గురుడస్తమందె
నేని । నుదితుడగునేని కడు న్యాయముడుగు నుర్వి । నడరు నన్యాయ
మనె రెట్టడఖిలవిదుడు॥ ౨౮॥

తా॥ చిత్త ఇతి॥ చిత్తానక్షత్రమునందును స్వాతీనక్షత్రమునందును ఆశ్లేషానక్షత్రమునందును మొదటి భాగమందును కడపటిభాగమునందును గురుడు అస్తమయమును పొందెనేని భూలోకమునందు న్యాయము బొత్తిగా నశించిపోవునని రెట్టడను పండితుడు చెప్పెనని తా॥

గీ॥ శని స్వభావగతిని జన్మింపగురుడు వ । క్రించెనేని పంట మించబోదు।
జగడమును దెవుళ్లు నగు మెక్కువుర్విలో । ననియె రెట్టసుకవియా
ర్యులెన్న॥ ౨౯॥

తా॥ శని ఇతి॥ శనియస్తంగతుడై యుదయింపబోవు సమయమునందు గురుడు వక్రించెనేని కొంచెమైనను పంటలు అతిశయించిపండవు. లోకమునందు యుద్ధములును రోగములును అధికములగును॥

క॥ అల మోదుకపూచాయయు । వలనుగ బుటమిడిన పసిడి వన్నె యు
రీతిన్ । వెలసి కుజుండుదయించిన । విలసిల్లును వానజగతి వేంకట
నృపతీ॥ 3౦॥

తా॥ అల ఇతి ॥ ఓ వేంకటరాజోత్తమా! మోదుగుచెట్టుయొక్క పూలచాయవలెను పుటము వేసిన బంగారమువలెను అంగారకుడుదయించి యంతరిక్షమునందు కనబడెనేని లోకమునందు వర్షమధికమగునని తాత్పర్య॥

చ॥ అనువుగ శీతభానుసుతు డాశ్వజమాసమునందు కార్తికం। బునను

దయించినంరుజులుపోరులు క్షామమువచ్చుడామరం । బునహృద
యవ్యథల్గలుగు భూప్రజనొచ్చును గార్గ్యమునిసె । ప్పినయది
యామతంబనియె పెద్దలుమెచ్చగ రెట్టడిమ్మహిన్॥ ౩౧॥

తా॥ అనువుగఇతి॥ చంద్రునికుమారుఁడగు బుధుఁడు ఆశ్వయుజమాసమునందును కార్తికమాసమునందును ఉదయించినయెడల రోగములును యుద్ధములును కరువును మనోవ్యథలును కలుగును. భూమియందలి ప్రజలునొచ్చిపోవుదురు అని గార్గ్యమునివరుఁడు చెప్పెనని రెట్టఁడు చెప్పెనని తా॥

గీ॥ శ్రావణాషాఢములయందు సౌరియుదయ । మందినను క్షామమడ
రును వ్యాధులొదవు । నావులకుగీడుదోచు రత్నాకరోక్త । ఘన
మతంబనె రెట్టసహీనమతిని॥ ౩౨॥

తా॥ శ్రావణఇతి॥ శ్రావణ మాసమునందుగాని ఆషాఢమాసమునందుగాని శనియుదయమును పొందెనేని కరువు అతిశయమగును. రోగములు అధికములగును. ఆవులకు చెరుపుకలుగును. ఇది రత్నాకరమతమని రెట్టఁడు చెప్పెనని తా॥

గీ॥ శ్రావణాషాఢవైశాఖసమయములను । శీతకిరణునిపుత్రుండు సిరి
వహింప । నుదయమొందినశుభములు బొదలునంత్రము । గానసా
హిత్యలోల వేంకటనృపాల॥ ౩౩॥

తా॥ శ్రావణాఇతి॥ సంగీత సాహిత్యములయం దాశకల యో వేంకటరాజోత్తమా ! శ్రావణ మాసమునందుఁగాని ఆషాఢమాసమునందుఁగాని వైశాఖమాసమునందుఁగాని చంద్రునిపుత్త్రుఁడగు బుధుఁడు చక్కఁగా నుదయమును పొందినయెడల శుభములు అధికములగును॥

గీ॥ సౌమ్యుఁడుదయించుతఱిపైడిచాయ కెంపు । చాయయుమ్మెత్తపూ
చాయచెలగినటుల । నున్నమంచిదెపైవర్ణ మెన్ననేది । గాదుప్ర
జలకువినుము వేంకటనృపాల॥ ౩౪॥

తా॥ సౌమ్యుఁడుఇతి॥ ఓ వేంకటరాజోత్తమా ! బుధుఁడు ఉదయించునపుడు బంగారపుకాంతియును కెంపులయొక్క చాయయును ఉమ్మెత్తపూలచాయయును గలిగియుండెనేని లోకములోని ప్రజల కేవిధమైన కీడునుకలుగదని తా॥

క॥ శతముఖదేశికుఁడుదయిం । చుతరిస్ఫటికంబురీతి సురుచిరధవళ ।
ద్యుతినుండునని యెగార్గ్యుఁడు । ప్రతిభోజ్జ్వల వేంకటాద్రి పార్థి



వతిలకా॥ ౩౫॥

తా॥ శతమఖఇతి॥ బుద్ధిసంపదచేత ప్రకాశించుచున్న యో వేంకటాద్రిరాజా ! గురుఁడు ఉదయించునపుడు స్ఫటికమువలెఁ జక్కఁగను దయించెనేని శుభములు గలుగునని గార్గ్యుఁడు చెప్పెనని తా॥

సీ॥ తిలకింపజ్యేష్ఠయాదిగనారు తారలయందును స్వాతిత్రయంబునం
దు । శుక్రోదయంబయిన శుభమగుమతిశుక్రు డుదయించియుం
డంగ ద్రిదశమంత్రి । సప్తమంబైనను సరవితో వెలిపంట పశ్చిమ
భూమి డెబ్బదియెనిమిది । యోజనంబులమేర రాజిల్లుపంటలు సర
వితో గృష్ణపక్షంబునందు । మించిపంచమియల యష్టమీచతుర్ద ।
సులనుశుక్రోదయంబైనచేలు మేలు । గాగఫలియించు భూపాలఘ
నులుచాల । వెలయుదురువైభవంబుల వేంకటేంద్ర॥ ౩౬॥

తా॥ తిలకింపఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! ఆలోచింపఁగా జ్యేష్ఠానక్షత్రము మొదలుకొని యారు నక్షత్రములయందును స్వాతి విశాఖ అనూరాధ అనునట్టి నక్షత్రములయందును శుక్రుఁడు ఉదయించెనేని శుభములు కలుగును. శుక్రుఁడు ఉదయించియున్న కాలమునందు గురుఁడు సప్తమస్థానమునందుండెనేని శుభములగును. ఇంతయగాక పయిరుపంటలు చక్కఁగా ఫలించును. ఈవిధముగా పశ్చిమదేశమునందు డెబ్బదెనిమిదియామడలదూరమువఱకును చక్కఁగా ఫలించును. కృష్ణపక్షమునందు పంచమియందును అష్టమీచతుర్దసులయందును శుక్రుఁడు ఉదయించెనేని చేలుచక్కఁగాఫలించును. రాజులుచక్కఁగా రాజ్యము నేలుదురు॥

సీ॥ ఆరూఢిశుక్రుడు నల్లనైయున్నను నెచ్చుబోరులుకడు నెఱ్ఱనైన ।
నస్త్రబాధలుగల్గునాకసంబావన్నె దనరిన రోగము ల్దనరుమిగుల ।
యతడేహరితవర్ణమైనతస్కరబాధ పసపువర్ణముగల్గ భయము
గలుగు । భసితవర్ణంబయిన వెసదేహబాధలు పాటిలుభువిలోని
ప్రజలకెల్ల । సరవినివర్ణములులేక సహజమైన । ధవళవర్ణంబున
నుసుధాధామమించి । యుండెనేని సుభిక్షమై యుండునెపుడు ।
బలజితమృగేంద్ర వేంకటపార్థివేంద్ర॥ ౩౭॥

తా॥ ఆరూఢిఇతి॥ సింహముయొక్క పరాక్రమముకంటె అధికమైనపరాక్రమముగల యో వేంకటరాజోత్తమా! శుక్రుఁడు నల్లనివర్ణముగలవాఁడైయుండెనేని భూమియందు యుద్ధములు అధికముగాఁ గలుగును. ఎఱ్ఱనిచాయ గలవాఁడై యుండెనేని అస్త్రములవలన బాధలుకలు

గును, ఆకాశము ఎఱ్ఱగానున్నపుడుంకూడ అస్త్రములవలన బాధలు అధికముగానుండును, శుక్రుఁడుపచ్చనివర్ణముగలవాఁడైయుండెనేని దొంగలబాధయధికమగును, శుక్రుఁడుపసుపువర్ణముగలవాఁడయ్యెనేని భయములు అధికములగును, బూడిదెవర్ణముగలవాఁడైయుండెనేని దేహబాధలు అధికమగును, ఈవర్ణములలో ఒకటియునులేక చక్కని తెల్లని కాంతికలిగి చంద్రుని అతిశయించియుండెనేని సుభిక్షమైయుండునని తా॥

సీ॥ శనియుదయించుచోఁచారువైడూర్యకాంతిలితోడనగిశపూచాయతోడ । నలరియున్నసుభిక్షమగు నెఱ్ఱనైయున్నబహువిధప్రహరణభయముగలుగు । భసితవర్ణంబునబరగుడామరవేళధారుణిప్రజమహోద్దామమగుచు । నల్లనైయుండెననలుకువపాటిల్లుబహువన్నియలుగనుపట్టియున్న । ఘనతకాసముశ్వాసరోగములుగల్గు । ధారుణిస్ఫోటకామయదశలచేత । సత్తుగాభూమిజనములునొత్తురనిమె । నాగరికుడైనయారెట్టడార్యులెన్న॥

తా॥ శనిఇతి॥ శనియుదయించునపుడు చక్కనివైడూర్యముయొక్క కాంతికలిగియున్నను అగిశపూల కాంతికలిగియున్నను లోకమంతయును సుభిక్షముగానుండును, ఎఱ్ఱనికాంతిగలవాఁడైయుండెనేని నానావిధములయిన యుద్ధములుకలుగును, బూడిదెవర్ణముకలిగియుండెనేని చెరువుకలుగును, లోకమునందలి ప్రజలందఱును నానావిధములయిన కల్లోలములుగలవారగుదురు. నల్లనికాంతికలిగియుండెనేని రోగములతిశయించును, అనేకవిధములయిన కాంతులుగలిగియున్నయెడల శ్వాసకాసరోగములు అధికములగును, మఱియును, లోకమునందుస్ఫోటకములుమొదలుగాఁగల మారికారోగములు అధికముగాఁగలుగునని తాత్పర్యము॥

సీ॥ సూర్యునిముందటశుక్రుండునడచిన నెసగువానలుభానుభృగులకడును । శనియున్నయట్లవర్షముకావ్యుముందట వరుసనేగ్రహముున్నవానలేదు । మహిసుతుముందటగ్రహరాజునడచిన వెలిమొగిలివిబర్వివృష్టిగురియు । బృందారకాచార్యుముందటసౌమ్యుడు సౌమ్యునిముందటజలజహితుడు । జలజహితుముందటనుదైత్యగురుండు । నడచిననువానగురియునెక్కుడుగధరణి । సాహసాటోపచోళవంశప్రదీప । తిమ్మభూపాలవేంకటాధిపదిలీప॥ ౩౯॥



తా॥ సూర్యునిఇతి॥ సాహసాటోపములుగలవాఁడవును, చోళవంశమును వృద్ధిపొందించువాఁడవును అయిన యోతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! సూర్యునకుముందుగా శుక్రుఁడునడచుచుండెనేని వర్షములు అధికముగాఁగురియును, సూర్యశుక్రులకు వెనుక శనియున్నపుడును కూడ అధికముగావర్షములుగలుగును, అంగారకునకుముందర సూర్యుఁడు నడచుచుండెనేని అధికముగా వర్షములుగురియును, గురునకుముందర బుధుఁడును బుధునకుముందర చంద్రుఁడును ఆచంద్రునకుముందర శుక్రుఁడును నడుచుచుండినయెడలనుగూడ అధికముగా వర్షములుగురియునని తాత్పర్యము॥

క॥ ఇనుముందటభౌముడుభౌ । మునిముందటభృగుకులోత్తముండు నడవడె । ల్లనిమొగుళ్ళుగప్పియంతట । ననువుగవర్షంబుగురియు నభినుతచరితా॥ ౪౦॥

తా॥ ఇనుఇతి॥ కొనియాడఁదగిన నడవడికగల యోవేంకటాద్రిరాజోత్తమా! సూర్యునిముందట కుజుఁడును కుజునిముందర శుక్రుఁడును నడచినయెడల తెల్లనిమేఘములు అతిశయించి యధికముగా వర్షములు గురియునని తాత్పర్యము॥

గీ॥ తమ్మినెచ్చెలికానిముందటనుబుధుడు । బుధునిముందటదేవతాపూజ్యుడరయ । మైత్రముననున్నమేదినీమండలమున । గల్గుతుంపరవేంకటనృపాల॥ ౪౧॥

తా॥ తమ్మిఇతి॥ ఓవేంకటరాజోత్తమా! సూర్యునకుముందర బుధుఁడును బుధునకుముందర గురుఁడును నడుచుచున్నయెడల తుంపురువర్షముగురియునని తాత్పర్యము॥

గీ॥ ధరణిపుత్రునిముందటతరణిసుతుడు । తరణిసుతుముందటనుపూర్వసురగురుండు । నడచిననువానగల్గుఘనంబుగాగ । నుతహరిశ్చంద్రవెంకటక్షితితలేంద్ర॥ ౪౨॥

తా॥ ధరణిఇతి॥ కొనియాడఁదగిన హరిశ్చంద్రునితో సమానుఁడవైన యోవేంకటరాజోత్తమా! అంగారకునకుముందర సూర్యుఁడును సూర్యునకుముందరశుక్రుఁడును నడచుచుండినయెడల అధికముగా వర్షములుగురియును॥

చ॥ శనికుజుతోడగూడిననుసౌరికిచంద్రుడుదోడురామహీ । తనయుడునక్రుడైనమరిదానవదేశికుముందటంజరిం । చినభువివానలేద

నియొసిద్ధము గానలగార్గ్యమౌనిభూ । వినుతగుణౌఘ్యతిమ్మనృధీ
వీపతివెంకటరాజశేఖరా॥ ౪౩॥

తా॥ శనిఇతి॥ లోకమునందు కొనియాడఁదగిన గుణములుగల వాఁడవును లోకమునకు ప్రభుఁడవును అయిన యోవేంకట రాజోత్తమా! శని అంగారకునితోఁగూడియున్నను శనికి చంద్రుఁడు సహాయముగావచ్చినను అంగారకుఁడు వక్రత్వమునుపొందినను అనఁగా అంగారకుఁడు వక్రించినను అంగారకుఁడు గురునకుముందర సంచరించినను లోకమునందు వర్షములుగురియవని గార్గ్యమునివరుఁడు చెప్పెనని తా॥

క॥ గ్రహమాలికెలోపలనిల । గ్రహపతిలేకుండెనేనికలుగదుఫలమా।
మిహిరుండుండినఫలమగు । సహితద్వీపసింహ వేంకటాధిపసింహా॥ ౪౪॥

తా॥ గ్రహమాలికెఇతి॥ శత్రువులనియెడు నేనుఁగులకు సింహమువంటివాఁడవైన యోవేంకట రాజోత్తమా! గ్రహమాలికా యోగము కలిగినపుడు ఆగ్రహమాలికయందు సూర్యుఁడు లేకపోయెనేని ఫలమేమియును కలుగనేరదు. సూర్యుఁడు చేరియుండెనేని యధికమగు ఫలము కలుగునని తా॥

క॥ గ్రహమాలికెలోమున్నుగ । మహికొమరుడునడచినంబ్రమాదం
బుశు । భగ్రహములుముందరనడచిన। బహుశుభమగు వేంకటా
ద్రిపార్థివతిలక॥ ౪౬॥

తా॥ గ్రహమాలికెఇతి॥ ఓవేంకటాద్రి రాజోత్తమా! గ్రహమాలికాయోగము కలిగినపుడు ఆగ్రహమాలికయందు ముందుగా అంగారకుఁడునడచుచుండెనేని అధికముగా చెరుపులు కలుగును. ఆయోగమునందు శుభగ్రహములు ముందుగా నడుచుచుండినయెడల నానావిధములగు శుభములు కలుగునని తా॥

సీ॥ అసురదేశికుడుత్తరాషాఢనేనియుమఖతారవక్రతమలసియున్న।
సముదితుండైనన స్తమితుడైయుండినధారణల్దరగుయుద్ధములుగ
లవు । వర్షముల్లేవృభూవరులునుభయమందనంగారకుండుసిం
హంబునందు । నైనవృషభకుంభరాసులనైననువక్రించియుండిన
వసుధప్రజలు । భాగమొకటిదక్క త్రిభాగమెల్ల । నణగిపోదు
రుమరిస్వాతియందునతడె। వక్రగతినొండెనేనియువానగురియు।
ననియె కేట్టడుసకలవిద్యావిదుండు॥ ౪౬॥

తా॥ అసురఇతి॥ శుక్రుఁడు ఉత్తరాషాఢయందైనను మఖానక్షత్రమునందైనను వక్రత్వముకలవాఁడయినను ఆనక్షత్రములయందు ఉదయమునుపొందినను అస్తమయమునుపొందినను ధరలు అధికమైపోవును. యుద్ధములు కలుగును. వర్షములుగురియవు. రాజులుభయమునుపొందుదురు. అంగారకుఁడు సింహమునందయినను వృషకుంభరాసులయందైనను వక్రించియుండెనేని లోకములోనిజనసంఖ్యలో మూఁడుభాగములు నశించిపోవును. ఆయంగారకుఁడు స్వాతీనక్షత్రమునందుండి వక్రించెనేని వర్షములు అధికముగాకురియునని సర్వవిద్యలయందును అధికమైన నేర్పుగల కేట్టఁడు చెప్పెనని తా॥

క॥ దనుజాచార్యునిముందట । శనినడచినవానగురియుసంపూర్ణము
గా । వినుచెరువులుత్రెక్కలుగా । వినమితశాత్రవసమాజవేం
కటరాజా॥ ౪౭॥

తా॥ దనుజాఇతి॥ నమస్కరించుచున్న శత్రుసమూహము గల యోవేంకటాద్రిరాజోత్తమా! శుక్రునిముందర శనినడుచుచుండినయెడల చెరువులు బ్రద్దలైపోవునట్లు సంపూర్ణముగా వర్షముగురియునని తా॥

చ॥ పరువడిసింహమీనవృషభంబులవృశ్చికచాపరాసులన్ । సరసిజ
మిత్రజుండుమహిజాతుడువక్రతనున్నడామరం । బరువడివచ్చు
వారొకరినొక్కరుజూచుచునుండినంవసుం । ధరకరువుద్భవిల్లు
నెలనాళ్ళకనెంకవికేట్టడింపుగన్॥ ౪౮॥

తా॥ పరువడీతి॥ సింహము మీనము వృషభము ధనుస్సు అను నట్టిరాసులయందు శనియును అంగారకుఁడును వక్రించియుండిరేని డామడాంబరములు అతిశయించును. ఆయంగారక శనులు ఒకరినొకరు చూచుచుండిరేని తప్పక నెలదినములకు కరువుకలుగునని తాత్పర్యము॥

గీ॥ ఒనరకుజుడుశనియునొకరాశినుండి । వక్రించిరేనినృపులుకినుకలూ
దవి । యాహవమునవొత్తురావులులేగలు। చేటునొందుననియెతీ
తిపచంద్ర॥ ౪౯॥

తా॥ ఒనరఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! అంగారకుఁడును శనియును ఒకరాశియందుండి వక్రించిరేని రాజులు పరస్పరకలహములుగలవారై యుద్ధములయందుఁ జచ్చిపోదురు, ఇంతయగాక ఆవులును దూడలును నశించిపోవునని తాత్పర్యము॥

గీ॥ ధరణీసుతుడుపునర్వసుతారయందు । నుదయమందినవక్రించియు
న్నపంట । లెసగుప్రజకెల్లశుభమాపహిల్లియందు । రిపుత

మోహాంస వేంకటనృపవతంస॥ ౫౦॥

తా॥ ధరణిఇతి॥ శత్రువులనియెడు చీకటికి సూర్యునివంటివాఁడవైన యో వేంకటరాజోత్తమా! అంగారకుఁడు పునర్వసూనక్షత్రమునందు ఉదయమునుపొందినను వక్రించియున్నను పంటలువిశేషముగాఫలించును, లోకములోని ప్రజలకందఱకును శుభములతిశయించియుండునని తాత్పర్యము॥

సీ॥ శనియొకరాశినిదిననాధుతోఁగూడియుండియచ్చోటనెయుదితుఁడై
న । ఛాయాతనూజుండుచంద్రునిగెల్చిన నాశౌరిముందటభాసు
తుండు । వక్రించినడచినవరబుధాంగారకాస్తమయవేళనువరు
షముగురిసిన । మీఁదవానయులేదుమిత్రతనూజుండుదానవాచా
ర్యునుద్ధతిగెలిచిన । ప్రాజ్యమగుమధురాపురప్రాంతరాజ్య। ము
నకువాయువుడంబరమెనయుగాని । వానలేదనివివరించెవరుసగా
గ । ప్రణతరఘురామవేంకటప్రభుంలలామ॥ ౫౧॥

తా॥ శనియొకఇతి ॥ శ్రీరామునకునమస్కరించువాఁడవైన యో వేంకటాద్రిరాజోత్తమా! ఒక్కరాశియందు సూర్యునితోఁగూడియుండి ఉదయమునుపొందినను అక్కడనే అంగారకుఁడు చంద్రునిజయించినను ఆశనికిముందుగా అంగారకుఁడు వక్రించియుండినను శని శుక్రునిజయించినను మధురాపుర సమీపదేశములయందు ఝూమడాంబరము అతిశయించును, వర్షములుగురియకపోవును॥

సీ॥ చంద్రమండలమునిర్జరరాజుమంత్రిభేదించిననలసింధుదేశమెల్ల।
నోగులంనుమిక్కిలిభృగుడు భేదించినగుఱుతరవ్యధలనుఁగొలుచుద
రగు । పటువృష్టిలేమినికుటిలసంపత్తిచేక్షితినిచోళప్రజాశ్రేణినొ
చ్చు । తరగునుధాన్యంబుధరలోనమరియునుగ్రహములన్నియు
వచ్చగలుగదంద్రు। వానపయిరులుపండదువరుసరణము । దన
రిరాజులకునుమహాద్దామలీల । నగునుశోణితనదులెచ్చునఖిలనృ
పులు । పడుదురనెరెట్టడార్యులుప్రస్తుతింప॥ ౫౨॥

తా॥ చంద్రఇతి॥ చంద్రమండలమును గురుడుభేదించినయెడల సింధుదేశమంతయును నశించిపోవును, శుక్రుఁడుభేదించినయెడల అధికములయిన వ్యధలుంకలుగును, వర్షములు గురియకపోవును, చోళదేశమునందలి ప్రజలందఱును నానావిధములయిన కష్టములనుపొందుదురు, మఱియును, సకలగ్రహములును చంద్రమండలమును భేదించినయెడల



వర్షముగురియదుపంటలుపండవు, రాజులకు అధికముగా యుద్ధములు కలుగును, రక్తపునదులుప్రవహించును, సకలరాజులును నశించిపోదురు అని తాత్పర్యము॥

క॥ కృత్తికపూర్వాభాద్రమ । ఖోత్తరలనుస్వాతిపుబ్బనొగిపుష్యము
లన్ । చిత్తవిశాఖనుశుక్రులు । హత్తుంకమెలగిననుశుభములనెరె
ట్టడిలన్॥ ౫౩॥

తా॥ కృత్తికఇతి॥ కృత్తికానక్షత్రమునందును పూర్వాభాద్రానక్షత్రమునందును మఖానక్షత్రమునందును ఉత్తరానక్షత్రమునందును స్వాతీనక్షత్రమునందును పుబ్బానక్షత్రమునందును పుష్యమీనక్షత్రమునందును చిత్రానక్షత్రమునందును విశాఖానక్షత్రమునందును శుక్రుఁడు సంచరించుచుండఁగా వర్షముగురియునని రెట్టఁడనువాఁడు చెప్పెనని తాత్పర్యము॥

గీ॥ హస్తమూలపునర్వసులందుమరియు । జ్యేష్ఠనోరాధరోహిణిచి
త్తలందు । భృగుడునడచినవరుషముల్మిగులగురియు । నఖిలబుధ
గణ్యవేంకటనృపవరేణ్య॥ ౫౪॥

తా॥ హస్తఇతి॥ సమస్తమైన విద్వాంసులచేతను కొనియాడఁదగిన యో వేంకటరాజోత్తమా! హస్తమూల, పునర్వసు, జ్యేష్ఠ, అనూరాధ, రోహిణి, చిత్త, అనునట్టి నక్షత్రములయందు శుక్రుఁడునడుచుచుండెనేని వర్షములుగురియునని తాత్పర్యము॥

గీ॥ శుక్రుండుదయంబునొందెడిచోటుకెనిమి । దింటయేడింటమరినా
లుగింటశౌరి । యుండిననువానగురియునుదండిగాగ । కీర్తిజిత
చంద్రవేంకటక్షితితలేంద్ర॥ ౫౫॥

తా॥ శుక్రుడుఇతి॥ కీర్తిచేతజయింపఁబడిన చంద్రుఁడుగలయో వేంకటాద్రిరాజోత్తమా ! శుక్రుఁడుఉదయమునుపొందునట్టి చోటునకు ఎనిమిదవస్థానమునందును ఏడవస్థానమునందును నాల్గవస్థానమునందును, శనియుండెనేని అధికముగా వర్షములుగురియును॥

క॥ శనిదైత్యగురులనడుమన్ । వనజాప్తుడులేకయున్నవరుషంబునులే
దనియెనలరెట్టధన్యుం । డనఘాకొండ్రాజువెంకటాద్రినృపాలా॥

తా॥ శనిఇతి॥ పాపరహితుఁడవైన యోకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటాద్రిరాజోత్తమా! శనికిని గురునకును మధ్యయందుసూర్యుఁడులేకపోయెనేని వర్షములుగురియవనిపండితుఁడగు రెట్టఁడుచెప్పెననితా

సీ॥ చంద్రనందనుఁడు వైశాఖమాసమునందు నుదయించినను వ్యాధులొ
దవు ప్రజకు । చర్చింప పౌషమాసంబుననుదయింప డామరంబధిక
మవు భూమిలోన । నాషాఢమాసంబునందు శ్రావణముననుద
యించినను క్షామముర్విబుట్టు । నన్యమాసంబులయందుదయించిన
వానలుగురియు నవ్వారిగాఁగ । పంటగలుగును మోదంబు ప్రజలకె
ల్ల । బుధుఁడు భార్గవుఁడొక్కటఁబోరులేక । యుండినను వచ్చు మ
హాద్భుతముగాఁగ । వృష్టి కొండ్రాజుతిమ్మయ వేంకటేంద్ర॥ ౫౭॥

తా॥ చంద్రఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! బుధుఁడు వైశాఖమాసమునందు ఉదయించెనేని లోకములోని ప్రజలకు వ్యాధులు అతిశయించును, పుష్యమాసమునందు ఉదయించెనేని క్షామడాంబరము అధికమగును, ఆషాఢమాసమునందును శ్రావణమాసమునందును ఉదయించినయెడల లోకమునందు కరువు కలుగును, ఈమాసములు గాక తక్కిన మాసములయందు ఉదయించెనేని అధికముగా వర్షములు గురియును, పంటలు మెండుగా పండును లోకములోని జనులకందఱకును ఆనందము అధికమగును, బుధుఁడును శుక్రుఁడును ఒకచోట జగడములేక యుండిరేని మిక్కిలి యాశ్చర్యము కలుగునట్లుగా వర్షము గురియునని తాత్పర్యము॥

క॥ సోమజశుక్రులనడుమను । భౌముఁడు రవితనయుఁడున్న బహువ
ర్షంబుల్ । భూమండలి లేదనియెను । ధీమంతుఁడు శెట్టిఘనుఁడు ధీరు
లు మెచ్చన్॥ ౫౮॥

తా॥ సోమజఇతి॥ బుధశుక్రులకు మధ్యయందు అంగారకుఁడును శనియును ఉన్నయెడల విశేషముగా వర్షములు గురియకపోవునని భూలోకములోని పండితులందఱును మెచ్చునట్లుగా పండితుఁడైన శెట్టిఁడు చెప్పెనని తాత్పర్యము॥

గీ॥ ధరణియార్ద్రనుత్తరాత్రయములోన । దనరు మరి రోహిణీముఖ
తారలందు । తరణితనయుఁడు వసియింపతగిన పాటి । వృష్టిగలు
గును కొండ్రాజు వేంకటేంద్ర॥ ౫౯॥

తా॥ ధరణిఇతి॥ ఓకొండ్రాజుగారి తిమ్మరాజా! ఆర్ద్ర ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర అనునట్టి నక్షత్రములయందును రోహిణి మొదలగు అనునట్టి నక్షత్రములయందును శనియుండెనేని సామాన్యపు వర్షము లు గురియునని తాత్పర్యము॥



క॥ గ్రహపతి ముందట నుశుభగ్రహములు నడచినను వానగలుగును పం
ట । ఫలియించవచ్చు ధాన్యము । గృహములకును వేంకటాద్రి
నృపకులవర్యా॥ ౬౦॥

తా॥ గ్రహపతిఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! సూర్యునకు ముందరి భాగమునందు శుభగ్రహములు నడిచెనేని వానగురియుననియును పంటలు అధికముగా ఫలించుననియును, ధాన్యములు చక్కగా గృహములకుఁ జేరుననియును తాత్పర్యము॥

క॥ సురదైత్యవరుల దేశికు । లిరుగడలను లోహితాంగుఁడుండగ నిల
భూ । వరులకు జగడములౌనది । పరమార్థము వేంకటాద్రి పా
ర్థివతిలకా॥ ౬౧॥

తా॥ సురఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! గురుశుక్రులకు నడుమ అంగారకుఁడుండెనేని రాజులకు జగడములగును, ఈమాట నిశ్చయమని నమ్మవలయునని తాత్పర్యము॥

క॥ గురుఁడు మిథునముననుండగ । సురరిపుదేశికుఁడునట్టె చూపట్టిన భూ
వరులాజి నోత్తురనెనిల । కరుదగు భయమని యె శెట్టి డందరు బొ
గడన్॥ ౬౨॥

తా॥ గురుఁడుఇతి॥ గురుఁడు మిథునమునందు నివసించియుండఁగా నక్కడకు శుక్రుఁడు వచ్చెనేని యుద్ధములయందు రాజులు నొచ్చిపోదురనియును అధికముగా భయము కలుగుననియును తాత్పర్యము॥

క॥ రవిబుధులమించి ముందట । కవి నడచిన ధరణిలోన గలుగును వానల్ ।
కవిజనకల్పమహీరుహ । ప్రవిమలయశ వేంకటాద్రి పార్థివతిలకా॥

తా॥ రవిఇతి॥ కవిజనమునకు కల్పవృక్షమువంటివాఁడవైన యోవేంకటాద్రిరాజోత్తమా! సూర్యబుధులను దాటి శుక్రుఁడు ముందుగాఁ బోవుచుండెనేని భూలోకమునందు వర్షములు అధికముగాఁ గలుగునని తాత్పర్యము॥

సీ॥ శుక్రుఁడు సురగురుండొక్క రాశిని యుండ తొమ్మిదుమారుండును లేక
యున్న । చో గురుశుక్రులన్యోన్యము నేడింటనుండి చూచుచునున్నను
గ్రహణము । లగును మేఘము బుట్టదణుమాత్రమును మరి హరిణాంక
జుండార్ద్రయాదిగాఁగ । నైదుతారలయందున స్తమించిననుదొ
యించిననగ్నివైమించు కొలుచు । గాలియధికంబుగా వీచుగలుగు సు
జలు । జనులు సంతోషమును లేక చాలనొగిలి । విషతురాత్మీయుఁడు

కర్మముల్పిడమిలోన । ననిమె రెట్టడుసకలవిద్యావిదుండు॥ ౬౪॥

తా॥ శుక్రుడుమఇతి॥ శుక్రగురువులు ఒక్కరాశియందుండఁగా అక్కడనంగారకుఁడు లేకయున్నను గురుశుక్రులు అన్యోన్యమును ఏడింటనుండినను అధికముగాయుద్ధములుజరుగును, కొంచెముగానయినను మేఘముపుట్టదు, చంద్రుఁడు ఆర్ద్రానక్షత్రము మొదలుగాగల యైదునక్షత్రములయందు అనఁగా ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, అను నక్షత్రములయందు అస్తమయమునుపొందినను ఉదయమునుపొందినను ధరలు అధికమగును, గాలియధికముగాఁగొట్టును, రోగములు అతిశయించును, జనులుఅందఱును, సంతోషములేక యధికముగాచచ్చిపోదురు, మఱియును తమతమకులాచారములు విడువఁదగిన కష్టములుగూడ కనుగునని తాత్పర్యము॥

సీ॥ సౌమ్యుడుమృగశిరశ్రవణధనిష్ఠలచరియింపుచుండనస్తమితుడైన ।
నుదయించిననువ్యాధులొదవువానలు లేవు వివిధపీడలుబొందువీర
భటులు । కైదువులన్నియుక్రయమిచ్చుకునికూలిపనులకుదిరుగుదు
రనుదినంబు । నాచంద్రసుతుడెహస్తాద్రినక్షత్రంబులారింటనుద
యమునందెనేని।న స్తమితుడైననీళ్ళులేవనియెనుర్వి । ప్రజలునొగు
లుచు రెనుముల పాడిలేదు । గొఱ్ఱమేకలుబితుకునుకరువు నెలకు।
జూపున నె రెట్టఘనుడుప్రస్ఫుటముగాగ॥ ౬౫॥

తా॥ సౌమ్యుఁడుఇతి॥ బుధుడుమృగశీర్ష శ్రవణమునధనిష్ఠఅనునట్టి నక్షత్రములయందు సంచరించుచుండినను అస్తమయమునుపొందినను ఉదయించినను విశేషముగా వ్యాధులుకలుగును, వర్షములుగురియవు, వీరులగుభటులు ఆయుధములను విడిచిపెట్టి కూలిపనులకుఁదిరుగుదురు, నానావిధములయిన పీడలుకలుగును, ఆబుధుఁడే హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, అనునట్టి యారునక్షత్రములయందును ఉదయమునుపొందినను అస్తమయమునుపొందినను లోకమునందు నీళ్లులేకపోవును, మానవులందఱును నానావిధములయిన కష్టములనుపొందుదురు. పాడిలేకపోవును, గొఱ్ఱెలును మేకలునుపాలనువిందును, నెలదినములలోపల అధికమైన కరువుకలుగును, అని రెట్టఁడు సకలజనులకును స్పష్టమగునట్లుగాచెప్పెనని తాత్పర్యము॥

ఛ॥ నలువునుత్తరాత్రయమునంభరణింధరణిజ సోమసూనులుచెరి
యించినంభువిజనుల్ముదమందుదు రెల్లవేళవా । నలుగురియుండు
ధేనువుఘనంబుగపాలునుబిందుమెందుగా । గలుగదువిడ్వరంబుధ
రగల్గుప్రజాళికిపార్థివోత్తమా॥ ౬౬॥

తా॥ నలువునఇతి॥ ఓరాజోత్తమా ! ఉత్తర, ఉత్తరాభాద్ర, అనునట్టి నక్షత్రములయందు అంగారక బుధులు సంచరించినయెడల లోకములోని వారందఱును సంతోషమునుపొందుదురు. సకల సమయములయందును వర్షములుగురియును. ఆవులు చక్కగాపాలనుపిండును. భూమియందు విడ్వరములు కలుగవు. చక్కగా ధరలుకలుగును॥

గీ॥ బుధుడుపూర్వత్రయంబునబొడవియున్నన స్తమితుడైననడచినగ్గ
వాను । ధాన్యములుగల్గువానలుధరణిజనులు । వేడ్కనుందురు
కొండ్రాజువేంకటేంద్రా॥ ౬౭॥

తా॥ బుధుఁడుఇతి ॥ ఓకొండ్రాజుగారి వేంకట రాజోత్తమా! బుధుఁడు పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర నక్షత్రములయందు ఉదయించియున్నను అస్తమయమును పొందినను ధాన్యములు చౌకయగును. వర్షములు గురియును. లోకములోని జనులందఱును వేడుకలుగలవారై యుందురు॥

గీ॥ అశ్వినీరేవతులనుమూలాఖ్యతారబుధుడుపొడమినపాండ్యభూవి
భులునశ్వ । పతులునొచ్చెదుగల్గునపారవృష్టి! ఖండితారాతిజా
లవేంకటనృపాల॥ ౬౮॥

తా॥ అశ్వినీతి॥ అశ్వినీనక్షత్రమునందును రేవతీనక్షత్రమునందును మూలానక్షత్రమునందును బుధుఁడు ఉదయించియుండెనేని పాండ్యరాజులును అశ్వపతులును నొచ్చిపోదురనియును అపారమగు వర్షము గురియుననియును శత్రువులను జయించునట్టి యో వేంకటాద్రి రాజా ! రెట్టఁడు చెప్పెను॥

వ॥ మఱియు మూలాది చతుర్నక్షత్రంబుల యందును, ధనిష్ఠాది
షట్తారలయందును, భరణ్యాద్యష్టనక్షత్రంబులును, మఖాది పం
చనక్షత్రంబును, స్వాత్యాది చతుర్నక్షత్రంబుల యందును, శు
క్రుడుదయించుటకు ఫలంబువివరించెద మఱియును॥ ౬౯॥

తా॥ మఱియునితి॥ ఓవేంకటరాజోత్తమా! ఇంకను జెప్పెదను. వినుము.మూలానక్షత్రము మొదలుకొని నాలుగు నక్షత్రములయందును అనఁగా మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ శ్రవణ, అనునట్టి నాలుగునక్షత్రములయందును, ధనిష్ఠ,శతభిషము, పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర,

రేవతి, అశ్విని, అనునట్టి యారునక్షత్రములయందును, భరణి, కృత్తిక, రోహిణి, మృగశీర్ష, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, అనునట్టి ఎనిమిదినక్షత్రములయందును, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, అనునట్టి యైదునక్షత్రములయందును, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, అనునట్టి నాలుగు నక్షత్రములయందును శుక్రుఁడు ఉదయించుటకు ఫలమును వివరించెదను. వినుమని తా॥

సీ॥ భృగుజుఁడుభరణియాదిగనాల్గుతారల బొడమినగ్రుంకి నడుచుచు
న్న। పసులకుకొరకాదు పంటలుప్రబలును గల్గునువర్షమగ్గల
ముగాగ। నలయార్ద్రయాదిగా గలనాలుగుడులందు గ్రుంకిన
నడచిననుదయమైన। గోధుమల్మఱిజొన్న కొఱ్ఱలు ఫలియించున
దులుపారునుద్విజుల్మోదముగాంతు। రిలమఖాదితారలైదింటగ్రుం
కి। ననుదితుండైన మేదినినడుచుచున్న। ప్రజలనావులకును నలమ
టన్నృపులకు। పాటిగనువృష్టి గలదనె శెట్టిడిలను॥ ౨౦॥

తా॥ భృగుజుఁడుఇతి॥ శుక్రుఁడు, భరణి, కృత్తిక, రోహిణి, మృగశీర్ష, అనునట్టి నాల్గునక్షత్రములలో ఏనక్షత్రమునందైనను ఉదయమునుపొందినను అస్తమయమునుపొందినను నడచుచున్నను అనఁగా గతికలవాఁడైనను పశువులకుకీడుకలుగును. పంటలు అధికమగును. వర్షములు అధికములగును. ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, అనునట్టి నాలుగు నక్షత్రములలో ఏనక్షత్రమునందైనను అస్తమయమును పొందినను ఉదయించినను ఋజుగతికలవాఁడైనను గోధుమలు జొన్నలు కొఱ్ఱలు అనునవి ఫలించును. నదులు చక్కఁగా ప్రవహించును. ద్విజులుసంతోషమును పొందుదురు. మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, అనునట్టి యైదునక్షత్రములయందును శుక్రుఁడు అస్తమించినను ఉదయమునుపొందినను సరళగతికలవాఁడైనను ప్రజలకును ఆవులకును కష్టములు గలుగును. రాజులకును కష్టములుకలుగును. స్వల్పపాటివర్షములుగురియును॥

గీ॥ స్వాతిమొదలగు నాల్గు నక్షత్రములను। దనుజగురుఁడస్తమించిన
దనరనుదితు। డగుచునడచిన మేదినీ నాయకులకు। కలవుజగడం
బులనె శెట్టిసలఘుమతిని॥ ౨౧॥

తా॥ స్వాతిఇతి॥ స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, అనునట్టి నాలుగునక్షత్రములయందును శుక్రుఁడు అస్తమయమును పొందినను ఉదయించినను సరళగతికలవాఁడైనను రాజులకుకలహములుకలుగునని తెలియవలయును॥



సీ॥ మూలాదినక్షత్రములనాలుగింటనునుశనుడస్తమునొందనుదితుడై
నానడచుచున్నను లేవునర్ఘములర్ధనములుతఱుగును గాని యుద్ధములు
లవు। స్వాతియాదికనునక్షత్రచతుష్కంబుల స్తమించినను మూలా
దితార। లందునాల్గింటనుదయంబందమంచిదిసరవిమఖాదిపంచ
కములందు। నాదితారత్రయంబునన స్తమించి। చెలగిమూలా
దినక్షత్రములనునాలు। గింటనుదయించినను జాలగీడుదొఱగు। న
నియె శెట్టిడుసకలవిద్యావిదుండు॥ ౨౨॥

తా॥ మూలాదిఇతి॥ మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, అనునట్టినాలుగునక్షత్రములయందును శుక్రుఁడుఉదయించినను అస్తమయమునుపొందినను సరళగతికలవాఁడైనను ధరలుతగ్గిపోవును, ధనముతగ్గును, యుద్ధములుకలుగును, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, అనునట్టినాలుగునక్షత్రములయందును శుక్రుఁడు అస్తమయమును పొందినను మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణముఅనునట్టి నాలుగునక్షత్రములయందును శుక్రుఁడు ఉదయమునుపొందినను శుభములుగలుగును, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, అనునట్టియైదునక్షత్రములయందును అశ్విని, భరణి, కృత్తిక, అనునట్టి మూడునక్షత్రములయందును అస్తమయమునుపొందినను, మూలపూర్వాషాఢ శ్రవణముఅనునట్టి నాలుగునక్షత్రములయందును శుక్రుఁడుఉదయించినను అధికముగాకీడులుకలుగును, అనియీవిషయమును సర్వమునుపండితుఁడగు శెట్టిఁడుచెప్పెనని తాత్పర్యము॥

క॥ దనుజాచార్యుడుగ్రుంకినదినమునునాదిగొనిసప్తదివసంబులలోనను
వానగురిసెనేనియు। వినుకురియదుమీఁదవృష్టి వెంకటనృపతీ॥ ౨౩॥

తా॥ దనుజాఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! శుక్రుఁడు అస్తమయమునపొందినదినముమొదలుకొని యేడుదినములలోపల వర్షముగురిసెనేని అనంతరమందు వర్షములుగురియవు॥

గీ॥ ఎన్నశుక్రుడుబొడమినయేడువాళ్ళ। లోనవర్షంబుగురిసినను ర్వి
మీద। వానగురియును సతతమవశ్యముగను। విపులకారుణ్యావెం
కటనృపవరేణ్య॥ ౨౪॥

తా॥ ఎన్నఇతి॥ అధికమైనదయాస్వభావముగల యో వేంకటరాజోత్తమా! శుక్రుఁడు అస్తమయమునుపొందినదినముమొదలుకొని యేడు

దినములలోపల వర్షముగురిసినయెడల సర్వకాలములయందును అవశ్యముగ వర్షములు గురియును॥

చ॥ అమవసనాఁడుశుక్రుఁడుదయంబయినంఫలియించునుర్విజొ। న్నమొ
దలుగాఁగధాన్యములనారతమర్ఘముగల్గియుండు మో । దము
శుభముల్ఘటిల్లుప్రజధర్మగతింజెలగున్మరాటదే । శమునుసుఖం
బునన్మనునిజంబిది వేంకటరాజశేఖరా॥ ౭౫॥

తా॥ అమవసఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! అమావాస్యాదినమునందు శుక్రుఁడుఉదయమును పొందినయెడల భూమిచక్కఁగాఫలించును, జొన్నలుమొదలుగాఁగలవి చక్కఁగాఫలించును. ధరలుచక్కఁగాఁగల్గియుండును, సంతోషములును శుభములునుకలిగియుండును, ప్రజలుధర్మములనువిడువకసంచరింతురు, మరాటిదేశమంతయు సుఖములుంగలదైయుండును॥

గీ॥ మఱియుశ్రావణకార్తీకమార్గశీర్ష । మాసములలోనశుక్రు
డుమఖపుదిశను । వృషభలగ్నంబునందుదయించెనేని । ఘట్టిగను
వానలేదనెరెట్టఘనుడు॥ ౭౬॥

తా॥ మఱియుఇతి॥ శ్రావణకార్తికమాసములయందును మార్గశీర్షమాసమునందును శుక్రుఁడు మఖానక్షత్రమునందు వృషభలగ్నమునందు ఉదయమునుపొందెనేని దృఢముగావర్షములుంగురియవనితాత్పర్యము॥

చ॥ రవియునుశుక్రుడున్వృషభరాశిజరించినదక్షిణోర్విలోధ్రువముగ
వానలేదుమఱిగ్రుంగునుధారణయుత్తరాశయం। దవిరళవృష్టిసం
ఘటిలునగ్గువయౌకదుధాన్యసంఘముల్ । ప్రవిమలకీర్తిహారకుల
పావనతిమ్మయవేంకటాధిపా॥ ౭౭॥

తా॥ రవియునుఇతి॥ నిర్మలమైనకీర్తియే హారముగాఁగలవాఁడవును కులపావనుఁడవును అయినయోతిమ్మరాజా! సూర్యుఁడు శుక్రుఁడును వృషభరాశియందొక్కటిగా సంచరించినయెడల దక్షిణదేశమునందు వర్షములులేకపోవును, ధరలంతగ్గిపోవును, ఉత్తరదిక్కునందు దట్టమైనవర్షముగురియును, సకలధాన్యములును చౌకయగును॥

క॥ దినమణికినికుడిదిక్కున । దనుజగురుండస్తమించితద్వామ । దిశం
దనరగఁబొడమినమంచిది। వినయనిధీతిమ్మరాజవేంకటనృపతీ॥ ౭౮॥

తా॥ దినమణిఇతి॥ వినయమునకు స్థానభూతుఁడవైన యోవేంకటరాజోత్తమా! సూర్యునకుకుడిదిక్కునందు శుక్రుఁడు అస్తమయమును



పొంది ఆసూర్యునకుపడమరవైపున అస్తమయమునుపొందినయెడలశుభములుగలుగునని తాత్పర్యము॥

గీ॥ అశ్వినీమఖతారలనలకుజుండు । దక్షిణస్థలినడచినధరకుగొదువ।
యుత్తరాశజరించినయొప్పుమిగులు । వినుముకొండ్రాజుతిమ్మయ
వేంకటేంద్ర॥ ౭౯॥

తా॥ అశ్వినీఇతి॥ ఓకొండ్రాజుగారి తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! అశ్విని, మఖ, అనునట్టి నక్షత్రములయందు అంగారకుఁడు దక్షిణదిక్కునందు నడచెనేని భూమికి కొరతలుసంభవించును, ఉత్తరదిక్కునందు సంచరించినయెడల భూలోకమునకు శుభములుకలుగును॥

క॥ హిమకరునందనుముందట । నమరాహితమంత్రియుదయ । మం
దినసంపూర్ణముగావర్షముగుఱియును । విమలప్రతిభాకలా
పవేంకటభూపా॥ ౮౦॥

తా॥ హిమకరుఇతి॥ శనికిముందర గురుఁడు ఉదయమునుపొందినడచుచుండెనేని సంపూర్ణముగా వర్షములుగురియును॥

సీ॥ తలపభరణ్యాదితారలుతొమ్మిదియుత్తరవీధినినుర్విబఱుగు । పూ
ర్వాదినక్షత్రములుతొమ్మిదియునుమధ్యమవీధియనగప్రఖ్యాతినెస
గు । దక్షిణవీధినాదనకుపూర్వాషాఢయాదిగాన వసంఖ్యానలరు
తార। లూహింపశుక్రుఁడుత్తరవీధిలోచెలగినుత్తమఫలమొసం
గు । నలరిమధ్యమవీధిలోనడచెనేని। మధ్యమఫలంబుకడునధమం
బుఫలము । మించదక్షిణవీధిచరించెనేని । యనిమెరెట్టడునిటువ
లెజనులువొగడ॥ ౮౧॥

తా॥ తలపఇతి॥ భరణి, కృత్తిక, రోహిణి, మృగశీర్ష, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, అనునట్టి నక్షత్రములుతొమ్మిదియును ఉత్తరవీధియనిచెప్పఁబడును. పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనురాధ, జ్యేష్ఠ, మూల, అనునట్టి నక్షత్రములుతొమ్మిదియును మధ్యమవీధియని చెప్పబడును, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి, అశ్విని, అనునట్టి తొమ్మిదినక్షత్రములు దక్షిణవీధియని చెప్పఁబడును, శుక్రుఁడు ఉత్తరవీధియందు సంచరించుచుండెనేని శ్రేష్ఠమయినఫలముకలుగును, శుక్రుఁడు మధ్యమవీధియందు సంచరించుచుండెనేని మధ్యమఫలములుకలుగును, శుక్రుఁడు దక్షిణవీధియందు సంచరించుచుండెనేని అధమ

ఫలములుకలుగును అని విద్వాంసుడగు రెట్టడు చెప్పెనని తాత్పర్య॥

గీ॥ చిత్తననూరాధపౌషభాశ్లేషలందు । సమరగురుడుండదగశుక్రుడం
దయుదితు । డయినరుజలగుజనులకునాహవముల । నృపులుమడి
యుదురనియెనురెట్టడిలను॥ ౮౨॥

తా॥ చిత్తఇతి॥ చిత్తానక్షత్రమునందును అనూరాధానక్షత్రము
నందును పుష్యమీనక్షత్రమునందును ఆశ్లేషానక్షత్రమునందును గురుడు
ఉండగా శుక్రుడు ఆనక్షత్రములయందే యుదయమునుపొందెనేని
మానవులందఱును రోగపీడితులగుదురు. యుద్ధములయందు రాజులు
నశించిపోదురని తాత్పర్యము॥

గీ॥ దక్షిణోత్తరవీథులధవళకరుని । సుతుడునడచిననరులకుసొంపు
మిగులు । వానగురియునుమిగులనవ్వారిగాగ । ప్రకటవిభవేంద్ర
వేంకటరాజచంద్ర॥ ౮౩॥

తా॥ దక్షిణోత్తరఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! దక్షిణవీథియం
దును ఉత్తరవీథియందును బుధుడునడుచుచుండెనేని మానవులకుసౌఖ్య
ములు అతిశయించును, వర్షములుగురియును॥

గీ॥ రణపరాజితమైయున్నగ్రహముకడువి । వర్ణమైదక్షిణాశకువ
చ్చుగెల్చి । నట్టిగ్రహముత్తరస్థలియందునడచు । కాంతియెంత
యుగల్గివెంకటన్నృపాల॥ ౮౪॥

తా॥ రణఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! యుద్ధమునందు అపజయ
మును పొందియున్న గ్రహము అధికముగా కాంతిరహితుడై దక్షిణపు
దిక్కునకువచ్చును, జయించినగ్రహము ఉత్తరదిక్కునందు అధికమైన
కాంతిగలదై ప్రకాశించుచుండునని తాత్పర్యము॥

సీ॥ అర్కసూనుడులోహితాంగుని గెల్చినధారుణిమిక్కిలిదనరుపంట।
యుద్ధములుగల్గునక్కజముగనుక్రూరవాయువులుగెల్చినిచ్చినగాలిదనరు । శు
క్రుడుశశిభౌమచంద్రతనూజులగెలిచినప్రజలకుక్షేమమొదవు।గురు
డుశనైశ్చరభూమిజబుధులగెల్చినశుభమైయుండుననుదినంబు। జ
లజవైరియీముగ్వుర గెలిచెనేని కొంచముగపంటవాటిల్లుకువలయ
మున।నరసిచూడంగయానిర్ణయంబుమిగుల। దనియెరెట్టడుసకల
విద్యావిదుండు॥ ౮౫॥

తా॥ అర్కఇతి॥ శని అంగారకుని జయించెనేని భూమియందు
అధికముగా పంటలుకలుగును, యుద్ధములుకలుగును, అంగారకుడు



సూర్యునిజయించెనేని గాలియధికముగావీచును, శుక్రుడు శశ్యంగారక
బుధులను జయించెనేని మానవులకు విశేషముగా శుభములుకలుగుచుం
డును, గురుడు శనికుజబుధులను జయించినయెడల ప్రతిదినమందును
శుభములు కలుగుచుండును, సూర్యుడు శనికుజబుధులను జయించిన
యెడల కొంచెముగా పంటలుకలుగును, ఈవిషయమంతయును శాస్త్ర
మని సకలవిద్యావిశారదుడగు రెట్టడు చెప్పెనని తాత్పర్యము॥

క॥ దనుజగురుడిందుగెలిచిన । జనువానలుగల్గురుజలబాతధరిత్రి। జ
నులెల్లమిగులనలుగుదు। రనియెం రెట్టనకవీంద్రుడద్భుతమొదవక॥

తా॥ దనుజఇతి॥ శుక్రుడు చంద్రునిజయించెనేని వర్షములుకలు
గును, జనులందఱును రోగములచేత పీడితులగుదురు, అని రెట్టడనుపం
డితుడు ఆశ్చర్యముకలుగునట్లుగా చెప్పెనని తాత్పర్యము॥

క॥ సితకరుడుకుజునిగెల్చిన । నతిశయముగవానపంటలమరునుధాత్రీ
పతులకుమైత్రిఘటిల్లును । వితరణవిద్యావిలాసవెంకటభూపా॥

తా॥ సితఇతి॥ దానముచేయుటయనియెడు విద్యయందు నేర్పు
కల యోవేంకటరాజోత్తమా! చంద్రుడు అంగారకునిజయించెనేని అ
ధికముగావానలు కురియును, అధికముగాపంటలుపండును, రాజులంద
ఱును పరస్పరమును స్నేహముగలవారగుదురు॥

గీ॥ మహితనూజుండుదక్షిణమార్గమునను । నడచినవర్షములు
లేవునరులుబెదర । రాజవిడ్వరమొదవుభూతలమున । ననియెరె
ట్టడుసకలవిద్యావిదుండు॥ ౮౬॥

తా॥ మహీఇతి॥ అంగారకుడు దక్షిణదిక్కునందు నడచినయె
డల వర్షములుగురియవు, మానవులందఱును భయమునుపొందునట్లు రా
జవిడ్వరములుకలుగునని సకలవిద్యాప్రవీణుడగు రెట్టడు చెప్పెనని తా॥

గీ॥ దివిజరిపుదేశికుండుస్వాతిత్రయమున । నుండగానంజెగురునిమా
ర్తాండసుతుడు । గెలిచిననువానగురియుపంటలునుగలుగు। విమ
లగుణసాంద్రజితిమ్మయవెంకటేంద్ర॥ ౮౭॥

తా॥ దివిజఇతి॥ నిర్మలములయిన గుణములుగల యోవేంకటరా
జోత్తమా! శుక్రుడు, స్వాతి, విశాఖ, అనూరాధ, అనునట్టిమూడు
నక్షత్రములయందును ఉండగా అర్కుడనె సూర్యుడు జయించెనేని
వర్షములుగురియును, పంటలుకలుగును॥

సీ॥ అంగారకుడుబృహస్పతిభృగుగెల్చిన సౌరిగెల్చినవానచాలబోడ

ము । పరగ యుద్ధమున భూప్రజలును ధనధాన్యములు గల్గి వ్యాధుల
నడగుచుండు । చంద్రుడు దేవతాచార్యు గెల్చిన మేఘవితతి యుండు
పెగా నివృష్టి లేదు । గీష్పతియు వ్యాత్తాంశు గెల్చిన వానలు పంటలు
నెసగును భాగ్యవుండు । జిష్ణుమంత్రిని గెల్చిన క్షితితనూజు । డలశ
నైశ్చరు గెల్చిన సకలనృపులు । శత్రుసంహారమొనరించి జయము గ
ల్గి । వెలయుదురు సంతసంబున వెంకటేంద్ర॥ ౯౧॥

తా॥ అంగారకుడు ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! అంగారకుం
డు గురుని శుక్రుని జయించినను శనిని జయించినను వర్షములు అధికము
గా గలుగును, మనుష్యులందఱును ధనధాన్యములు గలవారయ్యును యు
ద్ధముల చేత నశించిపోదురు, చంద్రుడు గురుని జయించిన యెడల మేఘ
ములు అధికముగా గలుగుటయే గాని వర్షములు లేకపోవును. గురుడు చం
ద్రుని జయించిన యెడల వర్షములును పంటలును అతిశయించును, శుక్రుం
డు గురుని జయించిన యెడలను అంగారకుడు శనిని గెల్చిన సకలరాజు
లును శత్రువులను జయించుదురు॥

క॥ ఛాయాపుత్రుడు తారా । నాయకునిం గెలిచెనేని సలుదిక్కులవా ।
లాయము క్షామంబగుననె । ధీయుక్తుండైన రెట్టధీరుడు వేడ్కన్॥

తా॥ ఛాయేతి॥ శని సూర్యుని జయించిన యెడల నాలుగు దిక్కుల
యందును క్షామము కలుగునని రెట్టడను పండితోత్తముడు చెప్పెనని
తాత్పర్యము॥

గీ॥ కావ్యుడుదయంబు నొంది యేగ్రహమునైన । గెలిచెనేని యు శుభ
ములు గలుగు చాల । నోడెనేని యు గురియదీ యుర్వి వాన । కపట
వైరివిఘాల వెంకటనృపాల॥ ౯౨॥

తా॥ కావ్యుడు ఇతి॥ కపటులగు శత్రువులను జయించునట్టి యో
వేంకటరాజోత్తమా! శుక్రుడు ఉదయమును పొంది యే గ్రహమునైన
ను జయించిన యెడల అధికముగా శుభములు గలుగును, శుక్రుడు అప
జయమును పొందిన యెడల వర్షము గురియదు లోకమునకు నానావిధము
లగు కష్టములు కలుగునని తాత్పర్యము॥

గీ॥ ద్యుమణికి ద్వితీయమగు చోటనున్న కావ్యు । రవికి నెడమగు చోనున్న
దివిజగురుని । సౌరి గెలిచిన ప్రజలకు జనపతులకు । హానియౌనని
రెట్టడ హీనమతిని॥ ౯౩॥

తా॥ సూర్యునకు రెండవస్థానమునందున్న శుక్రుని సూర్యునకుం



ఎడమవైపుననున్న గురుని శని గెలిచిన ప్రజలకును రాజులకును కీడు
కలుగును॥

గీ॥ అరయ పుబ్బను స్వాతి త్రయమునైన । నినజుడుండంగ నతనికారింట
సూర్యు । డున్న క్షామంబు వచ్చు నత్యుగ్రముగను । నని యె రెట్టడు
గణితవిద్యావిదుండు॥ ౯౪॥

తా॥ అరయ ఇతి॥ విచారింపగా పుబ్బ స్వాతి విశాఖ అనూరా
ధ అనునట్టి నక్షత్రములలో ఏనక్షత్రమునందైనను శని యుండగా అత
నికి ఆరవస్థానమునందు సూర్యుడున్నప్పుడు కరవు కలుగునని తాత్పర్య॥

క॥ ఆరాత్రిసకుల గురుడం । గారకు గెలిచినను వానగల్గు శుభంబు । ల్పే
రును ధాత్రీప్రజలకు । పౌరుషనిధి వెంకటాద్రి పార్థివ తిలకా॥

తా॥ ఆరాత్రిస ఇతి॥ పౌరుషమునకు స్థానభూతుడవైనట్టి యో వేం
కటరాజోత్తమా! ఆరాత్రిసకులగురుడు అనగా శుక్రుడు అంగారకుని
జయించిన యెడల వర్షములు కలుగును, లోకములోని ప్రజలకు శుభము
లు కలుగును॥

క॥ శనియశ్వినియందుండిన । దనరును వర్షంబు సన్నధాన్యములలరన్ ।
పెనుపొందు కాశిరాజ్యము । వినమిత రిపురాజవితతి వెంకటనృపతీ॥

తా॥ శని ఇతి॥ నమస్కరించుచున్న శత్రుసముదాయములు గల
యో వేంకటరాజోత్తమా! శని అశ్వినీనక్షత్రమునందుండెనేని వర్షములు
అధికముగా గురియును సన్ననిధాన్యములు ఫలించును. కాశీరాజ్యము చ
క్కగా వృద్ధిని పొందియుండునని తాత్పర్యము॥

చ॥ శని భరణిం జనించినను చంద్రజ భాను మహీసుతాదులున్ । ఘనత
రతప్తదస్తముల గ్రామభయంబును దక్షిణోర్వియుం । దనరు సమృ
ద్ధి చేమిగుల దక్కిన చోటను కొంచమౌ ఫలం । బును జలమల్పవృష్టియు
నుబుట్టునని అన్మరి రెట్టడిమ్మహిన్॥ ౯౫॥

తా॥ శనిభరణి ఇతి॥ శని భరణియందు సంచరించుచుండగా బుధ
రవి కుజులు హానికి సప్తమమునందు సంచరించుచున్న సమయమునందు
దక్షిణదేశము చక్కగా ఫలించును, తక్కిన దేశములయందు స్వల్పముగా
ఫలము కలుగును, స్వల్పముగా వర్షములు గురియునని తాత్పర్యము॥

చ॥ ఇనజుడు కృత్తికన్ మెలగ హెచ్చును వ్యాధులు పంటలేసియు । ట్లనేక
నుపించి పైరులు ఫలంబులనిచ్చును గల్గు వర్షముల్ । దనివిగ జైత్ర
మాసమున ధారణయంతయు గల్గు మీద నొక్క నెలకు నస్సువాన నెను

ఘట్టిగ రెట్ట మహాప్రాజ్ఞులౌననక్॥ ౯౮॥

తా॥ ఇనజుఁడు ఇతి॥ శని కృత్తికానక్షత్రమునందు సంచరించుచుండఁగా వ్యాధులు అధికమగును, పంటలు లేనియట్లు కనఁబడుచు అధికముగా ఫలములనిచ్చుచు, వర్షములు చక్కఁగాఁ గురియును. చైత్రమాసమునందు ధరకలిగియుండును. అనంతరమందొక్క నెలకు ధరలు తగ్గిపోవును॥

చ॥ రవితనయుండు రోహిణికరంబుగనుండిన చైత్రికంబునక్ । దవస
ము హెచ్చు మర్త్యులకు పద్దయును బ్బైసగుం దెవుళ్లు సం । భవిలు
ను గౌతమీనదిని పంటలు రాజిలు సస్యభూములుక్ । ధ్రువముగ
వాన లేదని మెబ్రోడ తనంబున రెట్టడిచ్చు మహిక్॥ ౯౯॥

తా॥ రవి ఇతి॥ శని రోహిణియందు సంచరించుచుండఁగా చైత్రమాసమునందు కష్టములు అధికమగును, రోగములు వృద్ధినిపొందును, గోదావరీనదీతీరమునందు పంటలు అధికముగా ఫలించును, ఇతరభూములయందు నిశ్చయముగ వర్షము లేకపోవునని తాత్పర్యము॥

క॥ మృగశిరయందున శనియుండగ కార్తిక చైత్రములను దవసము హె
చ్చుక్ । జగడములగు నరపతులకు । విగతాహిత తిమ్మరాజ వెంక
టనృపతీ॥ ౧౦౦॥

తా॥ మృగ ఇతి॥ శత్రురహితుఁడవైన యోతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! మృగశీర్షానక్షత్రమునందు శనియుండఁగా కార్తికమాసమునందును చైత్రమాసమునందును ధరయధికమగును, రాజులకు యుద్ధములు కలుగునునని తాత్పర్యము॥

గీ॥ ఆర్ద్రయందు శనైశ్చరుండలరెనేని । యినసుతానర్మదాతటన్నృ
పులునొత్తు । రెక్కుడగు పంటలుత్తరదిక్కునందు । హెచ్చు ధా
రణమునె రెట్టడే పుడమిని॥ ౧౦౧॥

తా॥ ఆర్ద్ర ఇతి॥ శని ఆర్ద్రయందు సంచరించుచుండఁగా నర్మదానదీతీరమునందలి రాజులు నొచ్చిపోదురు, ఉత్తరదిక్కునందు పంటలు అధికముగా ఫలించును॥

క॥ తరుణిజుడు పునర్వసునం । జరియింపగ సర్వసస్యచయము మరు సుభి
క్షరముగ నోగులను ప్రజయుత్తరకోసల నృపతులకని మెరెట్టడి లక్॥

తా॥ తరణిజుఁడు ఇతి॥ శని పునర్వసునందు సంచరించుచుండఁగా సకలములగు పైరులును చక్కఁగా వృద్ధినిపొందును, ఉత్తరకోసలదేశములయందలి ప్రజలు నొచ్చిపోదురు॥



గీ॥ సౌరి పుష్యమి జరియించ స్వల్పవృష్టి । యగు ఫలించును సస్యధాన్య
ములు ప్రజలు । తేఁకుచుందురు దవసంబు దాతలకును । గార్గ్య
మతమిది వినుము వేంకటన్నృపాల॥ ౧౦౩॥

తా॥ సౌరి ఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! శని పుష్యమియందు సంచరించుచుండఁగా స్వల్పముగా వర్షములుఁ గురియును, సస్యధాన్యములు ఫలించును, ప్రజలు భయమును పొందుచుందురు, దాతలకు దవసము కలుగును॥

గీ॥ అసితుఁడాశ్లేషనుండగ నలరు పంట । నరులు సుఖమున నుంద్రు ధా
న్యములు దరగు । నలగియుందురు మాళవనాయకులును । గార్గ్య
మతమిది యానె రెట్టకవివరుండు॥ ౧౦౪॥

తా॥ అసితుఁడా ఇతి॥ శని ఆశ్లేషయందు సంచరించుచుండఁగా పంటలు అధికమగును, మానవులందఱును సుఖముగా నుందురు, ధాన్యములు తగ్గిపోవును, మాళవదేశాధిపతులు కృశించిపోదురని తాత్పర్యము॥

చ॥ జలజాప్తాత్మజుఁడా మఖన్మెలగినన్ సౌరాష్ట్రభూపాలకుల్ । నలతం
బొదురు వృష్టిజాల చెడుగా నొచ్చుం ప్రజాశ్రేణివ్యా । ధులచే వేవి
ధబాధలందరగు నెందుం ధాన్యముల్ ధాత్రిపం । టలు స్వల్పంబులు
వానలేదని మెరెట్టం డార్యులౌరా యనక్॥ ౧౦౫॥

తా॥ జలజాప్త ఇతి॥ శని మఖానక్షత్రమునందు సంచరించినయెడల సౌరాష్ట్రరాజులు కష్టములనుపొందుదురు, వర్షము తక్కువమైయుండును, ప్రజాసముదాయము నొచ్చిపోవును, నానావిధములగు రోగములతిశయించును, ధాన్యములు చెడిపోవును, పంటలు తగ్గిపోవును, వానలు లేకపోవును॥

మ॥ రవిసూనుండలపుబ్బనుండిన సువర్షంబల్పమౌ ధూమకేతువుదో
చుందగు పాడిపంటలెసగుం దుర్భిక్షమౌ మేలు నా । టవిభుల్నొత్తు
రు గౌతమీతటల బాటిల్లుంరుజల్ సస్యముల్ । భువిలో నబ్దము వానలే
దని మెనేర్పర్లెర్మిర రెట్టక్ డిలక్॥ ౧౦౬॥

తా॥ రవి ఇతి॥ శని పుబ్బయందు సంచరించు సంవత్సరమునందు వర్షములు స్వల్పముగాఁ గురియును, ధూమకేతువులు కనఁబడును, స్వల్పముగా ఫలించును, దుర్భిక్షము సంభవించును, రాజులు నొచ్చిపోదురు, గోదావరీతీరమునందు రోగములతిశయించును, సస్యములు చెడిపోవును, ఆసంవత్సరగమంతయును వర్షము లేకపోవును॥

ఉ॥ భానుజుడుత్తరన్నెలగ పంటలుజాలగసంఘటిల్లుగం। గానదిప్రాం
తమేలుమహికాంతుడడంగునుతగ్గుధారణల్ । మానకమున్న
ధాన్యముసమగ్రమముగాగొనిదాచగావలెన్ । వానలుగల్గియు
న్నవనెనన్నియురెట్టడుధారుణీస్థలిన్॥ ౧౦౭॥

తా॥ భానుజుఇతి॥ శని ఉత్తరానక్షత్రమునందు సంచరింపఁగా పంటలు అధికముగాఁగలుగును, గంగానదీసమీపభూములను పాలించునట్టి రాజునశించిపోవును, ధరలుతగ్గిపోవును, ధాన్యమును సంపూర్ణముగాఁ గొనియుంచుటచేత మేలుకలుగును, వానలుకల్గియున్నను ధరలు అధికమగునని తాత్పర్యము॥

క॥ మిహిరసుతుడస్తతారను । రహిమెలగగవానగల్గుప్రజలకుశుభ
మవు । మహికొలుచగ్గువయగునృపు । లహితులచేహానిగాంతు
రనె రెట్టడొగిన్॥ ౧౦౮॥

తా॥ మిహిరఇతి॥ సూర్యసుతుఁడగు శనిహస్తానక్షత్రమునందు సంచరించుచుండఁగా వర్షములు అధికముగాఁగురియును, ప్రజలకుశుభములుకలుగుచుండును, ధరలుతగ్గిపోవును, రాజులు శత్రువులచేత హానిపొందుదురని తాత్పర్యము॥

గీ॥ ఇనసుతుడుచిత్తమెలగిననెసగువాన । ప్రజలువెనకటిపంటలుప్ర
జకులెస్స । యగ్గువైయుండుమిగులధాన్యములుకొన్ని। దేశము
లయందువెంకటాద్రిక్షితీంద్ర॥ ౧౦౯॥

తా॥ ఇనఇతి॥ శనిచిత్తానక్షత్రమునందు సంచరించుచున్నయెడల వానయధికమగును, అపరసస్యములు చక్కఁగాఫలించును, ధరలుతగ్గియుండును, ఓవేంకటాద్రిరాజోత్తమా! కొన్నిదేశములయందు ధాన్యములు అధికముగాఫలించును॥

గీ॥ వనజహితుపట్టిస్వాతికివచ్చియున్న। పొలియుగంగానదిప్రాంత
భూవిభుండు। గురియునగుపాటివానయగ్గువగుకొల్చు। జనులుసు
ఖులౌదురనెరెట్టఘనుడువేడ్క॥ ౧౧౦॥

తా॥ వనజఇతి॥ శనిస్వాతీనక్షత్రమునందు సంచరించునట్టి కాలమునందు గంగానదీసమీపదేశమునకు ప్రభువయినవాఁడు నశించును,తగుపాటివర్షములుగురియును, సకలవస్తువులును చౌకయగును, ఎల్లవారును స్నేహముగల్గి సంచరించుచుందురు॥

చ॥ సరసిజమిత్రపుత్రుఁడువిశాఖజరింపగనంత్యకార్తులన్ । గురియు
నువానధారణలుగ్రుంకునుదక్షిణభూమిదోచుభీ । కరముగధూ
మకేతువులుకన్నడసీమఫలించుకొంతయ । చ్చెరువుగమాళవేం
ద్రుడుకృశించుననెన్నరిరెట్టడిమ్మహిన్॥ ౧౧౧॥

తా॥ సరసిజఇతి ॥ సూర్యునిపుత్త్రుఁడగు శనివిశాఖానక్షత్రమునందు సంచరించునపుడు కడపటికార్తులయందు వర్షముగురియును. దక్షిణదేశమునందు భయంకరమగు ధూమకేతువుకనఁబడును. కన్నడదేశము చక్కఁగాఫలించును. మిక్కిలి యాశ్చర్యము కలుగునట్లుగా మాళవదేశాధిపతి కృశించును॥

సీ॥ రవితనూభవుడనూరాధనుండినచైత్ర మునధాన్యమగ్గువౌ జనులు
జెలగవామీదతక్కువౌనటమీదయెక్కువౌనామీదదరగును నంత్య
మునను। ధూమకేతువుదోచుదుస్తరంబుగమహాక్షామడామరము
లుసంభవించు। కొంకణభూభర్తహంకంబుజెడిపోవుతగుపాటివా
నమధ్యమఫలంబు। గలుగుదక్షిణమేదినీతలమునందు। సమధికవ్యాధి
సంఘంబుసంభవిల్లుదప్పదనియెనుసకలవిద్యాప్రవీణ। తాధురీణుం
డురెట్టకందర్పుడిలను॥ ౧౧౨॥

తా॥ రవితనూఇతి ॥ శని అనూరాధా నక్షత్రమునందు సంచరించుచుండినయెడల చైత్రమాసమునందు చౌకయగును. అనంతరమందు వెలయెక్కువయగును. పిమ్మట కొంచెముతగ్గును. ఆనక్షత్రముయొక్క చివరయందు సంచరించుచున్నపుడు ధూమకేతువు కనఁబడును మిక్కిలి కష్టములను గలిగించునట్టి క్షామడాంబరములు అతిశయించును. కొంకణదేశపురాజు బలపౌరుషములచేత హీనుఁడగును. స్వల్పముగా వర్షములు గురియును. మధ్యమఫలముకలుగును. దక్షిణ దేశమునందు అధికముగా వ్యాధులుసంభవించునని సకలవిద్యాప్రవీణుఁడగు రెట్టఁడను పండితోత్తముఁడు చెప్పె॥

ఉ॥ వారకజ్యేష్ఠయందు శనివర్తిలుచుండగ పంటలుండగదున్ । ధార
ణతగ్గువ్యాధులగు నర్మదకేవలసస్యముల్లనా । ధారముగా ఫలిం
చుమరిదక్కినభూముల నేటికాల్వలన్ । పైరులులెస్సయౌనని యె
పాజ్ఞుడురెట్టడు నిశ్చయంబుగన్॥ ౧౧౩॥

తా॥ వారకఇతి ॥ శని జ్యేష్ఠానక్షత్రమునందు సంచరించుచుండఁగా పంటలు అధికముగాఁ గలుగును. ధరలుతగ్గును. రోగములు అతిశయించును. నర్మదానదియందు జనులకు తగినంత మాత్రముగా ఫలిం

చును. ఇతరదేశములయందు ఏటికాల్వలయందు పైరులు అధికముగా ఫలించునని తా॥

మ॥ శనిమూలఋక్షమునంజరించినను సస్యంబుల్ఫలించుఞ్జనిం । చును
గోదావరిదక్షిణోర్విని రుజస్తోమంబు తద్దేశరా । జనిలో శత్రులచే
తనొచ్చు ధనధాన్యస్ఫూర్తిమించున్గదుఞ్ । వేనకంబెట్టిన పైరుబం
డదని యెంచె రెట్టండు ప్రాజ్ఞకల్పైతఞ్॥ ౧౧౪॥

తా॥ శనిఇతి॥ శనిమూలానక్షత్రమునందు సంచరించుచుండఁగా సస్యములు ఫలించును. గోదావరీనదికి దక్షిణదేశమునందు రోగములు అధికములగును. ఆదేశాధిపతియగు రాజు యుద్ధమునందు శత్రువులచేత జయింపఁబడును. ధనధాన్యములు అధికముగా ఫలించును. పైరుపంటలు అధికముగా ఫలించునని తా॥

మ॥ జలతారంరవిసూనుడుండినను వర్షంబుల్విజృంభించురా । జిలున
స్యంబులు ధాన్యనుగ్గువయగుం శ్రీశైలపర్యంతసీ । మలకుంవ్యాధు
లుమిక్కిలౌ పసులకుం మత్స్యాధిపశ్రేణికిఞ్ । గలుగుఞ్ బోరది గా
ర్గ్యసూక్తమనె లోకజ్ఞుండు రెట్టండిలఞ్॥ ౧౧౫॥

తా॥ జలతారఇతి॥ పూర్వాషాఢానక్షత్రమునందు శని సంచరించుచుండఁగా వర్షములు అధికములగును. సస్యములు వృద్ధియగును. ధాన్యములు కలవియగును. శ్రీశైలమునకు సమీపమునందున్న దేశములయందు వ్యాధులు అధికములగును. పశువులకు ఆరోగ్యముకలిగియుండును. మత్స్యదేశపురాజునకు యుద్ధముకలుగునని గార్గ్యమునివరుఁడు చెప్పెనని తా॥

చ॥ ఇనజుడువైశ్వతార జనియించిన ధాన్యములెల్లదగ్గిపో । వును వెలి
పైరులుఞ్ జెడును యుద్ధముగల్గును చెర్వులెల్లనిం । డును వరిపంట
గల్గునుకడు స్వెలనాటివిభుండు నొచ్చునా । తనమహి బోయలేలు
దురు తప్పదనెన్కపి రెట్టడెంతయుఞ్॥ ౧౧౬॥

తా॥ ఇనజుఁడుఇతి॥ శని ఉత్తరాషాఢానక్షత్రమునందు సంచరించునపుడు ధాన్యములన్నియును తగ్గిపోవును. పైరుపంటలుకూడ పాడైపోవును. యుద్ధములు కలుగును. చెరువులన్నియునునిండును. వరిపంటలు బాగుగఫలించును. వెలనాడుదేశపు రాజు నొచ్చిపోవును. భూలోకమునకు బోయలు ప్రభువులగుదురు॥

ఉ॥ నలినహితాత్మజుండు శ్రవణంబుననుండిన తూర్పునాటిలో । గొ
లచిగగల్గువృష్టి మరికొంచెముపంటలుఁ బోయలావడిఞ్ । దలకుచు
నుండదద్ధరణి తక్కినభూములయందువానవే । గ్గలమగు పైరులె
ల్లనధికంబుగమించును వేంకటాధిపా॥ ౧౧౭॥

తా॥ నలినఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! శనిశ్రవణమునందు సంచరించునపుడు తూర్పుదేశములో స్వల్పముగా వర్షములుగురియును. పంటలు స్వల్పముగాఫలించును. బోయలు అధికులగుదురు. ఇతరదేశములయందు వానలధికమగును. పైరులన్నియును అధికముగా పెరుగును. సర్వమును శుభకరములయి యుండునని తా॥

చ॥ ఒనరధనిష్ఠతారశనియుండిన వానలుగల్గు గౌతమీ। దినకరకన్యకా
తటప్రదేశముపైరుఫలించునగ్గువై । తనరును ధాన్యమంత బెడిదం
బుగబుట్టును ధూమకేతువుం । దనుదవసంబుతగ్గు చెడుద్రోవల
నెంకవి రెట్టడెంపునఞ్॥ ౧౧౮॥

తా॥ ఒనరఇతి॥ శని ధనిష్ఠయందు సంచరించుచున్న సమయమునందు గోదావరీ యమునా నదుల సమీపభూములయందు వర్షములుకలుగును. ఆదేశములయందు పైరులు చక్కఁగా ఫలించును. ధాన్యములగ్గువయగును. భయంకరముగా ధూమకేతువు కలుగును. ధరతగ్గును. చెడ్డమార్గములు చెడిపోవునని తా॥

సీ॥ శతతారకనుశనైశ్చరుడుచరించిన కార్తికమాదిగ గల్గువాన ।
పాంచాలదేశాధిపతులువధూటులు వహ్నిలోబడుదు రవారిత
ముగ । యాదేశముననుండి యటుగాంచి పర్యంతమునువరారిచే
నొచ్చుజనభయంబు । గౌతమినర్మదగంగయునాదిగా దక్షిణదే
శంబుదనకపంట । గల్గుదక్కినసీమలగల్గువాన । గొంచముగపం
టవాటిల్లుగుంజరములు । ఘోటకమ్ములుమరియును గువలయమున
న। నని యెరెట్టడుసకల విద్యావిదుండు॥ ౧౧౯॥

తా॥ శతతారఇతి॥ శతభిషానక్షత్రమునందు శనియుండఁగా కార్తికమాసము మొదలుకొని వర్షములు గురియును. పాంచాలదేశపురాజులభార్యలు అగ్నియందుఁ బడుదురు. ఆపాంచాలదేశము మొదలుకొని కాంచీనగరమువరకును మారికాబాధలు అధికమగును. జనులకు భయముకలిగియుండును. గోదావరి నర్మద గంగ మొదలుగాఁగలదేశములయందు పంటలు అధికముగా ఫలించును. ఏనుఁగులును గుఱ్ఱములు భూమియందు వృద్ధినిపొందును. అని సకలవిద్యాప్రవీణుఁడగు రెట్టి

డు చెప్పెనని తా॥

సీ॥ రవితనూజుండుపూర్వాభాద్రనుండిన వనధిగోత్రములందువానగు
రియు। మొదవులులెస్సగాబిదుకునుసేపొద్దు ఘనముగ పంటలు
గల్గియుండు। గంగామహానిమ్న గాతటంబుననుండి దక్షిణదే
శంబుదనకపైరు। లధికఫలంబుచేనలరారును సమస్త పృథ్వీతలం
బుసుభిక్షముగను। మగధపాంచాలదేశభూమండలేంద్ర। మూను
వితతికినెంతయుహానిపుట్టు। నరసిచూడంగ నిదినిర్ణయంబుమిగుల।
ననియెరెట్టడుసకల విద్యావిదుండు॥ ౧౨౦॥

తా॥ రవిఇతి॥ శని పూర్వాభాద్ర నక్షత్రమునందు సంచరించుచుండఁగా సముద్రములయందును గోదావరీ నదియందును అధికముగా వర్షములు గురియును. ఆవులు చక్కఁగా పాలునుపిండును. సకల కాలములయందును అధికముగా పంటలు కలుగును. గంగానది మొదలుకొని దక్షిణదేశమువఱకును పంటలు అధికముగా ఫలించును. సమస్త భూలోకమును సుభిక్షముకలదియగును. మగధరాజుయొక్కయును పాంచాలరాజుయొక్కయును బిడ్డలసముదాయమునకు మిక్కిలిగా హానికలుగునని సకలవిద్యలయందును పాండిత్యము గల రెట్టఁడను పండితుఁడు చెప్పెనని తాత్పర్య॥

గీ॥ అర్కసుతుడుత్తరాభాద్రయందుమెలగ। గలుగువానలు పంట
లుంగలుగుచుండు। దక్షిణస్థలిమధురరాజ్యంబడంగు। ననియెరె
ట్టడుసకలవిద్యావిదుండు॥ ౧౨౧॥

తా॥ అర్కఇతి॥ శనిఉత్తరాభాద్రయందు సంచరించుచుండఁగా వానలును పంటలును అధికముగాఁ గలుగును. దక్షిణదేశమునందలి మధురరాజ్యము నశించిపోవును॥

క॥ జలజాప్తసుతుడు రేవతి। నలరినపంటలునుస్వల్పమాశ్వీజమునన్।
గలుగదుమరికాశీక్షితి। తలనాయకుడనియెరెట్టధన్యుడువేడ్కన్॥

తా॥ జలజాప్తఇతి॥ శని రేవతీనక్షత్రమునందు సంచరించుచుండఁగా పంటలు స్వల్పముగా ఫలించును. ఆశ్వయుజమాసమునందు వర్షముగురియదు. కాశీదేశపురాజునకు చెడుపుకలుగును అని తా॥

చ॥ తలపగచక్రకోట వసుధాతలమెల్ల సుభిక్షమాశుభం। బలరును
దేవగేహములు పూజలుబోల్చును మేలుజెందున। కక్కలికలుషం
బుహాయునధికంబగు నుత్తరదేశసస్యముల్। ఫలమున మించుమే
షమునభానుజుడుండిన వేంకటాధిపా॥ ౧౨౩॥



తా॥ తలఁపగఇతి॥ ఓ వేంకటరాజోత్తమా! మేషలగ్నమునందు శనిసంచరించుచుండఁగా చక్రకోటదేశమునందు సుభిక్షముకలిగియుండును, దేవాలయములయందు పూజలు అధికమగును, కలియొక్క పాపమంతయును నశించిపోవును, ఉత్తరదేశమునందలి పైరులుచక్కఁగా వృద్ధిని పొందును॥

గీ॥ సౌరివృషభస్థితుండైనమించుచోరబాధ। చిచ్చులునుగల్గివెలనా
టిసీమజెడును। తరుగుజొన్నలువ్యథగల్గుధరణిప్రజకు। నని
యెరెట్టడుసకలవిద్యావిదుండు॥ ౧౨౪॥

తా॥ సౌరిఇతి॥ శనివృషభమునందు సంచరించుచుండఁగా దొంగలబాధయధికమగును, వెలనాడనియెడు దేశముచెడిపోవును, జొన్నల పంటతగ్గిపోవును, లోకమునందలి ప్రజలకందఱకును బాధలు అతిశయించును, అనిసర్వవిద్యలనుజదివిన రెట్టఁడుచెప్పెనని తాత్పర్యము॥

క॥ ఇనజుడుమిథునమునకువ। చ్చినగంగాప్రాంతధరణిశ్రీగిరికటకా।
వనిజెడునగ్గజపతిసీ। మనుబోయలుపాలుతురనియెమన రెట్టడిలన్॥

తా॥ ఇనజుఁడుఇతి॥ శనిమిథునమునందు సంచరించుచుండగా గంగానదీసమీపమునందుండు నట్టిభూములు అనఁగా శ్రీగిరికటకముల ప్రాంతభూములు చెడిపోవును, బోయలు ప్రభుత్వముకలవారగుదురని రెట్టఁడనువాఁడు చెప్పెనని తాత్పర్యము॥

గీ॥ కటకరాశినిశనియున్నగాంచిగోత। మీతటోర్వినిబంధనమిగులజె
డును। వేలనాటివసుంధరావిభుడునొచ్చు। నగ్గువగుధాన్యమనె
రెట్టడలఘుమతిని॥ ౧౨౫॥

తా॥ కటకఇతి॥ కటకరాశియందు శనిసంచరించుచుండెనేని గోదావరీనదీదేశమందలి నిబంధనలుచెడిపోవును, వెలనాటిదేశపురాజు చెడిపోవును, ధాన్యములు మిక్కిలి చౌకయగునని తాత్పర్యము॥

క॥ తరణిజుడుసింహమందిన। తరిహయనరపతులతోదిగంతప్రాం
తం। బరయవలపాండ్యదేశం। బరుదుగజెడుననియెరెట్టడతుల
ప్రౌఢిన్॥ ౧౨౬॥

తా॥ తరణిఇతి॥ శనిసింహమునందు సంచరించుచుండఁగా హరిహయరాజులతోఁగూడ పాండ్యదేశపురాజులు చెడిపోదురు॥

గీ॥ సవితృతనయుడుకన్యనుసమతనుండ। వరుషధాన్యంబుస్వల్పమౌ

వసుధయందు । నశ్వగోదోషచయములు నణగిపోవు । సకలదే
శంబులందును సమరమగును॥ ౧౨౮॥

తా॥ సవిత్రృ ఇతి॥ శనికన్యయందు సంచరించుచుండఁగా ధాన్యములు సల్పముగాఫలించును, గుఱ్ఱములును ఆవులును దోషములు లేనివగును, సర్వదేశములయందును పశువులు వృద్ధినిపొందును॥

క॥ తులయందు సౌరియ్యుండిన । యిలపైఁ బర్షించుఘనము వెలయుదు
రుజనుల్ । వలువలు నగ్గువయగురా । జలకుంసంగరములగును
ఖలులు జెలంగన్॥ ౧౨౯॥

తా॥ తులఇతి॥ శనితులయందు సంచరించుచుండఁగా భూమిమీద వర్షములుగురియును, జనులుసంతోషమును పొందుదురు, వస్త్రములు చౌకయగును, రాజులకు యుద్ధములుకలుగును, దుర్మార్గులు వృద్ధినిపొందుదురు॥

క॥ ఘనమైనరాజుజచ్చును । ననుపమవర్షములుగురియునఖిలధరిత్రిన్ ।
పెనుపగుడామరమెసగును । యినతనయుఁడు వృశ్చికమున కేగిన
నాటన్॥ ౧౩౦॥

తా॥ ఘనమైనఇతి॥ శనివృశ్చికమునందు సంచరించుచుండఁగా అధికుఁడైనరాజుచచ్చిపోవును, అధికముగా వర్షములుగురియును, సకలభూమండలమందును క్షామముకలుగును॥

క॥ ధనురాశినిశనియుండిన । ననయము క్షామంబు డామరమ్ములు జగ
తిన్ । పెనుపగుయుద్ధమ్ములుధర । ననవరతముపైరుమనుజులలప
సులు జెడున్॥ ౧౩౧॥

తా॥ ధనురాఇతి॥ ధనూరాశియందు శనియుండినయెడల ఎల్లప్పుడును కరువుగానుండును, లోకమునందు అధికముగా యుద్ధములు కలుగును, పైరులును మనుష్యులును పసువులును చెడిపోవును॥

గీ॥ మకరమునశనియుండంగమహిని తూర్పు । నాటిలో రాజుచచ్చున
మ్మహి యుబోయ । లేలుదురు వెనకచిక్కిన వానలుసమృద్ధి । పం
డువరిపైరులని యె రెట్టండు వేడ్క॥ ౧౩౨॥

తా॥ మకరముఇతి॥ మకరమునందు శనియున్నయెడల తూర్పుదేశమునందలి రాజుచచ్చిపోవును, ఆతూర్పుదేశమును బోయలు పరిపాలింతురు, కొంతకాలము గడచినపిమ్మట వానలుగురియును సమృద్ధిగా పైరులు పెరిగిచక్కఁగా ఫలించును, వరిపంటలు బాగుగపండునని తా॥



గీ॥ కుంభమునశనియుండినకుంభినికిని । వానఘనమగుపంటలువలయు
నట్లు । మించుబెడిదంబుగాఁ ధూమమెసగుకేతు । వనియె రెట్టడు
భూజనులభినుతింప॥ ౧౩౩॥

తా॥ కుంభమునఇతి॥ కుంభమునందు శనిసంచరించుచున్న కాలమునందు భూలోకమునందు వానలుఅధికములగును, పంటలువలసినట్లు ఫలించును, ధూమకేతువు కనఁబడునని తాత్పర్యము॥

క॥ మీనంబునశనియుండిన । వానలుపైరులును జెడునువసుమతిమీదన్ ।
నానాదేశములందును । భూనాథులుసంగరమునబొలియుదు
రెపుడున్॥ ౧౩౪॥

తా॥ మీనంబునఇతి॥ మీనమునందు శనిసంచరించుచుండినయెడల వానలు పైరులును చెడిపోవును, నానాదేశములయందు రాజులు పరస్పరకలహములచేతఁ జచ్చిపోదురని తాత్పర్యము॥

భుజంగప్రయాతము॥ మరాటాంగవంగాంధ్రమత్స్యత్రిగర్తా । ధి
రాష్ట్రేశసంస్తుత్యతేజోయశస్స । స్థిరైశ్వర్యకొండ్రాజుతిమ్మక్షమాభృ । ద్వరేణ్యస్ఫురద్గర్భవారాశిచంద్రా ॥ మాలినీ ॥ శ్రీమద
హోబళనాథపదాంబుజసేవనతత్పరభవ్యమతీ । రామదిలీపయ
యాతిభగీరథరంతిముఖాదిపనిత్యధృతీ । హేమమణీవసుధాధిక
దానసుహృష్టమహీవిబుధప్రతతీ । ధీమధురోక్తివిశేషవిశారద
ధీరకవిప్రభులబ్ధకృతీ॥ ౧౩౫॥

తా॥ భుంజగఇతి॥ మహారాష్ట్రదేశము, అంగదేశము, వంగదేశము, ఆంధ్రదేశము, మత్స్యదేశము, త్రిగర్తదేశము, అనునట్టిదేశములయందలి రాజులచేత కొనియాడఁదగిన తేజస్సు, కీర్తి ఐశ్వర్యము మొదలగునవి కలవాఁడవును కొండ్రాజుగారి తిమ్మరాజుగారి గర్భమనియెడు సముద్రమునకు చంద్రునివంటివాఁడవును అయిన యో వేంకటరాజోత్తమా! అని తాత్పర్యము॥

గద్య॥ ఇది శ్రీమదొంటిమిట్టరఘువీరకృపాలబ్ధ సారసారస్వతధుర్యా
య్యాలరాజవంశసంభవాయ్యలాఖ్య భాస్కరాఖ్యకవిద్వయ
ప్రణీతంబగు రెట్టమతకావ్యంబునందు
చతుర్థాశ్వాసము సంపూర్ణము.

మాలినీ ఇతి॥ సంపత్కరుఁడయిన అహోబలనాథుఁడగు శ్రీమహావిష్ణువుయొక్క పాదపద్మములను సేవించుట యందాశకలదియును శ్రేష్ఠమయినదియును అయిన బుద్ధికలవాఁడా! రాముఁడు దిలీపుఁడు యయాతి భగీరథుఁడు రంతిదేవుఁడు మొదలుగాఁగల రాజోత్తముల ధైర్యమువంటి ధైర్యముగలవాఁడవును, బంగారమును మణులను భూములను అధికముగా దానముచేసి బ్రాహ్మణులను సంతోషపెట్టినవాఁడవును, మృదుమధురవచనములు గలవాఁడవును, అధికమైన నేర్పరితనముకలవాఁడవును, ధీరుఁడవును, అవనీశ్వరులచేత కృతులనుపొందినవాఁడవును అయిన యో వేంకటరాజోత్తమా! అని తాత్పర్యము॥

ఇట్లు నాల్గవయాశ్వాసము ముగిసెను.

శ్రీరస్తు.

# రెట్టమతశాస్త్రము

## పంచమాశ్వాసము.

శ్రీనిత్యాహోబిలనగ । రీనరకేసరిపదాబ్జభృంగసవినయా।
నూనప్రాభవనయవి । ద్యానిధికొండ్రాజువేంకటాద్రినరేంద్రా॥

తా॥ శ్రీనిత్యాఇతి॥ సంపదచేతనిత్యుఁడయినఅహోబిలనృసింహదేవునియొక్క పాదపద్మములయందు భృంగమువలెవినయముతో సంచరించువాఁడవును నీతిశాస్త్రప్రవీణుఁడవును అయిన యో కొండ్రాజుగారి వేంకటాద్రిరాజోత్తమా! అని తాత్పర్యము॥

### గురుచారఫలం.

ఉత్సాహ॥ గురుడు మేషరాశినున్న గురియు వానపంటలున్ ।
బరగుకొలుచుధనము నించుభాసురముగ భువిని భూ । సురులు క్రతువిధానపరత సొంపుమీరియుండు భాస్కరప్రతాపతిమ్మశౌరి



సరస వెంకటాధిపా॥ ౨॥

### * గురుచారఫలము. *

తా॥ గురుఁడుఇతి॥ సూర్యునియొక్క ప్రతాపమువంటి ప్రతాపముగలతిమ్మరాజుగారి నరసవేంకటరాజోత్తమా! గురుఁడు మేషరాశియందు సంచరించుచున్నయెడల వానలుగురియును, పంటలు అధికముగా ఫలించును, ధనము అధికమగును, భూమియందు బ్రాహ్మణులు యజ్ఞములను మెండుగాఁజేయుదురు, సర్వమును సుఖకరముగానుండునని తాత్పర్యము॥

గీ॥ వృషభరాశినిగురుడున్న వృజినమొదవు । శిశువులకునావులకువైరు
చేటుగల్గు । బరగురుజధరప్రజలకుపంటలేక । వ్యర్థమగుననె
రెట్టనవరయాశుండు॥ ౩॥

తా॥ వృషభఇతి॥ వృషభరాశియందు గురుఁడుసంచరించుచుండెనేని పాపమతిశయించును, బిడ్డలకును ఆవులకును సైరులకును కీడుకలుగును, లోకములోని ప్రజలకు రోగము అతిశయించును, ధరలు అధికమగును, పంటలుతగ్గిపోవునుఅని తాత్పర్యము॥

క॥ సురగురుడుమిథునరాశిన్ । జరియించినధరణీపతులుశత్రులచే
తన్ । దురమునగూలుదురనియెనుసరసులుమెచ్చంగరెట్టసత్కవి
వేడ్కన్॥ ౪॥

తా॥ సురఇతి॥ గురుఁడు మిథునమునందు సంచరించుచుండఁగా రాజులు శత్రువులచేత యుద్ధమునందు జచ్చిపోదురని కవులలోనుత్తముడగు రెట్టకవిచెప్పెనని తాత్పర్యము॥

గీ॥ గురుడుకటకముచేరినకొద్దివాన । చెఱకుమరియునుఫలియించు
సిద్ధముగను । గోవులెల్లనుబితుకునురుజలనొత్తురని యెరెట్టడుసక
లవిద్యావిదుండు॥ ౫॥

తా॥ గురుఁడుఇతి॥ గురుఁడుకటకమునందుఁ జేరినయెడల వర్షములు స్వల్పముగాగురియును, చెరుకు స్వల్పముగఫలించును, ఆవులన్నియును చక్కగా పాలనుబిదుకును, జనులందఱును నొచ్చిపోదురని సకలవిద్యావిశారదుఁడగు రెట్టఁడుచెప్పెనని తాత్పర్యము॥

క॥ శతమఖసచివుడుసింహము । గతుడైనంగలహమౌజగతినాథుల
కున్ । క్షితిస్వల్పవృష్టియగుజన । తతికవునొచ్చునసె రెట్టధన్యు
డువేడ్కన్॥ ౬॥

తా॥ శతఇ॥ గురుఁడు సింహరాశియందున్నప్పుడు రాజులకు కలహమగును, భూమియందు స్వల్పముగా వర్షములుగురియును, జనులందఱును రోగాదులచేత అధికముగా నొచ్చిపోదురు॥

గీ॥ కన్యరాశినిగురుడున్నసన్నిధాన్య । ములునవి త్తినఫలియించుమొ
దలుబితుకు । ప్రజలుసద్ధర్మములచేతప్రమదమెసగ। విడువకుం
డురుకొండ్రాజువేంకటేంద్ర॥ ౭॥

తా॥ కన్యఇతి॥ ఓకొండ్రాజుగారి వేంకటరాజోత్తమా! గురుఁడుకన్యారాశియందు సంచరించుచున్నప్పుడు సకలధాన్యములును చక్కఁగాఫలించును, ఆవులు చక్కఁగాపాలనుపిండును, ప్రజలు చక్కని ధర్మములను ఆచరించుచు సంతోషముకలవారైయుందురని తాత్పర్య॥

క॥ తులగురుడున్ననుగలుగును । తొలివానలుపంటగొలుచుతుదిపా
తరలజ్ । సలిలముగలుగునుప్రజలకుస । కలముదముపేర్కొనొ
దవుకవిజనవంద్య॥ ౮॥

తా॥ తులఇతి॥ గురుఁడు తులారాశియందుండఁగా తొలకరివానలు విశేషముగాఁగురియును, పంటలు అధికముగా ఫలించును, పాతరలయందు ధాన్యములు మెండుగానుండును, జనులకు సకలసంతోషములును కలిగియుండునని తాత్పర్యము॥

సీ॥ గురువువృశ్చికరాశిజెరియింపపంటలు కొంచమౌకడువానగురి
యుమరియు । ధనువునసుండినదరగుసునువ్వులుపత్తియుపెసర
యుపరగువెనక । వృష్టిగురియును పెలిపైరులెస్సగఫలియించుభు
వియందుమకరరాశి । నున్నవానలుగల్గునుజ్వలంబుగనన్నిపైరు
లులెస్సలౌధారణలును। గురుడుకుంభముజేరినగురియువాన। నిం
డుచెరువులుపలయునుండఁతిపంట । మీనముననున్నవెలిపైరుమెర
యునల్ప । వృష్టియౌననెశెట్టిజువిమలయశుడు॥ ౯॥

తా॥ గురుఁడుఇతి॥ గురుఁడువృశ్చికరాశియందు సంచరించుచుండఁగా పంటలు స్వల్పముగాఫలించును, అధికముగా వర్షములుగురియును, ధనూరాశియందు గురుఁడు సంచరించుచున్నప్పుడు నువ్వులుస్వల్పముగాపండును, పత్తియును పెసలును ఫలించును, కడపటికాలమునందు వర్షముగురియును, పయిరుపంటలు చక్కఁగాఫలించును, గురుఁడు మకరరాశియందుండఁగా పంటలు అధికముగాఁగలుగును, ధరలు అధికమైయుండును, గురుఁడు కుంభమునందు సంచరించుచుండఁగా వర్ష



ములు మెండుగాఁగురియును, చెరువులునిండును, దండిగాపంటలుపండును, మీనమునందుగురుఁడు సంచరించుచుండెనేని పైరుపంటలు అధికములగును అల్పముగా వర్షములుగురియును॥

సీ॥ కడగిగీష్పతికృత్తికనురోహిణులను దయమునొందయదికార్తికా
బ్దమనగ । ఒరగుతత్ఫలమస్త్రభయమీతిబాధలునరులకుహానిభూ
సాధులకును । రుజులుగల్గునుమరిమృగశీర్షార్ద్రలందుద
యించినదియెమార్గ । శీర్షాబ్దమనదగుక్షితలంబునవానలు
నులేవుమృగములుమిడుతలెలుక । పక్షిగుములుగాడిచెరుచునుపైరు
లెల్ల । పూనిభూపాలకులకాపుతైజనులు । శత్రుబాధాంబుచే
చాలసంచరింతు । రవిమెశెట్టిజుసకలవిద్యావిదుండు॥ ౧౦॥

తా॥ కడగిఇతి॥ గురుఁడుకృత్తికయందును రోహిణియందును ఉదయమును పొందినయెడల అదికార్తికాబ్దమని చెప్పఁబడును, అటువంటి సంవత్సరమునందు అస్త్రములవలన లోకమునకు భయముకలుగును మానవులకు హానికలుగును, రాజులకురోగములతిశయించును, మృగశీర్షానక్షత్రమునందును ఆర్ద్రానక్షత్రమునందును గురుఁడు ఉదయమును చెందినయెడల మార్గశీర్షాబ్దమని చెప్పఁబడును, అట్టిసంవత్సరమునందు భూలోకమున వానలుండవు, మృగములును మిడుతలును పక్షులసముదాయమును సకలపైరులను చెడఁగొట్టును, రాజులచేత రక్షింపఁబడుచున్న జనులు శత్రుబాధలను పొందుదురు॥

సీ॥ వరుసతోడుతపునర్వసుపుష్యమాశ్లేషలందుగురుండుదయంబునొం
ద । పౌషాబ్దమండ్రుతత్ఫలముప్రజల్దయగలిగియుండుదురుమా
ఘాంబునడచు । నొగిమఖపుబ్బలనుదయింపమాఘాబ్దమనమించు
తత్ఫలంబఖిలజనులు । సురపితృభక్తితత్పరులౌదురుత్తరహస్తల
యందుదయంబునొంద । ఫాల్గునాఖ్యాబ్దమగుసుతత్ఫలమురా
జ। బాధలుఘటిల్లుఁధారుణిఁబాగసుండు। వినుముకొండ్రాజు [illegible]మ్మ
యవేంకటేంద్ర॥ ౧౧॥

తా॥ వరుసఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! పునర్వసు పుష్యమి ఆశ్లేష అనునట్టి నక్షత్రములయందు గురుఁడు ఉదయమునుపొందెనేని అటువంటి సంవత్సరము పౌషాబ్దమని చెప్పఁబడును, అటువంటి సంవత్సరమునందు జనులందఱునుసుఖవంతులైయుందురు, చక్కనిమార్గమునుకలిగియుందురు, మఖ పుబ్బ అనునట్టి నక్ష

త్రములయందు గురుఁడు ఉదయమునుపొందెనేని అటువంటి సంవత్సరము మాఘాబ్దమని చెప్పఁబడును, అటువంటిసంవత్సరమునందు సకలజనులును దేవతలయందును పితృదేవతలయందును మిక్కిలి భక్తికలవారగుదురు, ఉత్తర హస్త అనునట్టి నక్షత్రములయందు గురుఁడు ఉదయమును చెందినయెడల అటువంటిసంవత్సరము ఫాల్గునాబ్దమని చెప్పఁబడును, అటువంటి ఫాల్గునాబ్దమునందు రాజబాధలు అధికమగును, వానలు అధికముగాగురియును, భూలోకమునందంతటను పంటలు అధికమగును॥

సీ॥ ఒనరచిత్తస్వాతులనుగురుడుదయంబు నందిననదియె చైత్రాబ్దమన
గ। వెలయుతత్ఫలములువానలుమధ్యమంబును పంటధారణలు నల్పం
బుదలప। విప్రులాదిగవర్ణవృత్తిమానుదురిలాధ్యక్షులుంమరివిశా
ఖానురాధ। లందుదయించిననదియె వైశాఖాబ్దమనధరలోనప్ర
ఖ్యాతమయ్యె। తత్ఫలమశేషభూసురోత్తములురాజ। వరులు
నత్యంతముదితస్వాంతులగుదు। రధికముగసస్యతతిఫలంబందు
నంద్రు। వినుముకొండ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥ ౧౨॥

తా॥ ఒనరఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! చిత్త, స్వాతి, అనునట్టి నక్షత్రములయందు గురుఁడు ఉదయమునుపొందిన సంవత్సరము చైత్రాబ్దమని చెప్పఁబడును, అట్టిసంవత్సరమునందు వర్షములు మధ్యకముగాగురియును, పంటలును ధరలును అల్పములగును బ్రాహ్మణులుమొదలగువారు తమతమవర్ణాశ్రమధర్మములనువిడిచిపెట్టుదురు, రాజులున్యాయమునువిడుతురు, గురుఁడు విశాఖానూరాధా నక్షత్రములయందు ఉదయమునుపొందెనేని ఆసంవత్సరము వైశాఖాబ్దమనిచెప్పబడును, అటువంటి సంవత్సరమునందు బ్రాహ్మణులును రాజులును అధికముగా సంతోషించిన చిత్తముగలవారగుదురు, సస్యములు అధికముగా ఫలించునని తాత్పర్యము॥

సీ॥ తలపమూలజ్యేష్ఠతారలగురుడుదయంబునొందినను జ్యేష్ఠాబ్దమన
గ। వెలయుతత్ఫలముపైరులకునొప్పదుపాడిగనువృథమగుపో
ల్లుంగలుగుజాల। నలువొందమరియుపూర్వాషాఢనల్రయుత్తరా
షాఢయందుదయంబునొంద। నదియెయాషాఢాబ్దమునప్రసిద్ధి
వహించుధరలోనప్రజపీడతత్ఫలంబు। లేవువానను పైరుఫలింపకుం
డు। గ్రామమునకుసమస్తభూరమణులకును। భయముపాటిల్లుం



మనమునప్రతిదినంబు। ననియె రెట్టమసకలవిద్యావిదుండు॥ ౧౩॥

తా॥ తలఁపఇతి॥ జ్యేష్ఠ మూల అనునట్టి నక్షత్రములయందు గురుఁడు ఉదయమును పొందెనేని అటువంటి సంవత్సరము జ్యేష్ఠాబ్దమనిచెప్పఁబడును. అటువంటి సంవత్సరమునందు పైరులు చక్కఁగాఫలింపవు. పాడియును చెడిపోవును. పోల్లు అధికమగును. పూర్వాషాఢ ఉత్తరాషాఢఅనునట్టి నక్షత్రములయందు గురుఁడు ఉదయమును పొందెనేని అటువంటి సంవత్సరము ఆషాఢాబ్దమని చెప్పఁబడును. ఆసంవత్సరమునందు ప్రజలకు బాధ అతిశయించును. పంటలు పండవు - వర్షములుగురియవు. గ్రామములకును రాజులకును భయముపాటిల్లునని సకలవిద్యావిశారదుఁడగు రెట్టఁడు చెప్పెనని తా॥

గీ॥ సరవిశ్రవణధనిష్ఠలశతభిషముల। దేవగురుఁడుదయించినదేశము
న। శ్రావణాబ్దమునసగసస్యముఫలించు। కలవుబహుబాధల
నె రెట్టకవివరుండు॥ ౧౪॥

తా॥ సరవిఇతి॥ శ్రవణము, ధనిష్ఠ, అనునట్టినక్షత్రములయందు గురుఁడు ఉదయించెనేని శ్రావణాబ్దమని చెప్పఁబడును. అటువంటి సంవత్సరమునందు సస్యములు చక్కఁగఫలించును. అయినను లోకమునకు అనేకవిధములయిన బాధలుంగలుగునని తా॥

సీ॥ ఒనరపూర్వాభాద్రయుత్తరాభాద్రను రేవతియందును దేవమంత్రి।
నుదయంబునొందిననదియె భాద్రపదాబ్దమననొప్పుతత్ఫలంబఖిలస
స్య। ఫలసమృద్ధిఘటిల్లుంబలిచక్రవర్తియేలెడునాటివలెప్రజలెస్స
యుండు। దురునశ్విభరణులందుదయంబునొందిననాశ్వజాబ్దము
ననలరుజగతి। తత్ఫలమువానపంటలుదనరుమిగుల। ప్రజలకును
రాజకోటికిభయముగలుగు। క్షోణితలమునుసుభిక్షమైసొంపుగాం
చు। వినుముకొండ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥ ౧౫॥

తా॥ ఒనరఇతి॥ పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర, రేవతి, అనునట్టి నక్షత్రములయందు గురుఁడు ఉదయించెనేని అటువంటి సంవత్సరము భాద్రపదాబ్దమనిచెప్పఁబడును. అఖిలసస్యములును చక్కఁగాఫలించును. బలిచక్రవర్తి యేలునప్పటివలె ప్రజలు మిగుల సౌఖ్యముగలవారై యుందురు. అశ్విని భరణి అనునట్టి నక్షత్రములయందు గురుఁడు ఉదయమునుపొందెనేని ఆశ్వజాబ్దమని చెప్పఁబడును. అటువంటి సంవత్సరమునందు వానలునుపంటలును అధికముగాఁ గలిగియుండును. ప్రజలకును

రాజులకును భయముకలిగియుండును. దేశమంతయును సుభిక్షముగా నుండునని.

సీ॥ ఒకయేట రెండు తారకలను గురుడున్న కడును శ్రేష్ఠము తారకంబు
నొకట । నరయంగ మధ్యమం బట తారకత్రయంబున నున్న యాద
మమ్ము భూతలమున । గురుడొకయేటిలో పరువడి రోహిణీప్రభృ
తిగా తారకత్రయమ్మునడచ । ఆషాఢమాసంబునందు శ్రావణము
న ప్రజలకు వాటిల్లు భయము చాల। మరియు నొకయేట నాశ్లేషమఖ
నుగురుడు । సంచరించిన నందందజనులకెల్ల । కలుగు నానెలమొద
లుగా ఘనశుభములు । వినుచుకొండ్రాజు తిమ్మయ వేంకటేంద్ర॥

తా॥ ఒకయేటఇతి॥ ఒకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా ! గురుఁడు ఒకసంవత్సరమునందు రెండునక్షత్రములయందు న్న యెడల మిగుల శ్రేష్ఠము. ఒక్కనక్షత్రమందుండేయుండెనేని మధ్యమము. మూఁడునక్షత్రములయందుండెనేని అధమము. గురుఁడు ఒక సంవత్సరములో మిక్కిలివేగముగా రోహిణీ మృగశీర్ష ఆర్ద్ర అనునట్టి మూఁడునక్షత్రములయందును సంచరించెనేని ఆషాఢ శ్రావణమాసములయందు ప్రజలకు అధికముగా భయముకలుగును. ఒక్క సంవత్సరమునందే గురుఁడు ఆశ్లేషా మఖానక్షత్రములయందు సంచరించిన యెడల లోకములోని జనుల కక్కడశుభములు కలుగుచుండునని తా॥

సీ॥ వలనొందనక్షత్ర ములమూఁట క్రమమునచరియింపుచును దేవగురుడు
డు ప్రీతి ప్రథమనక్షత్రమునందు పాపగ్రహసహితుఁడై యుండినజ్వా
లనభయము కలుగు ద్వితీయ నక్షత్రంబునందు పాపగ్రహ సహి
తుఁడౌ పవనభయము। కలుగు తృతీయనక్షత్రంబునందు పాపగ్రహ
యుతుఁడైన ప్రకటభయము । గలుగు తుష్ణుద్భయమిట్లు నక్షత్రముల
ను । మూఁటపాపగ్రహంబులు మొనసియున్న । నఖిలఫలములు జే
రురతాన్కరోక్తి । యీమతంబున రెట్టడీభూమియందు॥ ౧౬॥

తా॥ వలనొందఇతి॥ మూఁడునక్షత్రములయందు గురుఁడు సంచరించునపుడు మొదటినక్షత్రమునందు పాపగ్రహముతోఁ గూడుకొని యుండెనేని అగ్నిభయముకలుగును. రెండవ నక్షత్రమునందు పాపగ్రహముతోఁగూడుకొనియుండెనేని అధికముగా వాయుభయముకలుగును. మూఁడవనక్షత్రమునందు పాపగ్రహసహితుఁడై యుండెనేని అధికముగా భయముకలిగియుండును. ఇంతయుగాక కరువుకలుగును. గురు



నకు మూఁడవస్థానమునందు పాపగ్రహములున్న యెడల సర్వశుభములును కలుగునని తా॥

సీ॥ పదినెలలొకరాశి త్రిదశగురుండున్న వత్సరమున్న విద్వత్సరము
న। భాసిల్లునందుకఫలములువానలు పంటలుతగుపాటిపొదనకొం
డు। నెలలొకరాశిని నెలకొన్న నదిగురువత్సరంబన నిడావత్సరము
న। దగునందుకఫలంబు మిగులప్రమోదంబు ప్రజలకెల్లను గలుగు
పదియు రెండు । నెలలు పరియొకరాశిని మెలగనగ్ని । వత్సరంబ
నువైనసంవత్సరముకు । ఖ్యాతినలరారునిదియందు కరయఫలము।
మధ్యమంబనె రెట్టడుమహితమతిని॥ ౧౭॥

తా॥ పదినెలఇతి॥ గురుఁడు ఒకరాశియందున్న సంవత్సరము విద్వత్సరము అనఁబడును. అట్టిసంవత్సరమునందు స్వల్పముగా వర్షములుగురియును. స్వల్పముగా పంటలుపండును. పదునొకండు నెలలు గురుఁడు ఒకరాశియందుండెనేని అది గురుసంవత్సరమని చెప్పఁబడును. ఆసంవత్సరమునం దెల్లవారికిని అధికసంతోషముకలుగును. పదిరెండునెలలకాలము గురుఁడు ఒక్కరాశియందుండెనేని అది అగ్నిసంవత్సరమనఁబడును. అట్టిసంవత్సరమునందు ప్రసిద్ధికలిగియుండును. మధ్యమఫలములు కలిగియుండునని తా॥

సీ॥ పదమూఁడు నెలలగీష్పతియొకరాశిని వర్తిల్లనదిదైవ వత్సరమున।
పరివత్సరంబనభాసిలునందుకు ఫలముసమ్మదమర్విగలిగియుండు।
పొలుపొందపదునాల్గు నెలలొకరాశిలోవర్తింపనదియు సంవత్సర
మున। మరియు ప్రజావత్సరంబనమించును సకల దేశములనందుకు
ఫలంబు । వైభవంబులుసంతతశోభనములు । గలిగిజనులెల్లసంత
సంబలరనుండ్రు। లలితచారిత్రకొండ్రాజకులపవిత్ర। ఘనకృపా
సాంద్రవేంకటక్ష్మాతలేంద్ర॥ ౧౮॥

తా॥ పదమూఁడుఇతి॥ మనోహరమైన చరిత్రలు కలవాఁడవును కొండ్రాజుకులమును పావనముచేయువాఁడవును అధికమైనదయ కలవాఁడవును అయిన యోవేంకటరాజోత్తమా ! గురుఁడు పదుమూఁడు నెలలు ఒకరాశియందున్న సంవత్సరము దైవసంవత్సరమని చెప్పఁబడును. మరియును ఆసంవత్సరము పరివత్సరమని చెప్పఁబడును. సంతుష్టకరమైనఫలము కలిగియుండును. పదునాల్గు నెలలు గురుఁడు ఒక్కరాశియందుండెనేని అది ప్రజావత్సరమని చెప్పఁబడును. అట్టి సంవత్సరమునందు సక

లక్షణములకు శుభములు విశేషముగాఁ గలిగియుండును. మఱియును సకలజనులకును సంతోషము కలిగియుండును.

## సంవత్సరఫలము.

సీ॥ ప్రభవాబ్దమునభువి పంటలుతగుపాటి ప్రజలువైభవముల బ్రబలి
యుంద్రు । కొఱ్ఱరాగియుమినుముకొదువలేకఫలించు వర్షంబుమ
ధ్యంబువసుధయందు । విభవాబ్దమునమరి వృష్టియుకొలదిగావె
లిపైరుఫలియించుబితుకుపసుల।నింటింటశుభములునెసగునిశ్చయ
మిదివినుములెస్సగుకడువేడ్కలెసగ । శుక్లవత్సరమున భూమిశు
భముముదము। గలిగిసుఖలీలవర్ధిల్లుఘనతరముగ। వానగురియును
ప్రజలకవ్వారిగాగ । గలుగుశుభములునరెట్టకవివరుండ॥ ౨౦॥

తా॥ ప్రభవాబ్దఇతి ॥ ప్రభవసంవత్సరమునందు పంటలు భూమియందు అధికముగా ఫలించును. వైభవములు కలిగియుండును. కొఱ్ఱ, తమిదెలు, మినుము, అనునట్టివి తక్కువలేకుండునట్లు ఫలించును. వర్షము మధ్యమముగా కురియును. విభవసంవత్సరమునందు వర్షము స్వల్పముగాఁ గురియును. పైరులుచక్కఁగా ఫలియించును. ఆవులు పాలను విశేషముగాపితుకును. ప్రతిగృహమునందును శుభములు అతిశయించును. అధికముగా వేడుకలు అతిశయించును. శుక్లసంవత్సరమునందు భూలోకమున శుభములు మెండుగాఁగలుగును. సుఖములు అధికముగాఁ గలుగును. వానలు విశేషముగా గురియును. ప్రజలకు విశేషముగా శుభములు కలుగును॥

క॥ వరిచెరుకుకందమూలము । లరుదుగఫలియించుప్రజకు హర్షం
బొదవున్। దొరలకుప్రమోదసంవ। త్సరమున వేంకటనృపాలధ
ర్మవిశాల॥ ౨౧॥

తా॥ వరిఇతి ॥ అధికముగా ధర్మమును నడపునట్టి యోవేంకటరాజోత్తమా ! ప్రమోదసంవత్సరమునందు వరిచెరుకు కందమూలములును ఆశ్చర్యముగా ఫలించును. జనులకు సంతోషము అతిశయించును. దొరలకు శుభములు విశేషముగాఁ గలుగును॥

గీ॥ వసుధవినుముప్రజోత్పత్తివత్సరమున । పదునుమాత్రము వానలు
ప్రజకుముదము । సన్నధాన్యముఫలియించుజననమొందు। పశు
మృగాదులువేంకటపార్థివేంద్ర॥ ౨౨॥

తా॥ వసుధఇతి॥ ఓవేంకటరాజోత్తమా ! ప్రజోత్పత్తి సంవత్స



రమునందు వానలు చక్కఁగాకురియును. ప్రజలకు సంతోషము కలిగియుండును. అన్నిధాన్యములు విశేషముగాఁ గలిగియుండును. పశుమృగాదులు విశేషముగా వృద్ధిపొందును॥

సీ॥ ఆంగీరసాబ్దంబు నందుధాన్యములెల్ల ఫలియించు శ్రీముఖాబ్దంబు
నందు। పైరువానయుతగుపాటి ధాన్యముగొనిదాచగావలెప్రతి
దరుచుప్రజకు । భావాబ్దమునధరాధిపుడుదయించిన ధూమకేతు
వుబుట్టదొలగవాన। భయపడుచుండ్రు భూప్రజలెల్ల మరియును
యువవర్షమునరాజనివహమునకు । వచ్చునుబ్బసపు దెవుళ్లువ
సుధలోన। కురియుకొంచమువానభీకరమైన। యగ్నిబాధలు వా
టిల్లునద్భుతముగ । ననియెరెట్టమసకలవిద్యావిదుండు॥ ౨౩॥

తా॥ ఆంగీరసఇతి ॥ ఆంగీరస సంవత్సరమునందు ధాన్యములన్నియును విశేషముగా ఫలించును. శ్రీముఖసంవత్సరమునందు పైరులు కొంచెముతక్కువగా వృద్ధిపొందును. వర్షములు తగుపాటిగా వర్షించును. కావున శ్రీముఖసంవత్సరమునందు ధాన్యమునుగొని దాచియుండవలెను. భావసంవత్సరమునందు అంగారకుడు ఉదయించినయెడల ధూమకేతువుపుట్టును. వర్షములు తగ్గిపోవును. జనులందఱును భయమును పొందుచుందురు. యువసంవత్సరమునందు రాజులకు ఉబ్బసరోగములు మెండుగాఁగలుగును. వర్షము కొంచెముగాఁ గురియును. భయంకరములయిన యగ్నిభయము కలుగుననితా॥

క॥ అలధాతువత్సరంబున। గలుగుమనోభయముప్రజకు ఘనవర్షం
బుల్ । గురియునుపంటలునధికము । వెలయునుధాన్యంబు నిగుల
వేంకటనృపతీ॥ ౨౪॥

తా॥ అలఇతి॥ ఓవేంకటరాజోత్తమా ! ధాతుసంవత్సరమునందు మనోభయములు కలిగియుండును. అధికముగా వర్షములు గురియును. పంటలు అధికమగును. ధాన్యములు విశేషముగా వృద్ధిని పొందును॥

సీ॥ వసుధలోనీశ్వరవత్సరంబునప్రజ ల్ధనికులౌదురుసస్య తతిఫలించు।
ధాన్యంబులొకయింత దరగునుబహుధాన్య వత్సరంబునపంటస్వ
ల్పమరయ । కొంచమవ్వరుషంబు కొలుచుదాచగవలె ప్రజనొ
చ్చురాజకార్యములచేత । వరుసప్రమాదిసంవత్సరంబున సన్న
ధాన్యముల్మద్దముల్పన్నవరియు । సువ్విఫలియించు నొక్కొక
చోటజొన్న । పంటచేచాలశోభిల్లుపత్తియున్ను । గొనినమీదట

లాభంబుగలుగునిజము। వినుముగొండ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥

తా॥ వసుధఇతి॥ ఓకొండ్రాజుతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! ఈశ్వరసంవత్సరమునందు మానవులు విశేషముగా ధనికులగుదురు. సస్యములువిశేషముగా ఫలించును. ధాన్యములు కొంచెముగాఫలించును. బహుధాన్యసంవత్సరమునందు పంటలు స్వల్పములగును. వర్షముకొంచెముగాగురియును. కాఁబట్టి ధాన్యములనుకొని దాచియుంచవలెను. ప్రజలునొచ్చిపోదురు. రాజకార్యములచేత లోకములకుభయము కలుగును. ప్రమాదిసంవత్సరమునందు సన్నధాన్యములును పెసలుమొదలగునవియును విశేషముగాఫలించును. కొన్నిదేశములయందుజొన్నపంటలు అధికముగా ఫలించును. ప్రత్తికిని ఉప్పునకును వెలలు అధికమగునని తాత్పర్య॥

క॥ ఇలలోలెస్సగపైరులు। ఫలియించినయట్లనుండు పంటలుస్వల్పం।
బులువిక్రమాబ్దమునగొన । వలెధాన్యము వేంకటేంద్ర వైభవ
సాంద్రా॥ ౨౭॥

తా॥ ఇలలోఇతి॥ వైభవముచేత అధికుఁడవైన యోవేంకటరాజోత్తమా! విక్రమసంవత్సరమునందు పంటలుఅధికముగా ఫలించుచున్నట్లుకనఁబడునేగాని అధికముగామాత్రము ఫలింపవు. కాఁబట్టివిక్రమసంవత్సరమునందు ధాన్యమునుగొని దాచియుంచవలెను॥

గీ॥ కలహములుచోరబాధలుగల్గి భువిని । యందునెరయగ భాగత్ర
యంబుపంట। లేకనొకపాలుఫలియించునిజముగాను । విషువనె
డువత్సరమునందు వేంకటేంద్ర॥ ౨౮॥

తా॥ కలహఇతి ॥ ఓవేంకటాద్రిరాజోత్తమా ! విషుసంవత్సరమునందు కలహములును దొంగలవలని బాధలును లోకమునందు కలిగియుండును. పంటలు నాల్గింట మూడుభాగములుతగ్గిపోవును. అనఁగా ఒక్కపాలు పంటపండునని తా॥

క॥ ధరచిత్రభానుసంవ। త్సరమున పైరులుఫలించు దవసమధికమవు।
సిరులాడవునుకర్నాటక।నరవరులకువేంకటేంద్రనయనిస్తంద్రా॥

తా॥ ధరఇతి॥ నీతిచేత అధికుఁడవైన యోవేంకటరాజోత్తమా! చిత్రభానుసంవత్సరమునందు పైరులు చక్కఁగాఫలించును. ధరలు అధికమగును. సంపదలుకలుగును. కర్నాటకరాజులకు విశేషముగా సంపదలు కలుగునని తా॥



సీ॥ జగతిస్వభానువర్షమునపైరుఫలించు ప్రాణులకెల్ల శుభంబులొ
దవు । నగ్నిభీతిఘటిల్లునట తారణాబ్దంబు నందుపంటలుగలుగు
న్గనమును । కొలుచునొత్తురుపశుత్రాణంబులుపొందుపార్థివాబ్దం
బునప్రబలువాన । పంటలగ్నిభయంబుప్రభువులకాపదల్గలవుప్ర
జల్దర్మములమనుచుచు । పరగవ్యయవత్సరంబునబంటబండె । కొ
ల్లబోవునుక్షామంబుగుదులుజ్వరము । నేలతిరిగినయట్లుండు నేగ
ముభయము। లనియెరెట్టమసకలవిద్యావిదుండు॥ ౨౯॥

తా॥ జగతీతి॥ లోకమునందు స్వభానువర్షమున పైరులుచక్కఁగాఫలించును. ప్రాణులకందఱకును శుభములుకలుగును. అగ్నిభయము కలుగును. తారణసంవత్సరమునందు పంటలుకలుగును. సకలధాన్యములును చౌకయగును. పతివ్రతలుతలునొచ్చిపోదురు. ఆవులు చక్కఁగా పాలనుపిండును. పార్థివసంవత్సరమునందు వానలును పంటలును అధికములగును. అగ్నిభయముకలుగును. ప్రభువులకాపదలు కలుగును. మానవులు అధర్మములచేత సంచరింతురు. వ్యయసంవత్సరమునందు పంటలు విశేషముగాఁ బండిదొంగలపాలగును. కరువుకలుగును. జ్వరములుఅతిశయించును. భూమియంతయును తిరిగినట్లుండును. భయములు అతిశయించును॥

సీ॥ క్షితితలంబునసర్వజిద్వత్సరంబున సకలధాన్యములు లెస్సగఫలిం
చు। ఘనరోగములచేతగ్రామముల్పాడగుదగ సర్వధారివత్సరము
నందు । కలవువానలుపంటలెలధారలొత్తురు వరుసవిరోధివత్స
రమునందు । వెలిపైరుచెడునుసొంపలరు సజ్జనులకు దుర్జనులకు
హానిదొడరువికృతి । వత్సరంబునపంటయువృష్టికొద్ది। హరషము
దుజనంబుఖరాబ్దమునను । పంటయుచువానతగువాట ప్రజలుభీ
తి। వికలమతులౌదురనెరెట్టసుకవివరుడు॥ ౩౦॥

తా॥ క్షితిఇతి॥ సర్వజిత్తు అనియెడు సంవత్సరమునందు సకలధాన్యములును అధికముగా ఫలించును. అధికములయిన రోగములచేత గ్రామములు పాడగును. సర్వధారిసంవత్సరమునందు వర్షములుంగురియును. పంటలధికముగాపండును. రాజులకు హానికలుగును. విరోధిసంవత్సరమునందు మెట్టపంటలు పాడగును. లోకమంతయును చక్కఁగా పండును. సజ్జనులకును దుర్జనులకును హానికలుగును. వికృతి సంవత్సరమునందు పంటలును వర్షములును తగ్గియుండును. సర్వజనులకును సం

తోషములు కలిగియుండును. ఖరసంవత్సరమునందు పంటలును వర్షములును విశేషముగాలేక తగుపాటిగాఁగలిగియుండునని తా॥

క॥ నందనసంవత్సరమున । బొందుగవర్షములు గురియు పొసగును
పంటల్ । డెందమున పసులుసంతస । మందును శ్రీభూధ్ర వేంకటా
ధిపతిలకా॥ ౩౧॥

తా॥ నందనఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! నందనసంవత్సరమునందు చక్కఁగావర్షములు గురియును. పంటలుచక్కఁగాఫలించును. పశువులకు సంతోషము కలిగియుండునని తా॥

క॥ మినుములుగోధుమజొన్నలు । నునుములుమరిసన్నధాన్యములరు
నువానల్ । పెనుపొందప్రజకుముదమగు, విలువిజయవత్సరము
న వేంకటనృపతీ॥ ౩౨॥

తా॥ మినుములుఇతి॥ ఓవేంకటరాజోత్తమా! విజయసంవత్సరమునందు మినుములు గోధుమలు జొన్నలు అనుములు సన్నధాన్యములును చక్కఁగాఫలించును. వర్షములు చక్కఁగాగురియును. ప్రజలకుసంతోషము అతిశయించి యుండునని తా॥

గీ॥ జయమునస్త్రీలునుపురుషులుసతతసౌఖ్య। ప్రమదమెసగగనుందురు
పంటగలుగు । నృపులుకడుప్రసన్న హృదయులయిధరియింతు।వె
లయుధారణయనుతిమ్మ వేంకటేంద్ర॥ ౩౩॥

తా॥ జయనుఇతి॥ ఓతిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! జయసంవత్సరమునందు స్త్రీలును పురుషులును సర్వకాలములయందును సౌఖ్యముకలవారగుదురు, పంటలుఅధికముగ పండును, రాజులు మిక్కిలి నిర్మలములయిన మనస్సుకలవారై యుందురు, ధరలు సంతోషమును కలిగించునవిగాయుండురని తాత్పర్యము॥

క॥ అలమన్మథవత్సరమున। నెలకొనుప్రజలకునుముదమునీరారంభం।
బులును వెలిపైనసైగ । ఫలియించుం వేంకటాద్రి పార్థివతిలకా॥

తా॥ అలమన్మథఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! మన్మథసంవత్సరమునందు ప్రజలకు సంతోషములు మెండుగాగలుగుచుండును, పయిరపంటలు అధికముగాఫలియించును॥

గీ॥ అగునుదుర్ముఖివర్షంబునందువాన । కలుగువెలిపైను లోకపాటి
గాఫలించు । నర్మదాతటిలుండు మానవులుభంగ । మందుదురు
చాలననె శెట్టిసంఘనుగను॥ ౩౪॥

తా॥ అగునుఇతి॥ దుర్ముఖిసంవత్సరమునందు వర్షములు చక్కఁగాకురియును, పయిరపంటలు స్వల్పముగాఫలియించును, నర్మదానదీతీరమునందు మానవులు భంగముసుపొందుదురని తాత్పర్యము॥

సీ॥ ధరహేమవిళంబివత్సరమున సస్యవిహీనులౌదురు జనులెల్లఁదొర
గి। వేధగల్గునుసస్యవితతికెంతయుజాల పశువులుమృగములుప్రజ
లునొచ్చు । వరుసవిళంబి సంవత్సరమునరాజ బాధలుదగుపాటి
వానగురియు । నవనీశ్వరులుమలినాకృతుల్దాల్తురు పరదేశములకే
గుప్రజలుమరియు । తథ్యముగనువికారివత్సరమునందు । పంట
వానలుచెడిచాలప్రజలునొచ్చు । చాలధాన్యముదాచ గావలెనరి
ష్ట। మనియె శెట్టిమసకలవిద్యానిధుండు॥ ౩౬॥

తా॥ ధరఇతి॥ హేమవళంబిసంవత్సరమునందు జనులుసర్వహీనులగుదురు, జనులు వేడుకలులేనివారైయుందురు, సస్యములకు నానావిధములయిన వేధలుకలుగును, పశువులును మృగములును ప్రజలునునొచ్చిపోదురు, విళంబిసంవత్సరమునందు రాజబాధలు తగుపాటిగాఁగలిగియుండును, రాజులు మలినములయిన యాకారములుగలవారగుదురు, జనులుపరదేశములకుఁబోదురు, వికారిసంవత్సరమునందు పంటలును వర్షములును చెడిపోవును, ప్రజలునొచ్చిపోదురు, కావునధాన్యములను దాచిపెట్టవలయును, మఱియునానావిధములయిన యరిష్టములుగలుగునున్నని తాత్పర్యము॥

గీ॥ వరుసనెన్నంగశార్వరివత్సరమున । గ్రహణములురెండు వచ్చు
నాగ్రహములరయ। నధికమవువానజలమునస్యంబుచెడును । జను
లుచెడిపోదురనె శెట్టిఘనుడుజగతి॥ ౩౭॥

తా॥ వరుసఇతి॥ శార్వరిసంవత్సరమునందు రెండుగ్రహణములు గలిగియుండును, కలహములు అధికములగును, వర్షములుసస్యములును తగ్గిపోవును, జనులుచెడిపోదురని తాత్పర్యము.

సీ॥ ప్లవవత్సరంబునపతిపాటివానయు వెలిపైరుకొంచమునృపతులెల్ల।
గుపితులునగుదురుగొనకొనిచోరభయంబుభూజనులకుసౌంపుగల
దు। చనశుభకృతునామసంవత్సరంబునం దతులితవర్షమవ్వారిగురి
యు। సకలసస్యంబులుచాలంగఫలియించు ప్రజలకుభయముగుబ్రా
హ్మణులును। సజ్జనకర్మముల్జాలవర్తింతురు వలనొప్పశోభకృద్వ
త్సరమున । వసుధకోర్కిదివిశ్వావసువత్సరమున। నలపరాభవయు

బ్దంబునందు సస్య । ధాన్యధనవృష్టినిజజాతిధర్మకుశల । విభవము
లుగలు ప్రజలకు వేంకటేంద్ర॥ ౩౮॥

తా॥ ప్లవఇతి॥ ఓ వేంకటాద్రిరాజోత్తమా! ప్లవసంవత్సరమునందు తగుపాటివర్షములుగురియును, పైరపంటలు కొంచెము గాఫలించును, రాజులందఱును కోపముగలవారగుదురు, లోకమునందు దొంగలవలన భయము అధికముగాఁగలుగును, శుభకృతునామసంవత్సరమునందు అపరిమితములగు వర్షములుగురియును, సకలములయిన పైరులును చక్కఁగాఫలించును, ప్రజలకు భయముకలుగును, బ్రాహ్మణులకును సజ్జనులకును సత్కర్మములు జరుగుచుండును, శోభకృత్తనియెడు సంవత్సరమునందును క్రోధి విశ్వావసు సంవత్సరములయందును పరాభవసంవత్సరమునందును సస్యములును ధాన్యములును చక్కఁగఫలించును, చక్కఁగవర్షములుగురియును, క్షేమములును వైభవములును కలుగుచుండును, ప్రజలునానావిధములగు సంతోషములను పొందుదురని తా॥

తే॥ వసుధప్లవంగవత్సరమువానలుపంటలు లేవు మెండును । బ్బసపుదెవుళ్ళు హృద్వ్యధలుప్రత్యహముల్ జగడంబునిండెలుల్ । మసలక
తామదుదశలుమానుగగల్గునవేళ్ నిజంబుగా । రసికుడుకెట్టధన్యుడుతిరంబుగమేలనియార్యులెన్నగల్॥ ౩౯॥

తా॥ వసుధఇతి॥ ప్లవంగసంవత్సరమునందు వానలుంగురియవు,పంటలుపండవు, ఉబ్బసపురోగములతిశయించును, ప్రతిదినమందును మనోవ్యాధులు అతిశయించును, కలహములును అపవాదములును అధికముగాఁగలిగియుండును, కరవుల ను దుర్దశలును విశేషముగాఁగలిగియుండును, అనిరసికుఁడగు కెట్టఁడు పూజ్యులగువారు కొనియాడునట్లు చెప్పెనని తాత్పర్యము॥

గీ॥ కీలకాబ్దంబులోమిట్టనేలబండు । నిడినపైరులుఫలియించు హెచ్చు
వాన । జడినిజెడిబోవునితరసస్యములుకరువు । బుట్టునిశ్చయము
గననె కెట్టఘనుడు॥ ౪౦॥

తా॥ కీలకాఇతి॥ కీలకసంవత్సరమునందు మిట్టనేలలయందుఁబెట్టిన పైరులు చక్కఁగాఫలించును, అత్యధికముగా వర్షములుంగురియుటచేత పల్లపునేలలయందుఁ బెట్టినపైరులు పాడైపోవును, నిశ్చయముగాలోకమునందంతటను కరువుకలుగునని తాత్పర్యము॥

క॥ మానుగసౌమ్యాబ్దంబున । వానలుపంటయునుధరయు పదునగ
మధ్యంబౌనరపతులకుముదమగు । హానికమల్ ప్రజకుపతికిననెరె
ట్టడిలక్॥ ౪౧॥

తా॥ మానుగఇతి॥ సౌమ్యసంవత్సరమందు వానలును పంటలును ధరలును మధ్యములైయుండును, రాజులకు సంతోషముకలుగును, ప్రజలకును రాజునకును హానికలుగునని తాత్పర్యము॥

గీ॥ అరయసాధారణాబ్దంబునందువాన । ననుముజొన్నలమిరికందిమి
నుములు పెసలు । ఫలితనుగుబాధవాటిల్లుప్రజకెయునొచ్చు । నిలుచు
నొకపాలనియెకెట్టడలఘుమతిని॥ ౪౨॥

తా॥ అరయఇతి॥ సాధారణసంవత్సరమందు అనుము జొన్నలు కందులు మినుములు అనునవి చక్కఁగాఫలించును, నానాధరోగములచేత మూడుభాగములజనులు నశించిపోదురని తాత్పర్యము॥

క॥ అరయగవిరోధికృద్వత్సరమునజగడములుగలవుజనులకుదమలో।
దొరలుకలహింతురెండును । కురియునువృష్టియనెకెట్టకోవిదు
డుమహీ॥ ౪౩॥

తా॥ అరయగఇతి॥ విరోధికృత్తనియెడు సంవత్సరమునందు జనులకు పరస్పరమును కలహములుకలుగును రాజులును పరస్పరమును కలహములుగలవారగుదురు, వర్షములు అధికముగా గురియునని తా॥

గీ॥ ప్రత్తినువ్వుపుప్పఫలియించుదక్కిన । పైర్లుచెడునుకుజనబాధచేత।
నలుగుమధ్యదేశములుపరిధావివ । త్సరమునననియెకెట్టడలఘు
మతిని॥ ౪౪॥

తా॥ ప్రత్తిఇతి॥ పరిధావిసంవత్సరమునందు ప్రత్తినువ్వు ఉప్పు అనునవి ఫలియించును, తక్కినపైరులన్నియును చెడిపోవును, దుర్జనులవలని బాధచేత మధ్యదేశములు చెడిపోవునని తాత్పర్యము॥

సీ॥ చాలప్రమాదీచసంవత్సరమునసీరారంభమగుపైరులెసగుఫలము।
చెడునుధాన్యంబులుచెలువొందనానందసంవత్సరంబునసకలధా
న్య। తతులునుఫలియించుధారణలగ్గువౌప్రజలుసంతసమునప్రబ
లియుంద్రు । రాక్షససంవత్సరంబునధాన్యముల్ తరుగునురోగ
బాధలునగలిగి । నొగిలియుండుదురందందమిగులజెలగి । ధేనువు
లుబిందుమరికడవానగురియు । పంటలొకపాటిగలవుభూభాగ
మునను । వినుముకొండ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥ ౪౫॥

తా॥ చాలఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్త

మా! ప్రమాదీచసంవత్సరమునందు కలహము ఆరంభమగును పైరును అధికముగా వృద్ధిఁబొందును, పంటలుమాత్రము చెడిపోవును, ఆనంద సంవత్సరమునందు సకలధాన్యములును చక్కగాఫలించును, ధరలుచౌకయగును, మానవులందఱును పరమసంతోషముగలవారైయుందురు, రాక్షససంవత్సరమునందు ధాన్యములుతగ్గిపోవును, రోగబాధలుమెండుగాఁ గలిగియుండును, ఆవులుసమృద్ధిగా పాలనుపిండును, వర్షములుచక్కగాఁగురియును, పంటలు ఒకవిధముగాఁమాత్రము ఫలించునని తాత్పర్య॥

క॥ నళవర్షంబుననృపబా । ధలచేతనుకాపులకువెతలుగల్గెపుడున్ ।
కలవారియిండ్లధాన్యం । బులచోరకులపహరింతురనెరెట్టడిలన్॥

తా॥ నళఇతి॥ నలసంవత్సరమునందు రాజులవలని బాధలచేత కాపులకుదుఃఖములుకలుగును, ధనవంతుల గృహములయందలి ధాన్యములను దొంగలు అపహరింతురని తాత్పర్యము॥

క॥వరుసప్పింగళసంవత్సరమునవర్షములుగలవుజనులుముదముగా।బరగుదురుసస్యవితతులు । విరివిగఫలియించునండ్రువేంకటనృపతీ॥

తా॥ వరుసఇతి॥ ఓవేంకటరాజోత్తమా! పింగళసంవత్సరమునందు వర్షములుగలుగును, జనులు సంతోషముగలవారైయుందురు, సస్యముల సముదాయములు చక్కగాఁఫలియించును॥

గీ॥ కాళయుక్తివత్సరమునఁగలుగదరయ । మునుపువానలుకొంచెంబు
వెనకవృష్టి । పైరులకునీతిబాధొకపాటివేలయు । వినుముకొం
డ్రాజుతిమ్మయవేంకటేంద్ర॥ ౪౮॥

తా॥ కాళఇతి॥ ఓకొండ్రాజు తిమ్మరాజుగారి వేంకటరాజోత్తమా! కాళయుక్తిసంవత్సరమునందు మొదటవర్షములుగురికయక వెనుకటికాలమునందు వర్షములు గురియును, పయిరులకు సామాన్యముగా ఈతిబాధలుకలిగియుండునని తాత్పర్యము॥

గీ॥ రాజులకుపోరులౌదవువర్షంబుగురియు । క్రూరజనులచేపంటలు
గొల్లబోవువచ్చుక్షామంబుసిద్ధార్థివత్సరమున । ననియెరెట్టడు
సకలవిద్యావిదుండు॥ ౪౯॥

తా॥ రాజులకుఇతి॥ సిద్ధార్థిసంవత్సరమునందు రాజులకు యుద్ధములుసంభవించును, వర్షములుగురియును, క్రూరులగుజనులచేత పంటలుకొల్లపోవును, కరవువచ్చును, అనిసకలవిద్యావిశారదుఁడగు రెట్టఁడుచెప్పెనని తాత్పర్యము॥



గీ॥ రౌద్రిసంవత్సరమునవర్షంబువచ్చి । నట్లయుండియునెంతయు రా
దువాన । సస్యతతియుఫలించినట్లనచెడుతుది । యనియెరెట్టఁడు
సకలవిద్యావిదుండు॥ ౫౦॥

తా॥ రౌద్రిఇతి ॥ రౌద్రిసంవత్సరమునందు వర్షము గురియునట్లు మాత్రము కనఁబడును. వర్షముమాత్రము కురియదు. పంటలు పండునట్లుమాత్రము కనఁబడుచుండునేగాని పంటలుకనఁబడక పోవునని తాత్పర్య॥

చ॥ కురియునువర్షముల్మిగుల గొఱ్ఱియురాగియుసజ్జలాదిగా । బర
గినసన్నధాన్యము లపారముగాదగుకందులన్మిటన్ ।ధరనెరయన్
ఫలించుమరిదక్కినసస్యఫలంబులల్పమా। స్థిరయశవేంకటేంద్రయి
దితెల్లముదుర్మతి వత్సరంబునన్॥ ౫౧॥

తా॥ కురియునుఇతి॥ స్థిరమైనకీర్తిగల యోవేంకటాద్రిరాజోత్తమా! దుర్మతిసంవత్సరమునందు వర్షములు గురియును. కొఱ్ఱలును తమిదెలును సజ్జలును మొదలుగాఁగల సన్నధాన్యములు అధికముగాఫలించును. కందులు విశేషముగా ఫలించును. తక్కిన ధాన్యములు స్వల్పముగా ఫలించునని తా॥

క॥ ఇలదుందుభివర్షమునన్ । ఫలియించునుపైరుధరలు బహుళమగు
ప్రజా। వళిఖగమృగతతులకుమరి । విలసిల్లునుసంతసంబు వేంక
టనృపతీ॥ ౫౨॥

తా॥ ఇలఇతి ॥ వేంకటరాజోత్తమా ! దుందుభి సంవత్సరమునందు పైరులు చక్కఁగాఫలించును. ధరలుసంతోషకరములయియుండును. ప్రజలు పక్షులు మృగములు మొదలుగాఁగల జీవరాసులన్నియును అధికముగా ప్రకాశించుచుండునని తా॥

గీ॥ వరుసతోరుధిరోద్గారివత్సరమున। ధొరలునొచ్చురుప్రజలకుదొడ
రమిగుల। భయముదుఃఖంబుమెరయునుపద్రవంబు । లనియెరెట్ట
డుసకలవిద్యావిదుండు॥ ౫౩॥

తా॥ వరుసతోఇతి॥ రుధిరోద్గారి సంవత్సరమునందు రాజులు నొచ్చిపోయెదరు. ప్రజలకు విశేషముగా భయముకలిగియుండును. ఉపద్రవములు అధికములయియుండును అని సకలవిద్యాప్రవీణుఁడగు రెట్టఁడుచెప్పెనని తా॥

మ॥ అనిసత్క్షామమునన్ధరాప్రజల కాశ్చర్యంబునాత్మీయుచే। శము

లకాయుడు రెండుయుద్ధములచే జాలంగరక్తప్రవా । హము
లెక్కారుముదంబుభూతములకత్యంతంబురక్తాక్షిప । ర్షమున
నిక్కముగానెక్కబుధులు మెచ్చఁగ వెట్టడుద్యన్మతీ॥ ౫౫॥

తా॥ అమితఇతి॥ రక్తాక్షి సంవత్సరమునందు అపరిమితమగు క్షామము సంభవించును. భూలోకమందలి ప్రజలకు ఆశ్చర్యము కలుగును. మఱియును, మానవులందఱును తమతమదేశములను విడిచిపోదురు. యుద్ధములచేత రక్తప్రవాహము లతిశయించును. భేతాళాదిభూతములకు అధికముగా సంతోషము కలుగునని తా॥

క॥ తిరముగఁగ్రోధనవర్షము । దనరగవర్షంబుపంటధారణగలుగుం।
ధరణీసురులున్ని జనస్థా! పరులగుదురు వేంకటాద్రిపార్థివతిలకా॥ ౫౬॥

తా॥ తిరముగఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! క్రోధనసంవత్సరమందు వర్షము విశేషముగా గురియును. పంటలు అధికముగాఁ గలుగును. ధరలు కలిగియుండును. మానవులందఱును తమతమ వర్ణాశ్రమధర్మములను నడపుచుందురని తా॥

క॥ క్షయవర్షంబునభూవర । చయములకుఁ బశువులకును జనులకు
నౌదవుఁ । భయయుద్ధముధాన్యముని । శ్చయముగ దరుగునని
వెట్టసత్కవిధాత్రిఁ॥ ౫౭॥

తా॥ క్షయఇతి॥ క్షయసంవత్సరమునందు రాజసముదాయమునకును పశువులకును జనులకును భయము యుద్ధము ధాన్యము అనునవి చక్కఁగాఁ గలిగియుండునని తా॥

—✻ సంవత్సరాధిపతి ఫలము. ✻—

గీ॥ చైత్రకంబునశుక్లపక్షంబుమొదల । వారమెయ్యదివచ్చునవ్వారము
నకు । నధిపుడైనట్టిగ్రహమె యబ్దాధినాథు । డగును నిశ్చయమిది
వేంకటార్యవినుత॥ ౫౮॥

తా॥ చైత్రఇతి॥ కొనియాడఁదగిన యోవేంకటాద్రి రాజోత్తమా! చైత్రమాసమునందలి శుక్లపక్షమునందు మొదటిదినమందే వారమువచ్చునో ఆవారాధిపతి వర్షమునకు రాజని చెప్పఁబడునని తా॥

ఉ॥ అరుణగభస్తివర్షపతియైనననొత్తురు ధారుణీపతుల్ । గురియు
నువానకొంచముగ కొందరుకంటక వృత్తిమాయలన్ । బోరలు
చునుండకావు ప్రజబోవునునిల్వకతోవతెల్లదు । స్తరములగుఁ
వెనవ్యథలు దప్పవనేనకవివెట్టడిన్మతీ॥ ౫౯॥



తా॥ అరుణఇతి॥ సూర్యుఁడు సంవత్సరాధిపతి అయ్యెనేని రాజులు నొచ్చిపోదురు. వర్షములు కొంచెముగా గురియును. కొంతమందిరాజులును మానవులును దుష్టవృత్తితోడను కపటవృత్తితోడను సంచరించుచుందురు. మానవులందఱును ఒకప్రాంతమందు నిలువక నానావిధములుగాఁ బోవుచుందురు. నానావిధములయిన కష్టములు సంభవించునని తాత్పర్య॥

చ॥ అమృతగభస్తిశబ్దపతియైనను గోద్విజరాజికిన్ ప్రమో । దము
నను వేడ్కహెచ్చునతి ధార్మికులౌదురు రాజులెల్లర । వర్షముగు
రియుఁ జెరకు మనుజ సంఘముజొన్నలురాజనంబుగో । ధుమ
చెరకున్ ఫలించుభువి ద్రోహముబుట్టును వేంకటాధిపా॥ ౬౦॥

తా॥ అమృతఇతి॥ ఓవేంకటరాజోత్తమా! చంద్రుఁడు సంవత్సరమునకు రాజయ్యెనేని గోవులకును ద్విజులకును సంతోషము అధికముగాఁ గలిగియుండును. రాజులందఱును మహాధార్మికులగుదురు. వర్షములు చక్కఁగాఁగురియును. మానవులగుంపు కొంచెముగాఁ జెడిపోవును. జొన్నలును రాజనములనియెడు ధాన్యములును గోధుమలును చక్కఁగా ఫలించును. లోకమునందు కొంచెముగా నయినను ద్రోహము కలుగును॥

మ॥ అలరన్నంకుజుశబ్దనాథుడగుచున్ హర్షంబు నంబొందునా । వులు
వర్షంబులు లేవుధారలు బోవున్ వేగబలవ్యాధులా । ధులుగ
ల్గన్ పెనుగాలివీచునని సాగుత్సాహ్చ తామాత్రిఫల । తక్కలవాథో
ధిపిధుండు వెట్ట సమర్థుండై పల్కుంభిం ప్రచుర॥ ౬౧॥

తా॥ అలరఇతి॥ అంగారకుఁడు వర్షమునకు అధిపతిఅయ్యెనేని ఆవులు సంతోషమునుపొందును. వర్షములు లేకపోవును. ధరలుతగ్గిపోవును. నానావిధములగు వ్యాధులు అతిశయించును. మనోవ్యథలు మెండగును. అధికముగా గాలివీచును అని మహాపండితుఁడగు వెట్టఁడుచెప్పెనని తాత్పర్య॥

మ॥ బుధుడబ్దాధిపుడైనవానగురియున్ భూమండలికిన్ రక్తధా । న్యన
రల్ శ్రేలుఘుటిల్లి రాజిలు ప్రజల్ మన్నింతురెందున్ సదా । స్త్రధరాము
ర్ద్యులకున్ శుభంబొదవు కాంతాశ్రేణిపైరూర్మియా । త్యధిక-చా
యువకోటికిన్నిసుముధన్యా వేంకటక్ష్మాధిపా॥ ౬౨॥

తా॥ బుధుఁడుఇతి॥ కృతార్థుఁడవైన యోవేంకటరాజోత్తమా

బుధుఁడు సంవత్సరాధిపతి అయ్యేనేని వర్షములు చక్కఁగా గురియును. భూలోకమునందు రక్తధాన్యములు ధరలుగలవై యుండును-సంపదకలిగియుండును, శుభముకలిగియుండును, స్త్రీలకువిశేషప్రీతి కలిగియుండురని తాత్పర్యము॥

గీ॥ గురుఁడువర్షాధిపతియైన గురియువాన । పంటలునుశుభంబొదవు
నుబ్రాహ్మణులకు । రాజులకుక్షేమమెసఁగుదుర్జనులకొప్ప । దని
యెనిశ్చయమువేంకటాద్రిభూప ॥ ౬౨॥

తా॥ గురుఁడుఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! గురుఁడుసంవత్సరమునకు అధిపతి అయినయెడల వర్షము గురియును- పంటలు అధికమగును- శుభములు విశేషముగాఁ గలుగుచుండును- బ్రాహ్మణులకును రాజులకును క్షేమము అధికముగాఁ గలుగును- దుర్జనులకు ఏదియును అనుకూలమై యుండదని తా॥

క॥ దనుజగురుఁడబ్దపతియై । ననుమొదవులుబితుకున్నృపులు నడతురుభీ
తిన్। జనులుసుఖస్థితిగాంతురు । వినుపంటలు కలవుధరను వేంక
టనృపతీ॥ ౬౩॥

తా॥ దనుజఇతి॥ ఓవేంకటాద్రిరాజోత్తమా! శుక్రుఁడువర్షమునకు అధిపతి అయ్యెనేని ఆవులు విశేషముగా పాలనుపిండును. రాజులు భయముకలిగి సంచరింతురు- జనులు సుఖముగానుందురు- పంటలు అధికముగా పండును అని తా॥

మ॥ శనివర్షాధిపతిత్వమొందినను రాజశ్రేణికిన్గల్గుభూ । జనసం
దోహముమీదకోపము మనస్తాపంబుదోషంబులున్ । ఘనరోగం
బులుబుట్టుగాలి విసరున్వర్షంబులేకుండుచ । య్యనఘోల్పున్ధ
రతగ్గునంచునవే రెట్టాఖ్యుండు ప్రఖ్యాతిగన్॥ ౬౪॥

తా॥ శనిఇతి॥ శనిసంవత్సరమునకు అధిపతి అయ్యేనేని రాజసముదాయమునకు ప్రజలమీద నధికముగా కోపమువచ్చును. మఱియును, రాజులు జనులమీద మనస్తాపముకలవారును దోషముగలవారును అగుదురు. లోకమునం దధికముగా రోగములుపుట్టును. గాలి అధికముగా విసరును. వర్షములు లేకపోవును. ధరలు తగ్గును అని తా॥

చ॥ అనువునవబ్దభర్తమొదలై । తగువారుశుభగ్రహంబులై । వసుధర
ణీతలంబుననారతమున్దగువృష్టిసస్యముల్ । పెనుపగునట్టియ
బ్దమునపెంపుఘటిల్లువినోదమందియున్ । జనతతికిన్సుఖస్థితియె



సంధిలువేంకటరాజశేఖరా॥ ౬౫॥

తా॥ అనువునఇతి॥ ఓవేంకటరాజోత్తమా! సంవత్సరముయొక్క నాయకుఁడును మంత్రియును మొదలగువారందఱును శుభగ్రహములైనయెడల భూలోకమునం దెప్పుడును తగినంతగా వర్షములుగురియుచుండును, అట్టిసంవత్సరమునందు సకలసంపదలును వృద్ధినిపొందుచుండును, జనులకందఱకును సుఖస్థితికలిగియుండునని తాత్పర్యము॥

క॥ శ్రీకరముబుధుఁడురాజగు । ప్రాకటముగభూమిసుతుడుపరగును
మంత్రై । జోకనువర్షాధిపుశశి । నీకనునర్ఘాధిపుండువెలయు
నుశశియున్॥ ౬౬॥

తా॥ శ్రీకరముఇతి॥ బుధుఁడు అంగారకుఁడు మంత్రియును అయినప్పుడును, వర్షాధిపతి శనియును చంద్రుఁడు అర్ఘాధిపతియును అయినప్పుడును॥

క॥ సేనాధిపతియుశశియగు । భూనాథులుకలహములనుబొలయరు
భువిలో । ధాన్యములకుపతిబుధుడగు । దీవరియరసాధిపుఁడు
దినకరుఁడరయన్॥ ౬౭॥

తా॥ సేనాధిపతిఇతి॥ సేనాధిపతి చంద్రుఁడుఅయ్యెనేని రాజులకు కలహములుకలుగవు, ధాన్యాధిపతి బుధుఁడును నీరసాధిపతి సూర్యుఁడును అయినప్పుడును॥

క॥ రసవస్త్వధిపతిభృగుఁడుసుని । రసవస్త్వధిపతిగురుండునరయగమరి
యున్ । వసుధతమోమేఘంబును । వసుసన్నిభమహాద్భుతానువాన
యయునవ్వేన్॥ ౬౮॥

తా॥ రసవఇతి॥ రసాధిపతి శుక్రుఁడును నీరసాధిపతి గురుఁడును అయినప్పుడు నల్లనిమేఘములుపుట్టును మహాద్భుతములవర్షముగురియును॥

సీ॥ శ్వేతభూములుచాలచెలువొందఫలియించు శ్వేతధాన్యంబులు జెల
గుపంట । వరమహోత్పాతముల్వరుసతోడుతబుట్టుకష్టంబుప్ర
జలకుకలహములను । వికృతరోగంబులువింతగాబుట్టును ప్రాకృ
తజ్ఞానంబుప్రాభవముగ । దక్షిణదేశంబుధరతల్లక్రిందగుదుర్భి
క్షమొదవునుదూర్పునందు । మరణరోగముల్బాధలుమరియుగ
ల్గు । మధ్యవర్షంబుగాలియుమరియుహెచ్చు । జీడచేతనుపైరు
లుచెడునుపంటదప్పదనిచెప్పె రెట్టమతధ్యులెన్న॥ ౬౯॥

తా॥ శ్వేతఇతి॥ తెల్లని మేఘములు అధికముగాను చక్కగాను ఫలముకలవియును అగును, తెల్లని ధాన్యములు అధికముగా ఫలించును, అధికములయిన ఉత్పాతములు (ధూమకేతువు మొదలయినవి) విశేషముగా పుట్టును, జనులకు కలహములును కష్టములును అధికములగును, వికారములయిన రోగము మిక్కిలి యాశ్చర్యముగా పుట్టుచుండును, అవివేకము అధికమగును, దక్షిణదేశప్రభువు మెచ్చుతగ్గులు కలదియగును, తూర్పుదేశమునందు దుర్భిక్షము కలుగును, మరణములును రోగములును బాధలును అధికములగును, మధ్యమముగా వర్షములుగురియును, నానావిధములయిన పీడలచేత పైరులు చెడిపోవును, పంటలు చెడిపోవును, ఈవిషయ మంతయు ౬౭, ౬౮, ౬౯ పద్యములలోని లక్షణములు గలిగినప్పుడు కలుగునని తెలియవలసినదని తాత్పర్యము॥

—※ నూతనవస్త్రమును ధరించుట కుపయోగములయిన ※—

నక్షత్రములవివరము.

సీ॥ నరనుతవినవయ్య నక్షత్రములయందు కొత్తవస్త్రముగట్టుకొనిన
ఫలము । చెలగునశ్విని పెక్కు చీరెలుగట్టును భరణియందునధన
హరణమొదవు । నరయకృత్తికగట్ట నగ్నిభయంబగు నలరోహి
ణినిగట్టనర్థసిద్ధి । అలమృగశిరయందు నెలుకపోటునబడు నారు
ద్రయందునుహానియొదవు । గమపునర్వసుబుద్ధియుగలుగుచుండు।
పుష్యమందుననఘా ముభోగచయము । సర్వభయమగు నాశ్లేషన
కలులకును । మఖనుధరియింపపీడలుమానవెన్రుడు॥ ౭౦॥

తా॥ నరనుతఇతి॥ ఓరాజోత్తమా! ఏయేనక్షత్రములయందు ఏ నూతనవస్త్రములనుధరించుటచేత ఎటువంటి ఫలములుకలుగునో యా విషయమును చక్కగా చెప్పెదను, వినుము, అశ్వినీనక్షత్రమునందు నూతనవస్త్రములను ధరించినయెడల అనేకములయిన వస్త్రములనుధరించును, భరణీనక్షత్రమునందు నూతనవస్త్రమును ధరించినయెడల ధననాశమగును, కృత్తికానక్షత్రమునందు నూతనవస్త్రములనుధరించినయెడల అగ్నిభయము కలుగును, రోహిణీనక్షత్రమునందు నూతనవస్త్రమును ధరించినయెడల ధనలాభముసిద్ధించును, మృగశీర్షానక్షత్రమునందు నూతనవస్త్రమును ధరించినయెడల ఆవస్త్రమును ఎలుకలుకొట్టివేయును, ఆర్ద్రయందు నూతనవస్త్రములను ధరించినయెడల హానికలుగును, పునర్వసూనక్షత్రమునందు ధరించినయెడల బుద్ధిసంపదకలుగుచుండును,



పుష్యమియందు సర్వోత్తమములగు భోగములు కలుగును, ఆశ్లేషయందు సర్వభయము కలుగును, మఖయందు సర్వదా పీడలు కలుగుచుండునని తాత్ప॥

సీ॥ వరుసపుబ్బను రాచబాధలుగావించునురుభోగసంపదలుత్తరందు।
హస్తయందునధర్మమతిశయిల్లగజేయుచిత్తయందునధనసిద్ధిగలు
గు । స్వాతినిభోజనసౌఖ్యంబుగావించు । జనకునివిందువిశాఖ
యందు । చుట్టాలపాలుగాజూచునో రాధజ్యేష్ఠను నెలలోన చీర
చినుగు।మూలతారనుగట్టంగమృత్యువగును । నమరగల్గుపూర్వా
షాఢనాశకరముసరవితో నుత్తరాషాఢజయము । కన్నీల
కునొప్పుశ్రవణానగట్టెనేని॥ ౭౧॥

తా॥ పుబ్బయందు రాచబాధలు కలుగును, ఉత్తరయందు సంపదకలుగును. హస్తానక్షత్రమునందు అధర్మముఅధికమగును, చిత్తానక్షత్రమునందు ధనసిద్ధికలుగును, స్వాతియందు భోజనసౌఖ్యము మెండగును, విశాఖానక్షత్రమునందు చుట్టాలపాలగుటనుచూచును, అనూరాధా జ్యేష్ఠలయందు నూతనవస్త్రమును ధరించినయెడల నెలదినములలోపల చినిగిపోవును, మూలానక్షత్రమునందు మృత్యువుసంభవించును, పూర్వాషాఢయందు నాశముసంభవించును ఉత్తరాషాఢయందు జయముకలుగును, శ్రవణనక్షత్రమునందు కన్నులపండువ మైయుండునని తాత్పర్యము॥

గీ॥ తక్కునక్షత్రములుశుభదంబులెన్న । చీరధరియించుటకునిషిద్ధ
ములవియు । రెట్టకవివర్యుడీభువిదిట్టడగుచు । చాటిచెప్పెను వేంక
టక్ష్మాతలేంద్ర॥ ౭౨॥

తా॥ తక్కుఇతి॥ ఓవేంకటరాజోత్తమా! ఇతరములయిననక్షత్రములు శుభములను కలుగజేయును, కాబట్టి చీరనుధరించుటకు శుద్ధములగు నక్షత్రములను ఆలోచింపవలసినదని తాత్పర్యము॥

※ గ్రంథరచనాసమయము. ※

కలియుగప్రథమపాదమున నాలుగువేలయెనమన్నూట డె
బ్బదియరయనొకటి । శాలివాహనశకాబ్దంబును వేయునార్నూ
టతొంబదిరెండురూఢిగాగ । ప్రభవాదిగతములుబరగుసిద్ధి
మూడుయేండ్లయ్యెనంతయునెన్నబుధులు । నట్టికాలంబుననయ్య
నభాస్కరకవివర్యులలరాజుకమలహితుని । యాజ్ఞపూర్వోక్త రె
ట్టమతంబుకావ్యాముగనొనర్చిరియాచంద్రముగనుకీర్తి । వక్తృ
శ్రోతలకునుగల్గ సుఖసుతాసలయుహాబలన్నహరికినర్పణముగ॥

END OF
TITLE